

'మహిళల ముఖాలు కళకళలాడుతూ ఉంటేనే కుటుంబమూ, సమాజమూ బాగుంటాయి'

సత్యమేవ జయతే

సాక్షి

WWW.SAKSHI.COM

పేజీలు: 14+16 వెల: ₹ 5.00

సంపుటి: 12 సంచిక: 117

గురువారం 18-7-2019

58 పురాతన చట్టాల రద్దు

ఈ సమావేశాల్లోనే పార్లమెంటుకు ఎన్ఎంసీ బిల్లు: కేంద్ర కేబినెట్ -5లో

ప్రిక్వార్టర్స్‌లో సింధు

ఇండోనేసియా ఓపెన్ టోర్నీ తొలి రౌండ్‌లో శ్రమించి నెగ్గిన భారత స్టార్ -స్పోర్ట్స్‌లో

SIMULTANEOUSLY PRINTED AT NALGONDA | HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VISAKHAPATNAM | WARANGAL

22న నింగిలోకి.. చంద్రయాన్-2

మధ్యాహ్నం 2.43 గంటలకు ప్రయోగం

ఆదివారం సాయంత్రం 6.43 గంటలకు కౌంట్‌డౌన్

శ్రీహరికోట,(సూళ్లూరుపేట)

భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ(ఇస్రో) అత్యంత ప్రతిష్టాత్మంగా చేపట్టిన చంద్రయాన్-2 రాకెట్‌ను ఈ నెల 22వ తేదీ మధ్యాహ్నం 2.43 గంటలకు ప్రయోగించనున్నట్లు ఇస్రో అధికారికంగా ప్రకటించింది. ఈ ప్రయోగానికి సంబంధించి ఆదివారం సాయంత్రం 6.43 గంటలకు కౌంట్‌డౌన్ ప్రక్రియను ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నారు. ఈనెల 15వ తేదీ వేకువ జామున 2.51 గంటలకు చంద్రయాన్-2ను నింగిలోకి పంపాల్సి ఉంది. అయితే రాకెట్‌లో సాంకేతిక లోపాలు తలెత్తిన కారణంగా ప్రయోగాన్ని నిలిపి వేశారు. 56.24 నిమిషాల ముందు కౌంట్‌డౌన్ ప్రక్రియను అర్ధంతరంగా నిలిపివేసిన విషయం తెలిసిందే.

ఉరిశిక్ష.. సరికాదు

కుల్‌భూషణ్ జాధవ్‌కు విధించిన శిక్షను పునఃసమీక్షించాలని పాక్‌కు ఐసీజే ఆదేశం

అంతర్జాతీయ న్యాయస్థానంలో నెగ్గిన భారత్ వాదన

భారత రాయబార హక్కులకు పాక్ భంగం కలిగించిందన్న జడ్జీలు

జాధవ్‌ను విడుదల చేయించే పనిని కొనసాగిస్తాం: విదేశాంగ శాఖ

తప్పక న్యాయం జరుగుతుంది: ప్రధాని మోదీ

పునఃసమీక్ష పూర్తయ్యే వరకే శిక్ష నిలుపుదలన్న పాక్

తీర్పు తమకే అనుకూలంగా ఉందని ప్రకటన

- వివరాలు 5లో

తీర్పు చదువుతున్న జస్టిస్ యూసఫ్

నిర్బంధంలో ఉన్న కుల్‌భూషణ్ జాధవ్‌ను కలిసేందుకు, ఆయనకు న్యాయపరమైన సహాయం అందించేందుకు భారత అధికారులను పాక్ అనుమతించకపోవడం ద్వారా, ఇండియా హక్కులను పాక్ కాలరాసింది. వియన్నా ఒప్పందం ప్రకారం.. జాధవ్ అరెస్టు, నిర్బంధం గురించిన సమాచారాన్ని భారత్‌కు వెంటనే తెలియజేయాల్సిన బాధ్యత పాక్‌కు ఉంది.

– ఐసీజే తీర్పు



"జాధవ్ కేసులో భారత విధానం సరైనదేనని ఈ చరిత్రాత్మక తీర్పు స్పష్టం చేస్తోంది. జాధవ్‌ను వీలైనంత త్వరగా విడుదల చేయించి స్వదేశానికి తీసుకొచ్చేందుకు మేం మా పనిని కొనసాగిస్తాం.

భారత్

అంతర్జాతీయ సమాజంలో బాధ్యత గల సభ్యదేశంగా ఈ కేసులో తొలి నుంచీ మా వైఖరికి మేం కట్టుబడి ఉన్నాం. కోర్టు తీర్పును విన్నాం. పాకిస్తాన్ ఇప్పుడు చట్టం ప్రకారం ముందుకెళ్తుంది.

పాకిస్తాన్

ఐసీజే ఈ రోజు ఇచ్చిన తీర్పును మేం స్వాగతిస్తాం. న్యాయం, సత్యం నిలిచాయి. వాస్తవాలను విస్తృతంగా పరిశీలించి ఈ తీర్పు చెప్పినందుకు ఐసీజేకు అభినందనలు

ట్విట్టర్‌లో ప్రధాని మోదీ

'పుర' బిల్లుకు ఓకే

సీఎం కేసీఆర్ అధ్యక్షతన కేబినెట్ సుదీర్ఘ భేటీ

- పలు కీలక అంశాలపై చర్చ
- నేడు శాసనసభకు మునిసిపాలిటీ బిల్లు
- రేపు బిల్లును ఆమోదించనున్న శాసనసభ, మండలి
- సామాజిక పింఛన్ల పెంపునకు మంత్రిమండలి పచ్చజెండా



నేటి నుంచి అసెంబ్లీ -4లో

సాక్షి, హైదరాబాద్: పురపాలనలో సమూల ప్రక్షాళన కోసం రూపొందించిన కొత్త మునిసిపల్ చట్టాల ముసాయిదా బిల్లుకు రాష్ట్ర మంత్రివర్గం ఆమోదించింది. కొత్త మునిసిపాలిటీల చట్టం, మునిసిపల్ కార్పొరేషన్ల చట్టం, జీహెచ్ఎంసీ చట్టం, అర్బన్ డెవలప్‌మెంట్ అథారిటీల చట్టం, టౌన్‌ప్లానింగ్ చట్టంతో కూడిన ముసాయిదా బిల్లును సీఎం కేసీఆర్ గురువారం రాష్ట్ర శాసనసభలో ప్రవేశపెట్టనున్నారు. శుక్రవారం శాసనసభ, శాసనమండలిలో చర్చించి కొత్త మునిసిపల్ చట్టాల బిల్లుకు ఆమోదం తెలపనున్నారు. కేసీఆర్ అధ్యక్షతన ప్రగతి భవన్‌లో బుధవారం సమావేశమైన రాష్ట్ర మంత్రివర్గం.. కొత్త మునిసిపల్ చట్టాల బిల్లుకు ఆమోదం తెలపడంతో పాటు పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. సుదీర్ఘంగా జరిగిన ఈ భేటీలో ప్రధానంగా కొత్త మునిసిపల్ చట్టాల ముసాయిదా బిల్లుపై చర్చ నిర్వహించారు. కొత్త మునిసిపల్ చట్టాలను తీసుకురావడం ద్వారా పురపాలనలో జిల్లా కలెక్టర్లకు కీలక బాధ్యతలు అప్పగించాలని నిర్ణయం తీసుకున్నారు. అవినీతి నిర్మూలనతోపాటు విధుల్లో నిర్లక్ష్యం వహించే అధికారులు, ఉద్యోగులపై శాఖాపరమైన చర్యలు తీసుకోవడానికి వీలు కల్పించేందుకు పకడ్బందీగా ఈ కొత్త చట్టాలను రూపొందించినట్లు సీఎం కేసీఆర్

మిగతా 2వ పేజీలో ▶

ఎమ్మెల్యేలను ఆదేశించలేరు!

విశ్వాసపరీక్ష నేడే..

విశ్వాస పరీక్షకు వెళ్లడంపై ఎమ్మెల్యేలదే తుది నిర్ణయం: సుప్రీంకోర్టు

మొత్తం ఎమ్మెల్యేల సంఖ్య (నామినేటెడ్‌తో కలిపి) **225**

117 అధికార కూటమి బలం (స్పీకర్ కాకుండా)

కాంగ్రెస్-78, బీఎస్పీ-1, జేడీఎస్-37, నామినేటెడ్ ఎమ్మెల్యే-1

5 లో

బీజేపీ బలం **107** (బీజేపీ-105, ఇద్దరు స్వతంత్రులు)

రాజీనామాలు ఆమోదిస్తే మిగిలే సభ్యులు **210**

అధికార కూటమికి మిగిలే ఎమ్మెల్యేలు **102**

అప్పుడు ప్రభుత్వ ఏర్పాటుకు కావాల్సిన మేజిక్ ఫిగర్ **106**

నల్లమలలో అణు అలజడి!

అమ్రాబాద్ అడవుల్లో యురేనియం అన్వేషణకు పచ్చజెండా

- అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్‌కు కేంద్ర అటవీశాఖ సలహా మండలి ఆమోదం
- 83 చదరపు కిలోమీటర్ల మేర సర్వేకు అనుమతులు
- సర్వే కోసం డ్రిల్లింగ్ చేస్తే జీవవైవిధ్యానికే ముప్పు.. ప్రమాదంలో చెంచుల అస్తిత్వం
- అమ్రాబాద్, పదర మండలాల్లో ఖాళీ కానున్న 18 గ్రామ పంచాయతీలు
- ఉద్యమానికి సిద్ధమవుతున్న స్థానికులు, రాజకీయ పార్టీలు
- సర్వేపై డైరెక్టరేట్ ప్రతిపాదనలు కోరామన్న పీసీసీఎఫ్ ఝా
- ఇంకా తుదినిర్ణయం తీసుకోలేదని 'సాక్షి'తో వెల్లడి

సాక్షి, హైదరాబాద్/నాగర్‌కర్నూల్: అమ్రాబాద్ పులుల అభయారణ్యంలో యురేనియం నిక్షేపాల అన్వేషణ అంశం అక్కడి గిరిపుత్రులు, పర్యావరణ ప్రేమికులు, స్వచ్ఛంద సంస్థలు, ఇతర వర్గాల్లో ఆందోళనలు రేకెత్తిస్తోంది. దేశంలోనే రెండో అతిపెద్ద టైగర్ రిజర్వ్‌గా, పలు రకాల చెంచు జాతులు, అత్యంత జీవవైవిధ్యం కలిగిన ప్రదేశంగా ఈ అభయారణ్యానికి పేరుంది. ఇక్కడ యురేనియం అన్వేషణ కోసం సర్వేలకు కేంద్ర ప్రభుత్వం తుది అనుమతి లభిస్తే ప్రమాదకర పరిస్థితులు తలెత్తుతాయనే చర్చ తీవ్రస్థాయిలో సాగుతోంది. ఈ ఏడాది మే 22న ఢిల్లీలో జరిగిన కేంద్ర అటవీ సలహా మండలి సమావేశంలో అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లోని 83 చదరపు కిలోమీటర్ల పరిధిలో కేంద్ర అణుఇంధనశాఖ పరిధిలోని అటామిక్ మినరల్స్ డైరెక్టరేట్ (ఏఎండీ) సర్వేలు చేపట్టేందుకు సూత్రప్రాయంగా ఆమోదం లభించింది. ఈ నిల్వల అన్వేషణకు సంబంధించి ఏఎండీ నుంచి అందిన ప్రతిపాదనల్లో స్పష్టత కొరవడిందనే అభిప్రాయం ఈ సమావేశంలో వ్యక్తమైంది. ప్రస్తుతానికి సర్వే కోసమే అనుమతినిస్తున్నట్లు పేర్కొనడంతోపాటు దీనికి

మిగతా 2వ పేజీలో ▶

డ్రిల్లింగ్‌తో ముప్పే!

రాష్ట్రంలోని అటవీ ప్రాంతాల్లోని మొత్తం 4 బ్లాకుల్లో యురేనియం నిల్వల అన్వేషణ చేపట్టాలని ఏఎండీ భావిస్తోంది. ఇందులో భాగంగా అమ్రాబాద్ టైగర్ రిజర్వ్‌లోని ఒకచోట 20-25 చదరపు ఎకరాల విస్తీర్ణంలో తవ్వకాలు చేపట్టవచ్చునని తెలుస్తోంది. అయితే సర్వేలో భాగంగా చేపట్టే డ్రిల్లింగ్‌తో అటవీ సమతుల్యతపై ప్రభావం చూపడంతో పాటు అక్కడి ప్రజల జీవనవిధానం ఇబ్బందుల్లో పడుతుందనే ఆందోళన వ్యక్తమవుతోంది. దాదాపు వెయ్యి చోట్ల వందల అడుగుల లోతుల్లో డ్రిల్లింగ్ చేయాల్సి ఉంటుందని, ఇది అటవీ ప్రాంత జీవవైవిధ్యానికి నష్టం కలగజేస్తుందని అంచనా వేస్తున్నారు.

బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న సీఎం కేసీఆర్. చిత్రంలో మల్లారెడ్డి, కొప్పుల ఈశ్వర్, ఈటల రాజేందర్

దసరాకు పార్టీ కార్యాలయాలు

కార్యాలయ నమూనా, రూ.60 లక్షల చెక్కులిచ్చిన కేసీఆర్

- తెలంగాణ భవన్‌లో పార్టీ కీలక నేతలతో సమావేశం
- ప్రభుత్వ కార్యకలాపాలు పార్టీ కేడర్‌కు చేరాలని సూచన
- ఎక్కడి సమస్యలక్కడే పరిష్కారానికి జిల్లా పర్యటనలు
- సభ్యత్వ నమోదుపై సంతృప్తి.. నెలాఖర్లోగా గ్రామ కమిటీల ఏర్పాటుకు ఆదేశం

సాక్షి, హైదరాబాద్: జిల్లా కేంద్రాల్లో నిర్మించే పార్టీ కార్యాలయ భవనాల నిర్మాణాన్ని దసరా నాటికి పూర్తి చేయాలని టీఆర్ఎస్ అధ్యక్షుడు, సీఎం కేసీఆర్ పార్టీ నేతలను ఆదేశించారు. గత నెల 27న శంకుస్థాపన జరిగిన పార్టీ కార్యాలయాల భవన నిర్మాణ పనులను వేగంగా పూర్తిచేసి దసరా నాటికి ప్రారంభోత్సవం జరిగేలా చొరవ తీసుకో వాలన్నారు. తెలంగాణ భవన్‌లో బుధవారం ముఖ్యనేతలతో సీఎం కేసీఆర్ సమావేశ మయ్యారు. ఈ సందర్భంగా పార్టీ నేతలకు జిల్లాల వారీగా కార్యాలయాల నిర్మాణం కోసం ఒక్కో జిల్లాకు రూ.60 లక్షల చొప్పున చెక్కును, పార్టీ కార్యాలయ భవన నమూనాను అందజేశారు. నిబంధనలకు లోబడి పార్టీ కార్యాలయాల నిర్మాణాన్ని పూర్తి చేయాలన్నారు. ఈ సందర్భంగా సీఎం కేసీఆర్.. పార్టీ ముఖ్యనేతలనుద్దేశించి సుమారు గంటపాటు మాట్లాడారు. ప్రభుత్వ కార్యకలాపాలను పార్టీ కేడర్ ద్వారా ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన తీరుపై దిశానిర్దేశం చేశారు. టీఆర్ఎస్ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలపై ప్రజలు సానుకూల వైఖరితో ఉండటం వల్లే

మిగతా 2వ పేజీలో ▶

దేశవ్యాప్తంగా డబుల్ బెడ్రూం
ఇళ్లు నిర్మించండి
గ్రామీణాభివృద్ధి పద్దులపై చర్చలో నామా నాగేశ్వరరావు

సాక్షి, న్యూఢిల్లీ: కేంద్రం 2022 నాటికి అందరికీ ఇల్లు ఉండాలన్న లక్ష్యంతో పథకాలు అమలు చేస్తోందని, అయితే ఇంటి నిర్మాణానికి ఇచ్చే రూ. 1.20 లక్షలు కేవలం ఒక గదికే సరిపోతాయని టీఆర్ఎస్ లోక్‌సభాపక్ష నేత నామా నాగేశ్వరరావు పేర్కొన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖ పద్దులపై బుధవారం లోక్‌సభలో జరిగిన చర్చ అనంతరం మంత్రి నరేంద్రసింగ్ తోమర్ సమాధానం ఇచ్చారు. అనంతరం స్పష్టత కోరేందుకు నామాకు అవకాశం లభించినప్పుడు ఆయన మాట్లాడారు. పిల్లలు, తల్లిదండ్రులు, వారి తల్లిదండ్రులు ఉన్న కుటుంబానికి ఒక్క గది ఎలా సరిపోతుందని ఆయన ప్రశ్నించారు. తెలంగాణ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లు నిర్మిస్తోందని, ఇదే మాదిరిగా దేశవ్యాప్తంగా నిర్మించా లని ఆయన సూచించారు. అయితే దీనిపై మంత్రి స్పందిస్తూ, ఒక్క గది కూడా అందుబాటులో లేని నిరుపేదలకు ఒక గది, కిచెన్, మరుగుదొడ్డితో కూడిన ఇల్లు కల్పించాలన్న లక్ష్యంతో ప్రారంభమైన పథకం ఇదని, ఈ పథ కం ప్రారంభమయ్యాకే రెండు గదులతో కూడిన ఇళ్ల అన్న ఆలోచన వచ్చిం దని వివరించారు. ఒక్క గది కూడా అందుబాటులో లేని పరిస్థితుల్లో రెండు గదులతో కూడిన ఇళ్ల అన్న ఆలోచనే చాలా కష్టమైనదని వివరించారు. ప్రస్తుత పథకం ఒక గదితో కూడిన ఇళ్లకు సంబంధించిందేనని, భవిష్యత్తులో అవకాశాన్ని బట్టి రెండు గదులకు సంబంధించి ఆలోచిస్తామని వివరించారు.

నామాకు బండి సంజయ్ కౌంటర్

అయితే నామా నాగేశ్వరరావు మాట్లాడుతుండగా బీజేపీ ఎంపీ బండి సంజయ్‌కుమార్ లేచి తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. తెలంగాణలో అందరికీ డబుల్ బెడ్రూంల నిర్మాణం అబద్ధమని, డబుల్ బెడ్రూం పేరుతో పేదలను మోసగిస్తున్నారని వ్యాఖ్యానించారు. అన్ని విషయాల్లో పార్లమెంటును తప్పుదోవ పట్టిస్తున్నారని, ఎన్నికలు వచ్చినప్పుడే అక్కడ డబుల్ బెడ్రూంల అంశాన్ని తెరపైకి తెస్తున్నారని వ్యాఖ్యానించారు.

వ్యవసాయానికి 5 శాతం కేటాయింపులా?

రేవంత్‌రెడ్డి

సాక్షి, న్యూఢిల్లీ: దేశంలో 55 శాతం మంది జనాభా ఆధారపడి ఉన్న వ్యవసాయ రంగానికి కేంద్ర ప్రభుత్వం కేవలం 5 శాతం నిధులు బడ్జెట్‌లో కేటాయించడం ఎంతవరకు న్యాయం అని కాంగ్రెస్ ఎంపీ రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. కేటాయించిన నిధులను సైతం ఖర్చు చేసే పరిస్థితి లేదని విమర్శించారు. గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ పద్దులపై బుధవారం లోక్‌సభలో జరిగిన చర్చలో రేవంత్‌రెడ్డి మాట్లాడారు. కేంద్రంలో ని ఎన్డీయే ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు రైతుల పం టకు కనీస మద్దతు ధర కల్పించకపోవడం వల్ల దేశంలో లక్షల మంది రైతులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తాను మొదటిసారి ఢిల్లీ వచ్చాక విమానాశ్రయంలో ఒక కథల పుస్తకం ఇవ్వమని ఒక షాపులో అడిగితే.. ఆ దుకాణదారుడు ఒకటి కాదు, రెండు ఉన్నాయంటూ బీజేపీ ప్రకటించిన 2014, 2019 ఎన్నికల మేనిఫెస్టోల పుస్తకాలు చేతిలో పెట్టాడని ఎద్దేవా చేశారు.

సీఎం కేసీఆర్‌ది మేకపోతు గాంభీర్యం
బీజేపీ ఎంపీలు అరవింద్, సంజయ్, సోయం ధ్వజం

సాక్షి, న్యూఢిల్లీ: తెలంగాణలో ముఖ్యమంత్రి కేసీఆర్ మేకపోతు గాంభీర్యం ప్రదర్శిస్తూ ఒంటెత్తు పోకడలకు పోతున్నారని బీజేపీ ఎంపీలు విమర్శించారు. ఓటమి భయంతో మున్సిపల్ ఎన్నికల నిర్వహణను కేసీఆర్ ఏకపక్షంగా ముందుకు జరిపారని ఆరోపించారు. ఎంపీలు ధర్మపురి అరవింద్, బండి సంజయ్, సోయం బాపూరావు బుధవారం ఢిల్లీలో మీడియాతో మాట్లాడారు. అరవింద్ మాట్లాడుతూ.. బీజేపీ, ప్రధాని నరేంద్ర మోదీ అంటే భయంతోనే కేసీఆర్ ముందస్తు అసెంబ్లీ ఎన్నికలకు వెళ్లారని, అలాగే అసెంబ్లీ ఫలితాలు వెల్లడికాక ముందే స్థానిక సంస్థల ఎన్నికలకు వెళ్లార న్నారు. ఇప్పుడు కూడా మన్సిపల్ ఎన్నికలను ముందుకు జరిపారని ధ్వజమెత్తారు. ఒకవైపు బీజేపీని సీరియస్‌గా తీసుకోవద్దు, వారికున్నది నలుగురు ఎంపీలే అని చెబుతూనే బీజేపీ, ప్రధాని మోదీ అంటే కేసీఆర్ వణికిపోతున్నారని విమర్శించారు. తాము ఉన్నది నలుగురు ఎంపీలే అయినా తెలంగాణలో నాలుగు దిక్కుల్లో టీఆర్ఎస్ పార్టీని బొంద పెడతామన్నారు.

రాష్ట్రాల అధికారాల్లో చొరబడరాదు
ఎన్ఐఏ బిల్లుపై చర్చలో కేశవరావు

సాక్షి, న్యూఢిల్లీ: కేంద్ర చట్టాలు రాష్ట్రాల అధికారాల్లో చొరబడరాదని టీఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ నేత కె.కేశవరావు అన్నారు. రాజ్యసభలో బుధవారం కేంద్ర హోంశాఖ ప్రతిపాదించిన జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్ఐఏ) బిల్లుపై ఆయన మాట్లాడారు. రాష్ట్ర పోలీసులకున్న అధికారాలను ఈ దర్యాప్తు సంస్థకు ఇవ్వడం ద్వారా సమాఖ్య వ్యవస్థలో రాష్ట్రాల పాత్రను పరిమితం చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను కాపాడాలని హితవు పలికారు.

'కాజీపేట్' రైల్వే డివిజన్ ఏర్పాటు చేయండి
రాజ్యసభలో ఎంపీ బండ ప్రకాశ్



సాక్షి, న్యూఢిల్లీ: కాజీపేట్ జంక్షన్ కేంద్రంగా రైల్వే డివిజన్ ఏర్పాటు చేయాలని టీఆర్ఎస్ ఎంపీ బండ ప్రకాశ్ కేంద్రాన్ని కోరారు. బుధవారం రాజ్యసభలో ఆయన ఈ అంశంపై మాట్లాడారు. యావత్ దక్షిణ భారతదేశాన్ని కలుపుతున్న ఈ జంక్షన్ భారతీయ రైల్వేలో అతి ముఖ్యమైందని.. ఉత్తర, దక్షిణ రైళ్లకు గేట్ వే లాంటిదని వివరించారు. ఉత్తరాది రైళ్లన్నీ ఇక్కడి నుంచి వెళ్లాల్సిందేనని వివరించారు. డీజిల్ లోకో షెడ్, ఎలక్ట్రిక్ లోకో షెడ్, ఇంధన కేంద్రం వంటి సదుపాయాలున్నాయని తెలిపారు. ఇక్కడ డివిజన్ కేంద్రం ఏర్పాటు చేయడం ద్వారా రైల్వే ఉద్యోగులకు విద్య, ఆరోగ్య సదుపాయాలు ఏర్పడతాయని వివరించారు. అలాగే ఏపీ పునర్ వ్యవస్థీకరణ చట్టం అనుసరించి ఇక్కడ రైల్వే కోచ్ ఫ్యాక్టరీ స్థాపించాల్సి ఉందని నివేదించారు.

జైలులో జీవిత ఖైదీ ఆత్మహత్య

నిజామాబాద్ అర్బన్: నిజామాబాద్ జిల్లా సారంగాపూర్ వద్ద గల జిల్లా జైలులో ఓ జీవితఖైదీ ఆత్మహత్య చేసుకున్నాడు. కామారెడ్డి జిల్లా రాజంపేట మండలం అరగొండ గ్రామానికి చెందిన వెంకట్ (65) తన మనుమడిని చంపిన కేసులో ఈ నెల 9వ తేదీన కోర్టు అతడికి జీవిత ఖైదు విధించింది. జైలులో శిక్ష అనుభవిస్తున్న వెంకట్.. మంగళవారం సాయంత్రం జైలులోని బాత్‌రూమ్‌లో టవల్‌తో ఉరి వేసుకొని బలవన్మరణానికి పాల్పడ్డాడు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జిల్లా ఆసుపత్రికి తరలించారు. మృతుడి బంధువుల ఫిర్యాదు మేరకు 6వ టౌన్ పోలీసులు కేసు నమోదు చేశారు.

రోప్‌వైరు తెగి ఇద్దరు కూలీలదుర్మరణం

- మరో ఇద్దరికి తీవ్రగాయాలు
- వెల్డింగ్ పనులు చేస్తుండగా ప్రమాదం
- కోర్ట-చనాఖా బ్యారేజీ వద్ద ఘటన

జైనథ్: రోప్ వైరు తెగి ఇద్దరు కూలీలుమృతి చెందారు. మరో ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. ఆదిలాబాద్ జిల్లా జైనథ్ మండలంలోని కోర్ట-చనాఖా బ్యారేజీ గేట్లకు రబ్బరు సీల్స్ బిగిస్తున్న సమయంలో రోప్ తెగిపోవడంతో ఈ ప్రమాదం జరిగింది. తెలంగాణ-మహారాష్ట్ర సరిహద్దులోని పెన్‌గంగ నదిపై నిర్మిస్తున్న బ్యారేజీ వద్ద బెకం కంపెనీకి చెందిన కొంతమంది కూలీలు పనిచేస్తున్నారు. 17వ పిల్లర్ వద్ద గేట్లకు రబ్బరు సీల్స్ బిగించేందుకు నలుగురు కూలీలు హైడ్రాపై ఎక్కి వెల్డింగ్ పనులు చేపడుతున్నారు. నదిలో కొద్దిగా నీటి ప్రవాహం ఉంది. నది ఉపరితలానికి 18 మీటర్ల ఎత్తులో పనులు చేస్తున్నారు. ఈ క్రమంలో ఒక్కసారిగా హైడ్రా రోప్ తెగిపోయింది. దీంతో నలుగురు కూలీలు కిందపడిపోయారు. బస్మతారే సురేష్ (30), బస్మతారే డబన్ (30)లను ఆస్పత్రికి తరలి స్తుండగా మార్గమధ్యలో ప్రాణాలొదిరారు. తీవ్రంగా గాయపడిన రాబిన్ డైమేరి, మణిరాం బోరోలు చికిత్స పొందుతున్నారు.



మార్స్‌పై పంటల పెంపకం నమూనా

అంతరిక్ష పంట.. అదిరెనంట!

అంతర్జాతీయ అంతరిక్ష కేంద్రం (ఐఎస్ఎస్)లో వ్యోమగాములు నెలల తరబడి ఉండి.. పరిశోధనలు చేస్తుంటారని తెలిసిన విషయమే. అయితే వారు ఏం తింటారు.. ఎలా జీవిస్తారనే విషయాలు ఎప్పుడూ ఆసక్తికరమే. వారు తినేందుకు ఇక్కడి నుంచి ప్యాక్ చేసిన ఆహారాన్ని పంపిస్తారు. అయితే వీటిల్లో సరైన పోషకాలు ఉండట్లేవని, వారికి మరిన్ని పోషకాలు అందేలా చేసేందుకు అక్కడే పంటలు పండించాలని భావిస్తున్నారు. ఇప్పటికే ఐఎస్ఎస్‌లో చాలా మొక్కలనే పెంచారు. ఆ జాబితాలోకి తాజాగా మరో రకం చేరనుంది. ఇస్ర్ నోలా చిలీ పెప్పర్ అనే మిరప రకం మొక్కను ఇప్పుడు అంతరిక్షంలో పండించనున్నారు. ఈ మొక్కలను ఈ ఏడాది నవంబర్ లేదా వచ్చే ఏడాది మొదట్లో అంతరిక్షంలోకి పంపించనున్నట్లు అమెరికా అంతరిక్ష పరిశోధన సంస్థ నాసా వెల్లడించింది. అరుణగ్రహం వంటి చాలా దూరంగా ఉన్న గ్రహాలపైకి వెళ్లే వ్యోమగాములకు ఈ ప్రయోగం చాలా ఉపయోగపడుతుందని చెబుతున్నారు.

ఇప్పటివరకు ఏం పండించారో తెలుసా?
- క్యాబేజీ
- గోధుమ
- వరి
- తులిప్
- ఉల్లి
- బఠానీలు
- ముల్లంగి
- వెల్లుల్లి
- దోస
- బంగాళదుంప
- పొద్దుతిరుగుడు

తదితరాలు..

'పుర' బిల్లుకు ఓకే

▶ మొదటి పేజీ తరువాయి

మంత్రివర్గానికి వివరించినట్లు తెలిసింది. హరితహారం వంటి ప్రతిష్టాత్మక కార్యక్రమంలో భాగంగా నాటిన మొక్కల్లో కనీసం 85% వాటిని సంరక్షించాలని, లేదంటే సంబంధిత అధికారులను బాధ్యులు చేయాలని కొత్త చట్టాల్లో పొందుపరిచినట్లు సమాచారం. మునిసిపల్ ఎన్నికల రిజర్వేషన్లను పదేళ్ల పాటు కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నారు. హైదరాబాద్ నగర శివార్లలోని కొన్ని మునిసిపాలిటీలను జీహెచ్ఎంసీలో విలీనం చేయడం లేదా వాటిని కొత్త మునిసిపల్ కార్పొరేషన్లుగా ఏర్పాటు చేసే అంశాన్ని కేబినెట్‌లో చర్చించినట్లు తెలిసింది.

మరికొన్ని మంత్రివర్గ నిర్ణయాలు:

- రాష్ట్రంలో వృద్ధులు, వితంతువులు, ఇతరులకు పంపిణీ చేస్తున్న సామాజిక పింఛన్ల పెంపునకు సంబంధించిన ఉత్తర్వులను ఈ నెల 20న రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులకు అందించాలని మంత్రిమండలి నిర్ణయించింది.
- వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, గీత కార్మికులు, నేత కార్మికులు, ఒంటరి మహిళలు, బోదకాలు వ్యాధిగ్రస్తులు, ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు ఇస్తున్న పింఛన్‌ను రూ.1,000 నుంచి రూ.2,016కు పెంచాలని నిర్ణయించారు. దివ్యాంగులు, వృద్ధ కళాకారుల పింఛన్‌ను రూ.1,500 నుంచి రూ.3,016కు పెంచాలని నిర్ణయించారు. పెంచిన పింఛన్‌ను 2019 జూన్ నుంచి అమలు చేస్తారు. జూలై నెలలో లబ్ధిదారులకు అందిస్తారు. జూలై 20న అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా లబ్ధిదారులకు పెంచిన పింఛన్లకు సంబంధించిన ప్రొసీడింగ్స్ అందిస్తారు. ఈ కార్యక్రమాల్లో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, జెడ్పీ చైర్మన్లు పాల్గొంటారు. నియోజకవర్గాల వారీగా ప్రొసీడింగ్స్ అందచేయడం కోసం సమావేశాలు ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్లను ప్రభుత్వం కోరింది. ప్రొసీడింగ్స్ పంపిణీ కార్యక్రమం ముగిసిన వెంటనే లబ్ధిదారుల పింఛను సొమ్మును వారి బ్యాంకు ఖాతాల్లో జమచేస్తారు.
- వృద్ధాప్య పింఛన్ల అర్హత వయోపరిమితిని 65 సంవత్సరాల నుంచి 57 సంవత్సరాలకు తగ్గిస్తామనే టీఆర్ఎస్ పార్టీ ఎన్నికల హామీని అమలు చేయాలని మంత్రివర్గం నిర్ణయించింది. 57 సంవత్సరాలు నిండిన పేద వృద్ధుల జాబితాను వెంటనే రూపొందించాలని అధికారులను మంత్రివర్గం కోరింది. వీలైనంత త్వరలో లబ్ధిదారుల జాబితా రూపొందించి, దాని ప్రకారం పెంచిన పింఛను అందించాలని మంత్రివర్గం నిర్ణయించింది.
- బీడీ కార్మికుల పీఎఫ్ కటాఫ్ డేట్‌ను తొలగించాలని కేబినెట్ నిర్ణయించింది. బుధవారం (17-07-2019) నాటి వరకు కూడా పీఎఫ్ ఖాతా ఉన్న కార్మికులకు పింఛన్లు అందించాలని అధికారులను ఆదేశించింది.
- రుణ ఉపశమన కమిషన్ చట్ట సవరణ ఆర్డినెన్స్ బిల్లు, జీఎస్టీ చట్ట సవరణ ఆర్డినెన్స్ బిల్లుతో పాటు పాత మునిసిపల్ చట్టాల సవరణ ఆర్డినెన్స్ బిల్లును సైతం మంత్రివర్గం ఆమోదించినట్లు తెలిసింది.

దసరాకు పార్టీ కార్యాలయాలు

▶ మొదటి పేజీ తరువాయి

రెండోసారి అధికారం అప్పగించారని గుర్తుచేశారు. 'కాళేశ్వరం ప్రాజెక్టు ఫలితాలు పూర్తిస్థాయిలో అందితే తెలంగాణ ముఖచిత్రంలో గొప్ప మార్పు చోటు చేసుకుంటుంది. కొత్తగా నిర్మించే పార్టీ జిల్లా కార్యాలయాల ద్వారా మనం చేపడుతున్న అభివృద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్లేలా శిక్షణ కార్యక్రమాలు ఉంటాయి'అని కేసీఆర్ వెల్లడించారు. భవిష్యత్తులో నియోజకవర్గ స్థాయిలోనూ పార్టీ కార్యాలయాలు నిర్మించే యోచనలో ఉన్నట్లు కేసీఆర్ ప్రకటించారు.

త్వరలో జిల్లా పర్యటనలు

పోడు భూముల విషయంలో అటవీ అధికారులు దూకుడుగా వ్యవహరిస్తున్నారనే అంశాన్ని కొత్తగూడెం ఎమ్మెల్యే వనమా వెంకటేశ్వరరావు సీఎం కేసీఆర్ దృష్టికి తీసుకెళ్లారు. త్వరలో జిల్లాల వారీగా పర్యటించే యోచనలో ఉన్నట్లు వెల్లడించిన సీఎం కేసీఆర్.. పర్యటనల సందర్భంగా ఆయా సమస్యలను పరిష్కరిస్తానే భరోసా ఇచ్చినట్లు సమాచారం. టీఆర్ఎస్ పార్టీ సభ్యత్వ నమోదు కార్య క్రమంపై కేసీఆర్ సంతృప్తి వ్యక్తం చేశారు. నెలా ఖరుకల్లా గ్రామ కమిటీలు ఏర్పాటు చేయాలని, కమిటీల్లో బడుగు, బలహీనవర్గాలు, మైనార్టీలు, మహిళలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పురపాలక ఎన్నికల్లో ఏకపక్ష విజయం సాధించేలా అందరినీ కలుపుకుని పోవాలని సూచించారు.

దేశ, రాష్ట్ర రాజకీయాలపై విశ్లేషణ

కేంద్రంలో బీజేపీ సంపూర్ణ మెజారిటీతో అధికారంలోకి వచ్చినందున భవిష్యత్తులో వారి పాలనను ప్రజలు అంచనా వేస్తారని కేసీఆర్ అభిప్రాయపడ్డారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రాంతీయ పార్టీలే రాష్ట్రాల ప్రయోజనాలు కాపాడుతాయనే భావన ప్రజల్లో ఉందన్నారు. మంచి పాలన అందించే వారికే ప్రజలు పట్టంగడతారని, ప్రజలకు మెరుగైన పాలన అందించేందుకు చిత్తశుద్ధితో పనిచేద్దామని పిలుపునిచ్చారు. సమావేశంలో మంత్రులు ఈటల, కొప్పుల, నిరంజన్‌రెడ్డి, మల్లారెడ్డి, ఇంద్రకరణ్‌రెడ్డి, ప్రశాంత్‌రెడ్డి, ఎర్రబెల్లి, శ్రీనివాస్‌గౌడ్, మాజీ మంత్రి హరీష్‌రావు, ఎంపీ సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

నల్లమలలో అణు అలజడి!

▶ మొదటి పేజీ తరువాయి

సంబంధించిన సాంకేతిక అంశాలు, అవసరమైన వివరాలు, ఏవిధమైన తవ్వకాలు జరుపుతారన్న దానిపై ఆధారాలు పరిశీలించాకే ఏఎండీకి తుది అనుమతినిచ్చే విషయాన్ని ఆలోచిస్తున్నట్లు స్పష్టంచేసింది. అయితే ఈ అనుమతులు పూర్తిస్థాయిలో యురేనియం వెలికితీతకు ఇచ్చిన ఆమోదముద్రేనని పర్యావరణవేత్తలు, నిపుణులు హెచ్చరిస్తున్నారు.

తాజా ప్రతిపాదనలు కోరిన కేంద్ర అటవీ శాఖ

యురేనియం నిల్వల అన్వేషణకు సంబంధించి వివిధ సాంకేతికాంశాలు, సర్వే నిర్వహణకు సంబంధించిన పూర్తి వివరాలు, పత్రాలను తాజాగా మరోసారి ప్రతిపాదనలు పంపించాలని కూడా ఏఎండీకి కేంద్ర అటవీశాఖ సూచించింది. సర్వే చేపట్టే విధానం, తదితర విషయాలపై స్పష్టమైన సమాచారం, వివరాలను ఫారం-సీ రూపంలో నిర్ణీత ఫార్మాట్ లో కొత్త ప్రతిపాదనల రూపంలో పంపించాలని ఇటీవలే ఏఎండీకి తెలంగాణ అటవీశాఖ లేఖ ద్వారా విజ్ఞప్తి చేసినట్టు తెలుస్తోంది. ఈ విషయమై దాదాపు మూడేళ్ల కిందట ఏఎండీ ప్రతిపాదనలు రాష్ట్రానికి పంపించినపుడే.. అసలు యురేనియం నిల్వల అన్వేషణ కోసం సర్వేలు ఎలా? ఎక్కడ? చేపడతారు, అడవిలోకి వెళ్లేందుకు రోడ్డు మార్గముందా? అటవీ సంపదకు నష్టం వాటిల్లుతుందా? నమూనాలు వెలికితీశాక బయటికి తీసుకెళ్లే క్రమంలో ఏవైనా ఇబ్బందులు ఎదురవుతాయా? యంత్రాలు, రవాణా చేసే వాహనాల ద్వారా యురేనియం పార్టికల్స్ నది నీళ్లలోకి చేరే ప్రమాదముందా? తదితర అంశాలన్నింటినీ పరిశీలించాల్సిందని అటవీశాఖ అధికారులు చెబుతున్నారు. అయినప్పటికీ తాజా ప్రతిపాదనల్లో ఈ అంశాలన్నింటికి స్పష్టమైన సమాధానం లభిస్తే అప్పుడు అనుమతికి సంబంధించి ఆలోచించవచ్చునని, ఇప్పుడే ఏదో జరిగిపోతుందని భావించడానికి లేదంటున్నారు.

తుది నిర్ణయమేదీ తీసుకోలేదు: పీసీసీఎఫ్ పీకే ఝా

అమ్రాబాద్ అభయారణ్యంలో యురేనియం నిక్షేపాల అన్వేషణకు అవసరమైన సర్వేకు అనుమతికి సంబంధించి తాజాగా ఇంకా ఎలాంటి నిర్ణయం వెలువడలేదని 'సాక్షి' ప్రతినిధితో అటవీ సంరక్షణ ప్రధానాధికారి (పీసీసీఎఫ్) ప్రశాంత్ కుమార్ ఝా స్పష్టం చేశారు. ఏఎండీ గతంలో తమకు సమర్పించిన ప్రతిపాదనల్లో స్పష్టత కొరవడినందున నిర్ణీత ఫార్మాట్‌లో పూర్తి వివరాలు, సమాచారం తోపాటు, ఆయా సాంకేతిక అంశాలపైనా స్పష్టతతో కూడిన వివరణలు అవసరమవుతాయని పేర్కొన్నారు. కేంద్రం నుంచి అన్వేషణకు అనుమతిపై రాష్ట్ర అటవీశాఖ ఎలాంటి నిర్ణయమూ తీసుకోలేదన్నారు.

యురేనియం నిక్షేపాలు ఉన్న కేంద్రాలను గుర్తిస్తున్న మ్యాప్

వైఎస్సార్ నిలిపేశారు.. అయినా!

నల్లమలలో అమ్రాబాద్ పులుల అభయారణ్యం 2611.39 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో విస్తరించింది. ఇందులో 2,166.37 చదరపు కి.మీ అభయారణ్యం. 445.02 చదరపు కిలో మీటర్ల బఫర్ జోన్‌గా ఏర్పాటు చేశారు. 2008 నుంచి నల్లమలలో ఖనిజ నిక్షేపాల కోసం అన్వేషణ మొదలు పెట్టారు. అప్పట్లో డీబీర్ అనే ఎమ్మెన్సీకి కేంద్ర ప్రభుత్వం ఈ అన్వేషణ బాధ్యత అప్పగిస్తే అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డి దీన్ని నిలిపివేశారు. అన్ని రాజకీయ పార్టీలూ కేంద్రం నిర్ణయంపై ఆందోళనలు నిర్వహించాయి. అప్పుడు కాస్త వెనక్కు తగ్గినట్లు అనిపించినా.. 2012 మే నెలలో అమ్రాబాద్ మండలంలోని తిర్మలాపూర్ (బీకే)లో వ్యవసాయ పొలాల వద్ద అడవి ప్రాంతంలో 27 బోర్లు వేశారు. బోర్లు ఉచితంగా వేస్తున్నారని రైతులు సంతోషపడ్డారు. అసలు విషయం తెలియడంతో బోరు బావుల తవ్వకాలను అడ్డుకొని బోరు వాహనాలపై దాడి చేశారు. అయితే యురేనియం కోసం నిర్వహించిన సర్వే సత్ఫలితాలు ఇవ్వడంతో దానికి కొనసాగింపుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల అనుమతితోనే అటవీశాఖ ముసుగులో 2017 మే, జూన్ నెలలో పదర మండలం ఉడిమిళ్ల, పదర, మన్ననూర్ తదితర ప్రాంతాల్లో సర్వే నిర్వహించి చెట్ల కొలతలు చేపట్టారు.

అస్తిత్వం కోల్పోనున్న చెంచులు

నల్లమలలో 112 చెంచుపెంటల్లో దాదాపు 12వేల మంది చెంచులు నివసిస్తున్నారు. యురేనియం తవ్వకాలకు అనుమతి ఇవ్వడం వల్ల అడవిని నమ్ముకొని జీవిస్తున్న చెంచులు తమ అస్తిత్వాన్ని కోల్పోయే ప్రమాదం వచ్చి పండింది. వేగంగా అంతరిస్తున్న ఆదిమ జాతుల్లో చెంచులు కూడా ఉన్న నేపథ్యంలో వారి చరిత్ర, సంస్కృతి సంప్రదాయాలను పరిరక్షించాల్సిన సమయంలో యురేనియం తవ్వకాల పేరిట ఆదిమ జాతిని మరింత ప్రమాదంలోకి నెట్టే ప్రయత్నాలతో ప్రజాసంఘాలు, పార్టీలు, చెంచులు మరో పోరాటానికి సిద్ధమవుతున్నారు.

యురేనియం తవ్వకాలతో ప్రభావితమయ్యే గ్రామాలు..

పదర మండలం పరిధిలో: ఉడిమిళ్ల, పెట్రాల్‌చెన్ పెంట, చిట్లంకుంట, చెన్నంపల్లి, వంకేశ్వరం, పదర, కోడోన్‌పల్లి, రాయగండి

అమ్రాబాద్ మండలం పరిధిలో: కుమ్మరోని పల్లి, జంగంరెడ్డిపల్లి, కల్ములోనిపల్లి, తెలుగుపల్లి, మాచారం, మన్ననూర్, ప్రశాంత్‌నగర్ కాలనీ, అమ్రాబాద్. వీటితో పాటు అచ్చంపేట పరిధిలోని ఏజెన్సీ ప్రాంతాలపై ప్రభావం పడే అవకాశం.

18 పంచాయతీలపై పెనుప్రభావం

ఏఎండీ 2017లో అమ్రాబాద్ మండలం తిర్మలాపూర్ (బీకే) ఉడిమిళ్ల, నల్గొండ జిల్లాలోని నారాయణపూర్ అటవీ ప్రాంతంలో సర్వే ఆఫ్ ఇండియా మొత్తం 27బోర్లు వేసింది. అప్పట్లో హైదరాబాద్, బేగంపేట బ్రాంచ్‌కు చెందిన సర్వే ఆఫ్ ఇండియా శాస్త్రవేత్తలు బోర్లు తవ్వకాలు చేపట్టి ప్రతి పది అడుగులకు ఒక మట్టి నమూనాలు సేకరించి ల్యాబ్‌కు పంపించారు. దీంతో నల్లమలలో యురేనియం నిక్షేపాలున్నట్లు నిర్ధారణకు వచ్చారు.

సాక్షి, నాగర్‌కర్నూల్: నల్లమల అటవీప్రాంతంలో యురేనియం అన్వేషణ కోసం ఏఎండీకి సూత్రప్రాయ అంగీకారంతో అమ్రాబాద్, పదర, మండలాల్లో 18 గ్రామ పంచాయతీల్లో యురేనియం తవ్వకాల ప్రభావం పడే అవకాశముంది. దీనిపై ప్రజా సంఘాలు, పార్టీలు మరో ఉద్యమానికి సిద్ధమవుతున్నాయి. చెంచుల అస్తిత్వం, వన్యప్రాణులకు ప్రమాదకరమైన ఇలాంటి నిర్ణయాలను ఉపసం హరించుకోవాలని డిమాండ్లు వస్తున్నాయి. ఈ ప్రాంతంలో యురేనియం నిక్షేపాలు పెద్ద మొత్తంలో ఉన్నాయని భావించిన

అడవిని వదలబోం

తరతరాలుగా ఈ అడవితల్లినే నమ్ముకొని జీవిస్తున్నాం. ఇప్పుడు యురేనియం అంటూ తవ్వకాలు జరుపు తారని అనుకుంటున్నారు. ఏడాదిగా ఇదే మాట నడుస్తున్నది. అడవి తల్లిని నమ్ముకొని బతుకుతున్నం. ఎవరొచ్చినా అడవిని వదిలేది లేదు.

– వీరయ్య, చెంచు, కొమ్మెనపెంట

యురేనియం తవ్వకాలను అడ్డుకుంటాం

నల్లమలలో యురేనియం తవ్వకాలను అడ్డుకుంటాం. యురేనియం పేరుతో అటవీ సంపదను కాజేయాలని చూస్తున్నారు. దీని రేడియేషన్‌తో జీవకోటి మనుగడకు ముప్పు నెలకొంది. దేశంలోనే పెద్దదైన అమ్రాబాద్ రిజర్వుఫారెస్టు, వన్యప్రాణులకు తీవ్ర నష్టంతోపాటు కృష్ణానది జాలాలు కూడా కలుషితమవుతాయి.

– నాసరయ్య (యురేనియం తవ్వకాల వ్యతిరేక పోరాటకమిటీ నాయకులు)

కార్యాచరణ రూపొందిస్తాం

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కార్యకర్తల సమావేశాలు నిర్వహించి యురేనియంపై అభిప్రాయాలు సేకరించాం. త్వరలోనే ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తాం. ప్రతి గ్రామంలో తిరిగి ప్రజలను చైతన్యం చేస్తాం. ఈ ప్రాంత బిడ్డలుగా ఎట్టి పరిస్థితుల్లోనూ యురేనియం తవ్వకాలు జరపనివ్వం. – వంశీకృష్ణ, డీసీసీ అధ్యక్షుడు, నాగర్‌కర్నూల్.

ఓసీలు బీసీలుగా.. బీసీలు ఎస్సీలుగా గజిబిజి గందరగోళం

- మున్సిపాలిటీల్లో తప్పుల తడకగా ఓటర్ల జాబితాలు
- పలుచోట్ల అడ్డగోలుగా వార్డుల విభజన
- కోర్టుకెక్కడంతో పలుమున్సిపాలిటీల ఎన్నికలకు బ్రేక్
- హడావుడి షెడ్యూల్, యంత్రాంగం నిర్లక్ష్యమే కారణం.. స్టే ఇచ్చిన పురపాలికల్లో రాజకీయ నైరాశ్యం

సాక్షి, హైదరాబాద్: ఇబ్రహీంపట్నం పురపాలికలో 8-120 ఇంట్లో ఇద్దరు కుటుంబ సభ్యులు మాత్రమే ఉంటుండగా.. 144 ఓటర్లు ఉన్నట్లు నమోదు చేశారు. 8-119 ఇంటిలో నివసిస్తున్న నలుగురిలో ఒకరికే ఓటు ఉండ గా.. ఈ ఇంటి పేరు మీద ఏకంగా 60 ఓట్లను ఎక్కించారు. 6-72లో 102 ఓట్లు, 6-28లో 105 ఓట్లు ఎక్కించారు.హుజూర్‌నగర్ మున్సిపాలిటీలో 6వ వార్డులో ఉండాల్సిన ఓట్లు 7వ వార్డులో, 9వ వార్డులో ఓట్లు 10వ వార్డులో చేర్చారన్న ఆరోపణలున్నాయి. 6, 7, 9, 10, 11 వార్డుల ఓటర్ల జాబితాల తయారీలో అవకతవకలు జరిగాయన్నది స్థానికుల వాదన. ఇది వార్డులు రిజర్వేషన్ల ఖరారుపై కూడా ప్రభావం చూపనుంది. ఇప్పటికే

24 నుంచి ఇంజనీరింగ్

చివరి దశ కౌన్సెలింగ్

- అందుబాటులోకి రానున్న 26 వేల సీట్లు
- మొదటి దశలో ఇంజనీరింగ్‌లో చేరింది 40 వేల లోపే
- మొత్తం 65 వేల సీట్లలో 49 వేల మందికే లభించిన సీట్లు
- కేటాయించిన సీట్లలోనూ మిగిలిపోయినవి 9 వేలకుపైనే

సాక్షి, హైదరాబాద్: ఇంజనీరింగ్ చివరి దశ కౌన్సెలింగ్ నిర్వహణకు ప్రవేశాల కమిటీ షెడ్యూల్ ఖరారు చేసింది. ఈ నెల 24 నుంచి చివరి దశ కౌన్సెలింగ్ నిర్వహించనున్నట్లు ప్రవేశాల కమిటీ కన్వీనర్ నవీన్ మిట్టల్ తెలిపారు. ఇప్పటివరకు ఫీజు చెల్లించనివారు ఈ నెల 24 నుంచి 25 లోగా ఫీజు చెల్లించి ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, సర్టిఫికెట్ల వెరిఫికేషన్ కోసం స్లాట్ బుక్ చేసుకోవాలని సూచించారు. స్లాట్ బుక్ చేసుకున్న విద్యార్థులు ఈ నెల 26న సర్టిఫికెట్ల వెరిఫికేషన్ చేయించుకోవాలని పేర్కొన్నారు. కొత్త వారితోపాటు మొదటి దశలో సీట్లు రాని వారు, సీట్లు వచ్చినా మరింత మెరుగైన కాలేజీల్లో సీట్ల కోసం ఈ నెల 24 నుంచి 27 వరకు వెబ్ ఆప్షన్లు ఇచ్చుకోవచ్చని వెల్లడించారు. వెబ్ ఆప్షన్లు ఇచ్చుకున్న విద్యార్థులకు ఈ నెల 29న సీట్లు కేటాయిస్తామని ప్రవేశాల క్యాంపు అధికారి శ్రీనివాస్ తెలిపారు. సీట్లు పొందిన విద్యార్థులు ఈ నెల 29 నుంచి 31 వరకు ఆన్‌లైన్‌లో ట్యూషన్ ఫీజు చెల్లించి, సెల్ఫ్ రిపోర్టింగ్ చేయాలని తెలిపారు. సెల్ఫ్ రిపోర్టింగ్ చేసిన విద్యార్థులంతా 30, 31 తేదీల్లో ఆయా కాలేజీల్లో చేరాలని సూచించారు.

కాలేజీల్లో చేరిన వారు 40 వేల లోపే..

రాష్ట్రంలోని ఇంజనీరింగ్ కాలేజీల్లో ఇంజనీరింగ్‌లో 65,444 సీట్లు అందుబాటులో ఉండగా, మొదటి దశ కౌన్సెలింగ్‌లో 49,012 మంది విద్యార్థులకు సీట్లు లభించాయి. 16 వేలకు పైగా సీట్లు మిగిలిపోయాయి. ఇక సీట్లు పొందిన వారిలో 40 వేల లోపు మంది మాత్రమే కాలేజీల్లో చేరారు. ఫీజు చెల్లింపు, సెల్ఫ్ రిపోర్టింగ్‌కు ఇచ్చిన గడువు బుధవారంతో ముగిసింది. దీంతో మొదటి దశ కౌన్సెలింగ్‌లో సీట్లు పొందిన వారిలోనూ 9 వేల మందికిపైగా విద్యార్థులు కాలేజీల్లో చేరలేదు. దీంతో చివరి దశ కౌన్సెలింగ్‌లో 26 వేలకు పైగా ఇంజనీరింగ్ సీట్లు అందుబాటులోకి రానున్నట్లు ప్రవేశాల క్యాంపు అధికారులు లెక్కలు వేశారు.

28 జిల్లాల్లో వర్షాభావం

- రెండు జిల్లాల్లో కరువు ఛాయలు
- ఇప్పటికీ సగానికే పరిమితమైన ఖరీఫ్ సాగు
- అన్నింటికంటే ఎక్కువగా 78 శాతానికి చేరుకున్న పత్తి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో 28 జిల్లాల్లో వర్షాభావ పరిస్థితులు నెలకొన్నట్లు వ్యవసాయశాఖ వెల్లడించింది. ఈ మేరకు బుధవారం సర్కారుకు ఒక నివేదిక సమర్పించింది. ఖమ్మం, నల్లగొండ జిల్లాల్లో తీవ్ర వర్షాభావం నెలకొందని తెలిపింది. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా ఈ సీజన్‌లో 38 శాతం లోటు వర్షపాతం నమోదైంది. ఇదిలావుంటే వర్షాలు సమృద్ధిగా కురవకపోవడంతో పంటల సాగు నెమ్మదించింది. ఇప్పటివరకు 52 శాతం విస్తీర్ణంలో మాత్రమే పంటలు సాగైనట్లు నివేదించింది. ఖరీఫ్ సాధారణ సాగు విస్తీర్ణం 1.08 కోట్ల ఎకరాలకు గాను 55.98 లక్షల ఎకరాల్లో వివిధ పంటలు సాగయ్యాయి. దీంట్లో అత్యధికంగా పత్తి 33.43 లక్షల (78%) ఎకరాల్లో వేశారు. వరినాట్లు కూడా ఇంకా పుంజుకోలేదు. ఈ ఖరీఫ్‌లో 23.83 లక్షల ఎకరాల్లో వరి సాగవుతుందని అంచనా ఉండగా, ఇప్పటివరకు కేవలం 2.85 లక్షల (12%) ఎకరాల్లో మాత్రమే నాట్లు వేశారు. వర్షాలు లేకపోవడం, భూగర్భ జలాలు ఇంకిపోవడంతో బోర్లు ఎండిపోయి రైతులు వరిసాగుకు దూరంగా ఉంటున్నారని వ్యవసాయాధికారులు చెబుతున్నారు. అదే సమయంలో ప్రాజెక్టుల ద్వారా నీరు వచ్చేది కూడా అనుమానంగా ఉండటంతో వేచిచూస్తున్నారని అంటున్నారు. ఆహార పంటల సాగు విస్తీర్ణం కూడా ఆందోళనకరంగా ఉంది. సాధారణంగా 47.69 లక్షల ఎకరాల్లో ఆహార పంటల సాగు కావాలి. కానీ 15.63 లక్షల (33%) ఎకరాల్లో సాగైనట్లు వ్యవసాయ శాఖ నివేదిక చెబుతోంది. మరోవైపు ప్రత్యామ్నాయ ప్రణాళికను ప్రకటించిన వ్యవసాయశాఖ అందుకు తగిన విధంగా విత్తనాలు ఇంకా ఏర్పాటు చేయలేదని తెలిసింది. ఏ జిల్లాకు ఎంత అవసరమో ఇంకా లెక్క తేల్చలేదు. దీంతో రైతులు ఎప్పుడు స్వల్పకాలిక విత్తనాలు కొనుగోలు చేసి, సాగుకు ఉపక్రమిస్తారో అంతుబట్టడంలేదు.

టెస్కో చైర్మన్‌గా చింత ప్రభాకర్

సాక్షి, హైదరాబాద్: తెలంగాణ చేనేత సహకార సంస్థ టెస్కో తొలి చైర్మన్‌గా సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే చింత ప్రభాకర్‌ను నియమిస్తూ సీఎం కేసీఆర్ నిర్ణయం తీసుకున్నారు. ప్రభాకర్ నియామకానికి సంబంధించి ఒకటి, రెండు రోజుల్లో అధికారికంగా ఉత్తర్వులు వెలువడే అవకాశం ఉంది. రాష్ట్ర విభజన అనంతరం ఆప్కో నుంచి విడిపోయి తర్వాత టెస్కో అవతరించింది.

బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్

రాష్ట్రవ్యాప్తంగా అమలుకు ప్రభుత్వం యోచన

సాక్షి, హైదరాబాద్: సర్వైకల్ కేన్సర్ నివారణకు రాష్ట్రవ్యాప్తంగా బాలికలకు హెచ్‌పీవీ వ్యాక్సిన్ ఇవ్వాలని ప్రభుత్వం యోచిస్తోంది. ఈ మేరకు రాష్ట్రంలో కేన్సర్ విస్తరణ, అరికట్టాల్సిన అవసరంపై ఎంఎన్‌జే కేన్సర్ ఆస్పత్రి డాక్టర్లు ప్రభుత్వానికి ఓ నివేదిక అందజేశారు. ప్రభుత్వ వ్యాక్సినేషన్ ప్రోగ్రాంలో హెచ్‌పీవీ వ్యాక్సిన్ చేర్చాలని సూచించారు. అంతేకాదు, ప్రభుత్వ డాక్టర్లు, ఆరోగ్య కార్యకర్తలకు సర్వైకల్ కేన్సర్ స్క్రీనింగ్‌పై తరగతులను నిర్వహించనున్నారు. కేన్సర్‌ను సులభంగా గుర్తించే (డయాగ్నైజ్) పద్ధతులపై నిపుణులతో శిక్షణ ఇప్పించనున్నారు. ప్రపంచవ్యాప్తంగా మహిళలను బాధిస్తున్న రోగాల్లో సర్వైకల్ కేన్సర్ ఒకటి. మన దేశంలో ప్రతి సంవత్సరం 60 వేల మందికి పైగా ఈ కేన్సర్‌తో మరణిస్తున్నారు. ఏటా సగటున 97 వేల మంది మహిళలు ఈ వ్యాధి బారిన పడుతున్నారు. మన రాష్ట్రంలోనూ సర్వైకల్ కేన్సర్ ప్రభావం ఉంది. నాన్ కమ్యూనికేబుల్ డిసీజెస్‌లో భాగంగా చేపడుతున్న సర్వేలో సర్వైకల్ కేన్సర్ స్క్రీనింగ్ కూడా చేస్తున్నారు. ఇప్పటివరకు 7వేల అనుమానిత కేసులను గుర్తించారు. దీనిపై గతంలో ఎంఎన్‌జే కేన్సర్ ఆస్పత్రి బృందాలు పలు ప్రాంతాల్లో స్క్రీనింగ్ నిర్వహించి, వ్యాధి విస్తరిస్తున్నట్లు గుర్తించాయి. సెక్సువల్ ఇన్‌ఫెక్షన్‌తో సోకే హ్యూమన్ పాపిలోమా వైరస్ (హెచ్‌పీవీ) సర్వైకల్ కేన్సర్‌కు దారి తీస్తుంది. ఈ వైరస్‌ను టీకాలతో కంట్రోల్ చేయొచ్చు. ఈ నేపథ్యంలోనే బాలికలకు వ్యాక్సిన్ ఇవ్వడం ద్వారా సర్వైకల్ కేన్సర్‌ను ఎదుర్కోవాలని భావిస్తున్నారు. ఈ టీకాపై ఉన్న అపోహతో ఇప్పటివరకు ఇండియాలో ప్రవేశపెట్టలేదు. ఇటీవల ఈ టీకాను మధ్యప్రదేశ్ ప్రభుత్వం స్టేట్ ఇమ్యునైజేషన్ షెడ్యూల్‌లో చేర్చింది. త్వరలోనే అక్కడ వ్యాక్సినేషన్ ప్రారంభించనున్నట్లు రాష్ట్ర ఆరోగ్యశాఖ అధికారులు తెలిపారు.

నార్మ్‌కు అవార్డుల పంట



సాక్షి, హైదరాబాద్: భారత వ్యవసాయ పరిశోధన సంస్థ (ఐసీఏఆర్) సంస్థాగత పోటీలలో హైదరాబాద్‌లోని జాతీయ వ్యవసాయ పరిశోధన కేంద్రం (నార్మ్)కు 3 అవార్డులు దక్కాయి. ఐసీఏఆర్ 91వ వ్యవస్థాపక దినోత్సవం సందర్భంగా న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో బెస్ట్ సైంటిఫిక్ పబ్లికేషన్ ఇన్ హిందీలో మొదటి బహుమతిని హైదరాబాద్ నార్మ్ డైరెక్టర్ డా. సీహెచ్ శ్రీనివాసరావు అందుకున్నారు. అలాగే అడ్మినిస్ట్రేషన్ విభాగంలో రుక్మిణి అమ్మాళ్ (స్కిల్డ్ సపోర్ట్ స్టాఫ్), సరోజ (బెస్ట్ వర్కర్) అవార్డులు అందుకున్నారు.

తెలంగాణ ప్రభుత్వము
రెవెన్యూ (భూసేకరణ) శాఖ
ఫారం-సి (ప్రాథమిక నోటిఫికేషన్)
(భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు (తెలంగాణ సవరణ) చట్టం 2016 (చట్టము నం. 21/2017) ద్వారా సవరించబడిన భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనకు పారదర్శకత మరియు హేతు బద్ధమైన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013, సెక్షన్ 11(1) మరియు 10ఎ మినహాయింపు అనుసరించి) (రూల్ 6/12 చూడుము)
కలెక్టర్ ఫైల్ నెం. డి1/1285/2019 తేది : 06.07.2019
ఆర్.డి.ఓ./భూసేకరణ అధికారి, ఫైల్ నెం. డి/74/2019 తేది : 24.05.2019
గజట్ నెం. 232/2019 తేది : 25.05.2019
తెలంగాణ ప్రభుత్వము / జిల్లా కలెక్టర్, సిద్దిపేట గారి ఆదేశానుసారం దిగువ నిర్దిష్ట వరదిన సిద్దిపేట జిల్లాలోని, నంగునూర్ మండలములోని నంగునూర్ గ్రామములో ఉన్న భూమి విస్తీర్ణం ఎ. 18.13 గుంటలు ప్రజా ప్రయోజన నిమిత్తం అనగా కాకతీశ్వరం ప్రాజెక్ట్ రంగనాయకుల సాగర్ యొక్క కుడి కాలువ నిర్మాణ నిమిత్తము కొరకు ఈ దిగువ చూపిన భూమి అవసరం అయి ఉన్నదని భావించినందున భూసేకరణ పునరుపాధి, పునరావాస కల్పనలో పారదర్శకత మరియు హేతుబద్ధమయిన పరిహారాన్ని పొందే హక్కు చట్టం 2013 లోని సెక్షన్ 11(1) అనుసరించి ప్రకటన జారీ చేయడమైనది.
కావున సిద్దిపేట జిల్లా నంగునూర్ మండలములోని నంగునూర్ గ్రామములో విస్తీర్ణం ఎ. 18.13 గుంటలు గల భూమి యొక్క వివరములు, ఈ క్రింద చూపిన వారికి భూసేకరణ పనుల ప్రారంభ నిమిత్తం, నోటిఫికేషన్ జారీ చేయడమైనది.
షెడ్యూల్
గ్రామము : నంగునూర్ మండలము : నంగునూర్ జిల్లా : సిద్దిపేట

క్రమ సంఖ్య	సర్వే నెం.	భూమి రకం	సర్వే / బ్లాక్ నెం.	విస్తీర్ణం ఎ.గుంటలు	పట్టాదారు పేరు, తండ్రి / భర్త పేరు	అనుభవదారు పేరు	పట్టాలు: తూర్పు	పడమర	ఉత్తరము	దక్షిణము	ఇతర వివరములు
1	771/97	మెట్ట	పట్టా	0.01	పెద్దని పోచవ్వ భర్త మల్లయ్య	పెద్దని పోచవ్వ భర్త మల్లయ్య	771	771	771	771	
2	771/97/1	మెట్ట	పట్టా	0.25	పెద్దని లక్ష్మి భర్త ఎల్లయ్య	పెద్దని లక్ష్మి భర్త ఎల్లయ్య	771	771	771	771	
3	771/95/1	మెట్ట	పట్టా	0.23	పాపిగారి కిష్టయ్య తండ్రి బాలరాజు	పాపిగారి కిష్టయ్య తండ్రి బాలరాజు	771	771	771	771	
4	771	మెట్ట	పట్టా	0.02	రోడ్	రోడ్	771	771	771	771	
5	771/97	మెట్ట	పట్టా	0.15	పెద్దని పోచవ్వ భర్త మల్లయ్య	పెద్దని పోచవ్వ భర్త మల్లయ్య	771	771	771	771	
6	771/1/5	మెట్ట	పట్టా	0.27	దేవులపల్లి కొమ్మకృష్ణ తండ్రి ఎల్లయ్య	దేవులపల్లి కొమ్మకృష్ణ తండ్రి ఎల్లయ్య	771	771	771	771	
7	771/14/1	మెట్ట	పట్టా	0.06	తివన్న గారి రాజవ్వ భర్త రాజయ్య	తివన్న గారి రాజవ్వ భర్త రాజయ్య	771	771	771	771	
8	771/2/2	మెట్ట	పట్టా	0.12	కందికట్ల దేవవ్వ భర్త బుచ్చయ్య	కందికట్ల దేవవ్వ భర్త బుచ్చయ్య	771	771	771	771	
9	771/160	మెట్ట	పట్టా	0.25	దేవులపల్లి కట్ట ఎల్లవ్వ భర్త రామయ్య	దేవులపల్లి కట్ట ఎల్లవ్వ భర్త రామయ్య	771	771	771	771	
10	771/18	మెట్ట	పట్టా	0.04	దేవులపల్లి భారతి లక్ష్మి భర్త విజ్ఞపతి	దేవులపల్లి భారతి లక్ష్మి భర్త విజ్ఞపతి	771	771	771	771	
11	771/82	మెట్ట	పట్టా	0.10	బొక్కల లక్ష్మణ్ తండ్రి మల్లయ్య	బొక్కల లక్ష్మణ్ తండ్రి మల్లయ్య	771	771	771	771	
12	771/160	మెట్ట	పట్టా	0.11	దేవులపల్లి కట్ట ఎల్లవ్వ భర్త రామయ్య	దేవులపల్లి కట్ట ఎల్లవ్వ భర్త రామయ్య	771	771	771	771	
13	771/5/9	మెట్ట	పట్టా	0.21	పెర్మని వెంకటయ్య తండ్రి రాజయ్య	పెర్మని వెంకటయ్య తండ్రి రాజయ్య	771	771	771	771	
14	771/84	మెట్ట	పట్టా	0.01	దేవులపల్లి మీనవ్వ భర్త రాజయ్య	దేవులపల్లి మీనవ్వ భర్త రాజయ్య	771	771	771	771	
15	771	మెట్ట	పట్టా	0.20	ఇతరులు	దేవులపల్లి కట్ట ఎల్లవ్వ భర్త రామయ్య	771	771	771	771	
16	771/2/2	మెట్ట	పట్టా	0.11	దేవులపల్లి పెంటయ్య తండ్రి సాయిలు	దేవులపల్లి పెంటయ్య తండ్రి సాయిలు	771	771	771	771	
17	771/152	మెట్ట	పట్టా	0.07	తివన్న గారి చంద్రయ్య తండ్రి భూమయ్య	తివన్న గారి చంద్రయ్య తండ్రి భూమయ్య	771	771	771	771	
18	771/14/1	మెట్ట	పట్టా	0.07	తివన్న గారి రాజవ్వ భర్త రాజయ్య	తివన్న గారి రాజవ్వ భర్త రాజయ్య	771	771	771	771	
19	771/113/1	మెట్ట	పట్టా	0.02	దేవులపల్లి అంకి రెడ్డిపల్లి శోభ భర్త కనుకయ్య	దేవులపల్లి అంకి రెడ్డిపల్లి శోభ భర్త కనుకయ్య	771	771	771	771	
20	771/113/2	మెట్ట	పట్టా	0.04	అంకిరెడ్డిపల్లి లక్ష్మి భర్త బాల రాజు	అంకిరెడ్డిపల్లి లక్ష్మి భర్త బాల రాజు	771	771	771	771	
21	771/8	మెట్ట	పట్టా	0.07	కొమ్మనగారి జయవ్వ భర్త కొమ్మయ్య	కొమ్మనగారి జయవ్వ భర్త కొమ్మయ్య	771	771	771	771	
22	771/11/8	మెట్ట	పట్టా	0.10	కొమ్మనగారి ఎల్లవ్వ భర్త నర్సయ్య	కొమ్మనగారి ఎల్లవ్వ భర్త నర్సయ్య	771	771	771	771	
23	771/11/9	మెట్ట	పట్టా	0.10	దేవులపల్లి పర్వరాములు కనుకవ్వ భర్త కొమురయ్య	దేవులపల్లి పర్వరాములు కనుకవ్వ భర్త కొమురయ్య	771	771	771	771	
24	-	మెట్ట	పట్టా	0.10	ఇతరులు	దేవులపల్లి పర్వరాముల వువ్వు భర్త కనుకయ్య	771	771	771	771	
25	771/10/1	మెట్ట	పట్టా	0.13	దేవులపల్లి బాలవ్వ భర్త రాజయ్య	దేవులపల్లి బాలవ్వ భర్త రాజయ్య	771	771	771	771	
26	771/11/14/1	మెట్ట	పట్టా	0.07	దేవులపల్లి కనుకయ్య తండ్రి నర్సయ్య	దేవులపల్లి కనుకయ్య తండ్రి నర్సయ్య	771	771	771	771	
27	771/154	మెట్ట	పట్టా	0.08	పిట్టల కనుకయ్య తండ్రి ఐలయ్య	పిట్టల కనుకయ్య తండ్రి ఐలయ్య	771	771	771	771	
28	771/11/14/2	మెట్ట	పట్టా	0.08	దేవులపల్లి బాలరాజు తండ్రి నర్సయ్య	దేవులపల్లి బాలరాజు తండ్రి నర్సయ్య	771	771	771	771	
29	771/153	మెట్ట	పట్టా	0.07	పాపిగారి వజ్రవ్వ భర్త రాజయ్య	పాపిగారి వజ్రవ్వ భర్త రాజయ్య	771	771	771	771	
30	771	మెట్ట	పట్టా	0.03	రోడ్	రోడ్	771	771	771	771	
31	771	మెట్ట	పట్టా	0.15	ఇతరులు	1.బాలరాజు తండ్రి రామయ్య 2.కనుకయ్య తండ్రి రామయ్య	771	771	771	771	
32	771	మెట్ట	పట్టా	1.06	ప్రభుత్వ భూమి	ప్రభుత్వ భూమి	771	771	771	771	
33	648/ఈ	మెట్ట	పట్టా	0.26	వల్లపు వెంకటయ్య	వల్లపు వెంకటయ్య	647	649	648	649	
34	647	మెట్ట	పట్టా	0.25	ఇతరులు	వల్లపు వెంకటయ్య	647	649	648	649	
35	651	మెట్ట	పట్టా	0.36	వల్లపు వెంకటయ్య	వల్లపు వెంకటయ్య	652	650	652	650	
36	656	మెట్ట	పట్టా	0.05	ఇతరులు	దేవులపల్లి బాలవ్వ భర్త బాలయ్య	657	658	658	655	
37	656/ఈ4	మెట్ట	పట్టా	0.22	వానరాశి యాదవ్వ భర్త దుర్గయ్య	వానరాశి యాదవ్వ భర్త దుర్గయ్య	657	658	658	655	
38	656	మెట్ట	పట్టా	0.01	ఇతరులు	దేవులపల్లి భుచ్చయ్య తండ్రి రాజయ్య	657	658	658	655	
39	656	మెట్ట	పట్టా	0.25	ఇతరులు	దేవులపల్లి కనుకయ్య తండ్రి రాజయ్య	657	658	658	655	
40	656	మెట్ట	పట్టా	0.13	ఇతరులు	దేవులపల్లి కిష్టయ్య తండ్రి రాజయ్య	657	658	658	655	
41	656	మెట్ట	పట్టా	0.05	ఇతరులు	వడ్డే ఎల్లయ్య తండ్రి లక్ష్మయ్య	657	658	658	655	
42	657	మెట్ట	పట్టా	0.05	ఇతరులు	తుపాకుల నర్సిములు తండ్రి రామయ్య	658	659	658	656	
43	657	మెట్ట	పట్టా	0.04	ఇతరులు	గొరటోయిన రాములు తండ్రి లింగయ్య	658	659	658	656	
44	657	మెట్ట	పట్టా	0.05	ఇతరులు	గొరటోయిన రాజు తండ్రి కనుకయ్య	658	659	658	656	
45	657	మెట్ట	పట్టా	0.03	ఇతరులు	గొరటోయిన సాంబయ్య తండ్రి చంద్రయ్య	658	659	658	656	
46	657	మెట్ట	పట్టా	0.03	ఇతరులు	దండబోయిన పోచయ్య తండ్రి రామయ్య	658	659	658	656	
47	657/ఆ/1	మెట్ట	పట్టా	0.02	నీల భూమయ్య బక్కయ్య	నీల భూమయ్య బక్కయ్య	658	659	658	656	
48	658	మెట్ట	పట్టా	0.01	ఇతరులు	తుపాకుల నర్సవ్వ భర్త సత్తయ్య	659	657	656	655	
49	658/ఆ/2	మెట్ట	పట్టా	0.06	నీల భూమయ్య బక్కయ్య	నీల భూమయ్య బక్కయ్య	659	657	656	655	
50	627	మెట్ట	పట్టా	0.02	ఇతరులు	గొరటోయిన శంకరయ్య తండ్రి పాపయ్య	625	628	626	629	
51	627/ఆ/2	మెట్ట	పట్టా	0.02	గొరటోయిన సులోచన భర్త వెంకటేష్	గొరటోయిన సులోచన భర్త వెంకటేష్	625	628	626	629	
52	627/ఆ/4	మెట్ట	పట్టా	0.02	గొరటోయిన ఐలకనకయ్య తండ్రి రామయ్య	గొరటోయిన ఐలకనకయ్య తండ్రి రామయ్య	625	628	626	629	
53	627/ఆ/5	మెట్

పార్టీని మీరే కాపాడాలి

సోనియాకు తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ల లేఖ

సాక్షి, హైదరాబాద్: ప్రస్తుత పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీని కాపాడే బాధ్యతలను తీసుకోవాలని తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ నేతలు సోనియాగాంధీని కోరారు. ఈ మేరకు పార్టీ సీనియర్ నేతలు మర్రి శశిధర్‌రెడ్డి, వి.హనుమంతరావు, ఎం.కోదండరెడ్డి, ఎస్. చంద్రశేఖర్, బి.కమలాకర్, ఎ.శ్యాంమోహన్, జి.నిరంజన్‌లు బుధవారం ఆమెకు లేఖ రాశారు. ప్రత్యేక రాష్ట్ర ఏర్పాటుతో తెలంగాణ ప్రజల దశాబ్దాల కలను సాకారం చేసినప్పటికీ వరుసగా రెండుసార్లు పార్టీ ఓటమి పాలైందని ఆ లేఖలో తెలిపారు. ఆ తర్వాత జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో మూడు స్థానాల్లో విజయం సాధించినా, బీజేపీ కూడా నాలుగు చోట్ల విజయం సాధించడంతో రాష్ట్రంలో కాంగ్రెస్ పరిస్థితి మెరుగుపడినట్లు శ్రేణులు భావించడం లేదని పేర్కొన్నారు. ఈ దశలోనే పార్టీ చీఫ్‌గా రాహుల్‌గాంధీ వైదొలగడంతో పరిస్థితి మరింత గందరగోళంగా మారిందని తెలిపారు. ఇలాంటి పరిస్థితుల్లో తాత్కాలికంగా పార్టీ అధ్యక్షుడిని నియమించాలని, యూపీఏ చైర్‌పర్సన్‌గా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించిన సోనియానే పార్టీ రక్షించే చర్యలకు పూనుకోవాలని ఆ లేఖలో సీనియర్ నేతలు కోరారు.

కేసీఆర్‌కు ఏమీ పట్టడం లేదు: సంపత్

సాక్షి, హైదరాబాద్: ముఖ్యమంత్రి కేసీఆర్‌కు ఎన్నికలు, రాజకీయాలు తప్ప మిగిలినవి ఏవీ పట్టడం లేదని ఏఐసీసీ కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే ఎస్.సంపత్‌కుమార్ విమర్శించారు. బుధవారం గాంధీభవన్‌లో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో రైతుల పరిస్థితి దయనీయంగా ఉందని, వర్షాలు లేక కరువు తాండవిస్తున్నా కేసీఆర్ పట్టించుకోవడం లేదన్నారు. శాసనసభకు కళంకం తెచ్చేలా కేసీఆర్ వ్యవహరిస్తున్నారని, అసెంబ్లీలో బిల్లులపై పూర్తిస్థాయిలో స్వేచ్ఛగా చర్చలు జరిపే పరిస్థితి కూడా లేదని చెప్పారు. కేసీఆర్ పాలనలో అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న తీరు దారుణంగా ఉందని, తన రాజరికపు ధోరణితో అసెంబ్లీని కూడా ఆయన కుటుంబ వ్యవహారంగా మార్చివేశారని సంపత్ విమర్శించారు.

అసెంబ్లీలో ప్రజా సమస్యలపై చర్చించాలి

- బీజేపీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు
- పార్టీలో చేరిన లోక్‌సత్తా, టీజేఎస్ సీనియర్ నేతలు

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రజలు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై ఈ అసెంబ్లీ సమావేశాల్లో చర్చించాలని బీజేపీ ఎమ్మెల్సీ రాంచందర్‌రావు డిమాండ్ చేశారు. లోక్‌సత్తా, టీజేఎస్ పార్టీల్లో గతంలో పనిచేసిన సీనియర్ నేతలు శ్రీనివాసరావు, పాండురంగారావు తమ అనుచరులతో బుధవారం బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఎమ్మెల్సీ, బీజేపీ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు రాంచందర్‌రావు, ప్రధాన కార్యదర్శి గౌతంరావు వారికి పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. అనంతరం రాంచందర్‌రావు మాట్లాడుతూ.. బీజేపీలో విలువలకు ప్రాధాన్యం ఉంటుందని, అందుకే మేధావులంతా తమ పార్టీలో చేరుతున్నారన్నారు. అంబర్‌పేట్ లోనూ టీఆర్ఎస్ నేతలు బీజేపీలో చేరారన్నారు. రాష్ట్రంలో ప్రభుత్వానికి ప్రజా సంక్షేమ కార్యక్రమాలపై దృష్టి లేదన్నారు. ప్రజలు వ్యతిరేకించినా సచివాలయాన్ని కూల్చుతామంటున్నారన్నారు. ఇంకా 50 ఏళ్లు ఉండే భవనాలను కూల్చి రూ.500 కోట్లతో కొత్తవి కడతామంటున్నారని, ఈ నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. వర్షాలు లేక కరువుతో ప్రజలు అల్లాడుతున్నారని, ఈ నెల 18, 19 తేదీల్లో జరిగే అసెంబ్లీ సమావేశాల్లో దీనిపై చర్చించాలన్నారు. ప్రజా సమస్యలపై చర్చించేందుకు అసెంబ్లీ సమావేశాలను పొడిగించాలని కోరారు.

'ప్రైవేటు' నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి

సాక్షి, హైదరాబాద్: రాష్ట్రంలో ప్రైవేటు విశ్వవిద్యాలయాల ఏర్పాటు నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని సీఎం కేసీఆర్‌కు సీపీఐ కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి విజ్ఞప్తి చేశారు. దేశవ్యాప్తంగా పరిశీలిస్తే రాష్ట్ర సగటు అక్షరాస్యత తక్కువగా ఉందని, ప్రైవేటు వర్సిటీలను నెలకొల్పితే బడుగు, బలహీన వర్గాల ప్రజలకు విద్య భారమవుతుందని సీఎంకు రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. ఈ నిర్ణయం కారణంగా పిల్లల చదువు ఖర్చు పెరిగి పేదల నడ్డి విరిగినట్లు అవుతుందని, ఈ నిర్ణయాన్ని పునఃసమీక్షించాలని కోరారు. ఖమ్మంలోని బాలికల వసతి గృహంలో స్పందన అనే విద్యార్థిని కరెంట్ షాక్‌తో మరణించడం దారుణమని, బాధ్యులైన అధికారులపై క్రిమినల్ కేసు పెట్టాలని డిమాండ్ చేశారు. వెంటనే గురుకులాలకు పక్కా భవనాలు, కనీస వసతులు కల్పించాలని కోరారు.

అసెంబ్లీ సమావేశాల ఏర్పాట్లపై స్పీకర్ సమీక్ష

సాక్షి, హైదరాబాద్: రెండు రోజుల పాటు జరిగే శాసనసభ, శాసన మండలి సమావేశాల నిర్వహణపై అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాస్‌రెడ్డి బుధవారం సమీక్ష నిర్వహించారు. శాసనసభ ఆవరణలోని స్పీకర్ చాంబర్‌లో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో శాసన మండలి వైస్ చైర్మన్ నేతి విద్యాసాగర్, అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ పద్మారావు గౌడ్, డీజీపీ మహేందర్‌రెడ్డి పాల్గొన్నారు. శాసన సభ సమావేశాల సందర్భంగా భద్రతా ఏర్పాట్లపై పోలీసు అధికారులతో స్పీకర్ సమీక్ష నిర్వహించారు. సమావేశాల నిర్వహణలో ఇబ్బందులు తలెత్తకుండా తగినంత మంది పోలీసు సిబ్బందిని నియమించాలని తెలిపారు. శాంతి భద్రతల పరిరక్షణతోపాటు శాసనసభ పరిసరాల్లో వాహనదారులు, సామాన్య ప్రజలకు ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేయాలని స్పీకర్ సూచించారు. పోలీసు విభాగం తరపున చేపట్టిన భద్రతా ఏర్పాట్లను డీజీపీ వివరించారు. ఈ సమావేశంలో శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి వేముల ప్రశాంత్‌రెడ్డి, శాసనసభ కార్యదర్శి డాక్టర్ నర్సింహాచార్యులు, హోం శాఖ ముఖ్య కార్యదర్శి రాజీవ్ త్రివేది, నగర పోలీసు కమిషనర్ అంజనీ కుమార్ పాల్గొన్నారు.

ప్రతిభావంతులను ప్రోత్సహిస్తాం: కొప్పుల

సాక్షి, హైదరాబాద్: ప్రతిభావంతులైన విద్యార్థులను ప్రభుత్వం ప్రత్యేకంగా ప్రోత్సహిస్తుందని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్ తెలిపారు. గిరిజనుల విద్యా ప్రగతికి ప్రభుత్వం ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తోందన్నారు. పదో తరగతిలో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి 10 పాయింట్లు సాధించిన పదిహేను మంది ఆశ్రమ పాఠశాల విద్యార్థులకు బుధవారం నాక్ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన కార్యక్రమంలో ఒక్కొక్కరికి రూ.50వేల చొప్పున అవార్డులు అందించారు. ఈ సందర్భంగా కొప్పుల మాట్లాడుతూ విద్యావకాశాలను పెంచడంతోనే సామాజిక, ఆర్థిక ప్రగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ప్రతిభ ఉండి ఆర్థిక స్తోమత లేని వారి కోసం గిరిజన సంక్షేమ శాఖ ఆశ్రమ పాఠశాలలను ఏర్పాటు చేసిందని తెలిపారు. సామాజిక అంతరాలను పాఠశాల స్థాయిలోనే తొలగించి ప్రతి విద్యార్థికి ఆర్థిక న్యాయాన్ని అందించాలనే లక్ష్యంతో సీఎం కేసీఆర్ సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారన్నారు. గురుకులాల్లో కేజీ టు పీజీ వరకు ఉచిత నిర్బంధ విద్యను అమలు చేస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎక్కా, కమిషనర్ క్రిస్టినా జెడ్ చోంగ్తూ, అదనపు సంచాలకుడు సర్వేశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'కొత్త చట్టం గురించి ప్రజలకు చెప్పాలి'



సాక్షి, హైదరాబాద్: కొత్త మున్సిపల్ చట్టాల్లో ఉన్న అంశాలు ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందని బీజేపీ ప్రధాన కార్యదర్శి చింతా సాంబమూర్తి అన్నారు. బుధవారం బీజేపీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కొత్త మున్సిపల్ చట్టం కోసం శాసనసభ సమావేశాలు ఏర్పాటు చేస్తూనే మరోవైపు ఎన్నికల తేదీలను ప్రకటించే ప్రక్రియ జరుగుతుందన్నారు. నిపుణుల సలహాలు, సూచనలు తీసుకోకుండా కొత్త చట్టం తేవడం వల్ల భవిష్యత్తులో సమస్యలు తలెత్తే అవకాశం ఉందని చెప్పారు. ప్రతిపక్షాలను ఎలాగూ పట్టించుకోవడం లేదని, కనీసం టీఆర్ఎస్ ఎమ్మెల్యేల సలహాలు అయినా తీసుకోవాలని సూచించారు. ఈఎస్ఐ ఆసుపత్రిలో జరిగిన అవినీతిపై టీఆర్ఎస్ నేతలు ఎందుకు స్పందించడంలేదని సాంబమూర్తి ప్రశ్నించారు.

నేటి నుంచి అసెంబ్లీ

- నేడు, రేపు శాసనసభ.. రేపు మండలి సమావేశాలు
- మున్సిపల్ చట్టాల బిల్లుకు లభించనున్న ఆమోదం

సాక్షి, హైదరాబాద్: నేటి నుంచి రెండు రోజుల పాటు రాష్ట్ర శాసనసభ ప్రత్యేక సమావేశాలు జరగనున్నాయి. గురువారం ఉదయం 11 గంటలకు పబ్లిక్ గార్డెన్స్‌లోని అసెంబ్లీ హాల్లో శాసనసభ సమావేశం ప్రారంభం కానుంది. పురపాలనలో సమూల ప్రక్షాళన కోసం రాష్ట్ర ప్రభుత్వం రూపొందించిన కొత్త మున్సిపల్ చట్టాల బిల్లును శాసన సభలో ప్రవేశపెట్టిన అనంతరం సమావేశాన్ని మరుసటి రోజుకు వాయిదా వేయనున్నారు. శుక్రవారం శాసనసభలో చర్చ నిర్వహించి మున్సిపల్ చట్టాల బిల్లును ఆమోదించనున్నారు. శుక్రవారం మధ్యాహ్నం 2 గంటలకు కౌన్సిల్ హాల్‌లో శాసన మండలి సమావేశం నిర్వహించి ఈ బిల్లుకు ఆమోదం తెలపనున్నారు. మున్సిపల్ చట్టాల బిల్లులతో పాటు మరో నాలుగు ఆర్డినెన్స్‌ల బిల్లులను సైతం ప్రవేశపెట్టి ఆమోదించనున్నారు. ప్రధానంగా మున్సిపల్ చట్టాల బిల్లును ఆమోదించేందుకు శాసనసభ సమావేశాన్ని నిర్వహిస్తున్నందున ప్రశ్నోత్తరాలు, జీరో అవర్ వంటి ప్రొసీడింగ్‌లతో సంబంధం లేకుండా కేవలం ఎజెండాలోని అంశాలపై మాత్రమే చర్చకు అనుమతించనున్నారు. మున్సిపల్ చట్టం అమలులోకి వచ్చిన తర్వాత ఆగస్టు మొదటి వారంలో ఎన్నికలు నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలు చేస్తోంది.

కాంగ్రెస్ ఎమ్మెల్యేల స్థానాల్లో మార్పు?

సాక్షి, హైదరాబాద్: రెండ్రోజుల పాటు జరిగే అసెంబ్లీ ప్రత్యేక సమావేశాల్లో కాంగ్రెస్ ఎమ్మెల్యేల స్థానాల్లో మార్పు చోటు చేసుకునే అవకాశముంది. ఈ మేరకు మార్పులు చేస్తూ ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు సమాచారం. కాంగ్రెస్ పార్టీ నుంచి ఎన్నికైన 12 మంది ఎమ్మెల్యేలు జూన్ 6న కాంగ్రెస్ శాసన సభా పక్షాన్ని టీఆర్ఎస్ పార్టీలో విలీనం చేయాల్సిందిగా అసెంబ్లీ స్పీకర్ పోచారం శ్రీనివాసరెడ్డికి తీర్మానాన్ని అందజేశారు. టీఆర్ఎస్‌లో కాంగ్రెస్ చీలిక వర్గం విలీనాన్ని ధ్రువీకరిస్తూ అదే రోజు సాయంత్రం స్పీకర్ కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. గతేడాది డిసెంబర్‌లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో 19 మంది కాంగ్రెస్ నుంచి గెలుపొందారు. ఎమ్మెల్యేగా ఎన్నికైన టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్ రెడ్డి లోక్‌సభకు ఎన్నిక కావడంతో శాసన సభ్యత్వానికి రాజీనామా చేశారు. టీఆర్ఎస్‌లో చేరిన 12 మంది ఎమ్మెల్యేలను మినహాయిస్తే ప్రస్తుతం శాసనసభలో కాంగ్రెస్‌కు కేవలం ఆరుగురు సభ్యులు మాత్రమే ఉన్నారు. కాంగ్రెస్ శాసన సభా పక్షాన్ని టీఆర్ఎస్‌లో విలీనం చేసిన నేపథ్యంలో ప్రతిపక్ష నాయకుడి హోదాను కాంగ్రెస్ ఎమ్మెల్యే మల్లు భట్టి విక్రమార్క కోల్పోయారు. ఏడుగురు సభ్యుల బలమున్న ఏఐఎంఐఎం ప్రస్తుతం అసెంబ్లీలో రెండో అతిపెద్ద పార్టీగా ఉంది.

హైదరాబాద్ దాటని ఎలక్ట్రిక్ బస్సు

- సాంకేతిక సమస్యల భయంతో నగరానికే పరిమితం
- కొత్త బస్సుల కొనుగోళ్లలోనూ మథనపడుతున్న ఆర్టీసీ
- 'ఫేమ్' రెండో విడత కింద 334 బస్సులనే కోరాలని నిర్ణయం
- నేడు కేంద్రానికి ప్రతిపాదనలు పంపనున్న ఆర్టీసీ

సాక్షి, హైదరాబాద్: దూర ప్రాంతాలకు ఎలక్ట్రిక్ బస్సులు నడిపే విషయంలో తెలంగాణ రాష్ట్ర రోడ్డు రవాణా సంస్థ (టీఎస్ఆర్టీసీ) మల్లగుల్లాలు పడుతోంది. దూర ప్రాంతాలకు నడిపే ఎలక్ట్రిక్ బస్సుల్లో బ్యాటరీకి సంబంధించిన సాంకేతిక సమస్యలు ఏర్పడి మధ్యలో ఆగిపోతే ఎలా అని ఆందోళన చెందుతోంది. కొత్త ఎలక్ట్రిక్ బస్సుల కొనుగోళ్లపైనా మథనపడుతోంది. దీంతో ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌లుగా హైదరాబాద్ నుంచి మహబూబ్‌నగర్, కరీంనగర్, నిజామాబాద్, ఖమ్మం, సిద్దిపేట లాంటి ప్రాంతాల మధ్య ఎలక్ట్రిక్ బస్సులు తిప్పాలన్న ప్రతిపాదనూ ఆర్టీసీ విరమించుకుంది. ఫలితంగా 'ఫాస్టర్ అడాప్షన్ అండ్ మ్యానుఫ్యాక్చరింగ్ ఆఫ్ ఎలక్ట్రిక్ వెహికిల్స్ (ఫేమ్)' పథకం రెండో విడత కింద కేంద్రం పెద్ద సంఖ్యలో బ్యాటరీ బస్సులు మంజూరు చేసేందుకు సిద్ధంగా ఉన్నా.. పరిమిత సంఖ్యలోనే తీసుకోవాలని సంస్థ నిర్ణయించింది. ఈ పథకం కింద 600 బస్సులు కావాలని కేంద్రాన్ని కోరాలని ముందుగా భావించింది. కానీ హైదరాబాద్ మినహా మిగతా ప్రాంతాలకు వాటిని నడిపితే ఏర్పడే సమస్యలను పరిష్కరించుకునే సామర్థ్యం లేనందున కేవలం 334 బస్సులు కోరాలని నిర్ణయించింది. ప్రతిపాదనలు కేంద్రానికి పంపే గడువు గురువారంతో ముగుస్తుండటంతో అధికారులు ఈ మేరకు ప్రతిపాదన సిద్ధం చేసి ఆర్టీసీ ఎండీకి పంపారు. అక్కడి నుంచి గురువారం సాయంత్రంలోగా ఢిల్లీకి పంపనున్నారు.

స్మార్ట్ సిటీ బస్సులు..

స్మార్ట్ సిటీలకు ప్రత్యేకంగా ఈ బస్సులు మంజూరు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన నేపథ్యంలో ఆ జాబితాలో ఉన్న వరంగల్ పట్టణంలో కొన్నింటిని ప్రయోగాత్మకంగా తిప్పాలని భావిస్తున్నారు. 12 మీటర్లు, 9 మీటర్లు, 7 మీటర్ల పొడవుండే 3 కేటగిరీ బస్సులు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం నగరంలో తిరుగుతున్న 40 బస్సులు 12 మీటర్ల పొడవైనవే. పాతబస్తీ లాంటి ఇరుకు దారులుండే రోడ్లపై వీటిని నడపడం ఇబ్బందిగా ఉంటుంది. టికెట్ ధర కాస్త ఎక్కువగా ఉన్నందున వీటిలో రద్దీ కూడా తక్కువగా ఉంటోంది. అందుకోసం సాధారణ ప్రయాణికులు ఎక్కువగా ఉండే ప్రాంతాలకు చిన్న బస్సులే తిప్పబోతున్నారు. ఇందుకోసం 9, 7 మీటర్ల బస్సులను కూడా కొంటున్నారు. మొత్తం 334 బస్సులు కొనాలని దాదాపు ఖరారు చేశారు. ఇందులో 309 బస్సులను హైదరాబాద్‌లో తిప్పాలని, మిగతా వాటిని వరంగల్ పట్టణంలో సిటీ బస్సులుగా తిప్పాలని భావిస్తున్నారు.

నాన్ ఏసీ బస్సులే..

ఫేమ్ పథకం తొలి దశలో 40 బస్సులు కొన్నారు. అవన్నీ ఏసీ బస్సులే. వీటిని నగరంలోని పలు ప్రాంతాల నుంచి ఎయిర్‌పోర్టుకు తిప్పుతున్నారు. ఇప్పుడు కొత్తగా నాన్ ఏసీ బ్యాటరీ బస్సులే కొనాలని నిర్ణయించారు. వీటి ధర తక్కువగా ఉండటంతో టికెట్ ధర కూడా తగ్గనుంది. దీంతో వీటికి సాధారణ ప్రయాణికుల ఆదరణ ఎక్కువగా ఉంటుందనేది అధికారుల ఆలోచన. నగరం, శివారు ప్రాంతాలు, సమీపంలోని చిన్న పట్టణాల వరకు మాత్రమే వీటిని తిప్పబోతున్నారు. వరంగల్‌లో ప్రయోగాత్మకంగా ప్రారంభించే బస్సులను పూర్తిగా సిటీ బస్సులుగానే నడపాలని నిర్ణయించారు.

అద్దె బస్సుల వివాదం.. మరో కారణం..

ఆర్టీసీలో అద్దె బస్సుల సంఖ్య 25 శాతానికి మించకూడదనేది నిబంధన. కార్మిక సంఘాలతో యాజమాన్యం చేసుకున్న ఒప్పందంలో దీన్ని స్పష్టం చేశారు. ఇప్పటికే ఆ పరిమితి నిండిపోయింది. కొత్తగా అద్దె బస్సులను ఏర్పాటు చేసుకుంటే ఒప్పందాన్ని ఉల్లంఘించినట్టయి కార్మిక సంఘాల నుంచి వ్యతిరేకత వ్యక్తమవుతుంది. హైదరాబాద్ సిటీ బస్సుల్లో అద్దె బస్సుల సంఖ్య తక్కువగా ఉన్నందున, ఇక్కడ వాటిని ఏర్పాటు చేసుకునే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం కొనే బ్యాటరీ బస్సులను అద్దె బస్సులుగానే ఏర్పాటు చేసుకోవాల్సి ఉన్నందున.. కార్మిక సంఘాల నుంచి వ్యక్తమయ్యే వ్యతిరేకతను ఎదుర్కొనవటం కూడా ఇబ్బందిగా అధికారులు భావించారు. వెరసి తొలుత 600 బస్సులు సమకూర్చుకోవాలని భావించినా ఇప్పుడు దాన్ని 334కే పరిమితం చేయాలని నిర్ణయించారు. ఎక్కువ బస్సులు తీసుకోవాలని కేంద్రం నుంచి ఒత్తిడి వస్తే అందుకు వీలుగా 550, 450 బస్సులు తీసుకునేలా రెండు ప్రతిపాదనలు కూడా ప్రత్యామ్నాయంగా సిద్ధం చేసుకున్నట్టు సమాచారం.

అన్ని చోట్లా సిటీ సర్వీసులే..

ప్రస్తుతం దేశంలో ఎక్కడా దూర ప్రాంతాలకు వీటిని నడపటం లేదు. ఢిల్లీ, బెంగళూరు సహా మరికొన్ని నగరాల్లో ఈ బస్సులు పరుగుపెడుతున్నా.. అన్ని చోట్లా సిటీ బస్సులుగానే తిరుగుతున్నాయి. దూర ప్రాంతాల మధ్య వాటిని ప్రారంభించనందున.. వాటి నిర్వహణకు సంబంధించి ఏ ఆర్టీసీకి స్పష్టమైన అవగాహన లేదు. ఇప్పుడు దేశవ్యాప్తంగా 5 వేల బస్సులు తిప్పాలని కేంద్రం నిర్ణయించినందున, కొన్ని చోట్ల దూరప్రాంతాల మధ్య తిప్పే అవకాశం ఉంది. అప్పుడు ఆయా సంస్థలకు ఎదురయ్యే అనుభవాలను తెలుసుకుని భవిష్యత్‌లో రాష్ట్రంలో కూడా దూర ప్రాంతాల మధ్య వాటిని నడపాలని ఆర్టీసీ భావిస్తోంది.

ఎలక్ట్రిక్ బస్సు ధర చాలా ఎక్కువగా ఉంటుంది. ప్రస్తుతం ఇదే పథకం మొదటి దశ కింద మంజూరై హైదరాబాద్‌లో తిరుగుతున్న ఏసీ బస్సుల ధర ఒక్కోటి రూ.2.40 కోట్లుగా ఉంది. ఈ మొత్తంలో 60 శాతం బ్యాటరీదే భారం. ప్రస్తుతం మన దేశంలో ఎలక్ట్రిక్ బస్సులు తయారుచేస్తున్నా.. బ్యాటరీలను మాత్రం వేరే దేశాల నుంచి దిగుమతి చేసుకుంటున్నారు. ఇప్పటివరకు మన రాష్ట్రంలో బ్యాటరీ బస్సులను వాడిన దాఖలాలు లేనందున ఎక్కడా వాటి చార్జింగ్ పాయింట్లు లేవు. గతేడాది హైదరాబాద్‌లో 40 బస్సులను ఆర్టీసీ ప్రవేశపెట్టింది. దీంతో వాటి కోసం 3 చోట్ల చార్జింగ్ పాయింట్లను ఏర్పాటు చేసింది. చార్జింగ్ కేంద్రం ఏర్పాటు కూడా పెద్ద ఖర్చుతో కూడుకున్న వ్యవహారం. హైదరాబాద్‌లోనే చార్జ్ చేసి ఇంటర్ సిటీ ఎక్స్‌ప్రెస్‌లుగా నగరం నుంచి ఇతర పట్టణాలకు వాటిని నడపాలని తొలుత నిర్ణయించారు. కానీ ప్రయాణం మధ్యలో బస్సు బ్యాటరీలో సమస్య తలెత్తితే దాన్ని వెనక్కు తీసుకురావటం పెద్ద ఇబ్బందిగా మారనుంది. అలాగే తరచూ సమస్యలు తలెత్తితే వాటిని నిర్వహించటం సాధ్యం కాదని తేల్చుకున్న అధికారులు.. వాటిని హైదరాబాద్ వరకే పరిమితం చేయాలని నిర్ణయించారు.

సమస్యగా చార్జింగ్ స్టేషన్లు..

డీఐఎంఎస్‌లో ఏసీబీ తనిఖీలు

- బీమా వైద్య సేవల విభాగం నుంచి పలు దస్త్రాల సేకరణ
- పూర్తి స్థాయి పరిశీలన తర్వాతే విజిలెన్స్‌కు నివేదిక

సాక్షి, హైదరాబాద్: కార్మిక శాఖ పరిధిలోని బీమా వైద్య సేవల విభాగాన్ని (ఐఎంఎస్) అవినీతి నిరోధక శాఖ (ఏసీబీ) జల్లెడ పడుతోంది. ఔషధ కొనుగోళ్లు, వైద్య పరీక్షల కిట్ల కొనుగోళ్లలో భారీగా అవకతవకలు జరిగినట్లు ప్రభుత్వం అంతర్గత పరిశీలనలో స్పష్టం కావడంతో వాస్తవ పరిస్థితిని పరిశీలించేందుకు ఏసీబీ రంగంలోకి దిగింది. కొనుగోళ్ల వ్యవహారంలో పెద్ద ఎత్తున అవినీతి ఆరోపణలు రావడంతో గతంలో విజిలెన్స్ విభాగం ప్రత్యేక పరిశీలన నిర్వహించి నివేదికను ప్రభుత్వానికి సమర్పించగా.. తాజాగా మరింత లోతైన అధ్యయనం కోసం ప్రభుత్వం ఏసీబీని రంగంలోకి దింపింది. ఆర్థికపరమైన అంశాలను నిగ్గు తేల్చడంలో ఏసీబీ సమర్థవంతమైనది కావడంతో ఆ బాధ్యతను ప్రభుత్వం ఏసీబీకి అప్పగించింది. ఈ క్రమంలో బీమా వైద్య సేవల విభాగం సంచాలక కార్యాలయం నుంచి కీలక పత్రాలను పరిశీలించారు. వారికి అవసరమైన సమాచారాన్నంతా రికార్డు చేసుకున్నారు. అదేవిధంగా గత ఐదేళ్లలో కొనుగోలు చేసిన సరుకులు, పరికరాల తాలూకు బిల్లులతోపాటు టెండర్లు, కాంట్రాక్టర్ల ఎంపిక ప్రక్రియకు సంబంధించిన సమాచారాన్ని సైతం సేకరించారు. ప్రస్తుతం వాటిని విశ్లేషిస్తున్నారు. నిబంధనల ప్రకారమే జరిగాయా లేక అవకతవకలు జరిగాయా అనే కోణంలో లోతైన పరిశీలన చేస్తున్నట్లు ఏసీబీ వర్గాలు చెబుతున్నాయి. ఆ శాఖ జరిపిన లావాదేవీలను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాత పరిశీలన నివేదికను తిరిగి విజిలెన్స్‌కు ఇవ్వనున్నట్లు తెలిసింది.

డీఐఎంఎస్‌లో పనుకు..

అవినీతి ఆరోపణలతో ఏసీబీ యంత్రాంగం బీమా వైద్య సేవల సంచాలకుల (డీఐఎంఎస్) కార్యాలయంలో తనిఖీలు నిర్వహించడంతో ఆ విభాగంలోని ఉద్యోగుల్లో వణుకు మొదలైంది. ఈఎస్ఐ ఆస్పత్రుల నిర్వహణంతా ఈ శాఖ ద్వారానే జరుగుతుంది. ఈఎస్ఐ ఉద్యోగుల వైద్య సేవలకు సంబంధించి మెడికల్ రీయింబర్స్‌మెంట్ పంపిణీ కూడా ఇదే శాఖ నిర్వహిస్తోంది. వైద్య బిల్లుల కోసం వచ్చే కార్మికుల నుంచి పెద్ద మొత్తంలో వసూళ్లకు పాల్పడుతున్నట్లు ఆరోపణలు ఈ కార్యాలయంపై ప్రధానంగా ఉన్నాయి. మరోవైపు మందులు, మెడికల్ కిట్ల కొనుగోళ్లలో అవకతవకలను విజిలెన్స్ సైతం ప్రాథమికంగా నిర్ధారించడంతో కార్యాలయ అవినీతి బాగోతం బట్టబయలైంది. తాజాగా ఏసీబీ అధికారుల తనిఖీలతో ఉద్యోగులంతా ఉక్కిరిబిక్కిరి అవుతున్నారు. అన్ని సెక్షన్లకు అవినీతి మరకలు ఉండటంతో కొందరు సిబ్బంది సెలవులు పెట్టేశారు. మరికొందరు కార్యాలయానికి వచ్చినప్పటికీ ఎవరితోనూ మాట్లాడకుండా కుర్చీకే పరిమితమయ్యారు. తాజాగా డీఐఎంఎస్ కార్యాలయంలోకి ఇతరులను అనుమతించకపోవడం గమనార్హం.

ఎన్ఆర్ఐ మహిళలు మరింత సేఫ్

'విమెన్స్ సేఫ్టీ వింగ్'లో ఎన్ఆర్ఐ విభాగం ప్రారంభం

సాక్షి, హైదరాబాద్: విదేశాల్లో వైవాహిక సమస్యలు ఎదుర్కొంటున్న మహిళలకు అన్ని రకాల సాయం అందించేందుకు విమెన్ సేఫ్టీ వింగ్ ఆధ్వర్యంలో ఎన్ఆర్ఐ విమెన్ సేఫ్టీ సెల్ విభాగం సిద్ధంగా ఉంటుందని డీజీపీ మహేందర్ రెడ్డి తెలిపారు. బుధవారం లక్డీకాపూల్‌లోని విమెన్ సేఫ్టీ వింగ్‌లో ఎన్ఆర్ఐ విమెన్ సేఫ్టీ సెల్‌ను ఆయన ప్రారంభించారు. ఎన్ఆర్ఐ మహిళలకు ఎదురయ్యే కుటుంబ వేధింపుల పరిష్కారానికి ఎన్జీవోలు కూడా కలసి రావాలని పిలుపునిచ్చారు. బాధితులకు న్యాయపరంగా సలహాలు, కౌన్సెలింగ్‌తోపాటు చట్టపరంగా ఈ విభాగం అన్ని రకాల సాయం అందిస్తుందని చెప్పారు. విమెన్ సేఫ్టీ వింగ్ చీఫ్, ఐజీ స్వాతి లక్రా మాట్లాడుతూ.. ఈ విభాగం ఎన్ఆర్ఐ బాధిత మహిళల కేసులను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ దర్యాప్తు అధికారులకు తగిన ఆదేశాలు, సూచనలు ఇస్తుందన్నారు. భారతీయులుగా వారికి ఉన్న హక్కులు, చట్టాలపై అవగాహన కల్పిస్తామని చెప్పారు. దీనికోసం 14 దేశాల ఎంబసీలు, విదేశాంగ వ్యవహారాల శాఖతో అవగాహన కుదుర్చుకున్నామని వెల్లడించారు. డైరెక్టర్ ఆఫ్ ప్రాసిక్యూషన్ వైజయం తి మాట్లాడుతూ.. కేసుల నమోదులో డాక్యుమెంటేషన్ చాలా కీలకమైనదని, ఈ విషయంలో తమ ప్రాసిక్యూటర్లు న్యాయసలహాలు అందజేస్తారని తెలిపారు. విమెన్ ప్రొటెక్షన్ సెల్, ఎస్పీ (సీఐడీ) సుమతి మాట్లాడుతూ.. ఈ విభాగం న్యాయనిపుణులతో బాధితులకు పూర్తి న్యాయం చేసేలా పనిచేస్తుందని తెలిపారు.

హైదరాబాద్‌కు తాగునీటి సమస్య ఉండదు

సినీ దర్శకుడు మారుతి ట్వీట్‌కు బదులిచ్చిన కేటీఆర్

సాక్షి, హైదరాబాద్: సామాజిక మాధ్యమ వేదిక ట్విట్టర్ ద్వారా పలు అంశాలపై స్పందించే టీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. బుధవారం హైదరాబాద్ నగరంలో తాగునీటి అంశంపై సమాధానమిచ్చారు. 'హైదరాబాద్ నగరానికి

ఉరి.. సరి కాదు

కుల్‌భూషణ్ జాధవ్‌కు విధించిన శిక్షను పునఃసమీక్షించాలని పాక్‌కు ఐసీజే ఆదేశం

- అంతర్జాతీయ న్యాయస్థానంలో నెగ్గిన భారత్ వాదన
- భారత రాయబార హక్కులకు పాక్ భంగం కలిగించిందన్న జడ్జీలు
- జాధవ్‌ను విడుదల చేయించే పనిని కొనసాగిస్తాం: విదేశాంగ శాఖ
- పునఃసమీక్ష పూర్తయ్యే వరకే శిక్ష నిలుపుదలన్న పాక్

ద హేగ్: అంతర్జాతీయ వేదికపై భారత్‌కు విజయం. నౌకాదళ మాజీ అధికారి కుల్‌భూషణ్ జాధవ్(49)కు పాకిస్తాన్ విధించిన మరణ శిక్షను ఆ దేశం తప్పనిసరిగా పునఃసమీక్షించాలని నెదర్లాండ్స్‌లోని ద హేగ్‌లో ఉన్న అంతర్జాతీయ న్యాయస్థానం (ఐసీజే) బుధవారం కీలక తీర్పు చెప్పింది. ఐసీజే అధ్యక్షుడు, జడ్జి అబ్దుల్‌ఖవీ అహ్మద్ యూసఫ్ నేతృత్వంలోని 16 మంది న్యాయమూర్తుల ధర్మాసనం తీర్పు చెబుతూ జాధవ్‌ను దోషిగా తేల్చడాన్ని, ఆయనకు విధించిన శిక్షను పాక్ పునఃసమీక్షించాలని ఆదేశించింది. ఈ తీర్పును ఈ ఏడాది ఫిబ్రవరి 21నే కోర్టు రిజర్వ్‌లో ఉంచి బుధవారం వెలువరించింది. ఇండియా తరఫున న్యాయవాది హరీష్ సాల్వే వాదనలు వినిపించారు. పాకిస్తాన్ సైనిక కోర్టుల విశ్వసనీయతను ఆయన ప్రశ్నించారు. జాధవ్‌ను కలిసేందుకు భారత అధికారులను అనుమతించకుండా ఇండియాకు ఉన్న రాయబార హక్కులకు పాక్ భంగం కలిగించిందన్న వాదనను 15 మంది న్యాయమూర్తులు అంగీకరించగా, ఒక్కరు మాత్రమే వ్యతిరేకించారు. 'నిర్బంధంలో ఉన్న కుల్‌భూషణ్ జాధవ్‌ను కలిసేందుకు, ఆయనకు న్యాయపరమైన సహాయం అందించేందుకు భారత అధికారులను పాక్ అనుమతించకపోవడం ద్వారా, ఇండియా హక్కులను పాక్ కాలరాసింది. వియన్నా ఒప్పందం ప్రకారం జాధవ్ అరెస్టు, నిర్బంధం గురించిన సమాచారాన్ని భారత్‌కు వెంటనే తెలియజేయాల్సిన బాధ్యత పాక్‌కు ఉంది' అని జడ్జి యూసఫ్ పేర్కొన్నారు. ఈ తీర్పుపై భారత విదేశాంగ శాఖ స్పందిస్తూ 'జాధవ్ కేసులో భారత విధానం సరైనదేనని ఈ చరిత్రాత్మక తీర్పు స్పష్టం చేస్తోంది. జాధవ్‌ను వీలైనంత త్వరగా విడుదల చేయించి భారత్‌కు తీసుకొచ్చేందుకు మేం మా పనిని కొనసాగిస్తాం' అని పేర్కొంది.

వియన్నా ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘించింది..

జాధవ్‌ను నిర్బంధించిన విషయాన్ని భారత్‌కు పాక్ మూడు వారాలు ఆలస్యంగా తెలియజేయడం ద్వారా వియన్నా ఒప్పందాన్ని పాక్ ఉల్లంఘించిందని తీర్పులో జడ్జి యూసఫ్ ప్రస్తావించారు. జాధవ్‌ను కలిసేందుకు తమ అధికారులను అనుమతించాల్సిందిగా అనేకసార్లు పాక్‌ను భారత్ కోరినా అందుకు ఆ దేశం అంగీకరించలేదన్న విషయం సుస్పష్టమవుతోందని పేర్కొన్నారు. గూఢచర్యం, ఉగ్రవాదం నేరాలపై జాధవ్‌కు పాక్ మిలిటరీ కోర్టు 2017 ఏప్రిల్‌లో మరణ శిక్ష విధించగా, ఆ శిక్ష అమలును నిలిపివేయాలంటూ భారత్ ఐసీజేను ఆశ్రయించడం తెలిసిందే. సమస్యాత్మక బలూచిస్తాన్ ప్రావిన్స్‌లోకి జాధవ్ ఇరాన్ నుంచి ప్రవేశించారనీ, 2016 మార్చి 3న ఆయనను తమ భద్రతా దళాలు పట్టుకున్నాయనీ, జాధవ్ గూఢచర్యం, ఉగ్రవాద చర్యలకు పాల్పడ్డారనేది పాక్ వాదన. అయితే ఈ అంశంలో భారత్ వాదన మరోలా ఉంది. నౌకాదళం నుంచి ఉద్యోగ విరమణ పొందిన అనంతరం జాధవ్ ఇరాన్‌లో వ్యాపారం చేసుకుంటుండగా, పాక్ అక్కడి నుంచి ఆయనను అపహరించి బలూచిస్తాన్‌కు తీసుకొచ్చిందని భారత్ ఆరోపిస్తోంది. సైనిక కోర్టులో రహస్య విచారణ జరిపిన అనంతరం 2017 ఏప్రిల్‌లో పాక్ ఆయనకు మరణ శిక్ష విధించగా, ఆ తీర్పును సవాల్ చేస్తూ అదే ఏడాది మే నెలలో భారత్ ఐసీజేను ఆశ్రయించింది. దీంతో తుది తీర్పు చెప్పే వరకు జాధవ్‌కు శిక్ష అమలును నిలిపివేయాలని అప్పట్లో ఐసీజే మధ్యంతర తీర్పు చెప్పింది. తర్వాత 2017 డిసెంబర్ నెలలో ఇస్లామాబాద్‌లో జాధవ్‌ను కలిసేందుకు ఆయన భార్యకు, తల్లికి పాక్ అనుమతి ఇచ్చింది.

సిగ్గరి.. మంచివాడు

కులభూషణ్‌పై అనెవాది గ్రామస్థుల భావన

మహారాష్ట్రలోని అనెవాది గ్రామానికి చెందిన కుల్‌భూషణ్ చిన్నతనంలో పరేల్ గ్రామంలో పెరిగారు. కుల్‌భూషణ్ బిడియంతో ఉండేవాడనీ, ఎవరి జోలికీ వెళ్లేవాడు కాదని, తనపనేదో తాను చూసుకునే వాడని అనెవాది గ్రామస్థులు అంటున్నారు. ఏటా రెండు సార్లు స్వగ్రామానికి వచ్చేవాడనీ, రోజులో ఎక్కువ సమయం పొలాల్లోనే గడిపేవాడని వారు గుర్తు చేసుకున్నారు. తల్లిదండ్రులను శ్రద్ధగా చూసుకునే కుల్‌భూషణ్ పట్ల అందరికీ సదభిప్రాయమే ఉంది. కుల్‌భూషణ్ చదువులో, ఆటల్లోనూ ప్రతిభ కనబరిచేవాడని ఆయన బాల్య స్నేహితుడు తులసీరామ్ పవార్ చెప్పారు. ఏ సమయంలో ఎవరికి ఏ అవసరం వచ్చినా తానున్నానంటూ ముందుకెళ్లేవాడని ప్రశంసించారు. నౌకాదళం నుంచి కుల్‌భూషణ్ పదవీ విరమణ చేశాక ఇరాన్‌లో వ్యాపారం చేసుకునే వారని వారు అంటున్నారు. జాధవ్‌ను అన్యాయంగా నిర్బంధించిన పాక్, ఆయనకు ఉరి శిక్ష విధించడం ఎంత మాత్రమూ సరికాదని అనెవాది గ్రామస్థులంటున్నారు.

భారత్‌కు ఒక్క రూపాయి, పాక్‌కు 20 కోట్లు

ఐసీజేలో తమ వాదనలు వినిపించేందుకు భారత్ కేవలం ఒక్క రూపాయి ఖర్చు పెట్టగా, పాక్ ఇందుకు రూ. 20 కోట్లు వ్యయం చేసింది. ఈ కేసు వాదించడానికి హరీశ్ సాల్వే కేవలం ఒక్క రూపాయిని ఫీజుగా తీసుకుటున్నారని 2017 మే 15న నాటి విదేశాంగ మంత్రి సుష్మా స్వరాజ్ చెప్పారు. సాధారణంగా అయితే కేసులు వాదించేందుకు హరీశ్ సాల్వే ఒక్కో రోజుకి రూ. 30 లక్షలను ఫీజుగా తీసుకుంటారని సమాచారం. పాక్ తరఫున బ్రిటన్‌కు చెందిన లాయర్ ఖురేషీ వాదనలు వినిపించారు. జాధవ్ కేసును వాదించేందుకు ఫీజుగా ఆయనకు రూ. 20 కోట్లు చెల్లించినట్లు తెలుస్తోంది.

భారత్‌కు భారీ విజయం: బీజేపీ నేతలు

జాధవ్ కేసులో ఐసీజేలో భారత్‌కు భారీ విజయం లభించిందని పలువురు బీజేపీ నేతలు అంటున్నారు. 'ఐసీజే తీర్పు భారత్‌కు లభించిన భారీ విజయం' అని రాజ్‌నాథ్ అన్నారు. జాధవ్ కుటుంబ సభ్యులకు త్వరలోనే తగిన పరిహారం దక్కుతుందని విదేశాంగ శాఖ మాజీ మంత్రి సుష్మా స్వరాజ్ పేర్కొన్నారు. తీర్పు తమకు లభించిన విజయమని పాక్ చెప్పుకోవడంపై కేంద్ర మంత్రి గిరిరాజ్ సింగ్ ఓ ట్వీట్ చేస్తూ 'అలా అనుకోవడం మీ తప్పు కాదు. ఎందుకంటే తీర్పును ఇంగ్లీష్‌లో చెప్పారు కదా' అని వ్యంగ్యంగా అన్నారు. పలువురు ఇతర బీజేపీ నేతలు ఐసీజే తీర్పును స్వాగతించారు.

సత్యం, న్యాయం నిలిచాయి: మోదీ

కుల్‌భూషణ్ జాధవ్ కేసులో భారత్‌కు అనుకూలంగా ఐసీజే తీర్పును ఇవ్వడాన్ని ప్రధాని నరేంద్ర మోదీ ట్విట్టర్ వేదికగా స్వాగతించారు. సత్యం, న్యాయం నిలిచాయని మోదీ పేర్కొన్నారు. ప్రతీ భారతీయుడి సంక్షేమం, భద్రత కోసం తమ ప్రభుత్వం ఎల్లప్పుడూ పనిచేస్తుందని మోదీ వెల్లడించారు. 'ఐసీజే ఈ రోజు ఇచ్చిన తీర్పును మేం స్వాగతిస్తాం. న్యాయం, సత్యం నిలిచాయి. వాస్తవాలను విస్తృతంగా పరిశీలించి ఈ తీర్పు చెప్పినందుకు ఐసీజేకు అభినందనలు' అని మోదీ బుధవారం ఓ ట్వీట్‌లో తెలిపారు. జాధవ్‌కు తప్పక న్యాయం జరుగుతుందన్న నమ్మకం తనకుందని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

నిర్దోషిగా తేల్చలేదు: పాక్

ఐసీజే ఇచ్చిన తీర్పు పాక్‌కే అనుకూలంగా ఉందని ఆ దేశం అంటోంది. తాము ఇప్పుడు ఐసీజే తీర్పును అనుసరించి చట్టం ప్రకారం ముందుకెళ్తామని పాక్ వెల్లడించింది. పాక్ విదేశాంగ శాఖ ఓ ప్రకటన విడుదల చేస్తూ 'అంతర్జాతీయ సమాజంలో బాధ్యత గల సభ్యదేశంగా ఈ కేసులో తొలి నుంచీ మా వైఖరికి మేం కట్టుబడి ఉన్నాం. కోర్టు తీర్పును విన్నాం. పాకిస్తాన్ ఇప్పుడు చట్టం ప్రకారం ముందుకెళ్తుంది. జాధవ్‌ను నిర్దోషిగా ప్రకటించాలనీ, విడుదల చేయాలని భారత్ ఐసీజేలో కోరింది. కానీ భారత వాదనను ఐసీజే పట్టించుకోకుండా, కేవలం పాక్ విధించిన మరణశిక్షను, జాధవ్‌ను దోషిగా తేల్చడాన్ని పునఃసమీక్షించాలని మాత్రమే తీర్పు చెప్పింది. వీసా లేకుండా, భారత పాస్‌పోర్టుతో, హుస్సేన్ ముబారక్ పటేల్ అనే మారుపేరుతో జాధవ్ పాక్‌లోకి ప్రవేశించారని మేం పునరుద్ఘాటిస్తున్నాం' అని పేర్కొంది. పాకిస్తాన్ మానవహక్కుల శాఖ మంత్రి షిరీన్ మజారీ మాట్లాడుతూ 'పునఃసమీక్షలు పూర్తయ్యే వరకే జాధవ్‌కు మరణ శిక్ష అమలు చేయకుండా ఉండేలా పాక్‌ను ఐసీజే నివారించింది. ఈ తీర్పు పాక్‌కి అనుకూలంగా ఉంది. కేవలం జాధవ్‌ను కలిసేందుకు భారత అధికారులను అనుమతించలేదన్న విషయంలో మాత్రమే భారత్‌కు అనుకూలంగా ఈ తీర్పు ఉంది. మిగిలిన అన్ని అంశాలు/కోణాల్లోనూ భారత్ ఈ కేసులో ఓడిపోయిందనే చెప్పాలి. పునఃసమీక్షలు పూర్తయ్యే వరకు మాత్రమే మరణ శిక్ష అమలుకాదు' అని పేర్కొన్నారు.

ముంబైలో స్వీట్లు తినిపించుకుంటున్న జాదవ్ స్నేహితులు

మూడేళ్ల నాలుగు నెలలుగా...

- **2016, మార్చి 3:** కుల్‌భూషణ్ జాధవ్‌ను అరెస్ట్ చేసిన పాక్ భద్రతా దళాలు.
- **మార్చి 24:** భూషణ్ భారత గూఢచారి అనీ, ఆయనను బలూచిస్తాన్‌లో అరెస్టు చేశామని ప్రకటించిన పాక్.
- **మార్చి 26:** పాక్ ఆరోపణను తోసిపుచ్చిన భారత్. ఆయన నౌకాదళ విశ్రాంత అధికారి అనీ, ఇరాన్‌లో వ్యాపారం చేసుకునే వారని ప్రకటన.
- **మార్చి 29:** జాధవ్‌ను కలవడానికి రాయబారులను అనుమతించాలంటూ 16వ సారి పాక్‌ను కోరిన ఇండియా. అయినా ఒప్పుకోని పాకిస్తాన్.
- **2017, ఏప్రిల్ 10:** పాక్‌కు వ్యతిరేకంగా కుట్ర పన్నారంటూ కుల్‌భూషణ్‌కు మరణ శిక్ష విధించిన పాకిస్తాన్ సైనిక కోర్టు.
- **మే 8:** పాక్ కోర్టు తీర్పును సవాలు చేస్తూ అంతర్జాతీయ న్యాయస్థానాన్ని (ఐసీజే) ఆశ్రయించిన భారత్.
- **మే 9:** మరణ శిక్ష అమలుపై స్టే విధిస్తూ మధ్యంతర ఉత్తర్వు లిచ్చిన ఐసీజే.
- **మే 15:** జాధవ్ కేసు విచారణలో ఐసీజేలో పరస్పరం ఆరోపణలు చేసుకున్న భారత్, పాక్.
- **మే 18:** తాము తుది తీర్పు ఇచ్చేంత వరకు జాధవ్ మరణ శిక్షను వాయిదా వేయాలని పాక్‌ను ఆదేశించిన ఐసీజే.
- **జూన్ 22:** పాకిస్తాన్ సైన్యాధిపతికి జాధవ్ క్షమాభిక్ష దరఖాస్తు చేసుకున్నారని సైనిక ప్రతినిధి వెల్లడి.
- **నవంబర్ 10:** జాధవ్‌ను కలిసేందుకు ఆయన భార్యకు అనుమతి ఇచ్చిన పాకిస్తాన్.
- **డిసెంబర్ 25:** జాధవ్‌ను కలిసిన ఆయన భార్య, తల్లి.
- **2019, ఫిబ్రవరి 18:** జాధవ్ కేసులో నాలుగు రోజులు బహిరంగ విచారణను ప్రారంభించిన ఐసీజే.
- **ఫిబ్రవరి 21:** బహిరంగ విచారణ పూర్తి చేసి తీర్పును రిజర్వ్‌లో ఉంచిన ఐసీజే.
- **జూలై 17:** జాధవ్ మరణశిక్షపై పునఃమీక్ష జరపాలని, అంతవరకు శిక్ష అమలును నిలిపివేయాలని అంతర్జాతీయ న్యాయస్థానం తీర్పు.

'శారీ' ట్విట్టర్‌లో ప్రియాంక ఫొటో

న్యూఢిల్లీ: ఇటీవలి కాలంలో 'శారీ ట్విట్టర్ హ్యాష్‌ట్యాగ్' తెగ వైరల్ అవుతోంది. పలువురు మహిళలు వారు చీరకట్టులో ఉన్న ఫొటోలను సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంటున్నారు. తాజాగా ఈ జాబితాలో కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ చేరారు. బుధవారం తన ట్విట్టర్ ఖాతాలో ఓ ఫొటోను పోస్ట్ చేశారు. అందులో ఆమె గులాబీ రంగులో ఉన్న బెనారసీ చీర కట్టుకున్నారు. ట్వీట్‌కు '22 ఏళ్ల కిందట నా పెళ్లి రోజు ఉదయం పూజ సందర్భంగా తీసిన ఫొటో ఇది' అని కాప్షన్ ఇచ్చారు. దీంతో కొందరు 'పెళ్లిరోజు శుభాకాంక్షలు' చెప్పడంతో.. 'ఇది కేవలం శారీ ట్విట్టర్ కోసం పోస్ట్ చేసిన ఫొటో'అని పేర్కొన్నారు.

గన్‌తో చిందేసిన ఎమ్మెల్యేపై వేటు

న్యూఢిల్లీ: వివాదాస్పద ఎమ్మెల్యే ప్రణవ్ సింగ్ చాంపియన్‌పై బీజేపీ అధిష్టానం వేటు వేసింది. ప్రణవ్‌ను ఆర్నెళ్ల పాటు పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు బుధవారం తెలిపింది. ఉత్తరాఖండ్‌కు చెందిన ప్రణవ్ ఇటీవల ఓ పార్టీలో మద్యం సేవించి గన్‌తో డ్యాన్స్ చేస్తున్న వీడియో సామాజిక మాధ్యమాల్లో వైరల్ అయిన విషయం తెలిసిందే. దీంతో పార్టీ అతడిపై చర్యలు తీసుకుంది. 'బీజేపీ తన విలువల విషయంలో రాజీ పడదు. క్షమశిక్షణరాహిత్య చర్యలకు పాల్పడితే ఎవ్వరినీ ఉపేక్షించదు'అని రాజ్యసభసభ్యుడు అనిల్ బలోనీ మీడియాకు తెలిపారు. కాగా, ఇదే ఘటనకు సంబంధించి ఉత్తరాఖండ్ బీజేపీ చీఫ్ అజయ్ భట్ ప్రణవ్‌కు ఇటీవల షోకాజ్ నోటీసులు జారీ చేశారు.

వరదలకు 105 మంది దుర్మరణం

న్యూఢిల్లీ: ఉత్తర భారతంలో భారీ వర్షాలు, వరదలకు నదులు ప్రమాదకరస్థాయిలో ప్రవహిస్తున్నాయి. వరదల కారణంగా బుధవారం నాటికి అస్సాం, బిహార్ రాష్ట్రాల్లో చనిపోయినవారి సంఖ్య 97కు చేరుకోగా, యూపీలో ముగ్గురు, మిజోరంలో ఐదుగురు వరద కారణంగా చనిపోయారు. వరద ప్రభావిత ప్రాంతాల్లోని చాలామంది ప్రజలను ఇప్పటికే పునరావాస కేంద్రాలకు తరలించిన అధికారులు, వారికి భోజనవసతిని సమకూర్చారు. ఉత్తరాదితో పాటు మేఘాలయ, మిజోరం రాష్ట్రాలపై వరుణుడు తన ప్రభావాన్ని చూపుతున్నాడు. వర్షాలు, వరదల నేపథ్యంలో అంటువ్యాధులు వ్యాపించకుండా అధికారులు మందులు అందజేస్తున్నారు. ఢిల్లీలో ఈ నెల 1 నుంచి 17 వరకూ 77.6 మీమీ వర్షపాతం నమోదైనట్లు వాతావరణ శాఖ తెలిపింది. ఇది గత 30 సంవత్సరాల సగటు 103.2 మీమీ కంటే తక్కువని వెల్లడించింది.

భూతగాదాలో కాల్పులు.. 9 మంది మృతి

సొన్భద్ర/లక్నో: ఉత్తరప్రదేశ్‌లో భూవివాదం చిచ్చురేపింది. ఓ గ్రామాధికారి, అతని అనుచరులు జరిపిన కాల్పుల్లో 9 మంది మృతిచెందగా, 19 మందికి గాయాలైన ఘటన బుధవారం యూపీలోని ఓ గ్రామంలో జరిగింది. ఘోరవాల్ జిల్లాలోని కొంత భూమిని ఓ ఐఏఎస్ అధికారి గ్రామాధికారి యాగ్య దత్‌కు అమ్మాడు. గ్రామాధికారి ఈ ప్రాంతంలోకి 10 నుంచి 15 ట్రాక్టర్లతోపాటు తన అనుచరులతో కలసి వస్తుండగా, గ్రామస్తుల నుంచి ప్రతిఘటన ఎదురైంది. దీంతో గ్రామాధికారి, అనుచరులు కాల్పులు జరిపారని ఉత్తరప్రదేశ్ డీజీపీ ఓపీ సింగ్ తెలిపారు. ఈ కాల్పులతో ఆ ప్రాంతమంతా రక్తసిక్తమైంది. మరణించిన వారిలో ఎనిమిది మంది గోండు తెగకు చెందిన వారు. కనీసం తాము మాట్లాడే అవకాశం కూడా ఇవ్వకుండా అతని అనుచరులు తుపాకులతో కాల్పులు జరిపారని, కాల్పుల్లో గాయపడిన అశోక్ గోండ్ (35) తెలిపారు. భూమి తమదే అని, గ్రామాధికారి అక్రమంగా భూమిని సొంతంచేసుకోవాలని భావించాడని మరో బాధితురాలు తెలిపారు



రాష్ట్రపతి కోవింద్ బుధవారం ఢిల్లీలో ప్రారంభించిన సుప్రీంకోర్టు అదనపు భవంతి. ఈ భవంతిలో కోర్టుకు సంబంధించిన రికార్డ్ రూమ్‌లు, సెమినార్ హాళ్లు, లాయర్ల చాంబర్లతోపాటు పార్కింగ్ వసతులు ఉన్నాయి.

ప్రతిభ వలసల వీసాలు 57 శాతం

- అమెరికాకు భారీ లబ్ధి చేకూరుతుందన్న అధ్యక్షుడి సలహాదారు కుష్నర్

వాషింగ్టన్: అగ్రరాజ్యం అమెరికా సరికొత్త వలసవిధానంపై దృష్టి సారించింది. ప్రతిభ ఆధారిత వలసలకు మొత్తం వీసాల్లో 57 శాతం కేటాయించాలని ట్రంప్ యంత్రాంగం భావిస్తోంది. ఈ మేరకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సీనియర్ సలహాదారు, అల్లుడు జరెడ్ కుష్నర్ నేతృత్వంలోని కమిటీ నూతన వలస విధానాన్ని రూపొందించింది. ఈ విషయమై వైట్‌హౌస్‌లో గురువారం జరిగిన కేబినెట్ సమావేశంలో కుష్నర్ మాట్లాడుతూ..'నూతన ప్రతిభ ఆధారిత వలసవిధానం కారణంగా ప్రపంచ వ్యాప్తంగా ఉన్న నిపుణులను, ప్రతిభావంతులను అమెరికావైపు ఆకర్షించవచ్చు. దీనివల్ల మన దేశానికి రాబోయే పదేళ్లలో పన్నుల రూపంలో 500 బిలియన్ డాలర్ల(రూ.34.41 లక్షల కోట్ల) ఆదాయం సమకూరుతుంది. మన సామాజికభద్రత పథకాలకు చెల్లింపులు జరుపుతున్నవారి సంఖ్య గణనీయంగా పెరుగుతుంది. దీనివల్ల అమెరికన్లు లబ్ధి పొందుతారు. మనతోటి దేశాలను పోల్చుకుంటే అమెరికా ఇమ్మిగ్రేషన్ వ్యవస్థకు కాలంచెల్లింది. కెనడాలో 53 శాతం విదేశీ నిపుణులు, ప్రతిభావంతులకు వీసాలు జారీచేస్తున్నారు. ఈ సంఖ్య న్యూజిలాండ్‌లో 59 శాతం, ఆస్ట్రేలియాలో 63 శాతం, జపాన్‌లో 52 శాతంగా ఉంటే, అమెరికాలో మాత్రం 12 శాతానికే పరిమితమైంది. ఈ నేపథ్యంలో నూతన వలసవిధానం ప్రకారం మొత్తం వీసాల్లో 57 శాతం ప్రతిభ ఆధారంగా జారీచేయాలని అధ్యక్షుడు ట్రంప్ నిర్ణయించారు. దీనివల్ల మిగతా దేశాలతో అమెరికా పోటీపడగలుగుతుంది' అని కుష్నర్ తెలిపారు. ప్రపంచవ్యాప్తంగా పలుదేశాల వలస చట్టాలను అధ్యయనం చేసిన ఈ నూతన వలస విధానాన్ని రూపొందించామనీ, ప్రస్తుతం తుది మెరుగులు దిద్దుకుంటున్న దీన్ని త్వరలోనే ప్రజలముందుకు తీసుకొస్తామని వెల్లడించారు.

58 పురాతన చట్టాల రద్దు

- ఈ సమావేశాల్లోనే పార్లమెంటుకు ఎన్ఎంసీ బిల్లు
- కేంద్ర మంత్రివర్గ భేటీలో నిర్ణయం

న్యూఢిల్లీ: కేంద్ర ప్రభుత్వం బుధవారం మరో 58 పురాతన, వాడుకలోలేని చట్టాలను రద్దు చేసింది. దీంతో ప్రధాని మోదీ నేతృత్వంలోని రెండు (గత, ప్రస్తుత) ప్రభుత్వాలు కలిసి రద్దు చేసిన పురాతన చట్టాల సంఖ్య 1,824కు చేరింది. చట్టాల రద్దు, సవరణ బిల్లు-2019కు పార్లమెంటు ఆమోదం లభించడంతో త్వరలోనే మరో 137 పురాతన చట్టాలు రద్దు కానున్నాయి. మోదీ నేతృత్వంలోని కేంద్ర మంత్రి వర్గం బుధవారం సమావేశమై ఈ నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత పరిస్థితులకు, ఈ పురాతన చట్టాలకు అసలు సంబంధమే లేదనీ, ఈ కాలానికి అవి పనికిరావని కేంద్రం చెబుతోంది. తాజాగా రద్దు అయిన 58 చట్టాలేవో ఇంకా తెలియరాలేదు. అయితే అవన్నీ ప్రధాన చట్టాలకు సవరణలు చేసేందుకు తీసుకొచ్చినవేనని విశ్వసనీయ వర్గాలు చెప్పాయి.

మీడియాతో మాట్లాడుతున్న మంత్రులు

వైద్య విద్యలో 'నెక్స్ట్'కు ఆమోదం

భారత వైద్య మండలి (మెడికల్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా) స్థానంలో కొత్తగా జాతీయ వైద్య కమిషన్ (ఎన్ఎంసీ-నేషనల్ మెడికల్ కౌన్సిల్)ని ఏర్పాటు చేసేందుకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. ఇందుకు సంబంధించిన బిల్లును ప్రస్తుత సమావేశాల్లోనే పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. ఈ బిల్లును కేంద్ర 2017 డిసెంబర్‌లోనే పార్లమెంటులో ప్రవేశపెట్టినప్పటికీ 16వ లోక్‌సభ గడువు ముగిసే నాటికి అది ఆమోదం పొందకపోవడం కారణంగా రద్దయింది. ఎంబీబీఎస్ చివరి సంవత్సరం పరీక్షను అందరికీ ఉమ్మడిగా జాతీయ నిష్క్రమణ పరీక్ష (నెక్స్ట్ -నేషనల్ ఎగ్జిట్ టెస్ట్) పేరిట నిర్వహించేలా బిల్లులో నిబంధనలున్నాయి. ❖ 15వ ఆర్థిక సంఘం తన నివేదికను సమర్పించేందుకు గడువును కేంద్రం మరో నెల రోజులు పొడిగించి నవంబర్ 30 వరకు సమయం ఇచ్చింది. ❖ నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ డిజైన్ చట్టం-2014ను సవరించేందుకు ఉద్దేశించిన ఓ బిల్లును కేబినెట్ ఆమోదించింది. మరో నాలుగు ఎన్ఐడీలను ఈ చట్టం పరిధిలోకి తెచ్చి, వాటిని జాతీయ ప్రాధాన్యం ఉన్న సంస్థలుగా ప్రకటించేందుకు ఈ సవరణను చేపడుతున్నారు. అమరావతి, భోపాల్, జోర్హాట్, కురుక్షేత్రల్లోని ఎన్ఐడీలను కొత్తగా ఈ చట్టం పరిధిలోకి తేనున్నారు.

ఉగ్ర సయీద్ అరెస్ట్

లాహోర్: ముంబై పేల్లుళ్ల సూత్రధారి, జమాత్ ఉద్దావా (జేయూడీ) హఫీజ్ సయీద్‌ను పాకిస్తాన్‌లోని పంజాబ్ ప్రావిన్స్‌కు చెందిన కౌంటర్ టెర్రరిజం డిపార్ట్‌మెంట్ అరెస్ట్ చేసింది. త్వరలో పాక్ ప్రధాని ఇమ్రాన్ ఖాన్ తొలిసారి అమెరికా పర్యటనకు వెళ్లనున్న నేపథ్యంలో హఫీజ్ అరెస్ట్ ప్రాధాన్యం సంతరించుకుంది. అంతర్జాతీయ ఉగ్రవాది అయిన హఫీజ్.. ఉగ్రకార్యకలాపాలకు ఆర్థిక సహాయం అందిస్తున్నాడన్న కేసులో ముందస్తు బెయిల్ పొందేందుకు గుజ్రన్‌వాలా ప్రాంతం నుంచి లాహోర్‌కు వెళ్తుండగా అదుపులోకి తీసుకున్నారు. హఫీజ్‌పై అమెరికా ఇప్పటికే దాదాపు రూ.68 కోట్ల రివార్డు ప్రకటించింది. హఫీజ్‌ను ఉగ్రకార్యకలాపాల వ్యతిరేక కోర్టు ముందు హాజరుపర్చగా ఏడు రోజుల పాటు జ్యుడీషియల్ రిమాండ్ విధించారు. ఆ తర్వాత కోట్ లక్‌పత్ జైలుకు తరలించారు. ఇదే

జైలులో పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్ జైలు శిక్ష అనుభవిస్తున్నారు. జేయూడీకి చెందిన 13 మంది అగ్రనేతలపై పంజాబ్ ప్రావిన్స్‌లోని పలు ప్రాంతాల్లో జూలై 3న దాదాపు 23 కేసులు నమోదయ్యాయి. ఉగ్రవాది హఫీజ్ సయీద్ అరెస్ట్‌పై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ హర్షం వ్యక్తంచేశారు.

అక్రమ వలసదారులను పంపిస్తాం: అమిత్ షా

న్యూఢిల్లీ: అంతర్జాతీయ చట్టాలను అనుసరించి అక్రమ వలసదారులు భారత్‌లో ఎక్కడున్నా, వారిని పంపించివేస్తామని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్పష్టంచేశారు. ఇప్పటికే సుప్రీంకోర్టు ఆధ్వర్యంలో ఎన్నార్సీలో పౌరుల వివరాలను నమోదు చేస్తున్నామన్నారు.బుధవారం రాజ్యసభలో సమాజ్‌వాదీ పార్టీ నేత జావేద్ అడిగిన ప్రశ్నకు అమిత్ జవాబిచ్చారు. ప్రతి రాష్ట్రంలోనూ ఇదే పద్ధతి అమలు చేస్తామన్నారు. అక్రమ వలసదారులను పంపించేస్తామన్న బీజేపీ మేనిఫెస్టో హామీ కూడా తాము అధికారంలోకి రావడానికి ఓ కారణమన్నారు. ఎన్నార్సీ సేకరణకు అసోంలో సమయాన్ని పొడిగించాలంటూ 25 లక్షల మంది సంతకాలు చేసి కేంద్రానికి, రాష్ట్రపతికి అందించారని హోంశాఖ సహాయక మంత్రి నిత్యానంద్ రాయ్ అన్నారు.

ఎమ్మెల్యేల్ని ఆదేశించలేరు!

- విశ్వాసపరీక్షకు వెళ్లడంపై తుది నిర్ణయం ఎమ్మెల్యేలదే
- కర్ణాటకకు చెందిన 15 మంది రెబెల్ ఎమ్మెల్యేల పిటిషన్‌ను విచారించిన సుప్రీంకోర్టు

బెంగళూరు శంకర్‌మఠ్‌లో కుమారస్వామి

బెంగళూరులో హోమంలో పాల్గొన్న యెడ్డీ

సాక్షి, బెంగళూరు/న్యూఢిల్లీ: కర్ణాటకలో 15 మంది తిరుగుబాటు ఎమ్మెల్యేల రాజీనామాతో అనిశ్చితి నెలకొన్న నేపథ్యంలో సుప్రీంకోర్టు బుధవారం కీలక ఉత్తర్వులు జారీచేసింది. కాంగ్రెస్, జేడీఎస్ పార్టీలకు చెందిన ఈ 15 మందిని విశ్వాసపరీక్షకు హాజరుకావాల్సిందిగా ఆదేశించలేరని సీజేఐ జస్టిస్ గొగోయ్ నేతృత్వంలోని బెంచ్ తెలిపింది. విశ్వాసపరీక్షకు హాజరుకావాలా? వద్దా? అన్నది ఎమ్మెల్యేల ఇష్టమంది. రెబెల్ ఎమ్మెల్యేల రాజీనామా విషయంలో స్పీకర్ రాజ్యాంగంలోని ఆర్టికల్ 190, 208 కర్ణాటక అసెంబ్లీ నియమ నిబంధనలు (రెడ్‌విత్ 202ను) అనుసరించి నిర్ణయం తీసుకుంటారని చెప్పింది. ఈ వ్యవహారంలో స్పీకర్ తన విచక్షణాధికారం మేరకు, స్వేచ్ఛగా నిర్ణయం తీసుకోవచ్చనీ, నిర్ణీత కాలపరిమితిలోగా నిర్ణయం తీసుకోవాలని తాము ఆదేశించబోమనితేల్చిచెప్పింది. 15 మంది రెబెల్ ఎమ్మెల్యేల రాజీనామాలపై ఓసారి నిర్ణయం తీసుకున్నాక ఆ వివరాలను స్పీకర్ తమకు సమర్పించాలని ఆదేశించింది. స్పీకర్ తొలుత రెబెల్ ఎమ్మెల్యేల అనర్హతపై నిర్ణయం తీసుకోవాలా? లేక రాజీనామాలపై నిర్ణయం తీసుకోవాలా?లేక రెండింటిని ఒకేసారి పరిశీలించాలా? అనేది తర్వాతి దశలో విచారణ చేపడతాం' అని కోర్టు తెలిపింది.

అసెంబ్లీలో అడుగుపెట్టబోం: ఎమ్మెల్యేలు

సుప్రీంకోర్టు తీర్పును స్వాగతిస్తున్నట్లు 15 మంది రెబెల్ ఎమ్మెల్యేలు తెలిపారు. ఈ విషయమై రెబెల్ ఎమ్మెల్యే బీసీ పాటిల్ మాట్లాడుతూ.. 'రాజీనామాల విషయంలో వెనక్కి తగ్గే ప్రసక్తే లేదు. మేమంతా కలసికట్టుగా తీసుకున్న నిర్ణయాన

సాక్షి

గురువారం, జూలై, 18

పాక్‌కు ఎదురుదెబ్బ

నావికా దళంలో పనిచేసి రిటైరై వ్యాపారం చేసుకుంటున్న కుల్‌భూషణ్ జాధవ్‌పై భారత గూఢచారిగా కేసు బనాయించి మూడేళ్లుగా నిర్బంధించడమే కాదు... ఆయన నేరాలు రుజువయ్యాయంటూ 'నిర్ధారించి' మరణశిక్ష కూడా విధించిన పాకిస్తాన్ చర్యను అందరూ ఊహించినట్టే ది హేగ్‌లోని అంతర్జాతీయ న్యాయస్థానం తప్పుబట్టింది. ఆయన్ను కలవడానికి భారత దౌత్య అధికారులను అనుమతించాల్సిందేనని తేల్చిచెప్పడంతోపాటు కుల్‌భూషణ్ మరణశిక్షను పునస్సమీక్షించమని సూచించింది. 16మంది న్యాయమూర్తుల్లో చైనాకు చెందిన న్యాయమూర్తితోసహా 15మంది పాకిస్తాన్ చర్యను తప్పుబట్టడం అసాధారణం. నైతికంగా పాక్‌కు ఇది కోలుకోలేని దెబ్బ. ఈ తీర్పును గుర్తించి, గౌరవిస్తే అది పాకిస్తాన్‌కే మంచిది. కుల్‌భూషణ్‌కు వ్యతిరేకంగా సాక్ష్యాధారాలు లేవని 2016లో అప్పటి ప్రధాని నవాజ్ షరీఫ్ విదేశీ వ్యవహారాల సలహాదారు సర్తాజ్ అజీజ్ తనంత తానే బయటపెట్టారు. కానీ ఆ తర్వాత ఆ ప్రకటనను వెనక్కి తీసుకున్నారు. పైగా కుల్‌భూషణ్ ఉదంతాన్ని వెల్లడించడానికి పాకిస్తాన్ ఎంచుకున్న సమయం కూడా అనేక అనుమానాలకు తావిస్తుంది. పంజాబ్‌లోని పఠాన్‌కోట్‌లో ఉన్న వైమానిక దళ స్థావరంపై జరిగిన ఉగ్రదాడిపై ఇరు దేశాల ఉమ్మడి దర్యాప్తు ప్రారంభం కాబోతున్న సమయంలో కావాలని ఈ గూఢచర్యం ఉదంతాన్ని పాకిస్తాన్ తెర మీదికి తీసుకొచ్చింది.

పరస్పరం శత్రుత్వం ఉన్న రెండు దేశాల్లోని పౌరులు అవతలి దేశం వెళ్లడానికి ప్రయత్నించినప్పుడు సహజంగానే వారిపై నిఘా ఉంటుంది. వారేం చేస్తున్నారో, వారి కార్యకలాపాల స్వభావం ఎటువంటిదోనన్న ఆరా ఉంటుంది. ఆ దేశంలో ప్రవేశించడానికి తగిన అనుమతులున్నా ఇవి తప్పవు. ఇలాంటివి ఏమీ లేకుండా పట్టుబడితే ఇక చెప్పనవసరం లేదు. ఆచూకీ కూడా దొరక్కుండా ఖైదు చేయడం లేదా ప్రాణం తీయడం చాలా సులభం. పాకిస్తాన్ జైళ్లలో గూఢచారుల ముద్ర పడి పలువురు భారతీయులు మగ్గుతున్నారని, అలాగే 1971 యుద్ధకాలంలో పట్టుబడిన పలువురు జవాన్లు అక్కడి జైళ్లలో ఉన్నారని మన దేశం ఆరోపించడం, దాన్ని పాకిస్తాన్ తోసిపుచ్చడం రివాజుగా సాగుతోంది. పైగా కుల్‌భూషణ్ ఉదంతంలో అనేక అనుమానాలున్నాయి. ఆయన్ను బలూచిస్తాన్‌లో గూఢచర్యానికి పాల్పడుతుండగా అరెస్టు చేశామని పాకిస్తాన్ చెబుతోంది. కానీ వ్యాపార పనుల నిమిత్తం ఇరాన్‌లో ఉండగా అక్కడి పాక్ ఏజెంట్లు కుల్‌భూషణ్‌ను అపహరించుకుపోయారన్నది మన దేశం ఆరోపణ. ఆయన కుటుంబసభ్యులు చెబుతున్న అంశాలను బట్టి చూసినా ఆయనను ముందే అపహరించిన సంగతి వెల్లడవుతుంది. అంతకు మూణ్నెల్ల ముందే కుల్‌భూషణ్‌తో తమకు సంబంధాలు తెగిపోయాయని, ఆయన ఉన్నట్టుండి ఫోన్‌కు అందుబాటులో లేకుండా పోయారని కుటుంబసభ్యులు చెప్పారు.

కుల్‌భూషణ్ ఉదంతంలో పాకిస్తాన్ చెబుతున్నది విశ్వసించడానికి మొదటినుంచీ దాని చేతలే అడ్డొస్తున్నాయి. ఈ విషయంలో ఆ దేశం ప్రవర్తన పూర్తి అనుమానాస్పదంగా ఉంది. ఎవరి కార్యకలాపాలపైన అయినా సందేహాలున్నప్పుడు అదుపులోనికి తీసుకోవడం, ప్రశ్నించడం సర్వసాధారణం. కానీ వేరే జాతీయుణ్ణి అరెస్టు చేసినప్పుడు పాటించాల్సిన కనీస నిబంధనలు వియన్నా ఒడంబడికలో స్పష్టంగా ఉన్నాయి. ముఖ్యంగా ఆ ఒడంబడికలోని 36(1)(సి) అధికరణ ప్రకారం వేరే దేశం నిర్బంధంలో ఉన్నవారిని కలిసి మాట్లాడటం, వారితో ఉత్తరప్రత్యుత్తరాలు జరపడం దౌత్య అధికారుల హక్కని స్పష్టంగా చెబుతోంది. వాటిని సక్రమంగా పాటించి ఉంటే పాకిస్తాన్ వాదనకు ఎంతో కొంత బలం ఉండేది. బలూచిస్తాన్‌లో భారత్ గూఢచర్యానికి పాల్పడుతున్నదని, అక్కడ విధ్వంసకర కార్యకలాపాలను ప్రోత్సహిస్తున్నదని ఎప్పటినుంచో ఆరోపిస్తున్న పాకిస్తాన్‌కు ఈ కేసు ఎంతో అక్కరకొచ్చేది. కానీ కుల్‌భూషణ్ ఉదంతంలో ఎన్ని కంతలున్నాయో దానికే బాగా తెలుసు. అందుకే అపహరించుకుపోయిన మూడునెలలకుగానీ ఆ సంగతిని బయటపెట్టలేదు. ఆ తర్వాతనైనా ఆయన్ను కలవడానికి భారత దౌత్య అధికారులను అనుమతించలేదు. పైగా తనపై వచ్చిన ఆరోపణలన్నిటినీ ఆయనే అంగీకరించాడంటూ ఒక వీడియో విడుదల చేసింది. నిర్బంధంలో ఉంచి, ఎవరినీ కలవనీయకుండా కట్టడి చేసి, బెదిరించి భయపెట్టి తీసుకున్న ఈ ఒప్పుదల ప్రకటనకు గడ్డిపోచ విలువైనా ఉంటుందా? ఈ వీడియోలో 'అనేకమంది మరణానికి దారితీసిన ఉగ్రవాద కార్యకలాపాలతో భారత్‌కు సంబంధం ఉన్నద'ని కుల్‌భూషణ్‌తో చెప్పించారు. కానీ నిర్దిష్టంగా ఒక్కటంటే ఒక్క ఉదంతం ప్రస్తావనైనా అందులో లేదు. పైగా సైనిక కోర్టు ఆయనపై రహస్య విచారణ నిర్వహించి మరణశిక్ష విధించిన తీరు కూడా హాస్యాస్పదం. న్యాయవాదిని నియమించుకోవడానికి, తనకు జరిగిందేమిటో వివరించి న్యాయం కోరడానికి ఆయనకు అవకాశమీయకుండా నిర్వహించిన విచారణకు విశ్వసనీయత ఏముంటుంది? అసలు గూఢచారిగా పారుగుదేశంలో కార్యకలాపాలు నడపడానికి వెళ్లే వ్యక్తి తన దేశానికి సంబంధించిన పాస్‌పోర్టును దగ్గర ఉంచుకుంటాడా? సాధారణంగా ఎవరినైనా వేరే దేశంలో గూఢచర్యం చేయడానికి పంపినప్పుడు గూఢచార సంస్థలు ఆ దేశం తాలూకు పాస్‌పోర్టును సమకూరుస్తాయి. లేదా మరో దేశం పాస్‌పోర్టును సంపాదించి ఇస్తాయి.

తాజా తీర్పు వల్ల కుల్‌భూషణ్‌కు విముక్తి లభిస్తుందని భావించడం కష్టమే. ఈ తీర్పు ఆసరాతో అంతర్జాతీయంగా పాకిస్తాన్‌పై మన దేశం మరింత ఒత్తిడి పెంచాలి. ఇలాంటి కేసులో సత్ఫలితాలు రావాలంటే రాజకీయ పరిష్కారమే మార్గం. ఇరు దేశాలమధ్యా జరిగే చర్చలే అందుకు దోహదపడతాయి. భారత్‌లో ఉగ్రవాద చర్యలను ప్రోత్సహిస్తూ ఇలా తప్పుడు ఆరోపణలతో ఎదురుదాడి చేయడం వల్ల వీసమెత్తు ప్రయోజనం ఉండదని పాకిస్తాన్ ఎంత త్వరగా గ్రహిస్తే అంత మంచిది. కుల్‌భూషణ్ ఉదంతం వల్ల అంతిమంగా తన ప్రతిష్ఠే దెబ్బతిన్నదని అది తెలుసుకోవాలి.

పసిబిడ్డల మరణాల్లోనూ కులవివక్ష

మల్లెపల్లి లక్ష్మయ్య

ఆకలికీ, అనారోగ్యానికీ, ఆదాయానికీ, వనరులకూ ఈ దేశంలో కులం ఉందనడంలో అతిశయోక్తి లేదు. కానీ ప్రభుత్వాల ఆర్థిక ప్రణాళికల్లోనూ, బడ్జెట్ కేటాయింపుల్లోనూ కులం ప్రస్ఫుటంగా కనిపిస్తోందంటే ఆశ్చర్యపోనక్కర్లేదు. అందుకే బడ్జెట్‌కి సైతం కులం ఉంది అని ఇప్పుడు చెప్పక తప్పదు. నూటికి 80 శాతంగా ఉన్న కులాల్లో చాలా వాటికి వనరులు లేవు, ఆదాయాలు, శ్రమలో భాగం లేదు. చివరకు బడ్జెట్‌లోనూ భాగం లేదు. ఇదే మన భారత ఆర్థిక రంగం పరుగులు తీస్తున్న వైనం. చందమామపై కాలనీలను కలగంటున్న ఈ రోజుల్లో, గుండెను మార్చి గుండెను అమర్చుతున్న ఈ తరుణంలో మెదడువాపు వ్యాధిలాంటి చిన్నాచితకా వ్యాధులతో సైతం బిహార్‌లో పసిబిడ్డలు పిట్టల్లా ప్రాణాలు కోల్పోవడాన్ని ఎలా జీర్ణించుకోవాలి? దళితులు, ఆదివాసులు దేశ చిత్రపటం నుంచి కనుమరుగవుతారేమోననే భయం వెంటాడుతోంది.

హర్‌వంశ్‌పూర్ బిహార్, ముజఫర్ పూర్ ప్రాంతంలోని వైశాలి జిల్లాలోని ఒక కుగ్రామం. చాతురి సాహిని తనకు అత్యంత ప్రియమైన ఇద్దరు కొడుకులను పోగొట్టుకున్నాడు. పెద్ద కొడుకు ప్రిన్స్‌కు 7 ఏళ్ళు కాగా, చిన్న కొడుకు చోటూకి 2 ఏళ్ళు కూడా నిండలేదు. ఆ ఇద్దరు చిన్నారులు మెదడు వాపు వ్యాధితో మరణించారు. చందమామపై కాలనీలను కలగంటున్న ఈ రోజుల్లో, గుండెను మార్చి గుండెను అమర్చుతున్న ఈ తరుణంలో మెదడువాపు వ్యాధిలాంటి చిన్నాచితకా వ్యాధులతో సైతం పసిబిడ్డల ప్రాణాలు పోవడాన్ని ఎలా జీర్ణించుకోవాలి? అయితే ఇది ఒక్క హర్‌వంశ్‌పూర్‌కు పరిమితమైన విషయం కాదు, సాహినికి మాత్రమే సంబంధించింది కూడా కాదు. గత రెండు నెలల్లో ముజఫర్ పూర్ ప్రాంతంలో 161 మంది పిల్లలు చనిపోయారు. 842 మంది ఈ వ్యాధి బారిన పడి ఆసుపత్రిపాలయ్యారు.

చనిపోయిన వారిలో అత్యధిక మంది అట్టడుగు వర్గాలైన దళిత కుటుంబాల నుంచి వచ్చిన వారు. చనిపోయిన వారిలో దళితులు 101 మంది, 47 మంది వెనుకబడిన కులాల వాళ్ళు, 20 మంది ముస్లింలు ఉన్నారు. ఈ లెక్కలను ముజఫర్‌పూర్‌లోని దళిత సంఘాల కార్యకర్తలు సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ సహకారంతో ఇంటింటికీ తిరిగి సేకరించారు. ప్రభుత్వాలు కేవలం పిల్లల వివరాలు తెలిపాయే కానీ, వారి సామాజిక వర్గం వివరాలు తెలియజేయలేదు. బిహార్‌లో పిల్లలు చనిపోతున్న సమయంలోనే అక్కడి కార్యకర్తలతో సెంటర్ ఫర్ దళిత్ స్టడీస్ సమన్వయం చేసుకొని ఈ అధ్యయనం చేసింది. అందులో భాగంగానే ఒక గ్రామానికి సంబంధించిన సామాజిక, ఆర్థిక వివరాలను సేకరించింది. బిహార్‌లో పిల్లల మరణాలకూ, ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలకు సంబంధం ఉంటుందనే అంచనాయే ఈ అధ్యయనానికి నాంది పలికింది. ముఖ్యంగా ప్రభుత్వాలు ప్రవేశ పెడుతున్న బడ్జెట్‌లలో చేస్తున్న కేటాయింపులు ఎస్సీ,ఎస్టీ, బీసీ వర్గాల పట్ల, ముఖ్యంగా సామాజిక అసమానతలను తొలగించే ప్రయత్నాల పట్ల వాళ్ళ వైఖరిని స్పష్టం చేస్తాయి. ప్రభుత్వాల కుల వివక్ష ధోరణికి ఈ బడ్జెట్‌లు అద్దం పడుతున్నాయి. అందుకే ఈ నెల మొదటి వారంలో కేంద్రంలో ప్రవేశపెట్టిన బడ్జెట్ విశ్లేషణలను ఈ ఘటన వెలుగులోనే పరిశీలించాల్సి ఉంటుంది.

హరివంశ్‌పూర్ గ్రామ పిల్లలు మరణించడానికీ, ఆ గ్రామ సామాజిక, ఆర్థిక పరిస్థితులకూ సంబంధం ఉన్నది. మొదట పిల్లల మరణానికి లిచీ పండ్లు తినడమే కారణమని ప్రచారం చేశారు. కానీ అనేక మంది వైద్య నిపుణులు, వైద్యుల బృందాలు ఈ వాదనను కొట్టి వేశాయి. చివరకు ప్రభుత్వం నియమించిన కమిటీ కూడా పిల్లల మరణాలకు లిచీ పండ్లు తినడం కారణం కాదని తేల్చేసింది. మెదడువాపు వ్యాధితో ఆసుపత్రిలో చేరిన వాళ్ళలో 90 శాతం మంది ఏడేళ్లలోపు వయస్సు వాళ్ళేనని తేలింది. ఇందులో 135 మంది 3 ఏళ్ల లోపు పిల్లలేనని నిర్ధారించారు. వాళ్ళు కూడా ఈ మరణాలకు పౌష్టికాహార లోపం, కడు దారిద్ర్యం కారణమని తేల్చారు. హరివంశ్‌పూర్ గ్రామంలో 2 వేల కుటుంబాలు ఉన్నాయి. ఈ గ్రామంలో 15 మంది భూమిహార్‌లకు తప్ప మరెవ్వరికీ వ్యవసాయ భూములు లేవు. ఈ గ్రామంలోని వారందరూ ఈ పదిహేను మంది భూస్వాముల భూములలో పనిచేసి బతకాల్సిందే. ఈ గ్రామంలోని కూలీలందరికీ నెలకు 10 నుంచి 12 రోజులు పని తప్ప వేరే ఉపాధి లేదు. ఈ గ్రామంలోని దాదాపు 30 శాతం మంది యువకులు ఢిల్లీ, హర్యానా, పంజాబ్, ముంబాయి లాంటి ప్రాంతాలకు వలస వెళ్ళి, బతుకులీడుస్తుంటారు. భారత ప్రభుత్వం లక్షల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టినందుకు గర్వపడుతున్నది. సంతోషమే. కానీ భారత ప్రజలు కోట్లాదిమంది ఆకలితో నకనకలాడుతున్నారన్న విషయాన్ని మరుగుపరుస్తున్నారు. 2018 గ్లోబల్ హంగర్ ఇండెక్స్ ప్రకారం, 119 దేశాల వివరాలు సేకరిస్తే, అందులో 103 వ స్థానంలో భారత్ ఉంది.

అయితే ఆకలికీ, అనారోగ్యానికీ, ఆదాయానికీ, వనరులకూ ఈ దేశంలో కులం ఉంది అనడంలో అతిశయోక్తి లేదు. ఇంకా చెప్పాలంటే ఏడాది మొత్తానికి వర్తించేలా ప్రభుత్వాలు చేసే ఆర్థిక ప్రణాళికల్లోనూ, బడ్జెట్ కేటాయింపుల్లోనూ కులం ప్రస్ఫుటంగా కనిపిస్తోందంటే ఆశ్చర్యపోనక్కర్లేదు. అందుకే బడ్జెట్‌కి సైతం కులం ఉంది అని ఇప్పుడు చెప్పక తప్పదు. నూటికి 80 శాతంగా ఉన్న కులాల్లో చాలా వాటికి వనరులు లేవు, ఆదాయాలు, శ్రమలో భాగం లేదు. చివరకు బడ్జెట్‌లో భాగం లేదు. సరిగ్గా ఇదే మన భారత ఆర్థిక రంగం పరుగులు తీస్తున్న వైనమని స్పష్టం అవుతోంది. గత అయిదేళ్ళలో మోదీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాలు ఎస్సీ, ఎస్టీ, బీసీలను అగాధాల అంచులకు నెట్టివేశాయి. మొత్తం బడ్జెట్‌లో ఎస్సీల విషయానికొస్తే, 2014 -2015 నుంచి 2019-20లలో కేంద్ర ప్రభుత్వం కేటాయింపులు చూస్తే, 2014-15లో 2.82 శాతం ఉండగా దాన్ని 2015-16లో 1.72 శాతానికి తగ్గించి, మళ్ళీ 2019-2020లో 2.92కు పెంచారు. ఇది పూర్తిగా ఎస్సీల పట్ల ఒక వివక్షాధోరణికి అద్దం పడుతున్నది. ఎస్టీలకు కూడా 2014-15 లో 1.80 శాతం ఉంటే, 2015-16లో 1.12 శాతానికి తగ్గించి మళ్ళీ 2019-20లో 1.89 శాతానికి పెంచారు. ఇది కూడా అదే వివక్ష, నిర్లక్ష్యానికి అద్దం పడుతున్నది. ఎస్సీ, ఎస్టీల సంక్షేమం కోసం ఉద్దేశించిన ఎస్సీ సబ్‌ప్లాన్, ఎస్టీ సబ్‌ప్లాన్ అమలు కూడా ఇదే ధోరణిలో సాగుతున్నది. ఎస్సీ వెల్ఫేర్ కేటాయింపులు 2017-18లో 5.54, 2018-19లో 5.58, 2019-20లో 6.76గా ఉన్నాయి. నిజానికి 16 శాతం నిధులను ఎస్సీ వెల్ఫేర్‌కు కేటాయించాలి. ఏ సంవత్సరం కూడా వాళ్ళు సగానికి కూడా చేరుకోలేదు. ఎస్సీ వెల్ఫేర్‌కు 8 శాతం కేటాయించాల్సి ఉండగా, 2017-18లో 3.38 శాతం, 2018-19లో 3.85 శాతం, 2019-20లో 4.4 శాతం మాత్రమే బడ్జెట్ కేటాయింపులు జరిపారు. ఎస్సీ, ఎస్టీల సంక్షేమంలో ప్రధానమైన అంశం విద్యకు ప్రోత్సాహం. ఇందులో స్కాలర్‌షిప్స్ అత్యంత ముఖ్యమైన విషయం. ఎస్సీలకు సంబంధించి ప్రీ-మెట్రిక్ స్కాలర్‌షిప్స్ 2014-15లో 499 కోట్లుగా ఉంటే, 2019-20 వచ్చేసరికి 355 కోట్లకు తగ్గించారు. 2016-17, 2017-18, 2018-19లలో కేటాయింపులు చూస్తే ఆశ్చర్యం కలుగక మానదు. 2016-17లో 50 కోట్లు, 2017-18లో 50 కోట్లు, 2018-19లో 125 కోట్లు, 2019-20లో ఇది మరింత దిగజారి 109 కోట్లకు తగ్గించడం ఏ సంక్షేమానికి సంకేతమో అర్థం కావడం లేదు. నేషనల్ ఎస్సీ ఫైనాన్స్ కార్పొరేషన్‌కు కేటాయింపులు కూడా పెంచింది నామమాత్రమే.

ఏకలవ్య మోడల్ పాఠశాలలకు గత కొన్ని సంవత్సరాలుగా నిధులను పూర్తిగా నిలిపివేసిన పరిస్థితీ, ఆశ్రమ పాఠశాలలకు సైతం గత మూడేళ్ళుగా నిధుల కేటాయింపులే లేకపోవడం గమనిస్తే ఈ వర్గాల పట్ల పాలకుల నిర్లక్ష్యం స్పష్టమౌతోంది. స్వచ్ఛభారత్ పేరుతో గొప్పలు చెప్పుకుంటున్న మనం ఆచరణలో అమానవీయ విధానాలను రూపుమాపడంలేదు. కొన్ని రోజుల క్రితం పార్లమెంటులో కేంద్ర మంత్రి రామ్‌దాస్ అతల్‌వాలే ఇచ్చిన సమాధానం ప్రకారం, పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న వాళ్ళు, 1993 నుంచి ఇప్పటి వరకు 445 మంది మ్యాన్‌హోల్‌లోకి దిగి ఊపిరాడక చనిపోయారు. గత మూడేళ్ళలో 88 మంది మృత్యువాత పడ్డారు. ఇందులో తమిళనాడు144, గుజరాత్ 131, కర్ణాటక 75, యూపీలో 71 మంది చనిపోయారు. అయితే వారి సంక్షేమం కోసం గానీ, వారిని ఈ అమానవీయ వృత్తి నుంచి ఇతర వృత్తుల్లోకి తీసుకెళ్ళే పరిస్థితి కానీ, వారి చదువుల పట్ల ప్రభుత్వం చూపుతోన్న శ్రద్ధను కానీ చూస్తే మనం తలదించుకోక తప్పని పరిస్థితి. మాన్యువల్ స్కావెంజర్స్‌గా పనిచేస్తున్న వాళ్ళ స్వయం ఉపాధి కోసం 2013-14లో 557 కోట్లు కేటాయిస్తే, 2015-16లో 10 కోట్లు, 2018-19లో 20 కోట్లు, మళ్ళీ 2019-20లో 110 కోట్లు కేటాయించారు. వారి పిల్లల చదువుకోసం 2015-16లో 10 కోట్లు, 2016-17లో 2 కోట్లు, దానిని మళ్ళీ 1 కోటికే పరిమితం చేశారు. మళ్లీ 2019-20లో దాన్ని 5 కోట్లుగా చేశారు. దీన్ని ఎలా అర్థం చేసుకోవాలో దిక్కుతోచని పరిస్థితి.

గత అయిదేళ్లలో కేంద్ర ప్రభుత్వం, ఎస్సీ, ఎస్టీల పట్ల చూపుతోన్న నిర్లక్ష్యానికి ఇవి మచ్చుకి కొన్ని ఉదాహరణలు మాత్రమే. వీటితో పాటు, భారతదేశంలో ముఖ్యంగా ఉత్తరభారతదేశంలో దళితుల మీద దాడులు పెరిగిపోతున్నాయి. అంటే ఒకవైపు ఆర్థికంగా, సామాజికంగా వివక్షకు, అంటరానితనానికీ, వెలివేతకూ గురవుతూనే, రెండోవైపు జీవించే హక్కును కూడా కోల్పోతున్నారు. వీటన్నింటి ప్రతిరూపమే బిహార్‌లో పసిపిల్లలు పిట్టల్లా రాలిపోవడం. ఈ దేశంలో క్రమంగా అంటరాని కులాలైన దళితులు, ఆది వాసులు భారతదేశ చిత్రపటం నుంచి కనుమరుగవుతారేమోననే భయం వెంటాడుతున్నది. భారత లోక్‌సభలో 112 మంది ఎస్సీ, ఎస్టీ సభ్యులున్నారు. బాబా సాహెబ్ అంబేడ్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన ప్రత్యేక హక్కుల కారణంగానే వీరికి ఆ పదవులు దక్కాయి. ఎస్సీ, ఎస్టీల పక్షాన ప్రభు త్వంలో, ప్రభుత్వంతో పోరాడి, సంప్రదించి, ఏదోరకంగా ఎస్సీ, ఎస్టీల సామాన్య ప్రజల హక్కులను, జీవన భద్రతను పరిరక్షించాల్సిన బాధ్యత వారిది. కానీ అటువంటి ప్రయత్నం జరుగుతున్నట్టు లేదు. ఇది శోచనీయం. వాళ్ళే కాదు. సమాజంలోని ప్రగతిని కాంక్షించే వాళ్లు, ప్రజాస్వామ్యాన్ని ప్రేమించే వాళ్లు కూడా ఎస్సీ, ఎస్టీలకు జరుగుతున్న వివక్ష, వెలివేతలపై స్పందించాల్సిన తక్షణావశ్యత ఉంది.

వ్యాసకర్త సామాజిక విశ్లేషకులు | మొబైల్ : 81063 22077

కొత్త కోణం

సోషల్ మీడియా

సోషల్ నెట్ వర్కింగ్ వెబ్‌సైట్లు ఫేస్‌బుక్, ట్విట్టర్‌లలో సెలబ్రిటీల 'మనసులోని మాట'లు తాజాగా ఇలా...!

పరామర్శ

"రిక్షాలాగే వ్యక్తి చేతిలో అత్యాచారానికి గురై సఫ్దార్‌గంజ్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆరేళ్ల బాలిక పరిస్థితిని చూసి చాలా ఆందోళన చెందా. ఆ పిల్ల తండ్రిని పరామర్శించా. మనం ఎటువంటి సమాజంలో నివసిస్తున్నాం? ఢిల్లీ ప్రభుత్వం తరఫున రూ.10 లక్షల ఆర్థిక సహాయంతోపాటు తగిన న్యాయ సహాయం కూడా అందిస్తాం. మనమంతా శక్తివంచన లేకుండా కృషి చేస్తే నిందితుడికి తగిన శిక్ష పడుతుంది"

– అరవింద్ కేజ్రీవాల్, ఢిల్లీ సీఎం

నేర రాజ్యం

"బీజేపీ రాజ్యంలో నేరస్తులు విపరీతంగా పెరిగిపోతున్నారు. సోంభద్ర దగ్గర ఉంభా గ్రామంలో ముగ్గురు మహిళలతో సహా తొమ్మిదిమంది గోండు తెగకు చెందిన గిరిజనులను ల్యాండ్ మాఫియా హత మార్చడం ప్రజలందరినీ ఆశ్చర్యానికి గురిచేసింది. ఇటువంటి నేరాలు లేని సమాజాన్ని సృష్టించలేమా?"

– ప్రియాంకా గాంధీ, కాంగ్రెస్ నేత

కల్పిత వివాదం

"జడ్జిమెంటల్ హై క్యా పోస్టర్ల నేపథ్యంలో కంగనా రనౌత్ జర్నలిస్ట్‌లపై జడ్జిమెంట్ ఇచ్చే విధంగా మాట్లాడారు. అదంతా సినిమాను ప్రమోట్ చేసుకోవడానికి కల్పించిన వివాదం మాత్రమే. అందుకోసం కొందరు జర్నలిస్ట్‌లను వాడుకున్నారు. వారికి స్పష్టమైన అభిప్రాయాలు గానీ, అవగాహనగానీ ఉండవు"

– మాధవన్ నారాయణన్, జర్నలిస్ట్

హిందూ పోరు

"సోషల్ మీడియాలో పోస్ట్‌ల కారణంగా జైలు పాలై, బెయిల్‌పై విడుదలవ్వడానికి ఖురాన్ ప్రతులు పంచాలన్న న్యాయమూర్తి తీర్పును వ్యతిరేకిస్తున్న రిచా భర్తి పోరాటం అభినందనీయం. ఆమెకు అవసరమైన న్యాయ సహాయం అందివ్వడానికి నేను ఎప్పుడూ సిద్ధంగా ఉంటాను. ఖురాన్ ప్రతులను పంచడమంటే కాఫిర్ల గురించి, పర్యవసానాల గురించి మాట్లాడే సెక్షన్లను ఆమోదించడమే అవుతుంది. నిజమైన అందరి హిందువుల కోసం రిచా పోరాడుతోంది. చివరికి రాంచీ కోర్టు తన తీర్పును సవరించుకుని, ఆమెకు సాధారణ బెయిల్ మంజూరు చేయడం సంతోషకరం"

– సుబ్రమణ్య స్వామి, బీజేపీ నేత

నాన్ వెజ్ నీళ్లు

"మా అపార్ట్‌మెంట్ మీటింగ్‌లో ఓ ఆంటీ రీసైక్లింగ్ వాటర్‌ను బాత్‌రూమ్‌ల్లోకి వదలడంపై ఆందోళన వ్యక్తం చేసింది. కొంతమంది నాన్‌వెజ్ వండుకుంటారు. ఆ నీళ్లన్నీ నా బాత్‌రూమ్ ట్యాప్‌ల్లోకీ, ఫ్లష్‌లోకి వస్తే ఎలా అంటుందామె?"

– శ్రీదేవి జయరాజన్, జర్నలిస్ట్

గ్రహం అనుగ్రహం

శ్రీ వికారినామ సంవత్సరం, ఉత్తరాయణం, గ్రీష్మ ఋతువు
ఆషాఢ మాసం, తిథి బ.విదియ తె.4.41 వరకు (తెల్లవారితే శుక్రవారం)
నక్షత్రం శ్రవణం రా.1.31 వరకు, తదుపరి ధనిష్ఠ, వర్జ్యం తె.4.55 నుంచి 6.40 వరకు (తెల్లవారితే శుక్రవారం), దుర్ముహూర్తం ఉ.8.11 నుంచి 9.04 వరకు, తదుపరి ప.12.29 నుంచి 1.21 వరకు
అమృతఘడియలు... ప.1.11 నుంచి 2.54 వరకు.

సూర్యోదయం : 5.38
సూర్యాస్తమయం: 6.32
రాహుకాలం : ప. 1.30 నుంచి 3.00 వరకు
యమగండం : ఉ.6.00 నుంచి 7.30 వరకు

అర్ధశతాబ్దపు సాయుధ పోరు

ఈ ఏడాది అమరుల బంధుమిత్రుల సంఘం ఆవిర్భావ దినం జూలై 18న శ్రీకాకుళ ఆదివాసీ, రైతాంగ సాయుధ పోరాటం యాభై ఏళ్ల సందర్భాన్ని గుర్తు చేసుకుందాం. 1967 అక్టోబర్ 31న కోరన్న, మంగన్నల అమరత్వంతో సాయుధ మార్గాన్ని శ్రీకాకుళ పోరాటం స్వీకరించింది. 27 మే 1969న జరిగిన తొలి బూటకపు ఎన్‌కౌంటర్‌లో పంచాది కృష్ణమూర్తి, తామాడ చినబాబు తదితరులు అమరులయ్యారు. ఇవాళ దేశవ్యాప్తంగా అన్ని ప్రజాస్వామిక పోరాటాలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దారుణమైన అణచివేత ప్రయోగిస్తున్నాయి. ఈ దుర్మార్గాన్ని ఖండిస్తూ దళితులు, ముస్లింలు, ఆదివాసుల పక్షాన నిలబడ్డ ప్రజాస్వామిక వాదులపైన కూడా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దాడులు చేస్తున్నాయి. అక్రమ కేసులు పెట్టి జైలుపాలు చేయడమే కాక అనేక మంది ప్రజాస్వామిక వాదులను, రచయితలను గత ఐదారేళ్లలో ప్రభుత్వం హత్య చేసింది. అర్బన్ మావోయిస్టులనే ఆరోపణ చేసి ప్రజాస్వామికవాదులను అక్రమంగా జైళ్లలో పెట్టారు. ఈ పోరాటాలను ముందుకు తీసుకెళ్లడంలో మహిళలు ముందు భాగాన ఉన్నారు. అమరులను స్మరించుకోవడం అంటే రాజ్య నిర్బంధాన్ని ఎదుర్కోవడమే. ఈ స్ఫూర్తితో నిర్వహిస్తున్న అమరుల సంస్మరణ, బహిరంగ సభను జయప్రదం చేయాలని కోరుతున్నాం.

(నేటి ఉదయం 11 గంటలకు సికింద్రాబాద్‌లోని సుభాష్‌నగర్‌లో అమరుల స్థూపం దగ్గర పతాక ఆవిష్కరణ, మధ్యాహ్నం 2 గంటల నుంచి రాత్రి 9 గంటల వరకు హైదరాబాద్, సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో బహిరంగ సభ)

– అమరుల బంధుమిత్రుల సంఘం

జనరిక్ మందులు పనిచేస్తున్నాయా?

అభిప్రాయం

కరణ్ థాపర్

బహుశా నేను రోగగ్రస్తమైన కావచ్చు కాబట్టి నాకు ఔషధాలపై గొప్ప నమ్మకం ఉంటోంది. నేను ఒక మాత్రను తీసుకున్నప్పుడల్లా, అది పనిచేస్తుందనే పూర్తి నమ్మకంతోనే తీసుకుంటాను. కానీ ఒక విషయంలో నేను భయకంపితుడినవుతున్నాను. ప్రత్యేకించి భారతదేశంలో తయారవుతున్న అనేక జనరిక్ మందుల విషయంలో నా నమ్మకం ఘోరంగా వమ్ము అయిందని నేను కనుగొన్నాను. వీటిలో చాలావరకు వాస్తవానికి పనిచేయడం లేదు. కొన్ని జనరిక్ మందులైతే ప్రమాదకరంగా ఉంటున్నాయి.

వచ్చే వారం ప్రచురించనున్న 'బాటిల్ ఆఫ్ లైస్: రాన్ బాక్సీ అండ్ ది డార్క్ సైడ్ ఆఫ్ ఇండియన్ ఫార్మా' అనే పుస్తకం ఇస్తున్న కీలక సందేశం ఇదే. ఈ పుస్తక రచయిత్రి కేథరీన్ ఎబాన్.. 'అమెరికా ఫుడ్ అండ్ డ్రగ్ అడ్మినిస్ట్రేషన్ విడుదల చేసిన దాదాపు 20 వేల డాక్యుమెంట్లు, 240 మందితో నిర్వహించిన ఇంటర్వ్యూలు, భారతదేశంలోని జనరిక్ డ్రగ్స్ పరిశ్రమ ఎంతో వంచనాత్మకంగా, విశ్వాసఘాతుకంతో ఉంటోందనీ, వోక్‌హార్ట్, డాక్టర్ రెడ్డీస్, గ్లెన్‌మార్క్ అండ్ ఆర్పీజీ లైఫ్ సైన్సెస్ వంటి బడా సంస్థలు ఉత్పత్తులు తీవ్ర ప్రశ్నలను రేకెత్తిస్తున్నాయ'ని పేర్కొన్నట్లు దాని కవర్ పేజీ చెబుతోంది.

ఈ పుస్తకం ప్రధాన భాగం ప్రముఖ ఔషధ తయారీ సంస్థ రాన్‌బాక్సీ సిగ్గుమాలిన వ్యవహారంపై చేసిన పరిశోధనతో కూడి ఉంది. అమెరికాలో 2013లో బాగా ప్రాచుర్యం పొందిన ఒక కోర్టు కేసులో కల్తీమందులను అమ్మిన ఏడు ఆరోపణలపై విచారణ సందర్భంగా మన్నించమని కోర్టును వేడుకోవడమే కాకుండా 500 మిలియన్

సాక్షి ఫ్యామిలీ
నల్లగొండ
గురువారం ॥ 18-7-2019

ఇదొక అందమైన ప్రయాణం
లోపలి పేజీలో...

ప్రతీకాత్మక చిత్రం

అమ్మా.. నువ్వే నా డాక్టర్

సద్గుణాలు, దుర్గుణాలు ప్రకృతిలో ఉన్నాయి.
భౌతిక అనారోగ్యం, మానసిక అనారోగ్యం కూడా ప్రకృతిలో ఉంది.
కాని ఒకదాని విషయంలో ఆందోళన ఉంటుంది.
మరో దాని విషయంలో నిర్లక్ష్యం ఉంటుంది.
ర్యాగింగ్ వల్ల బాధపడుతూ ఫోన్ చేసే పిల్లల విషయం ఎంత సీరియస్సో
నా మనసు బాగలేదు, చెవుల్లో వింత శబ్దాలు వినిపిస్తున్నాయి
అని ఫోన్ చేసే పిల్లల సంగతి కూడా అంతే సీరియస్.
దీనికి ఎవరి వంశం కారణం అని వెతకడం అనవసరం.
ఏం చేయగలం అని ఆలోచించడమే కర్తవ్యం.

విజయవాడలో ఉన్న విజయరామ్‌కు గుర్‌గావ్‌లో ఉన్న యూనివర్సిటీ నుంచి ఫోన్ వచ్చింది.

'మీరు ఒకసారి యూనివర్సిటీకి వెంటనే రావాలి' అవతలి వైపు స్టూడెంట్ కోఆర్డినేటర్ చెప్పింది.

'ఏంటి విషయం?' కంగారుగా అడిగాడు విజయరామ్.

'ఏం లేదు. మీ అమ్మాయి ఆరోగ్యం బాగలేదు. కొన్నాళ్లు ఇంటికి తీసుకెళ్లి బాగయ్యాక పంపండి. ఒక్కదాన్నే అంతదూరం మేం పంపలేము'

విజయరామ్ ఫోన్ పెట్టేసి భార్య శివలక్ష్మికి ఫోన్ చేశాడు.

'అయ్యో.. అదేంటండీ.. రోజూ మనతో మాట్లాడుతోందిగా' అందామె.

'ఏం మాట్లాడుతోంది... ఏదో పోగొట్టుకున్న దానిలా మాట్లాడుతోంది... నేను గమనించాను'

'నేనూ గమనించాననుకోండి. కాని దాని వ్యవహారం అంతే కదా.. మూడ్స్ అనుకున్నాను' అంది.

'సరే. అర్జెంట్‌గా బ్యాగ్ సర్దు. తీసుకొస్తాను'

* * *

గుర్‌గావ్ యూనివర్సిటీకి వెళ్లేసరికి విజయరామ్ నెత్తి మీద పిడుగు పడింది. అప్పటికే అక్కడ టి.సి. రెడీ చేసి ఉన్నారు. మంచి యూనివర్సిటీ అని కూతురుని అంత దూరం తీసుకొచ్చి చేర్పించాడు. రెండేళ్ల కూడా కాలేదు. ఇంతలో ఈ ఉత్పాతం.

'సారీ.. మీ అమ్మాయిని మా యూనివర్సిటీలో ఉంచుకోలేము. తను ఎవరినీ ట్రస్ట్ చేయడం లేదు. ఎవరితోనూ ఫ్రెండ్‌షిప్ చేయడం లేదు. ఎవరితోనూ కలిసి ఉండటానికి ఇష్టపడటం లేదు. అందరూ తన గురించే మాట్లాడుకుంటున్నారు. అందరూ తనను చూసే నవ్వుకుంటున్నారట. చీటికి మాటికి ఆందోళన పడుతోంది. పైగా రోజుకొక ప్రొఫెసర్‌ను బ్లేమ్ చేస్తోంది. ప్రొఫెసర్‌లు తనను తొక్కేయడానికి ట్రై చేస్తున్నారని, తనకు మార్కులు రాకుండా చూడ్డానికి ప్లాన్స్ వేస్తున్నారని కంప్లయింట్స్ చేస్తోంది' అన్నాడు కాలేజీ హెడ్.

'మా ఇంట్లో ఎవరికీ పిచ్చి లేదు. ఉంటే గింటే మీ వంశంలోనే ఉండాలి వెర్రి. మాకు సంబంధం వచ్చినప్పుడు కూడా చెప్పారు వాళ్లు తిక్కోళ్లు... వాళ్లతో ఎందుకు అని' భార్య అంది.

'అటు ఏడు తరాలు ఇటు ఏడు తరాలు చూడాలి అని అందుకే అన్నారు. మీ నానమ్మనో ఎవరినో చివరి రోజుల్లో సంకెళ్లతో కట్టేసి పడేశారని నాకు తెలుసులే'

'మీ తాత బట్టలిప్పుకుని రోడ్డున పడేవాడని మేమూ విన్నాం'

వీళ్ల గొడవ స్నేహితులకు తెలిసింది.

మానవ జాతి ఒక తరం నుంచి మరో తరానికి తన తెలివిని మేధస్సును చాకచక్యాన్ని అందిస్తూ వచ్చినట్టే తాను మోస్తున్న జబ్బుల్ని కూడా ఇస్తూ వచ్చింది. వాటి నుంచి మనం తప్పించుకోలేము. దానికి కారణాలు వెతుక్కోవడం కన్నా వచ్చాక ఎలా ఫేస్ చేయాలి అనేదే ముఖ్యం. మీ అమ్మాయికి స్కిజోఫినియా వచ్చింది. ఇది తల్లి తరపు కుటుంబాల్లో ఉందా తండ్రి తరపు కుటుంబాల్లో ఉందా అనే వెతుకులాట అనవసరం.

విజయరామ్‌కు కోపం వచ్చింది.

'మా అమ్మాయికి పిచ్చా. మీ వాళ్లు ఏదో తేడాగా బిహేవ్ చేయకపోతే తనెందుకు బ్లేమ్ చేస్తుంది?'

'పిచ్చి మాక్కాదు.. తనకే... కాసేపు గమనించి చూస్తే మీ కూతురు తనలో తాను మాట్లాడుకోవడం మీరు గమనిస్తారు. ఇక వెళ్లండి. మీ అమ్మాయి ఇక్కడే ఉంటే వేరే స్టూడెంట్స్ ఇక్కడి నుంచి పారిపోతారు' అన్నాడు హెడ్.

విజయరామ్ తన కూతురి వైపు చూశాడు. మౌనంగా తల వొంచుకొని ఉంది.

ఆ రోజు అక్కడే ఉండే మరుసటి రోజు ప్రయాణ ఏర్పాట్లు చేసుకొని కూతురిని తీసుకుని విజయవాడ చేరాడు విజయ్‌రామ్.

* * *

సాధారణంగా ఇలాంటి సమయంలో భార్యాభర్తలు ఏకమయ్యి కూతురి క్షేమం కోసం ఆలోచించాలి. కాని కూతురు ఇంటికి రావడంతోటే ఒకరితో ఒకరు కాట్లాడుకోవడం మొదలెట్టారు. దీనికి బాధ్యులెవరో తేల్చాలని ఇద్దరి తాపత్రయం.

'మీ వంశంలో పిచ్చి ఉందని నాకు పెళ్లికి ముందే ఎవరో చెప్పారు. నేను పట్టించుకోలేదు. ఇప్పుడు నా కూతురు అనుభవిస్తోంది' అన్నాడు విజయ్‌రామ్.

వాళ్ల ప్రోద్బలం మీద తల్లి తండ్రి కూతురు హైదరాబాద్‌లో సైకియాట్రిస్ట్‌ను కలిశారు.

* * *

'ముందు మీరిద్దరు కొట్టుకోవడం మాని మీ అమ్మాయి కోసం నిలబడండి' అంది సైకియాట్రిస్ట్ మొత్తం గొడవంతా విని.

విజయ్‌రామ్, శివలక్ష్మి ఇద్దరూ మౌనంగా ఉన్నారు.

'వంశాలు చూసుకొని కుటుంబాలు గమనించుకొని పెళ్లిళ్లు చేసుకోవాలనే పెద్దల మాట మంచి నడవడిక, సంస్కారం ఉన్నవారితో జత పడటం కోసమే తప్ప వారి జబ్బుల ఆనుపానులు తెలుసుకొని పెళ్ళిళ్లు చేసుకోమని కాదు. మానవ జాతి ఒక తరం నుంచి మరో తరానికి తన తెలివిని మేధస్సును చాకచక్యాన్ని అందిస్తూ వచ్చినట్టే తాను మోస్తున్న జబ్బుల్ని కూడా ఇస్తూ వచ్చింది. వాటి నుంచి మనం తప్పించుకోలేము. దానికి కారణాలు వెతుక్కోవడం కన్నా వచ్చాక ఎలా ఫేస్ చేయాలి అనేదే ముఖ్యం. మీ అమ్మాయికి స్కిజోఫినియా వచ్చింది. ఇది తల్లి తరపు కుటుంబాల్లో ఉందా తండ్రి తరపు కుటుంబాల్లో ఉందా అనే వెతుకులాట అనవసరం. ఇది అనువంశికంగా వచ్చే జబ్బే అయినా ముందు తరాల్లో లేకపోయినప్పటికి కూడా రావచ్చు. సాధారణంగా ఇది టీనేజీ వయసులో బయటపడుతుంది. మీ అమ్మాయి విషయంలో అదే జరిగింది. ఇప్పుడు మీరు ఎంత బాధపడినా ఏం లాభం లేదు. ఇప్పుడు తనకు కావాల్సింది ధైర్యం. మీ అమ్మాయి ఇప్పుడు ఒక యుద్ధం చేస్తోంది. ఆ యుద్ధంలో తను గెలవాలి. మీరు తనకు అండగా నిలబడి తనను గెలిపించుకోవాలి' అంది సైకియాట్రిస్ట్.

* * *

విజయ్‌రామ్, శివలక్ష్మిలలో మొదటగా మేల్కొంది శివలక్ష్మి. ఒక్కగానొక్క కూతురు. అమ్మాయికి కష్టం వస్తే తనే ఒక గోడలా నిలబడి పిల్లను కాచుకోవాలని నిశ్చయించుకుంది. అంతే... కూతురితో ఎక్కువ సేపు గడపడం, మాట్లాడటం, షికారుకు తీసుకెళ్లడం, నవ్వించడం, మానసికంగా పూర్తిగా స్థిమితం పొందేలా తన దగ్గరే పడుకోబెట్టుకోవడం.. ఇలా చాలా జాగ్రత్తలు తీసుకుంది. తిరిగి సైకియాట్రిస్ట్ దగ్గరకు వెళ్లినప్పుడు సైకియాట్రిస్ట్ సంతృప్తి వ్యక్తం చేసింది కూతురిని చూసి

'చూడండి... ఫస్టఫాల్ ఇది ఒక రోజు జబ్బు కాదని మీరు గుర్తించాలి. ఏవో పూజలు చేయడం వల్ల, వ్రతాలు పట్టడం వల్ల, మొక్కులు మొక్కడం వల్ల మీకు ధైర్యం రావచ్చు కాని జబ్బు తగ్గదు. కాకపోతే అదుపులో ఉంచుకుని సాధారణ జీవితం గడపవచ్చు. అందుకు తప్పనిసరిగా కంటిన్యూయెస్‌గా వైద్యం తీసుకుంటూ ఉండాలి. జీవితాంతం చేస్తూనే ఉండాలి. చాలామంది ఏమనుకుంటారంటే మందులు లేకుండా కేవలం కౌన్సిలింగ్‌తో ఇది తగ్గుతుందని. అలా తగ్గదు. మందులు ఆపకూడదు. ధైర్యం కోల్పోకూడదు. ఈ జబ్బు ఉన్న చాలామంది ఆరోగ్య జాగ్రత్తలు తీసుకుంటూ మామూలు జీవితం గడుపుతున్నారు. మీ అమ్మాయి కూడా గడపవచ్చు' అంది సైకియాట్రిస్ట్.

'చెప్పండి డాక్టర్ మీరేం చేయమంటే అది చేస్తాం' అన్నాడు విజయరామ్.

'ఇంట్లో ప్రశాంతమైన వాతావరణం ఉంచండి. మీ ఇద్దరూ ఒక బలంగా మారి మీ అమ్మాయికి బలం ఇవ్వండి. మాట.. మందులు ఇవి కొనసాగిస్తూ ఉండండి. చాలు. జలుబు, జ్వరం, ఏదైనా గుండె జబ్బు ఇవి పిల్లలకు వస్తే తల్లిదండ్రులు వైద్యం కోసం పరిగెత్తుతారు. భౌతిక అనారోగ్యాల వంటివే మానసిక అనారోగ్యాలు కూడా. పిల్లల్లో అవి కనిపిస్తే వెంటనే స్పందించే కుటుంబమే నా దృష్టిలో మంచి కుటుంబం' అంది సైకియాట్రిస్ట్.

* * *

నిర్లక్ష్యమే సగం ఆనారోగ్య హేతువు. కాని విజయరామ్, శివలక్ష్మిలు తమ కూతురి విషయంలో అసలు నిర్లక్ష్యం పాటించలేదు. చాలా జాగ్రత్తగా చూసుకున్నారు. కూతురు కూడా తల్లిదండ్రులకు సహకరించింది. కేన్సర్ వంటి ప్రాణాంతకమైన రోగాలు వచ్చి కూడా బయటపడి ఆనందంగా ఉన్న పిల్లలు ఉన్నారు. ఈ మానసిక అనారోగ్యాన్ని తాను ఫేస్ చేయగలదు అనే ధైర్యం తల్లిదండ్రుల వల్ల ఆ అమ్మాయి పొందింది. మెల్లగా బి.టెక్ పూర్తి చేసిన ఆ అమ్మాయి విజయవాడలోనే స్టైపెండ్ లేని తేలిక పాటి ఉద్యోగం చేస్తూ సాధారణ జీవితం గడుపుతోంది. అర్థం చేసుకునే అబ్బాయి దొరికితే పెళ్లికి ఎదురు చూస్తోంది. పెళ్లి జరుగుతుందే ఆశిద్దాం.

– కథనం: **సాక్షి ఫ్యామిలీ**
ఇన్‌పుట్స్: **డా. పద్మ పాల్వాయి**, సైకియాట్రిస్ట్

స్త్రీ శక్తి

ప్రతి మహిళ రుద్రమదేవిగా ఎదగాలి

ఆడవారిపై జరుగుతున్న నేరాలు, ఘోరాలకు అంతులేకుండా పోతోంది. సమాజంలో నేర స్వభావం పెరుగుతున్న కొద్దీ.. అది స్త్రీల జీవితాలపై ప్రభావం చూపుతుంది. ఈ పరిస్థితుల్లో ఆడ పిల్లలకు ఆత్మరక్షణ విద్యలు నేర్పటం అవసరం. ఈ నేపథ్యంలో పుట్టుకొచ్చింది రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ.. దాని ద్వారా రెండు తెలుగు రాష్ట్రాల్లో మహిళలకు ఆత్మరక్షణ విద్యలు నేర్పాలనే లక్ష్యంతో అంతర్జాతీయ స్థాయిలో కరాటేలో బ్లాక్‌బెల్ట్ సిక్స్ డాన్‌గా మూడుసార్లు పేరు సంపాదించిన నర్రా లక్ష్మీసామ్రాజ్యం ముందడుగు వేసింది.. ప్రకాశం జిల్లా కొనకనమిట్ల మండలం గరిమెనపెంట గ్రామానికి చెందిన ఈ ధీర వనితే లక్ష్మీసామ్రాజ్యం.

మహిళా పోలీసులకు కరాటేలో శిక్షణ ఇస్తున్న లక్ష్మీసామ్రాజ్యం

అహింసా మూర్తులు అయిన బౌద్ధ భిక్షువుల ఆత్మరక్షణార్థం ఆవిర్భవించిన అద్భుతమైన విద్య కరాటే. ఆరోగ్యంతో పాటు శారీరక దారుఢ్యం, మానసిక వికాసంతో పాటు మనోధైర్యాన్ని కలుగజేసే అద్భుతమైన శక్తి కరాటేకు ఉందని లక్ష్మీ సామ్రాజ్యం చెబుతారు. 'చీమకు కూడా హాని తలపెట్టకు, చిరుతపులి కళ్లలోని క్రూరత్వపు చూపులకు కూడా వెరవకు–' అని చెప్పిన తన కరాటే మాస్టర్ రవి మాటలు తూచా తప్పకుండా పాటిస్తున్నానన్నారు సామ్రాజ్యం.

శిక్షణలో భాగంగా

ఆపద సమయంలో ఆత్మరక్షణకు శక్తి టీములు..

విద్యార్థినులు, మహిళలు, ఉద్యోగినులు ఎవరైనా సరే ఆపద సమయంలో ఆందోళన చెందకుండా తమను తాము రక్షించుకొనేందుకు అన్ని వయసుల మహిళలకు శిక్షణ ఇచ్చేలా శక్తి టీములు తయారయ్యాయి.. చెయిన్ స్నాచింగ్, చేయి పట్టుకొని హగ్‌లు ఇచ్చే సందర్భంలో, ఆకస్మిక దాడికి దిగడం...లాంటి అనేక సందర్భాలలో ఆత్మస్థైర్యాన్ని నింపేందుకు 15 అంశాలలో శిక్షణ ఇచ్చి మహిళలను సుశిక్షితులుగా చేస్తున్నారు రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ సంస్థ శిక్షకులు రవి, లక్ష్మీ సామ్రాజ్యం, చందు శ్రీనివాస్..

అవార్డులు - రివార్డులు

లక్ష్మీసామ్రాజ్యం కరాటే ప్రతాపానికి జిల్లా స్థాయి నుండి అంతర్జాతీయ స్థాయి వరకు పలు విజయాలు సొంతం చేసుకొని సిక్స్ డాన్ (కాయ్) మూడు సార్లు సాధించింది.. 2001లో మలేసియాకు చెందిన గ్రాండ్‌మాస్టర్ రిక్నీవాంగ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బెల్ట్‌పోటీలలో బ్లాక్‌బెల్టును సొంతం చేసుకుంది. 2003లో శ్రీలంకలోని మాతలి ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన పోటీలలో బంగారు పతకం, ముంబై, విజయవాడలలో జరిగిన అంతర్జాతీయ పోటీలలో బంగారు పతకాలు సాధించింది. 2005లో నెహ్రూ యువ కేంద్రం వారిచే ఉత్తమ యువతి అవార్డు, అప్పటి ముఖ్యమంత్రి దివంగనేత వైఎస్ రాజశేఖరరెడ్డి, నాటి గవర్నర్ నరసింహన్ చేతుల మీదుగా అవార్డు అందుకుని తోటి యువతులకు స్ఫూర్తిదాయకంగా నిలిచారు.

మహిళా పోలీసులకు శిక్షణ..

రుద్రమదేవి సెల్ఫ్ డిఫెన్స్ అకాడమి సంస్థ ద్వారా ఆంధ్ర, తెలంగాణ, మహారాష్ట్ర, కర్ణాటక రాష్ట్రాలలో మహిళా పోలీసులతో పాటు విద్యార్థినులకు శిక్షణ ఇవ్వటం జరిగిందని, ప్రభుత్వం, అధికారులు చేయూతనిస్తే గ్రామీణ ప్రాంతాలలో కూడా మహిళలకు ఆత్మరక్షణలో శిక్షణ ఇవ్వాలన్నదే లక్ష్యం అని చెబుతారు లక్ష్మీసామ్రాజ్యం.

గత ఏడాది కాలంగా ప్రకాశం జిల్లాలో 385 ప్రభుత్వ పాఠశాలల్లో ఎడ్యుకేషన్ కమిషనర్ సంధ్యారాణి ఆధ్వర్యంలో శిక్షణ ఇస్తున్నామని, గతేడాది టీవి షోలో మహారాణి ప్రోగ్రాంలో పాల్గొని కరాటేలో మెళకువలు వివరించడం ద్వారా ప్రేక్షకుల అభినందనలు అందుకున్నానని, తాను ఇన్ని విజయాలు సాధించటానికి కారణమైన తల్లిదండ్రులకు, కరాటే మాస్టర్ రవి, షావలీలకు రుణపడి ఉంటానని అన్నారు.

– నాగం వెంకటేశ్వర్లు,
సాక్షి, కొనకనమిట్ల, ప్రకాశం జిల్లా

చదువరి

పుస్తకాంకితురాలు

ఇప్పటి పిల్లలకు సెల్‌ఫోన్ లేకపోతే నిమిషం కూడా గడవడం లేదు. స్మార్ట్‌ఫోన్ చేతిలో లేకపోతే ఏదో కోల్పోయినట్టు ఫీలవుతున్నారు. క్లాస్ బుక్స్ తప్ప కథల పుస్తకాల జోలికిపోయే పిల్లలు చాలా అరుదై పోయారు. కేరళకు చెందిన 12 ఏళ్ల యశోద డి. షెనయ్ మాత్రం ఇందుకు భిన్నం. సెల్‌ఫోన్ కన్నా చేతిలో పుస్తకం అంటేనే ఈ చిన్నారికి మక్కువ. అంతేనా... పుస్తక పఠనంపై ప్రేమతో ఏకంగా గ్రంథాలయమే నెలకొల్పి, ఉచిత సేవలు అందిస్తోంది. చిన్న వయస్సులోనే ఇంత పెద్ద బాధ్యతను ప్రేమగా నిర్వర్తిస్తోన్న యశోద పేరు అనతికాలంలోనే రాష్ట్ర మంతా తెలిసింది. జాతీయ మీడియా ఆమెను ప్రముఖంగా చూపించింది. దేశంలో 'అతిచిన్న' లైబ్రేరియన్‌గా గుర్తింపు పొందింది.

కొచ్చిలోని మతన్‌చెరీ ప్రాంతానికి చెందిన యశోద షెనయ్.. టీడీ హైస్కూల్‌లో ఏడో తరగతి చదువుతోంది. ఈ ఏడాది రిపబ్లిక్ డే రోజున పాలియరక్కవు ఆలయం సమీపంలో తన సొంత ఇంట్లోని పై అంతస్థులో కొలువుతీర్చిన యశోద గ్రంథాలయాన్ని కేరళ పబ్లిక్ సర్వీసు కమిషన్ వైర్మన్ డాక్టర్ కేపస్ రాధాకృష్ణన్ ప్రారంభించారు. ఇక్కడి నుంచి ఎవరైనా ఉచితంగా పుస్తకాలు తీసుకెళ్లి చదువుకోవచ్చు. సభ్యత్వానికి ఎటువంటి ఫీజు లేదు. పుస్తకాలు ఆలస్యంగా తిరిగిచ్చినా జరిమానా చెల్లించక్కర్లేదు. ఎందుకంటే, అసలు తాను ఈ ఉచిత గ్రంథాలయం ఏర్పాటు చేయడానికి లేటు ఫీజే కారణమట. ఈ విషయాన్ని ఆమె స్వయంగా చెప్పింది. మూడో తరగతి నుంచే అన్నయ్య అచ్యుత్, అమ్మ బ్రహ్మజ సాయంతో పుస్తకాలు చదవడం అలవాటు చేసుకున్న యశోద కోసం ఆమె తండ్రి దగ్గరలోని లైబ్రరీ నుంచి పుస్తకాలు తెస్తుండేవారు. ఆలస్యంగా పుస్తకాలు తిరిగిచ్చినప్పుడు లేటు ఫీజు చెల్లించడంతో పాటు లైబ్రరీ కార్డు కోసం నెల నెలా డబ్బులు కడుతుండటంతో చిన్నారి యశోద మదిలో పలు ప్రశ్నలు మెదిలాయి. డబ్బులు చెల్లించే స్తోమత లేనివారు ఎలా చదువుకుంటారు? ఉచితంగా పుస్తకాలు చదువుకునే అవకాశం లేదా? పుస్తక పఠనానికి పైసలు ఎందుకు? అనే ప్రశ్నలు చిన్నారిని ఆలోచింపజేశాయి. ఎవరో వస్తారని ఎదురు చూడకుండా తానే సొంతంగా ఉచిత గ్రంథాలయం ఏర్పాటు చేసి సామాజిక సేవకు శ్రీకారం చుట్టింది. కుటుంబ సభ్యుల సహకారంతో తన పేరుతో ఏర్పాటు చేసిన 'యశోద లైబ్రరీ'లో 3,500 వరకు పుస్తకాలు ఉన్నాయి. తన మాతృభాషైన మలయాళం పుస్తకాలకు ఆమె అగ్రపీఠం వేసింది. ఏం పుస్తకాలున్నాయని ఎవరైనా అడిగితే '2500 పైగా మలయాళం బుక్స్, వెయ్యి వరకు ఇంగ్లీషు పుస్తకాలున్నాయి. కొంకణి, హిందీ, సంస్కృతం పుస్తకాలు కూడా కొన్ని ఉన్నాయి. ఉచితంగా ఈ గ్రంథాలయాన్ని అందరూ వినియోగించుకోవచ్చు' అని ఉత్సాహంగా చెబుతుంది యశోద. 110 మంది సభ్యులున్న ఈ గ్రంథాలయానికి 20 మంది పాఠకులు రెగ్యులర్‌గా వస్తుంటారు. యశోద అన్నయ్య, ఆమె క్లాస్‌మేట్స్‌తో పాటు స్కూల్ టీచర్లు కూడా ఈ లైబ్రరీలో సభ్యత్వం తీసుకోవడం విశేషం. మెట్లు ఎక్కి పైకి వచ్చి చదవలేని వారి కోసం ప్రత్యేకంగా సభ్యత్వ కార్డులు ఇచ్చి ఇంటికే పుస్తకాలు పంపించే ఏర్పాటు చేసి తన మంచి మనసు చాటుకుంది.

ఆఘ్రాణిస్తూ చదువుతా

లైబ్రరీని చూసుకుంటూ కూర్చుంటే మరి చదువు సంగతేంటని అడిగితే.. 'నేను స్కూల్‌కు వెళ్లినప్పుడు అమ్మ, నాన్న, అన్నయ్య ఎవరో ఒకరు లైబ్రరీని చూసుకుంటారు. ఉదయం 9 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు మా లైబ్రరీ పాఠకుల కోసం తెరచివుంటుంద'ని యశోద సమాధానమిచ్చింది. ఆన్‌లైన్‌లో పుస్తకాలు చదవడం తనకు ఇష్టముండదని, పుస్తకాన్ని చేతుల్లోకి తీసుకుని చదివిన అనుభూతి ఈ-బుక్స్ రీడింగ్‌తో రాదని తెలిపింది. 'పుస్తకం నా చేతికి అందిన వెంటనే ముందుగా దాని వాసనను ఆఘ్రాణిస్తూ ప్రతి పేజీని ఇష్టంగా చదువుతాను. ఇలా అయితేనే చదివిన దంతా బుర్రలోకి ఎక్కుతుందని వివరించింది. ఇన్ని మాటలు ఎక్కడ నేర్చావే చిన్నితల్లి అని అడిగామనుకోండి. 'పుస్తకాలు చదవడం వల్ల' అంటూ వెంటనే యశోద నుంచి జవాబొస్తుంది. నిజమే అనిపిస్తోంది కదూ!

నాన్న అండదండలు

యశోదకు పుస్తక పఠనంపై ఆసక్తి కలగడానికి ఆమె తండ్రి దినేశ్ ఆర్. షెనయ్ కారణం. స్వతహాగా ఆర్టిస్టు అయిన ఆయన ఉచిత గ్రంథాలయం ఏర్పాటు చేస్తానన్న కూతుర్ని ఎంతగానో ప్రోత్సహించారు. తన ఇంటి పై అంతస్థును కూతురి లైబ్రరీ కోసం ఇచ్చేశారు.

'చదువుతూ ఎదుగు. తర్కంతో విజ్ఞానాన్ని సమున్నతంగా పెంచు' అంటూ కేరళ గంథ్రాలయ ఉద్యమ పితామహుడు పీఎన్ పణిక్కర్ చెప్పిన మాటలను సదా స్మరించుకుంటానని, అలాగే 'చదివినా చదవకపోయినా నువ్వు ఎదుగుతావు. ఒకవేళ నువ్వు చదువుకుంటే వాటి ఫలాలు అందుకుంటావు. చదువుకోకపోతే జీవితంలో వెనుకబడతావు' అంటూ కన్ జని మాష్ రాసిన వాక్యాలను అందరూ గుర్తుంచుకుంటే మంచిదని సూచించింది.

– **పోడూరి నాగ శ్రీనివారావు**, సాక్షి వెబ్ డెస్క్

చెట్టు నీడ

ముళ్లు కూడా మంచివే

అది అందమయిన ఎర్రగులాబి. అది తన అందాన్ని చూసుకొని గర్వపడేది. తనే ఆ వనమంతటికీ అందమైన దాన్నని, తనకు సాటి మరొకటి లేదనే అహంభావం.

చుట్టుపక్కల ఉండే పువ్వులు గులాబీకి అంత అహంభావం పనికిరాదని, దాన్ని మించిన అందమయిన పువ్వులున్నాయని ఎంత చెప్పినా గులాబీకి నచ్చేది కాదు. ఆ చుట్టుపక్కల ముళ్ళమొక్కలు, నాగజెముడు, బొమ్మజెముడు లాంటివి వున్నాయి. వాటిని చూసి గులాబీ ''ఛీ ఇవేం మొక్కలు? వీటికి ఒంటినిండా ముళ్ళే'' అనేది. తనకూ ముళ్ళున్నాయని మరచిపోయేది. ఋతువులు మారాయి. వసంతం పోయి గ్రీష్మం వచ్చింది. ఎండ తాపం పెరిగింది. నీటి ఎద్దడి మొదలయింది. మొక్కలు వాడిపోవడం ఆరంభమయింది. చిన్నమొక్కలన్నీ ఎండిపోయాయి. గులాబీ కూడా ఎండిపోనారంభించింది. చుట్టుపక్కలనున్న ముళ్ళ మొక్కల్ని కొన్ని పక్షులు ముక్కులతో పొడిచి, వాటినుంచి తేమను పీల్చి కాస్త సేదదీరి ఎగిరి పోవడం గులాబి చూసింది. అవి ఎందుకలా చేస్తున్నాయో అర్థం కాలేదు. వాటినడిగింది ''మీరేం చేస్తున్నారు? మీరు ముక్కులతో పొడుస్తున్నందువల్ల వాటికి బాధ కలగదా?'' అని. ''మేం ముళ్ళ మొక్కల్లోని తేమను పీల్చుకుంటున్నాం. వాటికి బాధకలిగినా, తమవల్ల పక్షుల దాహార్తి తీరుతుందనే తృప్తివల్ల ఆ బాధను భరిస్తున్నాయి. సృష్టిలో ప్రతి వస్తువు ఉపయోగకరమే'' అన్నాయి. అందం కంటే ఆనందం ఎదుటి వానికి ఉపయోగపడడంలోనే ఉందని అర్థమయ్యింది గులాబీకి.

– **విశ్వేశ్వరవర్మ భూపతిరాజు**



సాక్షి ఫ్యామిలీ సినిమా
నల్లగొండ ॥ గురువారం
18-7-2019

లవ్ డాక్టర్ నన్నడగొద్దు ప్లీజ్

ప్రియదర్శిని రామ్
లవ్ డాక్టర్

హాయ్ డాక్టర్!
నాకు రెండేళ్ల క్రితం ఎఫ్‌బీలో కల్పన అనే అమ్మాయి పరిచయమైంది. అది కాస్తా ప్రేమగా మారింది. తనకి కూడా నేనంటే ఇష్టమే. రోజూ ఫోన్‌లో మాట్లాడేది. ఏమైందో తెలియదు గానీ.. ఒకరోజు ''నువ్వు నన్ను మరిచిపో'' అని మెసేజ్ చేసింది. 'ఎందుకు?' అని అడిగినా నో రిప్లై. మరుసటి రోజు నుంచి ఎప్పటిలానే తనకి మెసేజ్‌లు పంపుతూ ఉండేవాడిని. దాంతో తను.. ''నువ్వు నాకు ఇష్టం లేదు. నాకు పెళ్లి కుదిరింది.. నువ్వు నన్ను మరిచిపో'' అని కోపంగా రిప్లై ఇచ్చింది. మొత్తానికి వాళ్ల ఫ్యామిలీకి నా ప్రేమ విషయం తెలిసింది. వాళ్లతో నేను ఫోన్‌లో మాట్లాడాను. అయితే 'నేను ఎవరో తనకి తెలియద'ని వాళ్ల ఫ్యామిలీ ముందు అబద్ధం చెప్పి నన్ను వెధవని చేసింది. తను లేకుండా నేను ఉండలేను. చాలా బాధగా ఉంది. ఫోన్ స్విచ్ ఆఫ్ చేసింది. ఎఫ్‌బీ కూడా బ్లాక్ చేసింది. ఎందుకు ఇలా చేస్తోందో అర్థం కావట్లేదు. దయచేసి మంచి సలహా ఇవ్వండి డాక్టర్...
– మహేష్

'చాలా అన్యాయం సార్!'
అవునా నీలూ?
''అవునా ఏంటి సార్? ఎవ్రీ డే.. 'కుచ్ కుచ్ హోతాహై..', 'నువ్వు లేక నేను లేను..', 'ఉండిపోరాదే గుండె నీదేలే..', 'హృదయం ఎక్కడున్నది.. హృదయం ఎక్కడున్నది?', 'నీవేనా నను తలచినది.. నీవేనా నను పిలచినది..? నీవేనా నా మదిలో మెదిలి హృదయము కలవరపరచినది' అని ఎవ్రీ డే ఫోన్‌లో గుసగుసలు, కిసకిసలూ చేసి నడగ్గా.. 'తూ కౌన్ బే..', 'ఎవడ్రా నువ్వు?', 'నీకూ నాకూ కటీఫ్..', 'ఏ హేట్ యూ..' అని రివర్స్ గూగ్లీ వేస్తే హార్ట్ ఛిద్రమైపోదా సార్?'
అవునా నీలూ??
'ఏంటి సార్? మీరు కొంచెం కూడా ఫీలవ్వకుండా, అంత నిష్కారంగా రియాక్ట్ అవుతున్నారు. మోసపోయిన మగాడిది హృదయం కాదా సార్? వాడికి పెయిన్ ఉండదా సార్? మనిషనుకున్నారా? మహేష్ మహర్షి అనుకున్నారా సార్? మనోడు చేసిన తప్పేంటి సార్? సిన్సియర్‌గా ప్రేమించడమేనా సార్ తప్పు? దానికేనా సార్ శిక్ష? ఇక లవ్‌కి రెస్పెక్ట్ ఎక్కడ ఉన్నట్టు సార్? ఛీ!! అసలు సిన్సియర్‌గా ప్రేమించడమే తప్పు సార్!'
అవునా నీలూ???
'సార్! యూ ఆర్ సో బ్యాడ్ సార్!'
మహేష్ మనసులో ఉన్న బాధంతా నువ్వే చూపించావు నీలూ.. ఇది చదివిన మహేష్‌కి కొంచెం రిలీఫ్ అనిపించి ఉంటుంది. ఒక్కసారి ప్రేమ కష్టపెడుతుంది.. అలాగని ప్రేమను దూషించొద్దు. బాలెన్స్ లేని అమ్మాయిని ప్రేమించాడు. ఫర్వాలేదు.. మహేష్ దగ్గర ప్రేమ ఉంది కాబట్టే ప్రేమ.. ఇచ్చాడు. ప్రేమించాడు.. ఎప్పటికీ మహేష్ గ్రేట్.. దెబ్బ తగిలినప్పుడు నవ్వడం నేర్చుకో మహేష్. నీ ప్రేమ ఎంత గొప్పదో ఒకసారి తలుచుకో మహేష్. అదే నీకు స్ట్రెంగ్త్ ఇస్తుంది.

lovedoctorram@sakshi.com

కానుకో సుడోకు

	5	1	8		2			7
				5	9		2	1
	2	3					5	
		4	9	8				
	8	9	2		3	5	1	
				4		6		
	4					2	6	
3	9		6	2				
7			1		5	9	4	

నిబంధనలు: ప్రతి వరుసలో 1 నుంచి 9 అంకెలు నింపండి (ప్రత్యేకంగా, నిలువుగా). ఒక వరుసలో ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడాలి. ప్రతి 3X3 చదరం లోనూ 1 నుంచి 9 అంకెలు రావాలి.

నిన్నటి జవాబు

2	3	1	4	6	9	8	5	7
5	6	7	3	1	8	9	4	2
9	4	8	2	7	5	3	1	6
1	7	5	8	9	2	6	3	4
6	9	3	7	5	4	1	2	8
4	8	2	6	3	1	7	9	5
8	5	9	1	2	6	4	7	3
3	1	6	5	4	7	2	8	9
7	2	4	9	8	3	5	6	1

నయనతార

మిస్ ఫిజియో

ఫిజియో థెరపీ క్లాసులకు రెగ్యులర్‌గా వెళ్తున్నారు నయనతార. షూటింగ్‌లో స్టంట్స్ చేస్తూ గాయపడి ఫిజియో వద్దకు వెళ్తున్నారని ఊహించేసుకోవద్దు. ఫిజియో క్లాసులకు వెళ్లేది పేషెంట్‌గా కాదట.. స్టూడెంట్‌గా అని సమాచారం. నయనతార హీరోయిన్‌గా విజయ్‌తో కలసి నటిస్తున్న చిత్రం 'బిగిల్'. (విజిల్ అని అర్థం) అట్లీ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో నయన ఫిజియోథెరపీ స్టూడెంట్‌లా కనిపిస్తారట. విజయ్ ఫుట్‌బాల్ కోచ్‌లా నటిస్తున్నారు. స్పోర్ట్స్ ఆడే సమయంలో ఆటగాళ్లతోనే ఫిజియోథెరపిస్ట్‌లు ఉండే సంగతి తెలిసిందే. ఈ విధంగా మిస్టర్ కోచ్‌కి, మిస్ ఫిజియోకి లవ్ ట్రాక్‌ని దర్శకుడు కలిపారని ఊహించవచ్చు. ఈ చిత్రాన్ని దీపావళికి రిలీజ్ చేయాలనుకుంటున్నారు.

చాలామందికి నా పేరు తెలియదు

- కార్తికేయ

స్మిత

'ఆర్ఎక్స్ 100' ఫేమ్ కార్తికేయ, అనఘా జంటగా నటించిన చిత్రం 'గుణ 369'. అర్జున్ జంధ్యాల దర్శకత్వంలో తిరుమల్ రెడ్డి, అనిల్ కడియాల నిర్మించిన ఈ చిత్రం ఆగస్టు 2న విడుదల కానుంది. ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ వేడుక హైదరాబాద్‌లో జరిగింది. నిర్మాత అల్లు అరవింద్, దర్శకుడు బోయపాటి శ్రీను కలిసి ట్రైలర్‌ను లాంచ్ చేశారు. అల్లు అరవింద్ మాట్లాడుతూ– ''ఈ సినిమా ట్రైలర్ బోయపాటిగారి సినిమా ట్రైలర్‌లా అనిపించింది. ఈ సినిమా నిర్మాతలకు ఎంటర్‌టైన్మెంట్ కొత్త కాదు. సినిమా నిర్మాణం మాత్రమే కొత్త. మొదటి సినిమాతోనే తనలో ఉన్న నటనా నైపుణ్యాన్ని నిరూపించుకున్నాడు కార్తికేయ. తెలుగులో మంచి ఎమోషనల్ సినిమాలు రావడం లేదనేవారికి ఈ సినిమా గట్టి సమాధానంగా ఉంటుంది. ఇప్పటికీ నా పేరు చాలామందికి తెలియదు 'ఆర్ఎక్స్ 100' హీరో అంటారు. ఈ సినిమా తర్వాత గుణ అని పిలుస్తారనుకుంటున్నా. అర్జున్ బాగా తీశారు. గుణ, గీతల జర్నీని సినిమా లవర్స్ మిస్ కావొద్దు'' అన్నారు కార్తికేయ. ''మాకు చెప్పిన కథను చెప్పినట్లు తీశారు మా బ్యానర్‌లో బోయపాటిగారి దర్శకత్వంలో వచ్చిన 'సరైనోడు' సినిమాకు డైరెక్షన్ డిపార్ట్‌మెంట్‌లో అర్జున్ చురుకుగా పని చేశారు. అర్జున్ దర్శకత్వం వహించిన ఈ 'గుణ 369' మంచి విజయం సాధించాలి. అలాగే బోయపాటిగారితో మరో సినిమా ప్లాన్ చేస్తున్నాం'' అన్నారు. ''అర్జున్ మంచి సినిమా తీశాడు. ట్రైలర్ బాగుంది. కథలో ఏదో కొత్త దనం కనిపిస్తోంది. తప్పకుండా విజయం సాధిస్తుంది'' అన్నారు బోయపాటి శ్రీను. ''నా హృదయానికి దగ్గరైన చిత్రం ఇది. సినిమాలో హీరోలు హీరోలుగా హీరోయిన్లు హీరోయిన్లుగా ఉండరు. అర్జున్. కార్తికేయకు నటన పట్ల అద్భుతమైన తపన ఉంది'' అన్నారు తిరుమల్ రెడ్డి. ''టీవీ షోలు చేస్తూ ఎంటర్‌టైన్మెంట్ ఫీల్డ్‌లోనే ఉన్నాం. చిన్న సినిమాతో ఇండస్ట్రీకి వద్దామనుకున్నాం. 'గుణ 369' వంటి పెద్ద సినిమాతో వస్తున్నాం. కార్తికేయ బాగా చేశాడు. సెకండాఫ్‌లో మంచి ఎమోషన్ ఉంది'' అన్నారు అనిల్. ''నన్ను, నా కథను నమ్మిన ప్రవీణగారికి థ్యాంక్స్. తిరుమల్‌రెడ్డి, అనిల్ బాగా సహకరించారు. కార్తికేయ మంచి నటను కనబరిచారు. గుణ పాత్రలో ప్రతి ఒక్కరు తమను తాము చూసుకుంటారు'' అన్నారు అర్జున్.

కార్తికేయ, అనిల్ కడియాల, బోయపాటి శ్రీను, అర్జున్ జంధ్యాల, అల్లు అరవింద్, తిరుమల్ రెడ్డి

తమిళ ఆటకు రానా నిర్మాత

రానా

కంటెంట్ బాగున్న సినిమాకు ఏ ఇండస్ట్రీలో అయినా మంచి ఆదరణ లభిస్తుంది. ఈ మధ్య కాలంలో తెలుగులో విడుదలైన ఇలాంటి చిత్రాల్లో 'జెర్సీ' ఒకటి. అందుకే ఈ సినిమాపై ఇతర భాషల దర్శక-నిర్మాతల దృష్టి పడింది. ఆల్రెడీ హిందీలో రీమేక్ కానుంది. అల్లు అరవింద్, 'దిల్'రాజు, సూర్యదేవర నాగవంశీ నిర్మించనున్నారు. తాజాగా తమిళ రీమేక్ కూడా తెరపైకి వచ్చింది. 'జెర్సీ' తమిళ రీమేక్ రైట్స్‌ను హీరో రానా దక్కించుకున్నారని టాక్. ఇందులో రానా నటించబోవడం లేదు. నిర్మాతగా మాత్రమే వ్యవహరించనున్నారు. ఇందులో విష్ణు విశాల్ తమిళ 'జెర్సీ' హీరోగా నటించనున్నారని తెలిసింది. రానా హీరోగా నటిస్తున్న 'కాడన్' (తెలుగులో 'అరణ్య') సినిమాలో విష్ణు విశాల్ ఓ కీలక పాత్ర చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా హిందీ వెర్షన్ 'హాథీ మేరీ సాథీ'లో మాత్రం విష్ణు విశాల్ పాత్రను ఓ హిందీ నటుడు పోషిస్తున్నారు. అలాగే క్రికెట్‌పై విష్ణు విశాల్‌కు మంచి అవగాహన ఉందట. అందుకే 'జెర్సీ' తమిళ రీమేక్‌లో విష్ణు విశాలే కన్ఫార్మ్ అనుకోవచ్చు.

విష్ణు విశాల్

నా ఫిట్‌నెస్ గురువు తనే

- విక్రమ్

'కేకే' ప్రీ రిలీజ్ ఈవెంట్‌లో నరేష్, శ్రీధర్, అంజయ్య, రాజేష్, అభిహాసన్, అక్షర, విక్రమ్

''మిస్టర్ కేకే' ట్రైలర్ అందరికీ నచ్చిందనుకుంటున్నాను. ఈ చిత్రంలో చాలా వైవిధ్యమైన పాత్ర చేశాను. మా ప్రొడ్యూసర్స్‌కి థ్యాంక్స్. కమల్‌గారికి మరీ మరీ థ్యాంక్స్. తెలుగులో చాలా బాగా ప్రమోషన్స్ చేస్తున్నారు'' అని విక్రమ్ అన్నారు. అక్షరాహాసన్, అభిహాసన్ కీలక పాత్రల్లో విక్రమ్ లీడ్ రోల్‌లో నటించిన తమిళ చిత్రం 'కడరమ్ కొండాన్'. రాజేష్ ఎం.సెల్వ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని టి.అంజయ్య సమర్పణలో టి.నరేష్ కుమార్, టి. శ్రీధర్ 'మిస్టర్ కేకే' పేరుతో శుక్రవారం తెలుగులో విడుదల చేస్తున్నారు. హైదరాబాద్‌లో నిర్వహించిన ప్రీ రిలీజ్ వేడుకలో విక్రమ్ మాట్లాడుతూ– ''ఈ చిత్రంలో నటించినందుకు నాకు చాలా గర్వంగా ఉంది. నా ఫ్రెండ్ సెల్వ హార్డ్ వర్కర్. నా ఫిట్‌నెస్ గురువు కూడా ఆయనే'' అన్నారు. ''కమల్‌హాసన్‌గారు ఇండస్ట్రీకి ఒక డిక్షనరీ లాంటివారు. ఆయన సొంత బ్యానర్‌లో నిర్మించిన చిత్రంలో మేం భాగమైనందుకు చాలా అదృష్టంగా భావిస్తున్నాం. విక్రమ్‌గారి గురించి ఎంత చెప్పినా తక్కువే. ఆయన ఎనర్జీలో కొంత నాకు ఉన్నా ఓకే. మళ్లీ ఈ సినిమా సక్సెస్ మీట్‌లో కలుద్దాం'' అన్నారు టి. అంజయ్య. ''నా రెండవ సినిమానే రాజ్‌కమల్ ప్రొడక్షన్స్‌లో చేయడం నా అదృష్టం. రవీంద్రన్‌గారు ఈ ప్రాజెక్ట్‌ని తీసుకొచ్చారు. తర్వాత విక్రమ్‌గారు యాడ్ అయ్యాక ఇదొక పెద్ద సినిమా అయిపోయింది. రామజోగయ్య శాస్త్రిగారు చాలా మంచి పాటలు అందించారు'' అన్నారు దర్శకుడు రాజేష్ ఎం.సెల్వ. ''ఇందులో గర్భవతి పాత్ర చేశాను. ఈ పాత్ర చేయలేననుకున్నా. కానీ రాజేష్‌గారు, మా నాన్నగారు చాలా సపోర్ట్ చేశారు'' అన్నారు అక్షరాహాసన్. రామజోగయ్య శాస్త్రి, గోవర్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఇదొక అందమైన ప్రయాణం

స్మిత

''పాడుతా తీయగా' కోసం 1996లో తొలిసారి మైక్ పట్టుకున్న క్షణం నుంచి నిన్నమొన్నటి వరకు కూడా నాలో అదే ఉత్సాహం.. ఎంజాయ్‌మెంట్ ఉన్నాయి. ఇప్పటికి కూడా ప్రతి చిన్న విషయానికి నాలో ఎగ్జైట్‌మెంట్ కనిపిస్తుంది. తెలుగు రాష్ట్రాల్లో ఒకే ఒక్క 'ఇండిపాప్' నేనే అయినందుకు చాలా గర్వంగా ఉంది'' అని గాయని, సంగీత దర్శకురాలు, నటి స్మిత అన్నారు. ఆమె సంగీత ప్రయాణం 20 ఏళ్ల పూర్తయిన సందర్భంగా హైదరాబాద్‌లో ఈ నెల 22న 'ఎ జర్నీ 1999-2019' పేరుతో వేడుక నిర్వహించనున్నారు. దానికి సంబంధించిన పోస్టర్‌లను విడుదల చేశారు. అనంతరం స్మిత మాట్లాడుతూ– ''ఇండస్ట్రీలో ఏం జరుగుతుందో? ఎలా ఉంటుందో? తెలియకుండానే వచ్చాను. ఆ తర్వాత నేర్చుకోవడం మొదలు పెట్టాను.. మ్యూజిక్, డ్యాన్స్‌లో మరింత శోధన చేసి ఎదిగాను. ఇప్పుడు ఒక్కసారి వెనక్కి తిరిగి చూసుకుంటే నా ప్రయాణం ఎంతో ఆనందంగా ఉంది. 10 కంటే ఎక్కువ భాషల్లో పాటలు పాడాను. 12 ఆల్బమ్స్, 17 మ్యూజికల్ వీడియోలు, 100 కు పైగా ప్లే బ్యాక్ సాంగ్స్, 8 దేశాల్లో 200కు పైగా కాన్సర్ట్స్, ఓ ట్రోఫీ ఇంటికి తీసుకురావడం... ఇవన్నీ జీవితంలో ఎప్పటికీ మరిచిపోలేని తీపి అనుభూతులే. నేను ఇంత సాధించడానికి ఎంతో చేసిన వాళ్లందర్నీ గుర్తు చేసుకోడానికి.. వాళ్లకు మనసారా కృతజ్ఞతలు చెప్పుకోడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసుకున్నా.. కళకు నేను ఇవ్వాలనుకుంటున్న గౌరవం ఇది. అదే రోజు నా భవిష్యత్ లక్ష్యాలను చెబుతా'' అన్నారు.

నవ్వుల నవాబ్

అలీ రజీత్, అజీజ్, సూఫీ ఖాన్, సమైరా, ఫరాఖాన్ ముఖ్య తారలుగా రూపొందిన చిత్రం 'హైదరాబాద్ నవాబ్స్ 2'. 2006లో వచ్చిన 'హైదరాబాద్ నవాబ్' సినిమాకు ఇది సీక్వెల్. ఆర్.కె. స్వీయ దర్శకత్వంలో నిర్మించిన 'హైదరాబాద్ నవాబ్స్ 2' ఈ శుక్రవారం విడుదల కానుంది. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో దర్శక-నిర్మాత ఆర్.కె. మాట్లాడుతూ– ''రియల్ ఎస్టేట్ కథాంశంతో తీసిన చిత్రమిది. పాత బస్తీ నేపథ్యంలో ఉంటుంది. రెండు గంటల పాటు మా సినిమా ప్రేక్షకుల్ని నవ్విస్తుంది. హైదరాబాద్ లోకల్ కల్చర్‌ను బేస్ చేసుకొని తీసిన ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుంది'' అన్నారు. ''ధృవ సినిమాలో చిన్న పాత్ర చేశా.. టీవీ సీరియల్స్‌లో నటించాను. 'హైదరాబాద్ నవాబ్స్ 2'లో నటించడం ఆనందంగా ఉంది'' అన్నారు అలీ రజీత్. ''ఈ సినిమా ప్రేక్షకులకు నచ్చుతుంది. ఇందులో కామెడీ మెయిన్ హైలైట్‌గా ఉంటుంది'' అన్నారు అజీజ్. ''ఇందులోని పాటలన్నీ బాగున్నాయి. కుటుంబంతో కలిసి చూడదగ్గ సినిమా ఇది'' అన్నారు ఫరాఖాన్, సూఫీ ఖాన్, సమైరా, మ్యూజిక్ డైరెక్టర్ రాజేష్ పాల్గొన్నారు.

అలీ , ఫరాఖాన్, ఆర్.కె, అజీజ్ నజర్

భూమిక

వెబ్ ఇంట్లోకి...

అభివృద్ధి చెందిన టెక్నాలజీ వల్ల డిజిటల్ ఎంటర్‌టైన్మెంట్ ప్లాట్‌ఫామ్స్ వైపు కూడా ఆడియన్స్ దృష్టి సారిస్తున్నారు. కంటెంట్ ఉన్న వెబ్ సిరీస్‌లను బాగా ఆదరిస్తున్నారు. అందుకే యాక్టర్స్ కూడా అటువైపు ఓ కన్నేశారు. ఆసక్తికరమైన పాత్రలకు అవకాశం వచ్చినప్పుడు వెబ్ ఇంట్లో వాలిపోతున్నారు. తాజాగా ఈ జాబితాలో తన పేరును కూడా రాయించుకున్నారు నటి భూమిక చావ్లా. 'బ్రమ్' అనే ఓ వెబ్ సిరీస్‌లో నటించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చారామె. ఈ వెబ్ సిరీస్‌లో బాలీవుడ్ నటి కల్కి కోచ్లిన్ ప్రధాన పాత్రధారి. ఈ వెబ్ సిరీస్ చిత్రీకరణ ప్రారంభమైంది. ఎక్కువ శాతం షూటింగ్‌ను సిమ్లాలో ప్లాన్ చేశారు. సంజయ్ సూరి, ఓంకార్ కపూర్, ఐజాజ్ ఖాన్ ఈ సిరీస్‌లో కీలక పాత్రధారులు.

హ్యూమా ఖురేషి

చలో లాస్ ఏంజిల్స్

పాస్‌పోర్ట్, నిత్యం అవసరమయే వస్తువులను జాగ్రత్తగా సూట్‌కేస్‌లో ప్యాక్ చేసుకుంటున్నారు హీరోయిన్ హ్యూమా ఖురేషి. త్వరలో ఆమె లాస్ ఏంజిల్స్‌కు పయనం కానున్నారు. దాదాపు రెండు నెలలు అక్కడే ఉంటారట. 'డ్వాన్ ఆఫ్ ది డెడ్, 300, జస్టిస్ లీగ్' వంటి ఇంగ్లీష్ చిత్రాలను తెరకెక్కించిన జాక్ స్నైడర్ దర్శకత్వంలో 'ఆర్మీ ఆఫ్ ది డెడ్' అనే హాలీవుడ్ సినిమా తెరకెక్కనున్న సంగతి తెలిసిందే. ఈ చిత్రంలో డావే బౌటిస్టా, థియో రోసి, హ్యూమా ఖురేషి కీలక పాత్రలు చేయనున్నారు. కిరాయి సైనికుల నేపథ్యంలో ఈ సినిమా సాగనుంది. ఈ సినిమా చిత్రీకరణ త్వరలో లాస్ ఏంజిల్స్‌ను ప్రారంభం కానుంది. ఇందుకోసం అక్కడికి వెళ్లనున్నారు హ్యూమా.



ప్రసాద్ - ఐనాక్స్ వరుణ్ - ఐనాక్స్ సిఎంఆర్ - ఐనాక్స్ చిత్రాలయ - ముక్తా ఎ2 సినిమాస్ - శరత్ - శ్రీవేంకటేశ్వర - కామేశ్వరి - లక్ష్మినరసింహా | (గాజువాక) మోహినీ 35ఎంఎం - కన్య | విజయనగరం: ఐనాక్స్ ఎన్‌ఎస్ మాల్ - రజని & శివరజని | నరసింహ (గోపాలపట్నం) | కన్య (నర్సిపట్నం) | సత్యనారాయణ మినీ (అనకాపల్లి) | సూర్యమహాల్(శ్రీకాకుళం) | వెంకటేశ - (నర్సన్నపేట) | విజయవాడ: ఐనాక్స్ ఎల్ఇపిఎల్ - ఐనాక్స్ ఊర్వశి - సినీపోలిస్ - సినీపోలిస్ పవర్ వన్- క్యాపిటల్ సినిమాస్ - మీరజ్ - శాంతి ప్రశాంతి - పివిఆర్ సినిమాస్ - నవరంగ్ - అన్నపూర్ణ - యువరాజ్ | టిజిఆర్ (బొబ్బిలి) | టిజిఆర్ (పార్వతీపురం) | ఎస్‌టిబిఎల్ బాలాజి (శిలానాగారం) | ఎస్‌టిబిఎల్ బాలాజి (మధురవాడ) | ఎస్‌టిబిఎల్ బాలాజి (అచ్యుతాపురం) | గణేష్ (తగరపువలస) | ఐనాక్స్ ఎస్ఆర్ఎంటి - గీత్ - సత్యగౌరి - పద్మప్రియా - చానిక్య & చంద్రగుప్త (కాకినాడ) | సూర్య మినీ - అనుశ్రీ - గీత్ అప్పర - రాజ (రాజమండ్రి) | వెంకటపద్మావతి (అమలాపురం) | సత్యశ్రీ (మండపేట) | శ్రీ లలిత (పెద్దాపురం) | వేణుగోపాల్ (లక్కవరం) | పూర్ణ (పిటాపురం) | గణేష్ (సామర్లకోట) | అన్నపూర్ణ (తాటిపాక) | రాజవాణి (జగ్గయ్యపేట) | సిందూరు (గుడివాడ) | రామ్‌రాజ్ (మచిలీపట్నం) | రవీంద్ర (పాయకాపురం) | తిరుమల (నూజివీడు) | శ్రీనివాస (ఉయ్యూరు) | వెంకటేశ్వర (కైకలూరు) | నటరాజ్ (జగ్గయ్యపేట) | స్పర్ణ సినిమ్యాక్స్ (ఇబ్రహింపట్నం) | శ్రీనివాస (పోరంకి) | ఏలూరు) అంబికా మినీ - క్రాంతి | (భమవరం) ఎవిజ - కిశోర్ మినీ - నటరాజ్ | శ్రీగౌరీ (చింతలపూడి) | శ్రీచిత్ర (తణుకు) | లక్ష్మినారాయణ (తాడేపల్లిగూడెం) | సౌభాగ్య (జంగారెడ్డిగూడెం) | గీత అన్నపూర్ణ (పాలకొల్లు) | వెంకటగంగారత్న (ఆకువీడు) | (గుంటూరు) జెఎల్ఇ సినిమాస్ - వి సెల్యులాయిడ్ ప్లాటినో సినిమాస్ - ది సినిమా - భాస్కర్ ఎస్‌సిఎన్-1 (వైభవ్ సినిమాస్) - బాలీవుడ్ ఎ/సి - హాలీవుడ్ - సినిప్లెమ్ | (తెనాలి) లక్ష్మి కాంప్లెక్స్ - పెమ్మసన్ని | సాయి కార్తిక్ (చిలకలూరిపేట) | విజేత (నర్సరావుపేట) | (ఒంగోలు) గోరింట్ల మల్టిప్లెక్స్ - ఎస్‌సిఎన్-1 - కార్నివాల్ రవిప్రియా - కృష్ణా | గోపాలకిష్ణ (మంగళగిరి) | బసవేశ్వర (రేపల్లి) | శ్రీనివాస (సత్తెనపల్లి) | (నెల్లూరు) ది సినిమా - ఎస్2 సినిమాస్ | మానస (కావలి) | (కర్నూలు) ఐనాక్స్ జ్యోతి మాల్ - భరత్ - ఆనంద్ సినీ కాంప్లెక్స్ - ఎస్‌సిఎన్2 | (నంద్యాల) | శ్రీరామ - మినీ పర్‌తాప్ | (ఆదోని) సత్యం - ద్వారకా కాంప్లెక్స్ ఎస్‌సిఎన్-1 | శివప్రియా (ఎమ్మిగనూరు) | జిఎంపిక్చర్ ప్యాలెస్ (బనగానపల్లి) | (అనంతపూర్) ఎస్‌బిసి సినిమా - త్రివేణి కాంప్లెక్స్ - గాయత్రి | బాలాజి (హిందూపూర్) | రంగ (ధర్మవరం) | రవి - సాయిబాబా (కడప) | కుమార్ (ప్రొద్దుటూరు) | సిద్ధేశ్వర (ఆర్ఎల్‌వై కోడూరు) | (తిరుపతి) పిజిఆర్ - సంధ్య - శ్రీనివాస తేజ | విజయలక్ష్మి (చిత్తూరు) | రవి (మదనపల్లి) | పద్మ పిక్చర్ ప్యాలెస్ (రేణిగుంట) | ఎస్‌జె సినిమాస్ శ్రీనివాస పిక్చర్ ప్యాలెస్ (నగరి) | విజయలక్ష్మి (శ్రీకాళహస్తి) | బాలాజి (వుంగనూరు) - ఎస్ఎల్‌వి (గుంతకల్) | కనకదుర్గ (అత్తిలి) | వై స్క్రీన్ (కొవ్వూరు) | వెంకటేశ్వర (తిరువూరు) | గోపికృష్ణ (జ.కొత్తపల్లి) | వెంకటసూర్య (కడియం) | నటరాజ్ (పెందుర్తి) | ప్రితిసాయి (అనకాపల్లి) | సాయి శ్రీమ్యాక్స్ (చోడవరం) | రాజ (కొత్తవలస) | ఎస్ఆర్‌కె చిత్రమందిర్ (పాయకరావుపేట) | జమునా కాంప్లెక్స్ (పాడలకూరు) | విజయ (కర్నూలు)

మందు మానండోయ్ బాబు!

మీకు తెలుసా? ప్రపంచవ్యాప్తంగా ప్రతిరోజూ 200 కోట్ల మంది మద్యం తాగుతుంటారు. ప్రపంచంలోని మొత్తం జనాభాలో అంటే... 753.04 కోట్ల మందిలో ఇప్పుడు ఈ క్షణాన 0.7% మంది... అంటే దాదాపు 5 కోట్ల మంది మద్యం తాగుతూ ఉన్నారు. అంతగా మద్యం తాగుతూ ఉండటం వల్ల, దాని దుష్ప్రభావం వల్ల ప్రపంచ జనాభాలో ప్రతి 10 సెకండ్లకు ఒక వ్యక్తి చనిపోతున్నాడు. ఇంతగా మనుషులను చంపేస్తున్నా ఆల్కహాల్‌కు ఎందుకు బానిస అవుతారంటే అది తాగగానే మనకు అది ఇచ్చే ఆహ్లాద భావన. ఆ ఆహ్లాదభావనను అలాగే కొనసాగించడం కోసం. కానీ ఆ ఆహ్లాద భావనే ప్రధాన సైడ్ ఎఫెక్ట్‌గా మారి మనను అనేక రకాలుగా దెబ్బతీస్తుంది. తాగినవారికి తాత్కాలికంగానే హుషారు. ఆ తర్వాత వారి ఆరోగ్యం బేజారు. ఆల్కహాల్‌తో కలిగే అనర్థాల గురించి అవగాహన కోసమే ఈ కథనం.

మనం ఏదైనా ఆహారం తీసుకుంటే అది కడుపులోకి వెళ్లాక జీర్ణమయ్యాక రక్తంలో కలుస్తుంది. కానీ ఆల్కహాల్ తాగగానే మన నోటిలోని మ్యూకస్ పొరల నుంచే నేరుగా రక్తంలో కలవడం మొదలైపోతుంది. కడుపులోకి చేరిన మద్యం కూడా జీర్ణం కాదు. కడుపులోంచి 20 శాతం, మిగతా 80 శాతం చిన్నపేగుల నుంచి రక్తంలో కలవడం మొదలవుతుంది.

మద్యం తాగినప్పుడు అసలేం జరుగుతుందంటే...

మనం ఆల్కహాల్ తాగినప్పుడు అది కేవలం సెకన్ల వ్యవధిలో మెదడుకు చేరడం మొదలవుతుంది. మద్యం తాగడం మొదలుపెట్టాక కేవలం ఆరు నిమిషాల్లో మెదడు కణాల్లోకి వెళ్తుంది. ఆ వెంటనే మన మెదడులోంచి డోపమైన్ అనే సంతోష రసాయనాలు బయటికి వస్తాయి. అవి మెదడును తాత్కాలికంగా ఉత్తేజపరుస్తాయి. దాంతో ఒకరకమైన ఆనందం, ఆహ్లాదం, హాయిగా తేలిపోతున్న అనుభూతులు కలుగుతాయి. ఇలా ఆనందం, ఆహ్లాదం కలగడానికి 'గామా అమైనో బ్యుటిరిక్ యాసిడ్' (గాబా) అనే ఓ న్యూరోట్రాన్స్‌మిటర్ కారణం. గాబా అనేది ఒక అమైనోయాసిడ్. ఇది మన మెదడులోని సిగ్నల్స్‌కు అడ్డుకట్ట వేసి మెదడు పని చేసే వేగాన్ని తగ్గిస్తుంది. మనలోని ఇన్హిబిషన్లను తగ్గిస్తుంది. దాంతో ధైర్యం వచ్చిన భావన కలిగి, అంతకు ముందు విచక్షణతో ఆలోచించి, మనకు ప్రమాదకరమని అనిపించిన రిస్కీ పనులను సైతం తేలిగ్గా చేసేస్తుంటారు. దాంతో నిజానికి ఈ ఆనందాహ్లాదాలు, గాలితో తేలిపోవడాలు కలగడమే ఓ ప్రధాన సైడ్ఎఫెక్ట్ అన్నమాట. మద్యాలను పులియబెట్టడం ద్వారా తయారు చేస్తారన్న విషయం తెలిసిందే కదా. ఇలా పులియబెట్టినప్పుడు ఈ 'గాబా' మరింత ఎక్కువగా తయారవుతుంది. మొదట ఆహ్లాదం కలిగించిన ఈ 'గాబా'యే మోతాదుకు మించి ఆల్కహాల్ తీసుకుంటున్నవారిలో మూర్ఛావ్యాధి (సీజర్స్), మాట, నడకలపై నియంత్రణ కోల్పోయే సెరిబెల్లార్ డీజనరేషన్ డిసీజ్, యాంగ్జైటీ, పానిక్ డిజార్డర్, డిప్రెషన్ వంటి అనేక మూడ్ డిజార్డర్స్‌కు కారణమవుతుంది. మద్యం తాగేవారి పిల్లలకు అటెన్షన్ డెఫిసిట్ హైపర్‌యాక్టివిటీ డిజార్డర్ (ఏడీహెచ్‌డీ) వంటి వ్యాధులూ వచ్చే అవకాశం ఉంది.

ఇక మద్యం ఏదైనప్పటికీ పులిసే క్రమంలో కొన్ని పదార్థాలు వెలువడతాయి. వాటిని 'కంజినర్స్' అంటారు. ఆల్కహాల్ తాగినప్పుడు మనం ఒక పదార్థం తాలూకు అసలు రుచినీ, వాసననూ పసిగట్టలేం. రంగును గుర్తించలేం. ఈ కంజినర్స్ అనేవి రంగు, రుచి, వాసనలతో పాటు ఇంకా అనేక అంశాలను పసిగట్టని వ్వని విధంగా ఫిల్టర్స్‌లా పనిచేస్తాయి. దాంతో మనం స్పృహలో ఉన్నప్పుడు ఏమాత్రం ఇష్టపడనివీ, మనకు హాని చేసే పదార్థాలనూ తాగినప్పుడు నిస్సంకోచంగా తీసుకుంటూ ఉంటాం.

మెదడుపై దుష్ప్రభావం ఇలా...

ప్రధానమైన దెబ్బ కాలేయంపైనా... ఆ తర్వాత మెదడుపైన పడుతుంది. మద్యం మెదడును ఎలా ప్రభావితం చేస్తుందో తెలుసుకుందాం. ఎక్కువ మోతాదుల్లో మద్యం తీసుకున్నప్పుడు అది మెదడులోని ప్రీ-ఫ్రంటల్ కార్టెక్స్ అనే భాగాన్ని దెబ్బతీయడం మొదలుపెడుతుంది. మనలో లాజిక్‌తో కూడిన ఆలోచనలకు, ప్లానింగ్‌కూ, అంచనావేయడానికి ఆ భాగమే తోడ్పడుతుంది. అదే సరిగా పనిచేయకపోవడంతో మనం మెల్లగా మన భావోద్వేగాలపై అదుపు కోల్పోతాం. ఎలాంటి ముప్పునైనా తేలిగ్గా తప్పించుకోగలమనే అతివిశ్వాసం పెరగడంతో రిస్క్ తీసుకునే పనులకు పాల్పడుతుంటాం. దాంతో అనేక అనర్థాలు జరుగుతాయి. అటు తర్వాత మెదడులోని టెంపోరల్ లోబ్ ప్రభావితమవుతుంది. ఫలితంగా మరచిపోవడం, చెప్పే మాటలకు చేతలకు పొంతన లేకపోవడం వంటి పరిణామాలు సంభవిస్తాయి. చివరకు చిరాకు, కోపం కలుగుతాయి. నిజానికి ఆల్కహాల్ అనేది డిప్రెషన్‌లోకి నెట్టే ఒక డిప్రెస్సెంట్. అది మనిషిని కుంగిపోయేలా చేస్తుంది. అంతేకాదు... మెదడు పని తీరు, చురుకుదనం తగ్గుతాయి. అలాగే మితి మీరి తాగుతూ ఉంటే ఆ తర్వాతి దశ కోమాయే. ఎంత మోతాదులో ఎలాంటి మార్పులు కలుగుతాయో విపులంగా చెప్పుకుందాం.

ఏయే మోతాదుల్లో ఏయే మార్పులు

హుషారుగా ఉండటానికి చేసే మద్యపానంతో అనేక అనర్థాలు సంభవిస్తాయి. మద్యం తాగినప్పుడు మొదటి 20 ఎం.ఎల్. పరిమాణం మెదడులో కలిగించే రసాయన మార్పులు మరింత మద్యం తీసుకునేలా ప్రేరేపిస్తాయి. ఎందుకంటే తొలి 20 ఎంఎల్.తో ఉద్వేగం, హుషారుగా అనిపించడం కాస్త దుడుకుతనం కలుగుతాయి. అదే హుషారును కొనసాగించడానికి వ్యక్తులు మద్యపానాన్ని కొనసాగిస్తారు. అయితే తొలుత చురుకుదనాన్ని కలిగించినట్లు అనిపించే అదే మద్యం కాస్తా 80 ఎం.ఎల్. మించగానే శరీరంలో కొన్ని మార్పులు కలిగిస్తుంది. అవి... తమపై తాము నియంత్రణ కోల్పోవడం, ఒళ్లు తూలడం, ఏకాగ్రత లేకపోవడం వంటి మార్పులకు కారణమవుతుంది. ఆ తర్వాత ఆ పరిమాణం 200 ఎం.ఎల్.కు చేరితే కోపం, చిరాకు, దెబ్బలాటకు దిగడం, అరవడం వంటి దుర్లక్షణాలు చోటు చేసుకుంటాయి. రోడ్‌రేజ్ వంటివి ఈ సమయంలోనే చోటు చేసుకుంటాయి. దెబ్బలాటలు ముదిరినప్పుడు అవి నేరాలకూ దారితీస్తాయి. బాగా మద్యం తీసుకొని ఉన్న సమయంలో వ్యక్తి జడ్జ్‌మెంట్ కోల్పోతాడు. దాంతో దాదాపు 90 శాతం నేరాలు, ప్రమాదాలు, హత్యలు, ఆత్మహత్యలకు మద్యమే కారణమవుతోంది. ఇక మద్యం ఒక వ్యసనంగా మారినప్పుడు ఒక వ్యక్తి ప్రమేయం లేకుండానే తాగడం మొదలుపెడతాడు. తీసుకోవాలనుకున్న మోతాదు దగ్గర తనను తాను నియంత్రించుకోలేడు. అందుకే మద్యం తాగడాన్ని ఒక వ్యాధిగానే డాక్టర్లు (మానసిక నిపుణులు) పరిగణిస్తారు.

మొదటి చిన్న చిన్న మోతాదులకు, దాంతో వచ్చే ఆహ్లాద భావనలకు ఆకర్షితమై మొదలుపెట్టే ఈ సరదా... క్రమంగా పెరుగుతూ పోతుంది. అందుకే సరదాగా మద్యం తాగే అలవాటు ఉన్న వారు సైతం మొదట్లోనే దాన్ని వదిలేయడం చాలా మంచిది. ఒక దీర్ఘకాలిక వ్యాధిగా పరిణమించే ఈ అలవాటును మొగ్గలోనే తుంచేయడం అవసరం కూడా.

ఏయే మోతాదులు... ఎలాంటి పరిణామాలు /లక్షణాలు

మోతాదు	లక్షణం
20 ఎం.ఎల్.	ఉద్వేగం, హుషారు, దుడుకుతనం
80 ఎం.ఎల్.	నియంత్రణ కోల్పోవడం, తూలడం, ఏకాగ్రత లేకపోవడం
200 ఎం.ఎల్.	మాట ముద్దగా రావడం, ఒళ్లు తూలడం, కోపం, చిరాకు, తేలికగా దెబ్బలాటకు దిగడం, అరవడం
300 ఎం.ఎల్	కోమా లాంటి స్థితి
400 ఎం.ఎల్.	మృతిచెందే అవకాశాలు ఎక్కువ.

కాలేయంపైనే అధిక దుష్ప్రభావం...



శరీరంలోకి ఏవైనా విషపదార్థాలు ప్రవేశించగానే వాటిని విరిచేసి వాటి ప్రభావాన్ని నిర్మూలించే విధులను కాలేయం నిర్వహిస్తుంది. మద్యం ఒకరకమైన విషం (టాక్సిన్) కావడం వల్ల దాన్ని విరిచి వేసేందుకు కాలేయం ప్రయత్నిస్తుంటుంది. అలా కాలేయం ఆల్కహాల్ విరిచేస్తున్న క్రమంలో ఎసిటాల్డిహైడ్, ఎసిటేట్ అనే రసాయనాలు వెలువడుతుంటాయి. ఈ రసాయనాలు చాలా ప్రమాదకరమైనవి. నిజానికి ఆల్కహాల్ తాగిన మర్నాడు మనిషి హ్యాంగోవర్‌కు గురవుతాడు. ఇందుకు ఆల్కహాల్‌ను విరిచేసే క్రమంలో వెలువడే ఎసిటాల్డిహైడ్, ఎసిటేట్‌లతో పాటు ఇతర రసాయన బైప్రోడక్ట్స్ కారణం. అవి విషపూరితమైనవి కావడం వల్ల ఆ విషాల ప్రభావంతో మనిషి మందకొడిగానూ, చిరాకుగానూ మారిపోయి, తన రోజువారీ పనులను చురుగ్గా చేసుకోలేక పోతాడు. ఇలా విషాలను విరిచేసే పనిలో కాలేయం తాను నిత్యం చేయాల్సిన దాని కంటే ఎక్కువగా మరింత ఎక్కువగా పనిచేస్తుంది. ఇక అలవాటుగా మద్యం తాగేవారిలో ఈ విషయాలను విరిచేసే పనిని అదేపనిగా చేస్తుండటం వల్ల కాలేయంపై చాలా భారం పడుతుంది.

ఎన్ని విధాలా నష్టం అంటే

మద్యం శరీరంలోని అన్ని అవయవాలపై తన దుష్ప్రభావం చూపుతుందని చెప్పుకున్నాం కదా. మన ఒంట్లో దాని వల్ల నష్టపోని వ్యవస్థలు, కీలక భాగాలు ఉండవంటే అతిశయోక్తి కాదు. ఉదాహరణకు కొన్ని వాస్తవాలు

- **జీర్ణకోశ వ్యవస్థ:** మద్యం వల్ల ఎసిడిటీ సమస్య వస్తుంది. గ్యాస్ట్రయిటిస్, కడుపులో పేగులో పుండ్లు (అల్సర్స్), అరుగుదలలో లోపాలు, జీర్ణమైన ఆహారం ఒంటికి పట్టడంలో లోపాలు (మాల్ అబ్జార్ప్షన్ సిండ్రోమ్), క్యాన్సర్లు, హీమరాయిడ్స్, కాలేయం దెబ్బతినడం, పాంక్రియాస్ గ్రంథి సమస్యలు కనిపిస్తాయి. 75% ఈసోఫేజియల్ క్యాన్సర్లకు కారణం మద్యం తాగడమే.
- **గుండె:** ఆల్కహాల్ కార్డియోమయోపతి (గుండె కండరం పెరగడం), గుండె స్పందన, లయల్లో మార్పులు. గుండెపోటు, అథెరోస్క్లిరోసిస్ సమస్యలు.
- **నాడీ వ్యవస్థలో లోపాలు:** జ్ఞాపకశక్తిలోపం, అనేక మానసిక వ్యాధులకు లోనుకావడం, స్పర్శ కోల్పోవడం, తిమ్మిర్లు, పక్షవాతం వంటి సమస్యలు రావచ్చు.
- **సెక్స్ సమస్యలు:** సామర్థ్యం తగ్గడం, అంగస్తంభన సమస్యలు రావచ్చు.
- **గర్భిణులు** ఆల్కహాల్ తాగడం వల్ల పుట్టబోయే పిల్లలకు బుద్ధిమాంద్యం, అవయవాలు సరిగ్గా ఎదగకపోవడంతో అనేక వైకల్యాలు కనిపించవచ్చు.
- మద్యం తాగినప్పుడు ఆకలి మందగించడంతో సరిగ్గా ఆహారం తీసుకోరు. అది అనేక విటమిన్ లోపాలకు కారణం అవుతుంది.
- **ప్రమాదాలు:** మద్యం వల్ల వ్యక్తి విచక్షణ, అంచనా వేసే శక్తిని కోల్పోతాడు. అది చురుకుదనాన్ని తగ్గిస్తుంది. వాహన ప్రమాదాల్లో దాదాపు 90 శాతం మద్యం తాగి డ్రైవ్ చేసినప్పుడు అయ్యేవే. మద్యం వల్ల ప్రమాద తీవ్రత ఎక్కువే కాకుండా, ప్రాణాపాయ అవకాశాలు కూడా ఎక్కువ. ఈ ప్రమాదాల్లో బతికినప్పటికీ ఒక్కోసారి తలకు తీవ్రమైన గాయాల వల్ల జీవితాంతం వైకల్యంతోనే జీవించాల్సి వచ్చే అవకాశాలే ఎక్కువ.

మానేసిన వెంటనే ఆరోగ్య ప్రయోజనాలు

ఇంతటి నష్టాన్ని కలిగించే మద్యం మానేయగానే మన శరీరం బాగుపడటం మొదలవుతుంది. మద్యం మానేయగానే కేవలం ఒక నెల రోజుల వ్యవధిలోనే కాలేయం పనితీరు గణనీయంగా మెరుగుపడుతుంది. భవిష్యత్తులో కాలేయ వ్యాధుల ముప్పు తొలగిపోతుంది. రక్తపోటు తగ్గుతుంది. డయాబెటిస్ వచ్చే అవకాశాలు బాగా తగ్గిపోతాయి. ఇక ప్రపంచవ్యాప్తంగా 3.5% క్యాన్సర్లు మద్యం కారణంగానే వస్తున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌ఓ) నివేదిక పేర్కొంటోంది. అందుకే దాన్ని గ్రూప్-1 కార్సినోజెన్‌గా చెబుతోంది. అంటే మద్యం మానేయడం వల్ల దాదాపు 10 రకాల క్యాన్సర్ల ముప్పు తొలగిపోతుందని అర్థం. అంతే కాదు.. ఆల్కహాల్ మానేసి, బరువును అదుపులో పెట్టుకొని, ప్రతిరోజూ వ్యాయామం చేస్తుంటే క్యాన్సర్లు వచ్చే ముప్పు 30 శాతానికి పైగా తగ్గుతుంది. అయితే దీర్ఘకాలికంగా మద్యం అలవాటు ఉన్నవారు అకస్మాత్తుగా ఆపేసినప్పుడు ఆల్కహాల్ విత్‌డ్రావల్ సిండ్రోమ్ అనే పరిస్థితి ఏర్పడే అవకాశం ఉంది. ఇందులో పొంతనలేకుండా మాట్లాడటం, గుండె వేగంలో మార్పులు, భయం, వణుకు, ఆందోళనతో పాటు కొన్ని సార్లు ఫిట్స్ కూడా వచ్చే అవకాశం ఉంది. అయితే ఇవి తాత్కాలికమే. ఒకటి నుంచి రెండు వారాల్లో మామూలైపోతారు.

మద్యం సరదాగా తాగే అలవాటు ఉన్నా సరే... దాన్ని తక్షణం మానేయండి. ఇక దీర్ఘకాలిక మద్యపాన ప్రియులు కూడా పైన పేర్కొన్న నష్టాలను దృష్టిలో ఉంచుకొని మానేయడం వారి ఆరోగ్యానికి చాలా మంచిది. దీర్ఘకాలికంగా మద్యం అలవాటు ఉన్నవారిలో మానేయాలనే దృఢసంకల్పం ఉన్నప్పుడు అలాంటి వారికి డాక్టర్ల ఆధ్వర్యంలో కొద్ది పాటి చికిత్సతో మద్యాన్ని మాన్పించడం సులువే.

మద్యం గురించి అవీ ఇవీ...

- మనిషి కొత్తరాతి యుగం నాటి (10,000 బీసీ) నుంచి ఆహారపదార్థాలను పులియబెట్టి మద్యం తయారు చేయడం నేర్చుకున్నాడు. చైనాలో 7000 బీసీలో కూడా మద్యం తయారు చేసిన తార్కాణాలున్నాయి. పిరమిడ్‌ల నిర్మాణంలో కూలీలకు బీర్లను వేతనంగా ఇచ్చిన దాఖలాలూ ఉన్నాయి.
- కొందరైతే తమ గ్లాసు ఖాళీ అవ్వగానే ఆ ఖాళీ గ్లాసును చూసి కూడా భయపడతారూ, ఆందోళనపడతారు. ఆ భయాన్నే 'సీనోసిలికఫోబియా' అంటారు. ఆ భయాన్ని అధిగమించడం కోసం వెంటనే తమ ఖాళీగ్లాసు నింపేస్తుంటారు.
- అమెరికాలోని ఒహాయోలో చేపకు మద్యం తాగించడం చట్టబద్ధమైన నేరం.
- ఒక రోజు అలగ్జాండర్ తన సైనికులకు మద్యం తాగే పోటీని నిర్వహించాడు. పోటీ ముగిసే సమయానికి పటాలంలోని 42 మంది సైనికులు మద్యం విషప్రభావం కారణంగా (ఆల్కహాల్ పాయిజనింగ్‌తో) చనిపోయారు.
- ఐర్లాండ్‌లో 1875లో ఒక మద్యం తయారీ సంస్థలో అగ్నిప్రమాదం జరిగింది. అప్పుడా మద్యం పరిశ్రమ నుంచి మద్యం ఏరులై వీధుల్లో ప్రవహించింది. అలా ఫ్రీగా మద్యం పారుతుంటే వృధాకాని వ్వకూడదంటూ చాలామంది మద్యం ప్రియులు అదే పనిగా తాగడం మొదలుపెట్టారు. అలా తాగేసిన వారిలో 13 మంది మద్యం దుష్ప్రభావంతో (ఆల్కహాల్ పాయిజనింగ్‌తో) చనిపోయారు.
- లేత రంగు మద్యాల్లో కంటే ముదురు రంగు (డార్క్) మద్యాల్లో ఆల్కహాల్ మోతాదులు చాలా ఎక్కువ. ఇక మన ఆసియా దేశాల వారిలోని 50% మందిలో ఆల్కహాల్ తాగితే దాన్ని తట్టుకొని ప్రాసెస్ చేయగల జన్యువు లేదు. అందుకే పాశ్చాత్య దేశాల కంటే మన ఆసియా దేశాల వారిలో మద్యంతో మరింత ముప్పు.

డాక్టర్ బి. చంద్రశేఖర్ రెడ్డి,
చీఫ్ న్యూరాలజిస్ట్, సిటీ న్యూరో సెంటర్,
రోడ్ నెం. 12, బంజారాహిల్స్,
హైదరాబాద్

హోమియో కౌన్సెలింగ్స్

మలవిసర్జన సమయంలో నొప్పి, మంట... ఎందుకిలా?

నా వయసు 35 ఏళ్లు. నేను కొంతకాలంగా మలబద్ధకంతో బాధపడుతున్నాను. మలవిసర్జన సమయంలో విపరీతమైన నొప్పి, మంట, మలంలో రక్తం కనిపిస్తున్నాయి. డాక్టర్‌ను సంప్రదిస్తే, యానల్ ఫిషర్ అన్నారు. నా సమస్య హోమియో మందులతో పూర్తిగా నయం అవుతుందా?

– డి. రాజేశ్వర్, నిజామాబాద్

దీర్ఘకాలికంగా మలబద్ధకం లేదా తరచూ విరేచనాలు అవ్వడం వంటి సమస్యలను ఎదుర్కొనేవారు ఈ యానల్ ఫిషర్స్ బారిన పడే అవకాశం ఎక్కువ. ఇటీవలి కాలంలో ఉన్న పని ఒత్తిడి, ఆహారపు అలవాట్ల వంటి అంశాలు జీర్ణవ్యవస్థపై ప్రభావం చూపి పైల్స్, ఫిషర్స్, ఫిస్టుల వంటి సమస్యలను తెచ్చిపెడుతున్నాయి. వీటి గురించి తెలుసుకుందాం.

పైల్స్: మలద్వారంలో ఉండే రక్తనాళాలు ఉబ్బిపోయి వాపునకు గురై తీవ్రమైన నొప్పిని కలగజేస్తాయి. రక్తస్రావం కూడా కనిపిస్తుంది. సమస్యలను పైల్స్ అంటారు.

కారణాలు: దీర్ఘకాలిక మలబద్ధకం, పొత్తికడుపు ఎక్కువ కాలం ఒత్తిడికి గురికావడం, దీర్ఘకాలిక దగ్గు, మహిళల్లో గర్భధారణ సమయంలో పడే ఒత్తిడి, కాలేయ సంబంధిత వ్యాధులు పైల్స్‌ను కలగజేసే అవకాశం ఉంది.

ఫిషర్స్: మలద్వారం దగ్గర ఏర్పడే నిట్ట నిలువు చీలికను యానల్ ఫిషర్ అంటారు. ఈ చీలిక వల్ల ఈ ప్రాంతంలో ఉండే కండర కణజాలం బహిర్గతం కావడం వల్ల ఇది మల విసర్జన సమయంలోగానీ, మలవిసర్జన తర్వాతగానీ తీవ్రమైన నొప్పిని, రక్తస్రావాన్ని కలగజేస్తుంది.

కారణాలు: దీర్ఘకాలిక మలబద్ధకం, తరచూ విరేచనాలు, పేగులకు ఇన్ఫెక్షన్ కలిగించే ఇన్ఫ్లమేటరీ బవెల్ డిసీజెస్, ప్రసవ సమయంలో పెద్దపేగు చివరి భాగం... పురీషనాళానికి రక్తప్రసరణ తగ్గిపోవడం వంటి కారణాలతో ఫిషర్ ఏర్పడే అవకాశం ఉంది.

ఫిస్టులా: రెండు ఎపిథీలియల్ కణజాలాల మధ్య ఒక గొట్టంలా ఏర్పడే నిర్మాణాన్ని ఫిస్టులా అంటారు. ఇది శరీరంలో ఎక్కడైనా ఏర్పడవచ్చు. అయితే సాధారణంగా ఇది మలద్వారానికి ఒక పక్కగా ఏర్పడుతుంది. దీన్ని యానల్ ఫిస్టులా అంటారు. మొదట అక్కడి చర్మంపై చిన్న మొటిమలాగా ఏర్పడి నొప్పి, వాపు కనిపిస్తాయి. రెండు మూడు రోజులలో అది పగిలి చీము స్రవిస్తుంది. దానివల్ల తీవ్రమైన నొప్పి, చీము, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తూ ఇబ్బంది పెడతాయి. దీని తీవ్రతను బట్టి వారంలో లేదా నెలలో 1, 2 సార్లు తిరగబెడుతూ ఉండవచ్చు.

కారణాలు: ఊబకాయం, గంటల తరబడి కదలకుండా ఒకేచోట కూర్చొని పనిచేయడం, తీవ్రమైన మలబద్ధకంతో బాధపడేవారిలో ఈ సమస్య ఏర్పడే అవకాశాలు ఎక్కువ.

చికిత్స: పైల్స్, ఫిషర్స్, ఫిస్టులా వంటి సమస్యలను హోమియో మందులతో పూర్తిగా నయం చేయవచ్చు. ఆపరేషన్ అవసరం లేకుండానే వాటిని తగ్గించి, అవి మళ్లీ తిరగబెట్టకుండా చేయవచ్చు.



డా॥ శ్రీకాంత్ మొర్లావర్,
సీఎండీ, హోమియోకేర్ ఇంటర్నేషనల్,
హైదరాబాద్

కాళ్లపై రక్తనాళాలు ఉబ్బి కనిపిస్తున్నాయి? పరిష్కారం చెప్పండి

నా వయసు 47 ఏళ్లు. కనీసం పది నిమిషాల పాటు నిల్చోలేకపోతున్నాను. కాళ్లు లాగుతున్నాయి. కాళ్లపై నరాలు ఉబ్బి పాదాలు నలుపు రంగులోకి మారుతున్నాయి. దీనికి హోమియోలో పరిష్కారం ఉందా?

– గిరిజ, విజయనగరం

మీకు ఉన్న సమస్య వేరికోస్ వెయిన్స్. ఇటీవలి కాలంలో రోజురోజుకూ వేరికోస్ వెయిన్స్ వ్యాధి బాధితులు పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. శరీరంలోని సిరలు బలహీనపడటం వల్ల ఏర్పడే సమస్యనే వేరికోస్ వెయిన్స్ అంటారు. అంటే శరీరంలోని రక్తనాళాలు రంగు మారతాయి లేదా నలుపు రంగులోకి మారతాయి. ఈ వ్యాధి ఎక్కువగా కాళ్లలో కనిపిస్తుంటుంది. ముఖ్యంగా మారుతున్న జీవనశైలి, అవగాహన లేమి వల్ల ఈ వ్యాధి తీవ్ర రూపం దాల్చి ఇతర సమస్యలకు దారితీస్తోంది. సాధారణంగా రక్తం కింది నుంచి గుండెవైపునకు వెళ్లే సమయంలో భూమ్యాకర్షణకు వ్యతిరేక దిశలో రక్త సరఫరా అవుతుండటం వల్ల రక్తప్రసరణ మందగించడం, కాళ్ల ఒత్తిడి పెరగడం జరగవచ్చు. ఈ క్రమంలో సిరలు (రక్తనాళాలు) నలుపు లేదా ఊదా రంగుకు మారుతాయి. దీనివల్ల కాళ్లలో తీవ్రమైన నొప్పి ఏర్పడి నడవడానికీ వీలు కాదు. ఈ వేరికోస్ వెయిన్స్ వ్యాధి శరీరంలోని ఇతర భాగాలలోనూ వస్తుంది కానీ 80 శాతం కేసుల్లో ఇది కాళ్లపైనే కనిపిస్తుంది. సాధారణంగా 30 ఏళ్ల పైబడిన వారిలో ఈ వేరికోస్ వెయిన్స్ కనిపిస్తుంది. మహిళలు, స్థూలకాయులు, వ్యాయామం చేయనివారిలో ఇది ఎక్కువగా కనిపిస్తుంది.

ఫ్యామిలీ డాక్టర్

కారణాలు:

- ముందుకు ప్రవహించాల్సిన రక్తం వెనకకు రావడం
- కొంతమంది మహిళల్లో గర్భధారణ సమయంలో వచ్చే హార్మోన్ల మార్పులు
- ఎక్కువ సేపు నిలబడి చేయాల్సిన ఉద్యోగాల్లో (పోలీస్, సెక్యూరిటీ సిబ్బంది, కండక్టర్, వాచ్‌మేన్, సేల్స్‌మెన్, టీచర్లు వంటి) ఉద్యోగాలలో ఉండేవారికి ఈ సమస్య వచ్చే అవకాశాలు ఎక్కువ.

లక్షణాలు:

- కాళ్లలో నొప్పి, మంట, కాళ్లలోని కండరాలు బిగుసుకుపోవడం
- కొద్దిసేపు నిలబడితే నొప్పి రావడం, దాని తీవ్రత పెరుగుతూ పోవడం
- చర్మం దళసరిగా మారడం
- చర్మం ఉబ్బడం, పుండ్లు పడటం

వ్యాధి నిర్ధారణ : అల్ట్రాసౌండ్, డ్యూప్లెక్స్ డాప్లర్ అల్ట్రా సౌండ్.

చికిత్స : వేరికోస్ వెయిన్స్, వేరికోసిల్ వంటి వ్యాధులకు హోమియోపతి చికిత్సలో అనుభవం ఉన్న, పరిశోధనల అనుభవం ఉన్న వైద్యులు చికిత్స చేస్తారు. వ్యాధి తీవ్రతను పరిశీలించి, రోగి వ్యక్తిగత లక్షణాలను పరిగణనలోకి తీసుకొని ఆపరేషన్ అవసరం లేకుండానే మంచి మందులు సూచిస్తారు. హోమియోలో ఈ సమస్యకు హామామెలిస్, పల్సటిల్లా, కాల్కేరియా, గ్రాఫైటిస్, కార్బోవెజ్, ఆర్నికా మొదలైన మందులు అందుబాటులో ఉన్నాయి. వాటిని నిపుణులైన డాక్టర్ల పర్యవేక్షణలో వాడాలి.



డాక్టర్ కె. శ్రీనివాస్ గుప్తా,
ఎండీ (హోమియో),
స్టార్ హోమియోపతి, హైదరాబాద్

తిన్నవెంటనే కడుపునొప్పి... ఏమిటీ సమస్య?

నా వయసు 38 ఏళ్లు. భోజనం తిన్న వెంటనే టాయిలెట్‌కు వెళ్లాల్సి వస్తోంది. కొన్నిసార్లు మలబద్ధకం, విరేచనం ఒకదాని తర్వాత మరొకటి కనిపిస్తున్నాయి. మలంలో జిగురు కూడా కనిపిస్తుంది. తేన్పులు, కడుపు ఉబ్బరం వికారం, తలనొప్పి, ఆందోళన వంటివి ఉన్నాయి. దయచేసి నా సమస్య ఏమిటో వివరించి, హోమియోలో చికిత్స చెప్పండి.

– ఎండీ సలీమా, గుంటూరు

మీరు చెబుతున్న లక్షణాలను బట్టి మీరు ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్ (ఐబీఎస్)తో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. దీనికి వాస్తవమైన కారణాలు స్పష్టంగా తెలియదు. అయితే
- జీర్ణవ్యవస్థలో తరచూ వచ్చే ఇన్ఫెక్షన్లు
- దీర్ఘకాల జ్వరాలు
- మానసిక ఆందోళన
- కుంగుబాటు
- ఎక్కువ రోజులు యాంటీబయాటిక్స్‌వాడటం
- జన్యుపరమైన కారణాలు
- చిన్నపేగుల్లో బ్యాక్టీరియా ఎక్కువ సంఖ్యలో ఉండటం వంటివి ఐబీఎస్‌కు దోహదం చేస్తాయి. మీరు చెప్పిన లక్షణాలతో పాటు కొందరిలో నొప్పి లేకుండా కూడా ఐబీఎస్ వస్తుండవచ్చు. వీళ్లలో చాలా వేగంగా మలవిసర్జనకు వెళ్లాల్సి వస్తుంటుంది. ఐబీఎస్ క్యాన్సర్‌కు దారితీయదు. ప్రాణాంతకమూ కాదు. అయితే చాలా ఇబ్బంది పెడుతుంది.

వ్యాధి నివారణ/నియంత్రణకు సూచనలు :
- పీచుపదార్థాలు ఎక్కువగా ఉన్న ఆహారం తీసుకోవాలి
- ఒత్తిడిని నివారించుకోవాలి
- పొగతాగడం, మద్యపానం అలవాట్లను పూర్తిగా మానుకోవాలి
- రోజుకు ఎనిమిది గంటలు నిద్రపోవాలి.

హోమియోలో చికిత్స: ఇరిటబుల్ బవెల్ సిండ్రోమ్‌కు హోమియోలో అత్యంత శక్తిమంతమైన మందులు అందుబాటులో ఉన్నాయి.



డాక్టర్ టి.కిరణ్‌కుమార్,
డైరెక్టర్,
పాజిటివ్ హోమియోపతి,
విజయవాడ, వైజాగ్

పరి పరిశోధన

పుష్టిని పెంచే సూక్ష్మజీవులు...

పౌష్టికాహార లోపంతో బాధపడుతున్న పిల్లలకు శక్తినిచ్చే ఆహారం కంటే.. శరీరంలోని బ్యాక్టీరియా వైవిధ్యతను పెంచే ఆహారం ఇవ్వడం మేలని అంటున్నారు వాషింగ్టన్ యూనివర్శిటీ శాస్త్రవేత్తలు. ఆశ్చర్యంగా అనిపిస్తుందా? బంగ్లాదేశ్‌లో జరిగిన ఒక అధ్యయనం ఇదే విషయాన్ని చెబుతోంది మరి! పౌష్టికాహారంతో బాధపడుతున్న పిల్లల్లో శరీరానికి మేలు చేసే బ్యాక్టీరియా తక్కువగా ఉన్నట్లు తాము గుర్తించామని ఈ అధ్యయనంలో పాల్గొన్న శాస్త్రవేత్త జెఫ్రీ గార్డన్ తెలిపారు. ఈ సమస్యను అధిగమించేందుకు తాము ప్రత్యేక ఆహారాన్ని సిద్ధం చేశామని.. ఇది శరీరంలోని మంచి బ్యాక్టీరియా సంతతి, వైవిధ్యతను పెంచేదిగా ఉందని తెలిపారు. పుష్టిలేని పిల్లల్లోని బ్యాక్టీరియా అపరిపక్వంగా ఎదిగి ఉంటుందని.. ఈ ప్రభావం కాస్తా రోగనిరోధక వ్యవస్థతోపాటు జీర్ణక్రియను బలహీన పరుస్తోందని జెఫ్రీ తెలిపారు. జంతువుల్లో బ్యాక్టీరియా సంతతిని పెంచే ఆహారాన్ని గుర్తించి అందుకు అనుగుణంగా తాము పిల్లలకోసం మూడు రకాల ఆహారాలు సిద్ధం చేశామని.. 12 – 18 నెలల కాలం ఈ

సాక్షి భవిత

స్పర్ధయా వర్ధతే విద్య

మీ సలహాలు, సందేహాలు పంపాల్సిన చిరునామా
సాక్షి ఎడ్యుకేషన్ డెస్క్, సాక్షి దినపత్రిక,
రోడ్ నంబరు-1, బంజారాహిల్స్,
హైదరాబాద్-34. ఈ-మెయిల్
sakshieducation@gmail.com

గురువారం
18-7-2019

- దేశ వ్యాప్తంగా 20 ఐఐఎంల్లో మేనేజ్‌మెంట్ పీజీలో ప్రవేశాలు
- క్యాట్‌తోపాటు జీడీ, రిటన్ ఎబిలిటీ టెస్ట్, ఇంటర్వ్యూ ద్వారా అడ్మిషన్
- నవంబర్ 24న క్యాట్ - 2019!

ఎంబీఏ స్పెషల్

మాస్టర్ ఆఫ్ బిజినెస్ అడ్మినిస్ట్రేషన్.. ఎంబీఏ! ఇండియన్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ మేనేజ్‌మెంట్.. సంక్షిప్తంగా ఐఐఎం! దేశంలో ఎంబీఏ అంటే ఐఐఎంలు... ఐఐఎంలు అంటే ఎంబీఏ అనేంతగా క్రేజ్!! ఎందుకంటే.. బ్యాచిలర్ స్థాయి కోర్సులు పూర్తిచేసుకునే అధిక శాతం మంది విద్యార్థుల లక్ష్యం ఎంబీఏ.. అది కూడా ఐఐఎంల్లో!! క్రేజీ కోర్సు ఎంబీఏను అందించడంలో ఐఐఎంలకు ప్రపంచవ్యాప్తంగా మంచి పేరుంది. మరి ఎంబీఏ స్వప్నం సాకారం కావాలంటే ఏం చేయాలి? క్యాట్-2019.. నోటిఫికేషన్ త్వరలో (జూలై 28) వెలువడనున్న నేపథ్యంలో ప్రతిష్టాత్మక బీస్కూల్స్ ఐఐఎంల్లో అడుగుపెట్టి.. భవిష్యత్తు మేనేజ్‌మెంట్ లీడర్లుగా ఎదిగేందుకు మార్గమేంటో.. తెలుసుకుందాం..!!

అత్యున్నత మేనేజ్‌మెంట్ కెరీర్‌కు..

ఐఐఎం-ఎంబీఏ

మేనేజ్‌మెంట్ విద్యను అందించడంలో ప్రతిష్టాత్మక ఇన్‌స్టిట్యూట్‌లుగా ఐఐఎంలకు అంతర్జాతీయంగా మంచి పేరు ఉంది. ఐఐఎంల నుంచి పట్టా పొందితే.. స్టార్టప్‌లు మొదలు టాప్ కార్పొరేట్ కంపెనీల వరకు ఆఫర్లు ఇచ్చేందుకు సంస్థలు 'క్యూ' కడతాయనడంలో సందేహం లేదు. ఐఐఎంల్లో క్యాంపస్ ప్లేస్‌మెంట్స్‌లో ఏటా నమోదవుతున్న గణాంకాలే ఇందుకు నిదర్శనం అంటున్నారు నిపుణులు.

మొత్తం 20 ఐఐఎంలు

దేశవ్యాప్తంగా ఉన్న మొత్తం ఐఐఎం క్యాంపస్‌ల సంఖ్య 20. వీటిలో పీజీ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ మొదలు.. ఫెలో ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ వరకు అన్ని కోర్సులకు కలిపి అందుబాటులో ఉన్న సీట్లు 12,500. వీటిలో బ్యాచిలర్ డిగ్రీ అర్హతతో, క్యాట్ ఉత్తీర్ణతతో సీటు లభించే పీజీ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ సీట్ల సంఖ్య 4318 మాత్రమే. గతేడాది క్యాట్-2018కు 2.4 లక్షల మందికిపైగా అభ్యర్థులు పోటీపడ్డారు. దీన్నిబట్టే ఐఐఎంల్లో సీటుకు పోటీ ఏ స్థాయిలో ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

తొలి దశ.. క్యాట్

ఐఐఎంల్లో ప్రవేశాలకు తొలిదశలో.. క్యాట్(కామన్ అడ్మిషన్ టెస్ట్)లో ఉత్తీర్ణత సాధించాలి. క్యాట్‌లో నిర్దిష్ట కటాఫ్ పర్సంటైల్స్ సొంతం చేసుకోవాలి. అప్పుడే మలిదశ ప్రవేశ ప్రక్రియకు అర్హత లభిస్తుంది. ఆయా ఐఐఎంల్లో కటాఫ్ పర్సంటైల్ కనీసంగా 80, గరిష్టంగా 95 ఉంటోంది. కానీ, గత రెండు మూడేళ్ల ప్రవేశాలను చూస్తే.. 99 పర్సంటైల్‌కు పైగా ఉంటేనే ఐఐఎంల్లో అడ్మిషన్ లభిస్తోంది.

క్యాట్ 2019.. నవంబర్ 24న!

- ఐఐఎంల్లో ప్రవేశానికి నిర్వహించే క్యాట్‌కు ఏటా జూలై చివరి వారంలో లేదా ఆగస్ట్ మొదటి వారంలో నోటిఫికేషన్ వెలువడుతుంది. పరీక్ష ఆన్‌లైన్ విధానంలో నవంబర్‌లో జరుగుతుంది. క్యాట్-2019 నోటిఫికేషన్ జూలై 28న వెలువడే అవకాశముంది. పరీక్ష నవంబర్ 24న జరగనుంది. ఈ ఏడాది క్యాట్‌ను కోజికోడ్ నిర్వహిస్తుందని సమాచారం.
- రెండు లేదా మూడు స్లాట్లలో నిర్వహించే క్యాట్ ప్రశ్నపత్రంలో మూడు విభాగాలు ఉంటాయి. అవి.. వెర్బల్ ఎబిలిటీ అండ్ రీడింగ్ కాంప్రెహెన్షన్; డేటా ఇంటర్‌ప్రిటేషన్ అండ్ లాజికల్ రీజనింగ్; క్వాంటిటేటివ్ ఎబిలిటీ. ప్రతి సెక్షన్‌కు ఒక గంట చొప్పున మొత్తం మూడు గంటల వ్యవధిలో క్యాట్ జరుగుతుంది. ఏటా క్యాట్‌లో మార్కులు, ప్రశ్నల సంఖ్య మారే అవకాశముంది. కానీ, గత రెండేళ్లుగా జరిగిన క్యాట్‌లలో ప్రశ్నల సంఖ్య 100గా ఉంటోంది.

మలిదశలో..

క్యాట్‌లో ఉత్తీర్ణత సాధించగానే ఐఐఎంలో ప్రవేశం లభించినట్లు కాదు. క్యాట్ ఫలితాల తర్వాత ఆయా ఐఐఎంలు నిర్దిష్ట కటాఫ్ పర్సంటైల్ ఉన్న అభ్యర్థులను మలిదశకు ఆహ్వానిస్తాయి. మలిదశలో గ్రూప్ డిస్కషన్ (జీడీ), రిటెన్ ఎబిలిటీ టెస్టు తదితర ఎంపిక ప్రక్రియలు నిర్వహిస్తాయి. వీటిలో ప్రతిభ చూపిన వారికి అంతిమంగా పర్సనల్ ఇంటర్వ్యూ ఉంటుంది. ఇంటర్వ్యూలోనూ విజయం సాధిస్తే.. ఐఐఎంల్లో అడుగు పడినట్లే. భవిష్యత్తు ఆశలు, లక్ష్యాలకు చేరువైనట్లే!

వినూత్నం.. బోధన విధానం

ఐఐఎంల కరిక్యులం, బోధన విధానం వినూత్నంగా ఉంటుంది. భవిష్యత్తులో కార్పొరేట్ సంస్థల్లో బిజినెస్ కార్యకలాపాలను సమర్థంగా నిర్వహించేందుకు అవసరమైన మెళకువలు నేర్పేలా రియల్ టైమ్ అప్రోచ్‌తో బోధన సాగుతుంది. అందుకోసం కేస్ స్టడీస్‌ను విస్తృతంగా వినియోగిస్తారు. ఇంటర్న్‌షిప్, ప్రాజెక్ట్ వర్క్, టర్మ్ పేపర్, ఓరల్ ప్రెజెంటేషన్, క్విజ్, ఎక్స్‌టెన్సివ్ రీడింగ్, ఎక్స్‌పీరియన్షియల్ లెర్నింగ్, సిమ్యులేషన్ గేమ్స్, ఎగ్జామినేషన్స్ వంటి పలు రూపాల్లో విద్యార్థుల పనితీరును మదింపు చేస్తారు. ఓఆర్‌తోపాటు తాజాగా ప్రాధాన్యం సంతరించుకున్న బిగ్‌డేటా మేనేజ్‌మెంట్ వంటి పలు మేజర్ సబ్జెక్ట్స్‌ను ఐఐఎంలు అందిస్తున్నాయి.

క్యాట్.. ముఖ్య సమాచారం

- **అర్హత:** కనీసం 50 శాతం మార్కులతో బ్యాచిలర్ డిగ్రీ ఉత్తీర్ణత. చివరి సంవత్సరం చదువుతున్న అభ్యర్థులు కూడా క్యాట్ దరఖాస్తుకు అర్హులే.
- **పరీక్ష విధానం:** ఆన్‌లైన్.
- **నోటిఫికేషన్ వెల్లడి:** జూలై 28.
- **క్యాట్-2019 పరీక్ష తేదీ:** నవంబర్ 24.

కొత్త కోర్సులతో ఐఐఎంలు

ఎప్పటికప్పుడు మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా కొత్త కోర్సులకు రూపకల్పన చేయడం ఐఐఎంల ప్రత్యేకత. ఐఐఎం-బెంగళూరు, కోల్‌కతా, కోజికోడ్, రోహ్‌తక్‌లు.. ఇటీవల కాలంలో ప్రాధాన్యం సంతరించుకున్న బిగ్‌డేటా అనలిటిక్స్‌లో ప్రత్యేక ప్రోగ్రామ్‌లకు రూపకల్పన చేశాయి.

రెండో సెమిస్టర్ నుంచే..

ఐఐఎంల విద్యార్థులు రెండో సెమిస్టర్ అంటే మొదటి ఏడాది చివరి నుంచే సమ్మర్ ప్లేస్‌మెంట్ ఆఫర్స్ పేరిట కార్పొరేట్ సంస్థల్లో అడుగుపెట్టే అవకాశం ఉంటుంది. ఇందు కోసం సంస్థలు ఏటా ఆగస్ట్ నుంచి అక్టోబర్ మధ్యలో సమ్మర్ ప్లేస్‌మెంట్‌ను నిర్వహిస్తాయి. ఎంపికైన విద్యార్థులకు ఇంటర్న్ ట్రైనీగా పనిచేసే అవకాశం కల్పిస్తాయి. ఈ సమయంలో విద్యార్థులకు స్టైపెండ్ అందుతుంది. ఇది రూ.50 వేల నుంచి రూ.రెండు లక్షల వరకు ఉంటుంది. సమ్మర్ ప్లేస్‌మెంట్ ఆఫర్ ద్వారా ఇంటర్న్ ట్రైనీ అవకాశం పొందిన విద్యార్థుల కంపెనీలో ట్రైనీగా సత్తా చాటితే శాశ్వత కొలువు ఖాయమైనట్లే! ఇలాంటి ప్రతిభావంతులకు కంపెనీల్లో ప్రీ ప్లేస్‌మెంట్ ఆఫర్స్ విధానం అందుబాటులో ఉంది.

ఫైనల్ ప్లేస్‌మెంట్ ప్రక్రియ

ఐఐఎంలో చేరిన విద్యార్థులకు ఫైనల్ ప్లేస్‌మెంట్ ప్రక్రియ జనవరి నుంచి ఏప్రిల్ మధ్య జరుగుతుంది. ఇందులో పాల్గొనే సంస్థలు ముందుగానే ఐఐఎంలకు తెలియజేస్తాయి. విద్యార్థులు సైతం తమకు ఆసక్తి ఉన్న సంస్థల వివరాలను క్యాంపస్ ప్లేస్‌మెంట్ సెల్‌కు తెలపాల్సి ఉంటుంది. సంస్థలు ఫైనల్ ప్లేస్‌మెంట్స్ ప్రక్రియలో భాగంగా విద్యార్థి అకడమిక్ ట్రాక్ రికార్డ్, ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్, ఇంటర్వ్యూ నిర్వహిస్తాయి. గ్రూప్ డిస్కషన్స్, టెక్నికల్ రౌండ్, హెచ్‌ఆర్ రౌండ్ వంటి దశలను నిర్వహిస్తాయి. మరి కొన్ని సంస్థలు తమ కంపెనీ ప్రధాన కార్యాలయంలో మరో దఫా ఎంపిక ప్రక్రియ చేపడుతున్నాయి. ఈ సమయంలో అభ్యర్థుల్లోని రియల్ టైమ్ నాలెడ్జ్‌ను పరిశీలించే విధంగా సంబంధిత విభాగాలకు చెందిన నిపుణులు పర్సనల్ ఇంటర్వ్యూలు నిర్వహిస్తున్నారు.

వార్షిక వేతనం రూ.12 లక్షలు

ఐఐఎంల్లో ప్లేస్‌మెంట్స్‌లో ఎంపికైన అభ్యర్థులకు గత మూడేళ్లుగా కనిష్టంగా రూ.8 లక్షలు, గరిష్టంగా రూ.40 లక్షల వార్షిక వేతనం లభిస్తోంది. సగటు వార్షిక వేతనం రూ.12లక్షలుగా ఉంది. గత మూడేళ్లుగా కన్సల్టింగ్,బ్యాంకింగ్,అనలిటిక్స్ సంస్థలు టాప్ రిక్రూటర్స్‌గా నిలుస్తున్నాయి.

ఫీజులు అధికమే.. కానీ

ఐఐఎంల్లో పీజీ ప్రోగ్రామ్ ఇన్ మేనేజ్‌మెంట్ కోర్సులకు కనిష్టంగా రూ.9 లక్షలు(ఐఐఎం సిర్మార్).. గరిష్టంగా రూ.22లక్షల(ఐఐఎం-అహ్మదాబాద్) ఫీజు ఉంది. విద్యార్థులకు ఫీజు భారం నుంచి ఉపశమనం కల్పించేలా ఐఐఎంలు స్కాలర్‌షిప్స్‌తోపాటు బ్యాంకు రుణ సదుపాయం కల్పిస్తున్నాయి. అలాగే నీడ్ బేస్డ్ స్పెషల్ స్కాలర్‌షిప్స్ విధానం పలు ఐఐఎంల్లో అమల్లో ఉంది. నిర్దేశిత కుటుంబ వార్షికాదాయం లోపు ఉన్న విద్యార్థులకు ట్యూషన్ ఫీజు మినహాయింపు లభిస్తోంది.

ఆర్‌పటీ, జీడీ, పీఐ

క్యాట్‌లో కటాఫ్ పర్సంటైల్ సాధించిన అభ్యర్థులకు ఐఐఎంలు మలిదశలో రిటెన్ ఎబిలిటీ టెస్ట్, గ్రూప్ డిస్కషన్, చివరగా పర్సనల్ ఇంటర్వ్యూ నిర్వహిస్తున్నాయి.

వెయిటేజీ ఇలా..

- ఐఐఎంలు క్యాట్ స్కోర్‌తో పాటు మరెన్నో అంశాలకు వెయిటేజీ ఇస్తున్నాయి. మొత్తం వంద మార్కుల వెయిటేజీ ఫార్మాట్‌లో 35 నుంచి 50 శాతం మేరకు జీడీ, పీఐలకు వెయిటేజీ ఉంటోంది. జండర్ డైవర్సిటీ, కల్చరల్ డైవర్సిటీలకు మూడు నుంచి అయిదు శాతం చొప్పున వెయిటేజీ ఇస్తున్నాయి.
- అకడమిక్ వెయిటేజీలో భాగంగా పదో తరగతి, ఇంటర్మీడియెట్, బ్యాచిలర్ డిగ్రీల్లో చూపిన ప్రతిభకు ప్రత్యేక వెయిటేజీ లభిస్తోంది. ప్రొఫెషనల్ అర్హతలున్న వారికి ప్రత్యేక వెయిటేజీని ఐఐఎంలు కల్పిస్తున్నాయి.
- వర్క్ ఎక్స్‌పీరియన్స్ ఉన్న అభ్యర్థులకు అయిదు నుంచి పది శాతం వెయిటేజీ లభిస్తోంది.

ఐఐఎంలు.. ముఖ్యాంశాలు

- ప్రవేశానికి అర్హత క్యాట్‌లో పర్సంటైల్.
- ప్రతి ఐఐఎంకు ప్రత్యేక ప్రవేశ ప్రక్రియ
- దేశవ్యాప్తంగా ఉన్న ఐఐఎంల సంఖ్య 20.
- పీజీ ప్రోగ్రామ్‌లలో 4318 సీట్లు.
- పీజీకి ఏదైనా గ్రాడ్యుయేట్ దరఖాస్తు చేసుకోవచ్చు.
- పీహెచ్‌డీకి సరితూగే ఫెలో ప్రోగ్రామ్‌లు.
- మొత్తం అన్ని ప్రోగ్రామ్స్‌లో కలిపి 12,411 సీట్లు.
- సగటున రూ.12 లక్షల వార్షిక వేతనంతో క్యాంపస్ ఆఫర్స్.

ప్రవేశాలు

జర్నలిజం కోర్సుల్లో ప్రవేశం

హైదరాబాద్‌లోని ఏపీ కాలేజ్ ఆఫ్ జర్నలిజం..2019-20 విద్యాసంవత్సరానికి ప్రభుత్వ గుర్తింపు పొందిన జర్నలిజం కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తోంది.

కోర్సుల వివరాలు:

- **పీజీ డిప్లొమా ఇన్ జర్నలిజం(పీజీడీజే):** కోర్సు వ్యవధి 12 నెలలు; విద్యార్హత: డిగ్రీ.
- **డిప్లొమా ఇన్ జర్నలిజం(డీజే):** కోర్సు వ్యవధి ఆరు నెలలు; విద్యార్హత: డిగ్రీ.
- **డిప్లొమా ఇన్ టీవీ జర్నలిజం(డీటీవీజే):** కోర్సు వ్యవధి ఆరు నెలలు; విద్యార్హత: డిగ్రీ.
- **క్రాస్ కోర్స్ ఇన్ వెబ్ జర్నలిజం:** కోర్సు వ్యవధి రెండు నెలలు; విద్యార్హత: డిగ్రీ.
- **సర్టిఫికెట్ కోర్స్ ఆఫ్ జర్నలిజం(సీజే):** కోర్సు వ్యవధి మూడు నెలలు; విద్యార్హత:ఎస్ఎస్‌సీ.
- ఈ కోర్సులను రెగ్యులర్‌గాను, దూర విద్య విధానంలోనూ చేయొచ్చు. తెలుగు లేదా ఇంగ్లిష్‌ను బోధన మాధ్యమంగా ఎంచుకోవచ్చు.
- **అడ్మిషన్లకు చివరి తేది:** ఆగస్ట్ 5, 2019
- **దరఖాస్తు:** దరఖాస్తు, ప్రాస్పెక్టస్ కోసం రూ.500 డీడీని Director, A.P.College Of Journalism, Hyderabad, పేరు మీద తీసి.. Director, A.P.College Of Journalism, First Floor, Chabda Towers, SRT-42 (Near Ashok Nagar Cross Roads) Jawahar Nagar, Hyderabad-500 020 చిరునామాకు పంపించాలి. లేదా నేరుగా ఇదే చిరునామా వద్ద నగదు చెల్లించి దరఖాస్తు, ప్రాస్పెక్టస్ పొందొచ్చు. వివరాలకు 98485 12767; 72860 13388 నంబర్లలో సంప్రదించొచ్చు.
- **వెబ్‌సైట్: www.apcj.in**

సాక్షి ఎడ్యుకేషన్ వెబ్‌సైట్‌లో...
❖ జనరల్ స్టడీస్ మోడల్ పేపర్లు
విద్య, ఉద్యోగ సమాచారం కోసం
WWW.SAKSHIEDUCATION.COM
Google Play App Store
SAKSHI CURRENT AFFAIRS
యాప్‌ను గూగుల్ ప్లే స్టోర్, యాపిల్ యాప్ స్టోర్ నుంచి డౌన్‌లోడ్ చేసుకోండి

కార్పొరేట్ కొలువుకు..

సీఎంఏ

ప్రస్తుత కార్పొరేట్ ప్రపంచంలో ఉద్యోగ అవకాశాల పరంగా చార్టర్డ్ అకౌంటెన్సీ (సీఏ) తర్వాత ఎక్కువగా వినిపించే కోర్సు.. కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటెన్సీ (సీఎంఏ). ఇటీవల కాలంలో సీఎంఏ కోర్సు పూర్తిచేసిన వారికి ఆకర్షణీయ వేతన ప్యాకేజీలతో ఉన్నత కొలువులు లభిస్తున్నాయి. విస్తృతమవుతున్న పారిశ్రామిక అవసరాలకు అనుగుణంగా సీఎంఏలకు డిమాండ్ పెరుగుతోంది. ఈ నేపథ్యంలో సీఎంఏ కోర్సు వివరాలు..

సీఎంఏ కోర్సును కామర్స్ కోర్సు అనడం కంటే మేనేజ్‌మెంట్ కోర్సు అనడం బాగుంటుంది. ఎందుకంటే ఎంబీఏ పూర్తిచేసిన వారికి సంస్థల్లో ఎలాంటి అవకాశాలు ఉంటాయో.. సీఎంఏ చేసిన వారికి అంతకంటే ఉన్నత అవకాశాలుంటాయి. సీఎంఏ కోర్సుకు సంబంధించిన అన్ని వ్యవహారాలనూ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా పర్యవేక్షిస్తోంది. పదో తరగతి తర్వాత కేవలం నాలుగేళ్లలోనూ, ఇంటర్ ఎంఈసీతో పాటు చదివితే దాని తర్వాత రెండేళ్లలో కోర్సును పూర్తిచేయొచ్చు. ఇంటర్ తర్వాత చదవడం ప్రారంభించిన విద్యార్థులకు రెండున్నరేళ్ల సమయం పడుతుంది. ఇంటర్ లేదా డిగ్రీలో ఏ గ్రూపు చదివిన వారైనా సీఎంఏ చేయొచ్చు. డిగ్రీ/ఇంజనీరింగ్ తర్వాత కోర్సు పూర్తిచేసేందుకు రెండేళ్లు అవసరం.

బీటెక్ విద్యార్థులకు

సాధారణంగా బీటెక్ పూర్తిచేసిన విద్యార్థులు మెరుగైన ఉపాధి అవకాశాల కోసం ఎంటెక్/ఎంబీఏ చదువుతుంటారు. అయితే ఆసక్తి ఉన్నవారు బీటెక్ తర్వాత సీఎంఏను చదివి, ఉన్నత కెరీర్‌కు బాటలు వేసుకోవచ్చు. బీటెక్ పూర్తిచేసిన వారు నేరుగా సీఎంఏలోని రెండో దశ ఎగ్జిక్యూటివ్ కోర్సు చదవొచ్చు. బీటెక్, సీఎంఏ చదివిన వారు తక్కువ మంది ఉంటారు కాబట్టి ప్రాంగణ నియామకాల్లో వీరికి అధిక ప్రాధాన్యం ఉంటుంది.

సీఎంఏ దశలు

సీఎంఏ కోర్సులో మూడు దశలు ఉంటాయి. అవి.. ఫౌండేషన్, ఇంటర్మీడియెట్, ఫైనల్. ఫౌండేషన్ కోర్సులో (2016, ఆగస్టు సిలబస్/విధానం ప్రకారం) ఎనిమిది సబ్జెక్టులను నాలుగు పేపర్లుగా విభజించారు. ప్రతి పేపర్‌కు 100 మార్కులు కేటాయించారు. ఫౌండేషన్‌లో ఉత్తీర్ణత సాధించాలంటే మొత్తంమీద కనీసం 50 శాతం మార్కులు, ప్రతి పేపర్‌లోనూ కనీసం 40 శాతం మార్కులు రావాలి. పరీక్షను ఏటా జూన్, డిసెంబర్‌లో రెండుసార్లు నిర్వహిస్తారు.

ఫౌండేషన్ పరీక్ష విధానం

పేపర్	మార్కులు
ఫండమెంటల్స్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ మేనేజ్‌మెంట్	100
ఫండమెంటల్స్ ఆఫ్ అకౌంటింగ్	100
ఫండమెంటల్స్ ఆఫ్ లాస్ అండ్ ఎథిక్స్	100
ఫండమెంటల్స్ ఆఫ్ బిజినెస్ మ్యాథమెటిక్స్ అండ్ స్టాటిస్టిక్స్	100
మొత్తం మార్కులు	400

సీఎంఏ ఇంటర్ (ఎగ్జిక్యూటివ్)

- సీఎంఏ ఫౌండేషన్‌ను పూర్తిచేసిన వారు సీఎంఏ ఇంటర్‌కు రిజిస్ట్రేషన్ చేయించుకున్న ఏడాది తర్వాత పరీక్ష రాసేందుకు అర్హులు. ఏటా జూన్, డిసెంబర్‌లో పరీక్షలు నిర్వహిస్తారు. పరీక్షలో రెండు గ్రూపులుంటాయి. గ్రూప్-1లో ఫైనాన్షియల్ అకౌంటింగ్, లాస్ అండ్ ఎథిక్స్, డైరెక్ట్ ట్యాక్సేషన్, కాస్ట్ అకౌంటింగ్ పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్‌కు 100 మార్కులు కేటాయించారు. మొత్తంమీద 50 శాతం, ఒక్కో పేపర్‌లో 40 శాతం మార్కులు సాధించినవారు ఉత్తీర్ణులవుతారు.
- గ్రూప్-2లో ఆపరేషన్స్ మేనేజ్‌మెంట్ అండ్ స్ట్రాటజిక్ మేనేజ్‌మెంట్; కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ అకౌంటింగ్ అండ్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్; ఇన్‌డైరెక్ట్ ట్యాక్సేషన్; కంపెనీ అకౌంట్స్ అండ్ ఆడిట్ పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్‌కు 100 మార్కులు కేటాయించారు. మొత్తంమీద 50 శాతం, ఒక్కో పేపర్‌లో 40 శాతం మార్కులు సాధించినవారు ఉత్తీర్ణులవుతారు. వీలునుబట్టి రెండు గ్రూపులను ఒకేసారి లేదా విడివిడిగా ఆర్నెల్ల వ్యత్యాసంతో రాయొచ్చు.

ప్రాక్టికల్ శిక్షణ

- సీఎంఏ ఫైనల్ పరీక్ష రాయాలంటే ఆర్నెల్ల ప్రాక్టికల్ శిక్షణ తప్పనిసరి. సీఎంఏ ఎగ్జిక్యూటివ్‌లో ఉత్తీర్ణత సాధించిన వారు గుర్తింపు పొందిన సంస్థలో లేదా ప్రాక్టీసింగ్ కాస్ట్ అకౌంటెంట్ దగ్గర ఆర్నెల్లపాటు శిక్షణ తీసుకోవాల్సి ఉంటుంది. శిక్షణ కాలంలో విద్యార్థులు ప్రాంతాన్నిబట్టి నెలకు రూ.2 వేల నుంచి రూ.5 వేలు స్టైపెండ్ పొందొచ్చు.

సీఎంఏ ఫైనల్

ఆర్నెల్ల ప్రాక్టికల్ శిక్షణ పూర్తయిన విద్యార్థులు ఫైనల్ పరీక్ష రాయొచ్చు. సీఎంఏ ఫైనల్లోనూ రెండు గ్రూపులు (గ్రూప్-3, గ్రూప్-4) ఉంటాయి. వీలునుబట్టి రెండు గ్రూపులను ఒకేసారి లేదా విడివిడిగా ఆర్నెల్ల వ్యత్యాసంతో రాయొచ్చు. ఏటా జూన్, డిసెంబర్‌లో ఫైనల్ పరీక్షలు జరుగుతాయి.

- గ్రూప్-3లో కార్పొరేట్ లాస్ అండ్ కంప్లయిన్స్; స్ట్రాటజిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్; స్ట్రాటజిక్ కాస్ట్ మేనేజ్‌మెంట్-డెసిషన్ మేకింగ్; డైరెక్ట్ ట్యాక్స్ లాస్ అండ్ ఇంటర్నేషనల్ ట్యాక్సేషన్ పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్‌కు 100 మార్కులు కేటాయించారు.
- గ్రూప్-4లో కార్పొరేట్ ఫైనాన్షియల్ రిపోర్టింగ్; ఇన్‌డైరెక్ట్ ట్యాక్స్ లాస్ అండ్ ప్రాక్టీస్; కాస్ట్ అండ్ మేనేజ్‌మెంట్ ఆడిట్; స్ట్రాటజిక్ పెర్‌ఫార్మెన్స్ మేనేజ్‌మెంట్ అండ్ బిజినెస్ వాల్యూయేషన్ పేపర్లు ఉంటాయి. ఒక్కో పేపర్‌కు 100 మార్కులు కేటాయించారు.
- సీఎంఏ ఫైనల్ తర్వాత ఇన్‌స్టిట్యూట్ నిర్వహించే కంప్యూటర్ శిక్షణను పూర్తిచేసిన వారిని అర్హత పొందిన కాస్ట్ అకౌంటెంట్‌లుగా పరిగణిస్తారు. సీఎంఏ ఫైనల్ తర్వాత ఉద్యోగం చేయాలనుకుంటే నేరుగా ఉద్యోగంలో చేరొచ్చు. సొంతంగా ప్రాక్టీస్ చేయాలనుకుంటే మాత్రం అదనంగా రెండున్నరేళ్ల ప్రాక్టికల్ శిక్షణ తీసుకోవాలి. ఈ ప్రాక్టికల్ శిక్షణ పూర్తిచేసిన వారికి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా.. సర్టిఫికెట్ ఆఫ్ ప్రాక్టీస్ (సీవోపీ) అందజేస్తుంది.

సీఎంఏలకు అపార అవకాశాలు

సంస్థల కార్యకలాపాలు విస్తృతమవుతుండటంతో సీఎంఏ కోర్సు పూర్తిచేసిన వారికి అపార అవకాశాలు లభిస్తున్నాయి.

విధులు

- ఆర్థిక నిర్వహణ ప్రణాళికలు, ఆర్థిక విధాన నిర్ణయాల రూపకల్పన.
- వ్యయ నిర్వహణ ప్రణాళికలు, వ్యయ విధాన నిర్ణయాల రూపకల్పన.
- నిర్వహణ మూలధన యాజమాన్యం.
- ప్రాజెక్టు రిపోర్టుల తయారీ.
- క్యాష్ బడ్జెట్, క్యాష్ ఫ్లో స్టేట్‌మెంట్ తయారీ.
- క్యాపిటల్, రెవెన్యూ బడ్జెట్‌ల రూపకల్పన.
- మేనేజ్‌మెంట్ అకౌంటింగ్, వాల్యుయేషన్ ఆఫ్ షేర్స్, కార్పొరేట్ ప్లానింగ్, బిజినెస్ పాలసీ, సంస్థ అభివృద్ధి, విస్తరణ తదితర అంశాలకు సంబంధించి సూచనలివ్వడం.

ఉపాధి విభాగాలు

- కాస్ట్ అకౌంటింగ్ రంగంలో స్థిరపడొచ్చు.
- అకౌంటెంట్‌గా సేవలందించొచ్చు.
- ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్‌కు సంబంధించి వ్యవహారాలను పర్యవేక్షించొచ్చు.
- ఫైనాన్షియల్, బిజినెస్ అనలిస్ట్‌లుగా అవకాశాలు ఉంటాయి.
- డైరెక్ట్, ఇన్‌డైరెక్ట్ ట్యాక్సేషన్ నిర్వహించొచ్చు.
- సిస్టమ్ అనాలిసిస్, సిస్టమ్ మేనేజ్‌మెంట్ చేయొచ్చు.
- ఈఆర్‌పీ మేనేజ్‌మెంట్‌లో ఫైనాన్షియల్ కన్సల్టెన్సీగా సేవలు అందించొచ్చు.
- బీపీవో హౌజెస్‌లో ప్రాసెస్ అకౌంటెంట్‌గా స్థిరపడొచ్చు.
- కాలేజీలు, మేనేజ్‌మెంట్ సంస్థల్లో అకడమీషియన్‌గా స్థిరపడొచ్చు.



– ఎంఎస్ఎస్ ప్రకాశ్,
డైరెక్టర్, మాస్టర్‌మైండ్స్

సాక్షి స్పోర్ట్స్
గురువారం
18-7-2019

ప్రపంచకప్ షూటింగ్ టోర్నీ: ఇషా సింగ్‌కు రజతం

అంతర్జాతీయ షూటింగ్ క్రీడా సమాఖ్య (ఐఎస్ఎస్ఎఫ్) జూనియర్ ప్రపంచకప్ టోర్నమెంట్‌లో తెలంగాణ అమ్మాయి ఇషా సింగ్ రజత పతకం సాధించింది. జర్మనీలో జరుగుతున్న ఈ టోర్నీలో బుధవారం జరిగిన జూనియర్ మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఫైనల్లో 14 ఏళ్ల ఇషా సింగ్ 236.6 పాయింట్లు స్కోరు చేసి రెండో స్థానంలో నిలిచింది. సెవ్వల్ తర్హాన్ (టర్కీ-241.8 పాయింట్లు) స్వర్ణం సొంతం చేసుకోగా... యాస్మిన్ (టర్కీ-215.4 పాయింట్లు) కాంస్యం కైవసం చేసుకుంది. జూనియర్ పురుషుల 25 మీటర్ల ర్యాపిడ్ ఫైర్ పిస్టల్ ఈవెంట్‌లో అనీశ్ భన్వాలా (భారత్-29 పాయింట్లు) పసిడి పతకం సాధించాడు.

● స్వర్ణం

భళా... రాజా రిత్విక్

రిత్విక్

సాక్షి, హైదరాబాద్: జాతీయ సబ్ జూనియర్ చెస్ చాంపియన్‌షిప్‌లో తెలంగాణ ప్లేయర్ రాజా రిత్విక్ అండర్-15 ఓపెన్ విభాగంలో విజేతగా అవతరించాడు. తమిళనాడులో బుధవారం ముగిసిన ఈ పోటీల్లో రాజా రిత్విక్ 9.5 పాయింట్లతో అగ్రస్థానాన్ని సంపాదించాడు. తెలంగాణకే చెందిన మరో ఆటగాడు కుశాగ్ర మోహన్ రన్నరప్‌గా నిలిచి రజత పతకం సాధించాడు. కుశాగ్ర మోహన్ 9 పాయింట్లతో రెండో స్థానాన్ని దక్కించుకున్నాడు. ప్రస్తుతం అంతర్జాతీయ మాస్టర్ (ఐఎం) హోదా కలిగిన రిత్విక్ ఈ టోర్నీలో 11 గేముల్లోనూ అజేయంగా నిలిచి స్వర్ణ పతకాన్ని గెలిచాడు. ప్రవీణ్ (తమిళనాడు), శాశ్వత పాల్ (జార్ఖండ్), అనిరుధ (మహారాష్ట్ర), శ్రీహరి (పుదుచ్చేరి), నిఖిల్ (తమిళనాడు), సంకేత్ చక్రవర్తి (బెంగాల్), ప్రణయ్ సాహూ (బెంగాల్), అజయ్ కార్తికేయన్ (తమిళనాడు)పై విజయం సాధించిన రిత్విక్... నారాయణ్ చౌహాన్ (ఉత్తరప్రదేశ్), ప్రణవ్ (తమిళనాడు), ఆదిత్య సామంత్ (మహారాష్ట్ర)లతో జరిగిన గేమ్‌లను 'డ్రా' చేసుకున్నాడు. ఎన్.రామరాజు వద్ద శిక్షణ తీసుకుంటున్న రిత్విక్ తాజా విజయంతో ఆసియా చాంపియన్‌షిప్, ప్రపంచ చాంపియన్‌షిప్, కామన్వెల్త్ చాంపియన్‌షిప్ పోటీల్లో భారత్ తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశాన్ని దక్కించుకున్నాడు.

● రజతం

దీపిక గురి అదిరె...

టోక్యో: వచ్చే ఏడాది జరిగే టోక్యో ఒలింపిక్స్ వేదికపై నిర్వహిస్తున్న టెస్ట్ ఈవెంట్ ఆర్చరీ టోర్నమెంట్‌లో భారత స్టార్ క్రీడాకారిణి దీపిక కుమారి మెరిసింది. మహిళల వ్యక్తిగత రికర్వ్ విభాగంలో ఆమె రజత పతకం సాధించింది. దక్షిణ కొరియా ఆర్చర్ యాన్ సాన్‌తో బుధవారం జరిగిన ఫైనల్లో దీపిక 0-6 తేడాతో ఓడిపోయింది. దీపిక వరుసగా మూడు సెట్‌లను 26-27, 25-29, 28-30తో చేజార్చుకుంది. సెట్ గెలిస్తే రెండు పాయింట్లు లభిస్తాయి. తొలి రౌండ్‌లో దీపిక 6-0తో లీ షుక్ క్వాన్ (హాంకాంగ్)పై, రెండో రౌండ్‌లో 6-4తో అనస్తాసియా పావ్లో వా (ఉక్రెయిన్)పై, మూడో రౌండ్‌లో 6-0తో వాకా సొనాడా (జపాన్)పై, క్వార్టర్ ఫైనల్లో 6-5తో తాతియానా ఆండ్రోలి (ఇటలీ)పై, సెమీ ఫైనల్లో 6-0తో జెంగ్ యిచాయ్ (చైనా)పై విజయం సాధించింది.

● కాంస్యం

అజేయ హారిక...

సాక్షి, హైదరాబాద్: షావోజింగ్ ఓపెన్ అంతర్జాతీయ మహిళల చెస్ టోర్నమెంట్‌లో ఆంధ్రప్రదేశ్ గ్రాండ్‌మాస్టర్ ద్రోణవల్లి హారిక మెరిసింది. 34 మంది క్రీడాకారిణులు తొమ్మిది రౌండ్లలో పోటీపడ్డ ఈ టోర్నమెంట్‌లో హారిక కాంస్య పతకాన్ని సొంతం చేసుకుంది. చైనాలో బుధవారం ముగిసిన ఈ టోర్నీలో నిర్ణీత తొమ్మిది రౌండ్ల తర్వాత హారిక ఆరు పాయింట్లతో మరో ఇద్దరు క్రీడాకారిణులు గువో కి (చైనా), ముంగున్‌తుల్ భత్కుయాగ్ (మంగోలియా)లతో కలిసి సంయుక్తంగా రెండో స్థానంలో నిలిచింది. అయితే మెరుగైన టైబ్రేక్ స్కోరు ఆధారంగా ర్యాంకింగ్‌ను వర్గీకరించగా... గువో కి రజతం ఖాయమైంది. హారికకు కాంస్యం దక్కింది. ఈ టోర్నీలో మూడు గేముల్లో గెలిచిన హారిక మరో ఆరు గేమ్‌లను 'డ్రా' చేసుకొని అజేయంగా నిలిచింది. మూడో స్థానంలో నిలిచిన హారికకు 15 వేల డాలర్ల ప్రైజ్‌మనీ (రూ. 10 లక్షల 32 వేలు) లభించింది. ప్రపంచ మాజీ చాంపియన్ అంటొనెటా స్టెఫనోవా (బల్గేరియా) ఏడు పాయింట్లతో ఈ టోర్నీలో విజేతగా నిలిచింది.

సింధు, శ్రీకాంత్ శుభారంభం

పోరాడి ఓడిన సాయిప్రణీత్, ప్రణయ్ ● ఇండోనేసియా ఓపెన్ టోర్నీ

సింధు

జకార్తా: అంచనాలకు తగ్గ ప్రదర్శన చేస్తూ భారత అగ్రశ్రేణి సింగిల్స్ క్రీడాకారులు పీవీ సింధు, కిడాంబి శ్రీకాంత్ ఇండోనేసియా ఓపెన్ వరల్డ్ టూర్ సూపర్-1000 టోర్నమెంట్‌లో శుభారంభం చేశారు. బుధవారం జరిగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్‌లో ఐదో సీడ్ సింధు 11-21, 21-15, 21-15తో అయా ఒహోరి (జపాన్)పై గెలుపొందగా... ఎనిమిదో సీడ్ శ్రీకాంత్ 21-14, 21-13తో కెంటా నిషిమోటో (జపాన్)ను ఓడించి ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించారు. అయా ఒహోరిపై సింధుకిది వరుసగా ఏడో విజయం కాగా... నిషిమోటోపై శ్రీకాంత్‌కిది ఐదో గెలుపు. మరోవైపు భమిడిపాటి సాయిప్రణీత్, హెచ్ఎస్ ప్రణయ్‌ల పోరాటం తొలి రౌండ్‌లోనే ముగిసింది. సాయిప్రణీత్ 15-21, 21-13, 10-21తో వోంగ్ వింగ్ కి విన్సెంట్ (హాంకాంగ్) చేతిలో... ప్రణయ్ 21-19, 18-21, 20-22తో ప్రపంచ రెండో ర్యాంకర్ షి యుకి (చైనా) చేతిలో పోరాడి ఓడిపోయారు. మిక్స్‌డ్ డబుల్స్ తొలి రౌండ్‌లో సాత్విక్ సాయిరాజ్-అశ్విని పొన్నప్ప (భారత్) ద్వయం 13-21, 11-21తో తొంతోవి అహ్మద్-విన్సీ కండౌ (ఇండోనేసియా) జంట చేతిలో... పురుషుల డబుల్స్ తొలి రౌండ్‌లో సుమీత్ రెడ్డి-మను అత్రి (భారత్) జోడీ 11-21, 17-21తో లియావో మిన్ చున్-సు చింగ్ హెంగ్ (చైనీస్ తైపీ) ద్వయం చేతిలో పరాజయం పాలయ్యాయి.

గురువారం జరిగే సింగిల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్స్‌లో మియా బ్లిచ్‌ఫెల్ట్ (డెన్మార్క్)తో సింధు; ఎన్జీ కా లాంగ్ అంగస్ (హాంకాంగ్) శ్రీకాంత్ ఆడతారు. మిక్స్‌డ్ డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో టాప్ సీడ్ జెంగ్ సి వె-హు వాంగ్ యా కియోంగ్ (చైనా) జోడీతో సిక్కి రెడ్డి-ప్రణవ్ చోప్రా (భారత్) ద్వయం... పురుషుల డబుల్స్ ప్రిక్వార్టర్ ఫైనల్లో టాప్ సీడ్ మార్కస్ గిడియోన్-కెవిన్ సంజయ (ఇండోనేసియా) జోడీతో సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి (భారత్) జంట తలపడతాయి.

ప్రతీసారి ఆటగాళ్లతో వెళ్లడం కుదరదు!

భారత బ్యాడ్మింటన్ చీఫ్ కోచ్ గోపీచంద్

న్యూఢిల్లీ: ప్రపంచవ్యాప్తంగా ఎక్కడ మేజర్ టోర్నీ జరిగినా దాదాపు ప్రతీసారి భారత జట్టు వెంట చీఫ్ కోచ్ పుల్లెల గోపీచంద్ కనిపించేవారు. ఆయన ఇచ్చే అమూల్య సలహాలతో షట్లర్లు అద్భుత ఫలితాలు సాధించారు. అయితే ఇటీవల గోపీచంద్ వారితో తరచుగా ప్రయాణించడం లేదు. ఈ ఏడాది అయితే గోపీ ఎక్కువగా అకాడమీలో శిక్షణకే పరిమితమయ్యారు. దీనిపై స్పందిస్తూ ఆయన... ఆటగాళ్లతో ప్రతీ టోర్నీకి వెళ్లడం సాధ్యం కాదని, ప్రణాళిక ప్రకారమే తన ప్రయాణాలు తగ్గించానన్నారు. 'నేను టాప్ క్రీడాకారులతో టోర్నీలకు వెళుతుంటే వారి తర్వాతి స్థాయిలో ఉన్న ఇతర షట్లర్ల పరిస్థితి ఏమవుతుంది? టోర్నీల కోసం ప్రయాణించడమే పనిగా పెట్టుకుంటే ఒక సింధు వెలుగులోకి వచ్చేదా? వాస్తవానికి మనకు ఎక్కువ కోచ్‌ల అవసరం ఉంది. నేను ఒక్కడినే అన్నీ చేయలేను. నాకు ఇతరత్రా సహాయం, మద్దతు అవసరం' అని గోపీచంద్ స్పష్టం చేశారు. *2019* చివరి వరకు ఆటగాళ్లతో ప్రయాణించే ఆలోచన లేదని... వచ్చే ఏడాది ఒలింపిక్స్ ఉండటంతో కొన్ని టోర్నీలకు వెళతానని గోపీ వెల్లడించారు.

సిరీస్ భారత్ 'ఎ' చేతికి

- కెప్టెన్ మనీశ్ పాండే సెంచరీ
- కృనాల్ పాండ్యాకు 5 వికెట్లు
- విండీస్ 'ఎ'పై భారీ విజయం


మనీశ్ పాండే

నార్త్‌సౌండ్ (అంటిగ్వా): అనధికారిక వన్డే సిరీస్‌లో భారత్ 'ఎ' భారీ విజయాన్ని నమోదు చేసింది. మూడో వన్డేలో కెప్టెన్ మనీశ్ పాండే (87 బంతుల్లో 100; 6 ఫోర్లు, 5 సిక్స్‌లు) మెరుపు సెంచరీ సాధించడంతో 148 పరుగుల తేడాతో వెస్టిండీస్ 'ఎ'పై జయభేరి మోగించింది. మరో రెండు వన్డేలుండగానే 3-0తో సిరీస్‌ను కైవసం చేసుకుంది. మొదట భారత్ 'ఎ' 6 వికెట్ల నష్టానికి 295 పరుగులు చేసింది. ఓపెనర్ శుబ్‌మన్ గిల్ (81 బంతుల్లో 77; 8 ఫోర్లు, 1 సిక్స్) అర్ధసెంచరీతో అదరగొట్టాడు. ఇతను రెండో వికెట్‌కు శ్రేయస్ అయ్యర్ (69 బంతుల్లో 47; 4 ఫోర్లు)తో కలిసి 109 పరుగుల భాగస్వామ్యం అందించాడు. ఆంధ్ర క్రికెటర్ హనుమ విహారి 29 పరుగులు చేశాడు. తర్వాత వెస్టిండీస్ 'ఎ' జట్టు 34.2 ఓవర్లలో 147 పరుగులకే కుప్పకూలింది. టియిలెండర్ కీమో పాల్ చేసిన 34 పరుగులే ఇన్నింగ్స్ టాప్ స్కోరర్. స్పిన్నర్ కృనాల్ పాండ్యా (5/25) విండీస్ బ్యాట్స్‌మెన్‌ను తిప్పేశాడు. 2.2 ఓవర్లు వేసిన విహారి 2 వికెట్లు పడగొట్టాడు.

అబొజర్‌కు టైటాన్స్ పగ్గాలు

20 నుంచి ప్రొ కబడ్డీ లీగ్

అబొజర్

సాక్షి, హైదరాబాద్: తెలుగు టైటాన్స్ కబడ్డీ జట్టు కెప్టెన్‌గా ఇరాన్ డిఫెండర్ అబొజర్ మిఘానిని ఫ్రాంచైజీ యాజమాన్యం నియమించింది. ఈ నెల 20 నుంచి ప్రొ కబడ్డీ లీగ్ (పీకేఎల్) ఏడో సీజన్ ప్రారంభం కానున్న నేపథ్యంలో జట్లన్నీ సన్నాహాల్లో నిమగ్నమయ్యాయి. తొలి అంచె పోటీలు ముందుగా హైదరాబాద్‌లోనే జరుగనున్నాయి. ఈ సందర్భంగా గచ్చిబౌలి ఇండోర్ స్టేడియంలో తెలుగు టైటాన్స్ యాజమాన్యం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కొత్త సారథిని అధికారికంగా ప్రకటించారు. స్టార్ ఆటగాడు రాహుల్ చౌదరి లేకపోయినా జట్టుకు ఢోకా లేదని జట్టు యజమాని శ్రీనివాస్ శ్రీరామనేని తెలిపారు. గతేడాది నిరాశపరిచిన తమ జట్టు ఈ సారి టైటిల్‌పై గురిపెట్టిందని ఆయన చెప్పారు. ఆరంభం నుంచే ఫలితాలు రాబట్టేందుకు ప్రయత్నిస్తామన్నారు. హైదరాబాద్‌లో మొదలయ్యే ఈ పోటీలు వివిధ నగరాల్లో సుమారు మూడు నెలల పాటు జరుగుతాయి. అక్టోబర్ 19న గ్రేటర్ నోయిడాలో జరిగే ఫైనల్‌తో ఏడో సీజన్ ముగుస్తుంది.

ఆన్‌లైన్‌లో టికెట్లు....

హైదరాబాద్ అంచె ప్రొ కబడ్డీ లీగ్ మ్యాచ్‌ల టికెట్లు https://www.eventsnow.com వెబ్‌సైట్‌లో లభిస్తాయి. టికెట్ల ధరలను రూ. 500; రూ.800; రూ. 3000గా నిర్ణయించారు. మరో రెండు ఫ్రాంచైజీలు కూడా కొత్త కెప్టెన్లను ప్రకటించాయి. యు ముంబా కూడా ఇరానీ ప్లేయర్ ఫజల్‌ని సారథిగా నియమించగా, పుణేరి పల్టన్ జట్టు సుర్జీత్ సింగ్‌కు నాయకత్వ బాధ్యతలు అప్పగించింది.

తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి

ప్రాంతీయ కార్యాలయం : నిజామాబాద్
డోర్ నెం. 6-2-166/ఎ, సుభాష్ నగర్, నిజామాబాద్ - 503 002

పర్యావరణ బహిరంగ విచారణ ప్రకటన

పర్యావరణ, అటవీ మరియు వాతావరణ మార్పు (MoEF & CC) మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం ప్రకటన నంబరు S.O. 1533 (E), తేది: 14-9-2006కు అనుగుణంగా మెసర్స్ ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్‌చే ప్రతిపాదిత క్లింకర్, సిమెంట్ & విద్యుత్ ఉత్పత్తి యూనిట్ పెంపుదల కోసం ప్రతిపాదిత సిమెంట్ ప్లాంట్ విస్తరణ కొరకు పర్యావరణ బహిరంగ విచారణను నిర్వహించేందుకు ఇందుమూలంగా ప్రకటిస్తున్నాము. ప్రాజెక్ట్ ప్రతిపాదకులచే ఇవ్వబడిన ప్రాజెక్ట్ కార్యకలాపాల వివరాలు దిగువ విధంగా ఉన్నాయి.

1.	పరిశ్రమ పేరు, చిరునామా మరియు సంప్రదించవలసిన నంబర్	:	మెసర్స్ ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్, దేవాపూర్ (గ్రా), కాశీపేట్ (మం), మంచిర్యాల్ జిల్లా - 504218. ఫోన్ నెం: 08736-240709 / ఫ్యాక్స్ నెం: 08736-240522, email: info@orientcement.com.
2.	ప్రదేశం మరియు సర్వే నంబర్లు	:	దేవాపూర్ (గ్రా), కాసిపేట్ (మం), మంచిర్యాల జిల్లాలోని, ప్రస్తుతమున్న సిమెంట్ ప్లాంట్ ఆవరణలో 425.91 ఎకరాల విస్తీర్ణం.
3.	సంప్రదించవలసిన అధికారిక వ్యక్తి పేరు చిరునామా, ఫోన్ నెంబరు	:	శ్రీ శ్యామ్ బి.అసవ, అధ్యక్షులు (ప్రాజెక్ట్స్), మెసర్స్ ఓరియంట్ సిమెంట్ లిమిటెడ్, #5-9-22/57/D, 2వ అంతస్తు, G.P. బిర్లా సెంటర్, ఆదర్శ్ నగర్, హైదరాబాద్-500063. ఫోన్ నెం: 040-23688706 / సెల్ నెం: 7702501111. email: shyam.asawa@orientcement.com.
4.	ప్రాజెక్ట్ మూలధన వ్యయం	:	రూ॥ 2100.00 కోట్లు
5.	కార్యకలాపాల రంగం/ సామర్థ్యం	:	3.5 MTPA నుండి 6.5 MTPA వరకు, క్లింకర్ 3.7 MTPA నుండి 7.60 MTPA వరకు సిమెంట్ & 50 MW నుండి 75 MW వరకు విద్యుత్ (WHRB ద్వారా 25 MW అదనం)
6.	బహిరంగ విచారణ తేది/ సమయం/ ప్రదేశం	:	తేది & సమయం ఉ॥ 11.00 గం॥లకు, ప్రదేశం: గ్రామ పంచాయతీ కార్యాలయం, దేవాపూర్ (గ్రా), కాసిపేట్ (మం), మంచిర్యాల జిల్లా.
7.	ప్రతిపాదిత ప్రాజెక్ట్ కార్యనిర్వహక సారాంశం (తెలుగు & ఇంగ్లీష్) & డ్రాఫ్ట్ EIA నివేదిక లభించు ప్రదేశాలు	:	(i) జిల్లా కలెక్టర్ కార్యాలయం, మంచిర్యాల, మంచిర్యాల జిల్లా. (ii) జిల్లా పరిశ్రమల కేంద్రము, మంచిర్యాల, మంచిర్యాల జిల్లా. (iii) జిల్లా ప్రజాపరిషత్ కార్యాలయం, మంచిర్యాల, మంచిర్యాల జిల్లా. (iv) ప్రాంతీయ కార్యాలయం (SEZ) కార్యాలయం GoI, MoEF & CC, ప్రదేశాలు 1వ మరియు 2వ అంతస్తు, హాండ్లూమ్ ఎక్స్‌పోర్ట్ ప్రమోషన్ కౌన్సిల్, 4వ కెథడ్రల్, గార్డెన్ రోడ్, నుంగంబాకం, చెన్నై-560034. (v) T.S. కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం, బోర్డ్ ఆఫీస్, A-3, ఇండస్ట్రీయల్ ఎస్టేట్, పర్యావరణ్ భవన్, సనత్‌నగర్, హైదరాబాద్-500018. (vi) తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం, జోనల్ కార్యాలయం, 25-35/11, తులసీరెడ్డి కాంప్లెక్స్, రామచంద్రపురం, సంగారెడ్డి జిల్లా. (vii) తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి కార్యాలయం, ప్రాంతీయ కార్యాలయం, డో.నం. 6-2-166/ఎ, సుభాష్‌నగర్, నిజామాబాద్ - 503002. (viii) సబ్ కలెక్టర్ ఆఫీస్, బెల్లంపల్లి, మంచిర్యాల జిల్లా. (ix) తహసీల్దార్ కార్యాలయం, కాసిపేట్ (మం), మంచిర్యాల జిల్లా. (x) గ్రామ పంచాయతీ కార్యాలయం, దేవాపూర్ (గ్రా), కాసిపేట్ (మం), మంచిర్యాల జిల్లా.

ప్రజలు తమ సూచనలు, అభిప్రాయాలు, వివరణలు మరియు ఆక్షేపణలు ఏమైనా ఉంటే, అవి ఈ ప్రకటన ప్రచురించబడిన తేది నుండి 30 రోజులలోగా కోరబడుచున్నవి. ఆసక్తి గల వ్యక్తులందరూ లిఖిత పూర్వకంగా సూచనలను తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలికి చెందిన దిగువ సంతకందారు అయిన అధికారికి తెలియజేయవచ్చును. వీరందరూ పైన తెలిపిన తేదీన, సమయము మరియు ప్రదేశంలో జరుగు బహిరంగ విచారణ ప్రొసీడింగ్స్‌లో కూడా పాల్గొనవచ్చును.

స్థలము: నిజామాబాద్
తేది: 17-07-2019.

సం/- పర్యావరణ ఇంజనీర్
తెలంగాణ రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి,
ప్రాంతీయ కార్యాలయం, నిజామాబాద్.

రోడ్డు రవాణా మరియు రహదార్ల మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వము

ప్రకటన

న్యూఢిల్లీ, 20 జూన్ 2019

S.O.2024(E)- జాతీయ రహదారుల చట్టం, 1956 (48 ఆఫ్ 1956)లోని సెక్షన్ 3A లోని సబ్-సెక్షన్ (1) (ఇక మీదట సదరు చట్టంగా నిర్దేశించబడును) ద్వారా సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ, తెలంగాణ రాష్ట్రంలోని **నిజామాబాద్** జిల్లాలో కి.మీ. 4.8 నుండి కి.మీ. 16.47 వరకు (రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కార్యాలయం, నిజామాబాద్) భూమి స్ట్రెచ్‌లో NH 63 నిర్మాణం (పేవ్డ్ షోల్డర్‌తో నాలుగు లేన్‌కు వెడల్పు చేయుట) ఇంజినీరింగ్ సేకరణ మరియు నిర్మాణ మోడ్ కోసం దిగువ షెడ్యూలులో ఇవ్వబడిన సంక్షిప్త వివరణగల భూమి ప్రజోపయోగార్థం కావలసివున్నదని, కేంద్ర ప్రభుత్వం, సంతృప్తి చెందిన తర్వాత సదరు అవసరానికి సదరు భూసేకరణకు తన ఉద్దేశాన్ని ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

సదరు భూమిలో ప్రయోజనం గల ఏ వ్యక్తి అయినా అధికారిక గెజెట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీనుండి ఇరవై ఒక్క రోజులలోగా సదరు చట్టంలోని సెక్షన్ 3C లోని సబ్ సెక్షన్ (1) క్రింద, పైన తెలిపిన అవసరార్థం సదరు భూమి ఉపయోగానికి ఆక్షేపణ తెలియజేయవచ్చును.

అట్టి ప్రతి ఆక్షేపణ సమర్థప్రాధికారికి అంటే రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్, నిజామాబాద్ వారికి వ్రాతపూర్వకముగా తగిన కారణాలతో తెలియజేయవలెను మరియు ఆక్షేపణదారుకు స్వయంగా లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా విచారణ జరిపేందుకు సమర్థప్రాధికారి అవకాశం కల్పిస్తారు మరియు అట్టి ఆక్షేపణలన్నీ విచారించిన తర్వాత మరియు సమర్థప్రాధికారి అవసరమని భావిస్తే తదుపరి విచారణ జరిపిన తర్వాత, ఆక్షేపణలను అనుమతిస్తూ లేదా అనుమతించకుండా ఉత్తర్వు జారీ చేస్తారు.

సదరు చట్టంలోని సెక్షన్ 3C లోని సబ్ సెక్షన్ (2) క్రింద సమర్థప్రాధికారి చేసే ఏ ఉత్తర్వు అయినా తుదిగా ఉంటుంది.

వారి ప్రకటన క్రింద సేకరించబడే భూమి ప్లాన్లు మరియు భూమి ఇతర వివరాలు పైన తెలిపిన సమర్థప్రాధికారి కార్యాలయంలో లభిస్తాయి మరియు ప్రయోజనంగల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూల్

తెలంగాణ రాష్ట్రంలోని నిజామాబాద్ జిల్లాలోని NH 63 (రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్ కార్యాలయం, నిజామాబాద్) నుండి భూమి స్ట్రెచ్‌లోని NH 63 లోకి వచ్చే కట్టడాలు లేదా కట్టడాలు లేకుండా సేకరించవలసిన భూమి సంక్షిప్త వివరణ.

రాష్ట్రం: తెలంగాణ **జిల్లా :నిజామాబాద్**

క్ర. సం. 1	సర్వే / ప్లాట్ నం. 2	భూమి రకం 3	భూమి స్వభావం 4	విస్తీర్ణం (స్థానిక యూనిట్‌లో) (చ.మీ.లలో) 5	విస్తీర్ణం (హెక్టార్లలో) 6
తాలూకా : మక్లూర్					
గ్రామం: గుట్ప					
1.	744	ప్రభుత్వ (కె.కె./చెరాయ్)	వ్యవసాయ భూమి (మెట్ట)	7,183.7460000	0.7183746
2.	751	ప్రభుత్వ (నీలింగ్ పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	708.2560000	0.0708256
3.	754	ప్రభుత్వ (అసైన్డ్ భూమి)	వ్యవసాయ భూమి (మెట్ట)	202.3590000	0.0202359
4.	755	ప్రభుత్వ (కె.కె.)	వ్యవసాయ భూమి (మెట్ట)	9,308.5160000	0.9308516
5.	756	ప్రభుత్వ (కె.కె.)	వ్యవసాయ భూమి (మెట్ట)	607.0770000	0.0607077
6.	రోడ్డు	ప్రభుత్వ	వ్యవసాయ భూమి (మెట్ట)	14,772.2100000	1.4772210
గ్రామం : మామిడిపల్లి					
1.	703	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	50.5890000	0.0050589
2.	711	ప్రైవేట్ (ఇనాం పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	202.3590000	0.0202359
3.	712	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	101.1790000	0.0101179
4.	713	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	202.3590000	0.0202359
5.	714	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	151.7690000	0.0151769
6.	715	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	303.5380000	0.0303538
7.	716	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	303.5380000	0.0303538
8.	717	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	708.2560000	0.0708256
9.	744	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	505.8970000	0.0505897
10.	745	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	252.9480000	0.0252948
11.	748	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	202.3590000	0.0202359
			మొత్తం	35,766.9550	3.5767

[F.No.RW/NH-12014/93/2015-TS(P-7)/3A1]
రాజేష్ గుప్త, డిప్యూటీ సెక్రటరీ

సాక్షి బిజినెస్
గురువారం
18-7-2019
WWW.SAKSHIBUSINESS.COM

స్టాక్ మార్కెట్లు

దేశీ సూచీలు

సెన్సెక్స్	నిఫ్టీ
85 ▲	25 ▲
39,216	11,688

మరిన్ని వార్తలు, స్టాక్ అప్‌డేట్స్ కోసం... www.sakshibusiness.com చూడండి

విదేశీ సూచీలు (తొలి రెండు రాత్రి 11.30గం.లకు)

నాస్‌డాక్	8,216	▼ 7
డోజోన్స్	27,299	▼ 37
ఎఫ్‌టీఎస్‌ఈ 100	7,535	▼ 42
డాక్స్	12,341	▼ 90
షాంఘై	2,932	▼ 6
నికాయ్	21,469	▼ 66

● అమెరికా ● బ్రిటన్ ● జర్మనీ ● చైనా ● జపాన్

ఫారెక్స్ రేట్లు రూ. లలో

			కొనుగోలు	అమ్మకం
$	యూఎస్ డాలర్	ఎన్‌బీ	67.95	69.59
£	బ్రిటన్ పౌండ్	ఎన్‌బీ	83.92	86.99
€	యూరో	ఎన్‌బీ	75.59	78.64
¥	జపాన్ ఎన్ (100)	ఎన్‌బీ	62.37	64.80
AU$	ఆస్ట్రేలియా డాలర్	ఎన్‌బీ	47.23	49.41
S$	సింగపూర్ డాలర్	ఎన్‌బీ	49.69	51.45
SAR	సౌదీ రియాల్	ధామన్‌కుక్	17.62	19.33
UAE D	యూఏఈ దిర్హామ్	ధామన్‌కుక్	18.04	19.55
¥	చైనా యువాన్	ధామన్‌కుక్	9.38	10.74

దిగ్గజ స్టార్టప్‌కు ప్రేమ్‌జీ ఊతం

- టెక్నాలజీ సంస్థ ఐసెర్టిస్‌లో పెట్టుబడులు
- బిలియన్ డాలర్లకు సంస్థ విలువ

బెంగళూరు: ఐటీ దిగ్గజం విప్రో వ్యవస్థాపకుడు అజీం ప్రేమ్‌జీ తోడ్పాటుతో ఒక స్టార్టప్ సంస్థ బిలియన్ డాలర్ల వేల్యుయేషన్ స్థాయికి చేరింది. క్లౌడ్ ఆధారిత కాంట్రాక్ట్ మేనేజ్‌మెంట్ సేవలు అందించే ఐసెర్టిస్ సంస్థలో అజీం ప్రేమ్‌జీ కుటుంబానికి చెందిన ప్రేమ్‌జీ ఇన్వెస్ట్ ఫండ్, గ్రేక్రాఫ్ట్ పార్ట్‌నర్స్ తదితర సంస్థలు 115 మిలియన్ డాలర్ల పెట్టుబడులు పెట్టాయి. వీటిలో ఇప్పటికే ఇన్వెస్ట్ చేసిన బి క్యాపిటల్ గ్రూప్, ఎయిట్ రోడ్స్ మొదలైనవి కూడా ఉన్నాయి. తాజా పెట్టుబడులతో ఐసెర్టిస్ సంస్థ మొత్తం 211 మిలియన్ డాలర్లు సమీకరించినట్లయింది. ఈ విడత నిధుల సమీకరణతో సంస్థ విలువ 1 బిలియన్ డాలర్ల స్థాయికి చేరినట్లవుతుందని ఐసెర్టిస్ సహ వ్యవస్థాపకుడు, సీఈవో సమీర్ బోదాస్ తెలిపారు.

నెలకొల్పింది మనోళ్లే..

2009లో సమీర్, ఆయన మిత్రుడు మనీష్ దర్డా కలిసి ఐసెర్టిస్‌ను ఏర్పాటు చేశారు. వాషింగ్టన్ కేంద్రంగా పనిచేసే ఈ సంస్థలో 850 మంది ఉద్యోగులు ఉన్నారు. వీరిలో 600 మంది పుణే కేంద్రంలో పనిచేస్తున్నారు. సరుకుల కొనుగోళ్ల నుంచి ఉద్యోగులతో ఒప్పందాలు దాకా ప్రపంచ వ్యాప్తంగా పలువురు క్లయింట్లకు 57 లక్షల పైగా కాంట్రాక్టుల నిర్వహణకు సేవలు అందిస్తున్నట్లు సమీర్ వివరించారు. వీటి మొత్తం విలువ 1 లక్ష కోట్ల డాలర్ల పైగా ఉంటుందని ఆయన పేర్కొన్నారు. ఈ తరహా కాంట్రాక్ట్ మేనేజ్‌మెంట్ సేవలపై కంపెనీలు 2018-2022 మధ్య కాలంలో దాదాపు 20 బిలియన్ డాలర్ల దాకా వెచ్చించనున్నట్లు పరిశ్రమవర్గాల అంచనా.

ఈబిక్స్ చేతికి యాత్రా ఆన్‌లైన్

- రూ. 2,325 కోట్ల ఒప్పందం
- నాలుగో త్రైమాసికంలోగా డీల్ పూర్తి



న్యూఢిల్లీ: ఆన్‌లైన్ ట్రావెల్ ఏజెన్సీగా సేవలు అందించే యాత్రా ఆన్‌లైన్‌ను కొనుగోలు చేసేందుకు అమెరికన్ సాఫ్ట్‌వేర్ సంస్థ ఈబిక్స్ ఒప్పందం కుదుర్చుకుంది. ఈ విలీన ఒప్పందం విలువ 337.8 మిలియన్ డాలర్లు (సుమారు రూ. 2,325 కోట్లు)గా ఉండనుంది. ఈ ఏడాది నాలుగో త్రైమాసికం నాటికి డీల్ పూర్తి కావచ్చని అంచనా. లావాదేవీ పూర్తయ్యాక ఈబిక్స్ గ్రూప్‌లోని ఈబిక్స్ క్యాష్ వ్యాపార విభాగంలో ఒక భాగంగా యాత్ర ఉంటుందని ఇరు సంస్థలు ఒక సంయుక్త ప్రకటనలో వెల్లడించాయి. యాత్ర బ్రాండ్ పేరిటే ఇక పైనా సేవలు కొనసాగుతాయని వివరించాయి. ఒక్కో షేరుకు 4.90 డాలర్ల రేటు చొప్పున యాత్ర సంస్థ విలువను 337.8 మిలియన్ డాలర్లుగా లెక్కించినట్లు పేర్కొన్నాయి. భారత్‌లో అతి పెద్ద, అత్యంత లాభసాటి ట్రావెల్ సేవల కంపెనీగా ఈబిక్స్‌క్యాష్ ఆవిర్భవించేందుకు ఈ డీల్ ఉపయోగపడగలదని ఈబిక్స్ చైర్మన్ రాబిన్ రైనా తెలిపారు. అలాగే ఈబిక్స్‌క్యాష్ ఐపీవోకూ ఊతం లభించగలదని చెప్పారు. బహుళజాతి ఆన్-డిమాండ్ సాఫ్ట్‌వేర్, ఈ-కామర్స్ సంస్థలో భాగం కావడం ద్వారా తమ షేర్‌హోల్డర్ల పెట్టుబడులకు వృద్ధి అవకాశాలు లభించగలవని యాత్రా ఆన్‌లైన్ సహ వ్యవస్థాపకుడు ధ్రువ్ శృంగి చెప్పారు.

ఈబిక్స్‌కు ఇప్పటికే వయా, మెర్క్యురీ పేరిట రెండు ట్రావెల్ సేవల వ్యాపార విభాగాలు ఉన్నాయి. 2018 ఏప్రిల్‌లో సెంట్రమ్ గ్రూప్‌నకు చెందిన ఫారెక్స్ కార్డ్ వ్యాపార విభాగం సెంట్రమ్ డైరెక్ట్‌ను రూ. 1,200 కోట్లకు కొనుగోలు చేసింది. ఈ ఏడాది ఎస్సెల్ ఫారెక్స్‌ను 8 మిలియన్ డాలర్లకు, వీజ్‌మాన్ ఫారెక్స్‌లో 49 మిలియన్ డాలర్లకు 75 శాతం వాటాలు కొనుగోలు చేసింది.

ఇంటెలిజెంట్ వెహికల్స్ రయ్!

- టెక్నాలజీ రూపొందించిన ఏఆర్‌ఏఐ
- ఆసక్తి కనబరుస్తున్న వాహన తయారీ సంస్థలు
- త్వరలో రోడ్లపైకి లైట్ వెయిట్ బస్సులు
- సాక్షితో ఏఆర్‌ఏఐ డైరెక్టర్ రశ్మి ఉర్ధ్వరేషి

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో:

డ్రైవర్ వాహనాన్ని నడుపుతున్న తీరు అనుమానాస్పదంగా ఉన్నప్పుడు హెచ్చరించడం.. అలాగే ప్రమాదాన్ని ముందే పసిగట్టి అలర్ట్ చేయడం మేగాక, స్పందించే వ్యవస్థ వెహికల్‌లో ఉంటే! ఇంకేముంది.. ఎంచక్కా నిశ్చింతగా ప్రయాణించొచ్చు. ఆటోమోటివ్ రీసెర్చ్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా (ఏఆర్‌ఏఐ) ఈ పనిలో నిమగ్నమవడమేగాక అందుకు తగ్గ వ్యవస్థను అభివృద్ధి చేసింది కూడా. ఈ టెక్నాలజీని అందిపుచ్చుకోవడానికి భారత్‌లోని పలు వాహన తయారీ కంపెనీలు తమతో సంప్రదింపులు జరుపుతున్నాయని ఏఆర్‌ఏఐ డైరెక్టర్ రశ్మి ఉర్ధ్వరేషి తెలిపారు. ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ బుధవారమిక్కడ నిర్వహించిన ఎలక్ట్రిక్ వెహికల్ సమ్మిట్‌లో పాల్గొన్న సందర్భంగా 'సాక్షి' బిజినెస్ బ్యూరో ప్రతినిధితో ప్రత్యేకంగా మాట్లాడారు. విశేషాలు ఆమె మాటల్లోనే..

వాహన రంగంలో పరిశోధన, అభివృద్ధి సంస్థ అయిన ఏఆర్‌ఏఐ 1966లో ప్రారంభమైంది. కేంద్ర ప్రభుత్వ భాగస్వామ్యంతో వెహికల్స్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీలు ఈ సంస్థను స్థాపించాయి. మొత్తం 750 మంది వరకు ఉద్యోగులున్నారు. ఎలక్ట్రానిక్స్‌లో ఇంజనీరింగ్ పూర్తి చేసిన మహారాష్ట్రకు చెందిన రశ్మి ఉర్ధ్వరేషి ఏఆర్‌ఏఐలో 1983లో ట్రెయినీ ఇంజనీర్‌గా చేరారు. అంచెలంచెలుగా ఎదిగి ప్రస్తుతం డైరెక్టర్ హోదాలో ఉన్నారు.

అయిదు దశల్లో..

ఇంటెలిజెంట్ డ్రైవింగ్ సిస్టమ్‌ను అయిదు దశల్లో అభివృద్ధి చేసే పనిలో ఉన్నాం. తుది దశ వచ్చేసరికి డ్రైవర్ లేకుండానే వాహనాన్ని నడిపేలా సాంకేతిక వ్యవస్థ తీసుకు రావాలన్నదే మా ధ్యేయం. వాహనాన్ని నడుపుతున్నప్పుడు తప్పులు జరగకుండా సాయపడే వ్యవస్థను సిద్ధం చేశాం. అలాగే ఆపత్కాలంలో హెచ్చరించడమేగాక డ్రైవర్‌తో పనిలేకుండా తనంత తానుగా నిర్ణయం తీసుకునేలా టెక్నాలజీ అభివృద్ధి పరిచాం. రోడ్డు మీద వాహనం వెళ్తున్నప్పుడు పక్కన ది. ఛాసిస్‌లో ఎటువంటి మార్పు ఉండదు. ఇప్పటి వరకు బస్సులు స్టీల్ బాడీతో తయారవుతున్నాయి.

ఇథనాల్‌తోనూ వాహనాలు..

పూర్తిగా ఇథనాల్ ఇంధనంగా వాహనాల తయారీ సాధ్యమే. ప్రత్యేక ఇంజిన్, స్పెషల్ ప్లాస్టిక్ విడిభాగాలను వాడాల్సి ఉంటుంది. ఇప్పటికే భారత్‌లో తొలిసారిగా టీవీఎస్ మోటార్ ఒక మోడల్‌ను విడుదల చేసింది. ఇథనాల్ ధర ప్రస్తుతం లీటరుకు రూ.45 ఉంది. ప్రస్తుతం వినియోగంలో ఉన్న ఇంధనాలతో పోలిస్తే ఇథనాల్ మంచి ప్రత్యామ్నాయం కూడా.

ధ్రువీకరణ పొందాల్సిందే..

సెంట్రల్ మోటార్ వెహికల్స్ రూల్స్ ప్రకారం.. టూ, త్రీ వీలర్లు, ప్యాసింజర్ వాహనాలు, ట్రక్కులు, వాణిజ్య వాహనాలు, నిర్మాణ రంగానికి అవసరమైన వెహికల్స్ ఏవైనా భారత్‌లో రోడ్డెక్కాలంటే తయారీ కంపెనీలు ఏఆర్‌ఏఐ నుంచి ధ్రువీకరణ పొందాలి. ఒక మోడల్ తాలూకు ప్రోటోటైప్ వెహికిల్‌ను కంపెనీలు ముందుగా రూపొందిస్తాయి. నాణ్యత, భారత్ స్టేజ్(బీఎస్) ప్రమాణాలు, క్రాష్ టెస్ట్ వంటివన్నీ పాస్ అయితేనే ప్రోటోటైప్‌కు సర్టిఫికెట్ జారీ చేస్తారు. దీంతో ఆ మోడల్ వాహనాలను తయారు చేసుకోవడానికి అనుమతి లభిస్తుంది. ఏటా 500 వరకు వాహనాలు ఈ సర్టిఫికెట్ పొందుతున్నాయి. 300ల వరకు వాహనాలకు క్రాష్ టెస్ట్ చేయగలిగే సామర్థ్యం ఏఆర్‌ఏఐకి ఉంది. భద్రతకు పెద్దపీట వేస్తూ మెరుగైన సస్పెన్షన్, ప్రయాణికుల సౌలభ్యం, ఆధునిక బ్రేకింగ్ వ్యవస్థ వంటి వాటి అభివృద్ధిపై నిరంతరం పెద్ద ఎత్తున ఫోకస్ చేస్తున్నాం.

ఎలక్ట్రిక్ వాహన బ్యాటరీలు... తెలంగాణకు 3 కంపెనీలు

ఎలక్ట్రిక్ వాహన సదస్సులో పాల్గొన్న జయేశ్ రంజన్, బొలీవియా రాయబారి జె.జె.కార్టెజ్ తదితరులు

- మొత్తం రూ.6,000 కోట్ల పెట్టుబడులు
- 15 నెలల్లో ఉత్పత్తి ప్రక్రియ ప్రారంభం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: లిథియం అయాన్ బ్యాటరీల తయారీ ప్లాంట్లు తెలంగాణలో ఏర్పాటు చేసేందుకు మూడు కంపెనీలు ముందుకొచ్చాయి. హైదరాబాద్‌లోని శంషాబాద్ వద్ద రానున్న ఈ కేంద్రాల్లో తొలి దశలో రూ.1,500 కోట్ల పెట్టుబడి పెట్టనున్నాయి. ఒక గిగావాట్‌తో ప్రారంభమై మూడు దశల్లో 10 గిగావాట్ సామర్థ్యానికి చేరుకుంటాయని తెలంగాణ రాష్ట్ర ఎలక్ట్రానిక్స్ విభాగం డైరెక్టర్ సుజయ్ కారంపూరి తెలిపారు. ఇండియన్ చాంబర్ ఆఫ్ కామర్స్ బుధవారమిక్కడ నిర్వహించిన ఎలక్ట్రిక్ వెహికల్ సమ్మిట్‌లో ఆయన మీడియాతో మాట్లాడారు. ఈ మూడు సంస్థల ద్వారా రూ.6,000 కోట్ల వరకు పెట్టుబడులు వస్తాయని వెల్లడించారు. నెల రోజుల్లో ఫ్యాక్టరీల నిర్మాణం ప్రారంభమై, 9-15 నెలల్లో ఉత్పత్తి ప్రారంభం అవుతుందని చెప్పారు. ఎలక్ట్రిక్ వాహనాల కోసం 200 ఎకరాల పార్క్‌ను అభివృద్ధి చేస్తున్నట్టు పేర్కొన్నారు. దీనిని 900 ఎకరాల స్థాయికి చేరుస్తామని వివరించారు.

భాగ్యనగరిలో ఎలక్ట్రిక్ త్రీ వీలర్లు..

హైదరాబాద్ రోడ్లపై ఎలక్ట్రిక్ త్రీ వీలర్లు తిరిగే విషయమై పోలీసు శాఖతో చర్చిస్తున్నట్టు తెలంగాణ రాష్ట్ర పరిశ్రమల శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ జయేశ్ రంజన్ తెలిపారు. నగరంలో కాలుష్యం పెరిగిపోతోందని, దీనిని తగ్గించడంలో భాగంగా కాలం చెల్లిన పాత త్రీవీలర్ల స్థానంలో ఎలక్ట్రిక్ వాహనాలతో రీప్లేస్ చేయాలని భావిస్తున్నట్టు చెప్పారు. కాగా, బ్యాటరీల తయారీలో వాడే లిథియం నిక్షేపాలున్న బొలీవియాలో మైనింగ్ కోసం భారత కంపెనీలు ఆసక్తి కనబరుస్తున్నాయి. మూడు ప్రభుత్వ రంగ సంస్థలు ఇప్పటికే తమ దేశంతో చర్చలు జరుపుతున్నాయని భారత్‌లో బొలీవియా రాయబారి జె.జె. కార్టెజ్ తెలిపారు.

దివాలా కంపెనీలకు ఇక 330 రోజుల్లో పరిష్కారం

ఐబీసీ చట్టంలో సవరణలకు కేంద్రం ఓకే

విలేకరులతో మాట్లాడుతున్న కేంద్ర మంత్రులు పియూష్ గోయల్, జవదేకర్

న్యూఢిల్లీ: దివాలా చట్టంలో ఏడు రకాల కీలక సవరణలు చేసేందుకు ఉద్దేశించిన ఇన్‌సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్ (సవరణ) బిల్లు, 2019కు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. కార్పొరేట్ పరిష్కార ప్రక్రియకు 330 రోజుల గడువును నిర్ణయించడం ఇందులో ప్రధాన సవరణ. ప్రస్తుతానికి ఈ గడువు 270 రోజులే ఉన్నప్పటికీ చాలా కేసుల్లో ఎక్కువ సమయమే తీసుకుంటోంది. దరఖాస్తులను ఎన్‌సీఎల్‌టీ బెంచ్‌లు ఆమోదించడంలోనూ జాప్యం నెలకొంటున్న పరిస్థితి ప్రస్తుతం నెలకొంది. అందుకే వివాద, న్యాయ ప్రక్రియలు అన్నీ కలుపుకుని 330 రోజుల్లోపు పరిష్కారం కావాలంటూ గడువును తాజాగా నిర్ణయించారు. పరిష్కార ప్రణాళికకు భాగస్వాములు అందరూ కట్టుబడి ఉండేలా చేయడాన్ని కూడా సవరణ ద్వారా పొందుపరిచారు. పరిష్కార ప్రక్రియ ద్వారా గరిష్ట విలువను పొందడం, కార్పొరేట్ దివాలా పరిష్కార ప్రక్రియలో అంతరాలను నివారించడం ఈ సవరణల ఉద్దేశ్యమని ఓ అధికారి తెలిపారు. దివాలా పరిష్కార కేసులు సకాలంలో నమోదుకు, సకాలంలో పరిష్కారానికి ఇవి వీలు కల్పిస్తాయని పేర్కొన్నాయి. ముఖ్యంగా పరిష్కార ప్రణాళికకు రుణమిచ్చిన అందరూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సహా భాగస్వాములు కట్టుబడి ఉండాలనేది ఒకానొక సవరణ. రుణాలు చెల్లించడంలో విఫలమైన కార్పొరేట్ సంస్థకు పరిష్కార ప్రణాళిక రూపొందించడానికి ముందే, లిక్విడేషన్‌పై రుణదాల కమిటీ నిర్ణయం కూడా తీసుకోవచ్చు.

కంపెనీల చట్టానికి 43 సవరణలు

కంపెనీల చట్టంలోనూ 43 సవరణలు చేసేందుకు కేంద్ర కేబినెట్ సమ్మతి తెలిపింది. కార్పొరేట్ గవర్నెన్స్, నియంత్రణ విధానాన్ని మరింత బలోపేతం చేయడంతోపాటు నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలకు ఈ సవరణలు వీలు కల్పించనున్నాయి. దీనికి ఉద్దేశించిన బిల్లును ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెడుతుందని అధికార వర్గాలు తెలిపాయి.

పాప్-అప్ సెల్ఫీ కెమెరాతో షావోమి 'రెడ్‌మీ కే20'

ప్రారంభ ధర రూ.21,999

న్యూఢిల్లీ: చైనాకు చెందిన ప్రముఖ మొబైల్ హ్యాండ్‌సెట్స్ తయారీ కంపెనీ 'షావోమి' మరో రెండు కొత్త స్మార్ట్‌ఫోన్లను భారత మార్కెట్లోకి తీసుకొచ్చింది. ప్రీమియం విభాగంలో 'రెడ్‌మీ కే20', 'రెడ్‌మీ కే20 ప్రో' పేర్లతో అధునాతన ఫోన్లను బుధవారం విడుదలచేసింది. 6 జీబీ ర్యామ్, 64 జీబీ స్టోరేజీ సామర్థ్యం కలిగిన 'కే20' వేరియంట్ ధర రూ.21,999 కాగా, ఇందులో 128 జీబీ స్టోరేజీ మొబైల్ ధర రూ.23,999గా నిర్ణయించింది. ఈ మోడల్‌లో స్నాప్‌డ్రాగన్ 730 చిప్‌సెట్ అమర్చింది. ఇక 6 జీబీ ర్యామ్, 128 జీబీ స్టోరేజీ కలిగిన 'కే20 ప్రో' ధర రూ.27,999 కాగా, 8 జీబీ ర్యామ్, 256 జీబీ స్టోరేజీ సామర్థ్యం కలిగిన ఫోన్ ధర రూ.30,999గా నిర్ణయించింది. ఈ ఫోన్‌లో స్నాప్‌డ్రాగన్ 855 ప్రాసెసర్ ఉండగా.. రెండు మోడళ్లలోనూ 6.39 అంగుళాల డిస్‌ప్లే, 20 మెగా పిక్సెల్ పాప్-అప్ సెల్ఫీ కెమెరా, వెనుకవైపు మూడు కెమెరాలు (48, 13, 8 మెగా పిక్సెల్), 4,000 ఎంఏహెచ్ బ్యాటరీ ఫీచర్లుగా ప్రకటించింది. ఫ్లిప్‌కార్ట్, ఎంఐ డాట్ కామ్, మీ హోమ్ స్టోర్స్‌లో జూలై 22న (సోమవారం) మధ్యాహ్నం 12 గంటల నుంచి అమ్మకాలను ప్రారంభించనుంది. త్వరలోనే సంస్థతో భాగస్వామ్యం ఉన్న రిటైల్ స్టోర్లలోనూ లభ్యంకానున్నట్లు కంపెనీ వెల్లడించింది. ఈ కొత్త సిరీస్ ఫోన్లకు రూ.999 ఖరీదు చేసే ప్రీమియం హార్డ్ కవర్ రిటైల్ బాక్స్‌లోనే లభిస్తున్నట్లు వివరించింది.

కేజీ-డీ6లో రిలయన్స్, బీపీ రూ. 35 వేల కోట్ల పెట్టుబడులు

2022 నాటికి రిలయన్స్, బీపీ ప్రణాళిక

న్యూఢిల్లీ: కేజీ-డీ6 బ్లాక్‌లో సహజ వాయువు ఉత్పత్తికి సంబంధించి రిలయన్స్ ఇండస్ట్రీస్, బ్రిటీష్ భాగస్వామ్య సంస్థ బీపీ 2022 నాటికి రూ. 35 వేల కోట్లు ఇన్వెస్ట్ చేయనున్నాయి. కేజీ-డీ6 బ్లాక్‌లో మూడు గ్యాస్ ప్రాజెక్టులను అభివృద్ధి చేసేందుకు ఈ నిధులను వెచ్చించనున్నట్లు బీపీ సీఈవో (అప్‌స్ట్రీమ్ విభాగం) బెర్నార్డ్ లూనీ తెలిపారు. 2022 నాటికి కొత్తగా రోజుకు వంద కోట్ల ఘనపుటడుగుల గ్యాస్ ఉత్పత్తి చేయగలమని భావిస్తున్నట్లు వివరించారు. మరోవైపు, మహానది బేసిన్‌లోని ఎన్ఈసీ-25 బ్లాక్‌లో కూడా గ్యాస్ నిక్షేపాల వెలికితీత, సరఫరా ప్రణాళికలపై కూడా రిలయన్స్, బీపీ కసరత్తు చేస్తున్నట్లు లూనీ తెలిపారు.

కేజీ-డీ6 బ్లాక్‌లో తలపెట్టిన మూడు ప్రాజెక్టుల్లో దాదాపు 3 లక్షల కోట్ల ఘనపుటడుగుల (టీసీఎఫ్) గ్యాస్ వనరులు ఉన్నాయని అంచనా. వీటిలో అన్నింటికన్నా ముందు ఆర్-క్లస్టర్ ప్రాజెక్టులో 2020-21 ద్వితీయార్ధం నుంచి గ్యాస్ ఉత్పత్తి ప్రారంభం కాగలదని భావిస్తున్నారు. కృష్ణా-గోదావరి బేసిన్‌లోని కేజీ-డీ6 బ్లాక్‌లో రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు 60 శాతం వాటాలు ఉండగా, 30 శాతం వాటాలతో బీపీ దానికి భాగస్వామ్య సంస్థగా ఉంది. ఈ బ్లాక్‌లో ఇప్పటిదాకా 19 నిక్షేపాలు గుర్తించగా, డీ1..డీ3 ప్రాజెక్టుల నుంచి 2009లో గ్యాస్ ఉత్పత్తి ప్రారంభించింది. 2010 మార్చిలో గరిష్టంగా రోజుకు 54 మిలియన్ ప్రామాణిక ఘనపు మీటర్ల(ఎంసీఎండీ) మేర ఉత్పత్తి జరిగిన ఈ ప్రాజెక్టుల సామర్థ్యం ప్రస్తుతం 1.3 ఎంసీఎండీకి తగ్గింది. ఈ నేపథ్యంలో తాజా పెట్టుబడి ప్రతిపాదనలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి.

యస్ బ్యాంక్ లాభం 92% డౌన్

- క్యూ1 నికర లాభం రూ.96 కోట్లు
- భారీగా పెరిగిన మొండి బకాయిలు
- ఇక ఇప్పటి నుంచి పుంజుకుంటాం
- విశ్వాసం వ్యక్తం చేసిన బ్యాంక్

ముంబై: ప్రైవేట్ రంగ యస్ బ్యాంక్ నికర లాభం (కన్సాలిడేటెడ్) ప్రస్తుత ఆర్థిక సంవత్సరం తొలి త్రైమాసిక కాలంలో 92 శాతం తగ్గింది. గత క్యూ1లో రూ.1,260 కోట్లుగా ఉన్న నికర లాభం ఈ క్యూ1లో రూ. 96 కోట్లకు చేరిందని యస్ బ్యాంక్ తెలిపింది. మొండి బకాయిలు భారీగా పెరిగి కేటాయింపులు కూడా అదే స్థాయిలో పెరగడం, ఇతర ఆదాయం తక్కువగా ఉండటం, నికర వడ్డీ ఆదాయం, నిర్వహణ లాభాలు కూడా తగ్గడంతో నికర లాభం ఈ స్థాయిలో తగ్గిందని యస్ బ్యాంక్ తెలిపింది. స్టాండ్‌అలోన్ పరంగా చూస్తే, అంతకు ముందటి క్వార్టర్(గత ఆర్థిక సంవత్సరం క్యూ4లో) రూ.1,507 కోట్ల నికర నష్టాలు రాగా, ఈ క్యూ1లో రూ.114 కోట్ల నికర లాభం వచ్చిందని పేర్కొంది. రాణా కపూర్ తర్వాత బ్యాంక్ సీఈఓగా పగ్గాలు చేపట్టిన రవ్‌నీత్ గిల్ హయాంలో యస్ బ్యాంక్ నికర లాభం వరుసగా రెండో క్వార్టర్‌లోనూ భారీగా పతనమైంది.

నికర వడ్డీ ఆదాయం రూ.2,281 కోట్లు...

నికర వడ్డీ ఆదాయం 2.8% వృద్ధితో రూ.2,281 కోట్లకు చేరిందని యస్ బ్యాంక్ పేర్కొంది. సీక్వెన్షియల్‌గా చూస్తే, నికర వడ్డీ ఆదాయం 9% తగ్గిందని తెలిపింది. నికర వడ్డీ మార్జిన్ 2.8% సాధించామని తెలిపింది. రుణ వృద్ధి 10%గానే ఉందని పేర్కొంది. రిటైల్ రుణాలు 43% వృద్ధి చెందాయని, మొత్తం రుణాల్లో రిటైల్ రుణాల వాటా 18.3 శాతమని పేర్కొంది. ఇతర ఆదాయం 25% తగ్గి రూ.1,273 కోట్లకు, నిర్వహణ లాభం 20 శాతం తగ్గి రూ.1,959 కోట్లకు చేరాయని తెలిపింది. డిపాజిట్లు 6 శాతం వృద్ధితో రూ.2.25 లక్షల కోట్లకు పెరిగాయని పేర్కొంది.

తాజా ఎన్‌పీఏలు రూ.6,232 కోట్లు..

తాజా మొండి బకాయిలు అంతకు ముందటి క్వార్టర్(గత ఆర్థిక సంవత్సరం క్యూ4-రూ.3,408 కోట్లు)తో పోల్చితే దాదాపు రెట్టింపై రూ.6,232 కోట్లకు పెరిగాయి. ఫలితంగా స్థూల మొండి బకాయిలు భారీగా పెరిగాయి. గత క్యూ1లో 1.31%గా ఉన్న స్థూల మొండి బకాయిలు ఈ క్యూ1లో 5.01%కి(రూ.12,092 కోట్లు) పెరిగాయి. అంతకు ముందటి క్వార్టర్‌లో ఇది 2.91 శాతంగా ఉంది. ఇక నికర మొండి బకాయిలు 2.91 శాతానికి (రూ.6,883 కోట్లకు) చేరాయి. మొండి బకాయిలు పెరగడంతో కేటాయింపులు భారీగా పెరిగాయి. 184% ఎగసి రూ.1,784 కోట్లకు చేరాయి. సీక్వెన్షియల్‌గా చూస్తే, కేటాయింపులు 51% తగ్గాయి. రేటింగ్ డౌన్‌గ్రేడ్‌ల కారణంగా రెండు ఆర్థిక సంస్థల్లో తమ పెట్టుబడులకు నష్టాలు వచ్చాయని, ఈ మార్క్-టు-మార్కెట్ నష్టాలకు రూ.1,109 కోట్ల కేటాయింపులు జరిపామని పేర్కొంది.

ఇన్ని ప్రతికూలతలున్నా, ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి వడ్డీ వ్యయం 1.25 శాతంగానే ఉండగలదని ఈ బ్యాంక్ అంచనా వేస్తోంది. ఈ క్యూ1లో వడ్డీ వ్యయం 0.32 శాతంగానే ఉందని పేర్కొంది. ఇది కన్సాలిడేషన్ క్వార్టర్ అని బ్యాంక్ వ్యాఖ్యానించింది. ఈ క్వార్టర్ నుంచి నికర లాభం పుంజుకోగలదన్న విశ్వాసాన్ని వ్యక్తం చేసింది.

మార్కెట్ ముగిసిన తర్వాత ఫలితాలు వెలువడ్డాయి. ఫలితాలపై అనిశ్చితి కారణంగా బీఎస్‌ఈలో యస్‌బ్యాంక్ షేర్ 5.2 శాతం నష్టంతో రూ.98.45 వద్ద ముగిసింది. ఏడాది కాలం నుంచి చూస్తే, ఈ షేర్ 72 శాతం పతనమైంది.

విప్రో లాభం 2,388 కోట్లు

- వార్షికంగా 12 శాతం వృద్ధి
- సీక్వెన్షియల్‌గా 4 శాతం క్షీణత
- 5 శాతం వృద్ధితో రూ.14,716 కోట్లకు ఆదాయం



న్యూఢిల్లీ: ఐటీ దిగ్గజం విప్రో నికర లాభం ఈ ఆర్థిక సంవత్సరం జూన్ క్వార్టర్‌లో 12 శాతం వృద్ధితో రూ.2,388 కోట్లకు పెరిగింది. అయితే సీక్వెన్షియల్‌గా చూస్తే, (గత క్యూ4లో వచ్చిన నికర లాభం రూ.2,484 కోట్లుతో పోల్చితే) 4 శాతం తగ్గింది. గత క్యూ1లో రూ.13,978 కోట్లుగా ఉన్న మొత్తం ఆదాయం 5 శాతం వృద్ధితో రూ.14,716 కోట్లకు పెరిగిందని విప్రో కంపెనీ తెలిపింది. సీక్వెన్షియల్‌గా చూస్తే, 9% తగ్గింది. సెప్టెంబర్ క్వార్టర్‌లో ఆదాయం 2% మేర పెరగగలదని ఈ కంపెనీ అంచనా వేస్తోంది. కాగా ఇటీవలే ఫలితాలు వెల్లడించిన టీసీఎస్, ఇన్ఫోసిస్‌ల కంటే విప్రో ఆదాయం విషయంలో వెనకబడిపోయింది. టీసీఎస్ ఆదాయం 11% వృద్ధితో రూ.38,172 కోట్లకు, ఇన్ఫోసిస్ ఆదాయం 14% వృద్ధితో రూ.21,803 కోట్లకు పెరిగాయి.

నిర్వహణ లాభం 6 శాతం డౌన్...

కంపెనీకి కీలకమైన ఐటీ సర్వీసుల విభాగం ఆదాయం 2 శాతం తగ్గి 203 కోట్ల డాలర్లకు చేరిందని విప్రో వెల్లడించింది. ఈ ఆర్థిక సంవత్సరం రెండో క్వార్టర్‌లో ఈ విభాగం ఆదాయం 204-208 కోట్ల డాలర్ల(0-2% వృద్ధి)రేంజ్‌లో ఉండగలదని పేర్కొంది. సీక్వెన్షియల్‌గా చూస్తే, ఈ విభాగం నిర్వహణ లాభం 6% తగ్గి రూ.2,652 కోట్లకు చేరిందని, మార్జిన్ 1% తగ్గి 18.4 శాతానికి చేరిందని తెలిపింది. వేతనాల వ్యయం అధికంగా ఉండటం, రూపాయి బలపడటం దీనికి కారణాలని వివరించింది.

పరిస్థితులు మెరుగుపడతాయ్...!

10 కోట్ల డాలర్లకు మించిన డీల్స్ మూడు సాధించామని విప్రో కంపెనీ విప్రో సీఈఓ ఈడీ, అబిదాలి నీమూచ్‌వాలా పేర్కొన్నారు. అంతర్జాతీయ మార్కెట్లలో డిమాండ్ నిలకడగానే ఉందన్నారు. అయితే ఆర్థిక వ్యవస్థ మందగమనంగా ఉండటం వల్ల బ్యాంకింగ్, ఆర్థిక, బీమా రంగ కంపెనీలు నిర్ణయాలు తీసుకునే విషయంలో వెనకాడుతున్నాయని వివరించారు. ఇది తాత్కాలికంగానే ఉంటుందని, రోజులు గడుస్తున్న కొద్దీ పరిస్థితుల

మైండ్‌ ట్రీ లాభం 41% డౌన్

న్యూఢిల్లీ: మధ్య స్థాయి ఐటీ కంపెనీ మైండ్‌ట్రీ నికర లాభం ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్‌-జూన్‌ క్వార్టర్‌లో 41 శాతం తగ్గింది. గత క్యూ1లో రూ.158 కోట్లుగా ఉన్న నికర లాభం ఈ క్యూ1లో రూ.93 కోట్లకు తగ్గిందని మైండ్‌ట్రీ తెలిపింది. సీక్వెన్షియల్‌గా చూస్తే, నికర లాభం 53 శాతం తగ్గిందని వివరించింది. అయితే ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి పరిశ్రమ వృద్ధిని మించి వృద్ధిని సాధిస్తామన్న ధీమాను వ్యక్తం చేసింది. ఈ కంపెనీని ఇటీవలనే ఎల్‌ అండ్‌ టీ బలవంతంగా టేకోవర్‌ చేసిన విషయం తెలిసిందే. గత క్యూ1లో రూ.1,640 కోట్లుగా ఉన్న ఆదాయం ఈ క్యూ2లో 12% వృద్ధితో రూ.1,834 కోట్లకు పెరిగాయని మైండ్‌ట్రీ తెలిపింది. డాలర్ల పరంగా చూస్తే, నికర లాభం 43 శాతం తగ్గి 1.3 కోట్ల డాలర్లకు, ఆదాయం 9 శాతం లాభంతో 26 కోట్ల డాలర్లకు చేరాయని పేర్కొంది. డిజిటల్‌ వ్యాపారం రెండు రెట్ల వృద్ధిని సాధించిందని తెలిపింది.

మూడో రోజూ లాభాలు

బ్యాంక్‌, ఐటీ షేర్ల దన్నుతో బుధవారం స్టాక్‌ మార్కెట్‌ లాభాల్లో ముగిసింది. సెన్సెక్స్‌, నిఫ్టీలు వరుసగా మూడో రోజూ లాభపడ్డాయి. అయితే అమెరికా-చైనాల మధ్య తాజాగా వాణిజ్య ఉద్రిక్తతలు చెలరేగడం, ముడి చమురు ధరలు పెరగడం, రూపాయి తరగడం తదితర కారణాల వల్ల లాభాలకు కళ్లెం పడింది. ఇంట్రాడేలో నిఫ్టీ 11,700 పాయింట్లపైకి ఎగబాకినప్పటికీ, అక్కడ నిలదొక్కుకోలేకపోయింది. బీఎస్‌ఈ సెన్సెక్స్‌ 85 పాయింట్లు పెరిగి 39,216 పాయింట్ల వద్ద, ఎన్‌ఎస్‌ఈ నిఫ్టీ 25 పాయింట్లు పెరిగి 11,688 పాయింట్ల వద్ద ముగిశాయి.

204 పాయింట్ల రేంజ్‌లో సెన్సెక్స్‌...

ఫలితాలపై ఆందోళన, యూరోపియన్‌ యూనియన్‌ నుంచి బ్రిటన్‌ వైదొలగే (బ్రెగ్జిట్‌)విషయమై గందరగోళం నెలకొనడం తదితర కారణాల వల్ల ప్రపంచ మార్కెట్లు నష్టపోయాయి. ఈ ప్రభావంతో మన మార్కెట్లో ఒడిదుడుకులు చోటు చేసుకున్నాయి. ఒక దశలో 50 పాయింట్లు పతనమైన సెన్సెక్స్‌, మరో దశలో 154 పాయింట్లు లాభపడింది. రోజంతా 204 పాయింట్ల రేంజ్‌లో కదలాడింది. రూపాయి మారకం 10 పైసలు పతనమై 64.81 వద్ద ముగిసింది. ఆసియా, యూరప్‌ మార్కెట్లు నష్టాల్లో ముగిశాయి.

నష్టాల్లో ప్రపంచ మార్కెట్లు

- ముడి చమురు ధరలు పెరిగినా ముందుకే మన మార్కెట్‌
- 85 పాయింట్లు పెరిగి 39,216కు సెన్సెక్స్‌
- 25 పాయింట్లు పెరిగి 11,688కు నిఫ్టీ

స్టాక్ మార్కెట్ డేటా

	టర్నోవర్ (రూ. కోట్లలో)
బీఎస్‌ఈ	2,022
ఎన్‌ఎస్‌ఈ	33,084
ఎన్‌ఎస్‌ఈ (డెరివేటివ్స్‌)	10,19,816
ఎఫ్‌ఐఐ	-17
డీఐఐ	209

అన్నె ఇన్‌ఫ్రా డెవలపర్స్‌ ఐపీఓకు సెబీ ఆమోదం

ఇంజినీరింగ్‌, ప్రొక్యూర్‌మెంట్‌ అండ్‌ కన్‌స్ట్రక్షన్‌ కంపెనీ అన్నె ఇన్‌ఫ్రా డెవలపర్స్‌ కంపెనీ ఐపీఓ(ఇనీషియల్‌ పబ్లిక్‌ ఆఫర్‌)కు మార్కెట్‌ నియంత్రణ సంస్థ, సెబీ ఆమోదం తెలిపింది. వాటర్‌ మేనేజ్‌మెంట్‌, ఇరిగేషన్‌ ఈపీసీ సెగ్మెంట్లలలో కార్యకలాపాలు నిర్వహిస్తున్న తమిళనాడుకు చెందిన ఈ కంపెనీ ఈ ఐపీఓ ద్వారా రూ.200-225 కోట్లు సమీకరిస్తుందని అంచనా.

ఐదేళ్లలో కేంద్రానికి 'ఆర్‌బీఐ మిగుళ్లు'!

బిమల్‌ జలాన్‌ కమిటీ నివేదిక ఖరారు

న్యూఢిల్లీ: రిజర్వ్‌ బ్యాంక్‌ ఆఫ్‌ ఇండియా (ఆర్‌బీఐ) మిగులు నిధుల్లో ఎంతమొత్తం కేంద్రానికి బదలాయించాలన్న అంశంపై ఏర్పాటయిన బిమల్‌ జలాన్‌ కమిటీ తన నివేదికను ఖరారు చేసింది. కమిటీ తుది సమావేశం బుధవారం జరిగింది. మూడు నుంచి ఐదు సంవత్సరాల్లో ఆర్‌బీఐ మిగులు నిధులను కేంద్రానికి బదలాయించాలని నివేదిక సూచిస్తున్నట్లు సమాచారం. అలాగే నిధుల బదలాయింపుపై ఎప్పటికప్పుడు సమీక్ష జరగాలని కూడా కమిటీ సూచిస్తోందని తెలుస్తోంది. అయితే ఎంత మొత్తం నిధులు బదలాయింపులు జరగాలని కమిటీ సిఫార్సు చేసిందన్న విషయం తెలియలేదు. అయితే ఇది ఏకగ్రీవ నివేదిక కాదని సమాచారం.

హైదరాబాద్ ప్లాంటులో సామర్థ్యం రెట్టింపు

- విస్తరణకు రూ.150 కోట్లు వెచ్చిస్తున్నాం
- హెచ్‌ఎస్‌ఐఎల్‌ పైప్స్‌ ప్రెసిడెంట్‌ రాజేశ్‌

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ట్రూఫ్లో బ్రాండ్‌ పేరుతో ప్లాస్టిక్‌ పైప్స్‌, ఫిట్టింగ్స్‌ తయారీలో ఉన్న హెచ్‌ఎస్‌ఐఎల్‌.. హైదరాబాద్‌ సమీపంలోని పటాన్‌చెరు వద్ద ఉన్న ప్లాంటును విస్తరిస్తోంది. వార్షిక తయారీ సామర్థ్యం ప్రస్తుతం 30,000 మెట్రిక్‌ టన్నులు. 2022 మార్చికల్లా ఇది 60,000 మెట్రిక్‌ టన్నులకు చేరనుందని హెచ్‌ఎస్‌ఐఎల్‌ పైప్స్‌ విభాగం ప్రెసిడెంట్‌ రాజేశ్‌ పజ్ఞా బుధవారమిక్కడ మీడియాకు వెల్లడించారు. 'విస్తరణకు రూ.150 కోట్లు వెచ్చిస్తున్నాం. ఇప్పటికే అత్యాధునిక తయారీ కేంద్రం కోసం రూ.180 కోట్లు పెట్టుబడి చేశాం. 1,200 రకాల విడిభాగాలను ఉత్పత్తి చేస్తున్నాం. 2018 ఆగస్టు 9న ఈ ప్లాంటులో తయారీ ప్రారంభమైంది. తొమ్మిది నెలల్లోనే రూ.130 కోట్ల టర్నోవర్‌ సాధించాం. ఇందులో 20 శాతం తెలంగాణ, ఏపీ నుంచి సమకూరింది. 2021-22లో రూ.1,000 కోట్ల టర్నోవర్‌ సాధించడం ద్వారా వ్యవస్థీకృత రంగంలో టాప్‌-5 స్థానానికి చేరుకోవాలన్నదే మా లక్ష్యం. ఈ ఏడాది చివర్లో సార్క్‌ దేశాలకు ఎగుమతులు ప్రారంభిస్తాం. వ్యవసాయ రంగానికి అవసరమైన ప్లాస్టిక్‌ పైపుల తయారీలోకి కొద్ది రోజుల్లో ప్రవేశిస్తాం. 2022లో మరో ప్లాంటు ఉత్తరాదిన వచ్చే అవకాశం ఉంది' అని వివరించారు.

నిజామాబాద్‌లో వాల్‌మార్ట్‌ ప్రారంభం

హైదరాబాద్, బిజినెస్ బ్యూరో: ప్రముఖ రిటైల్‌ బ్రాండ్‌ వాల్‌మార్ట్‌ ఇండియా తెలంగాణలో శరవేగంగా విస్తరిస్తోంది. రాష్ట్రంలో మూడవ క్యాష్‌ అండ్‌ క్యారీ స్టోర్‌ను నిజామాబాద్‌లో ప్రారంభించింది. ఇప్పటికే వాల్‌మార్ట్‌ ఇండియాకు హైదరాబాద్‌, కరీంనగర్‌లో స్టోర్లున్న విషయం తెలిసిందే. ఈ ఏడాది ముగింపు నాటికి వరంగల్‌లో నాల్గవ స్టోర్‌ను ప్రారంభిస్తామని ఇండియా సీఈఓ అండ్‌ ప్రెసిడెంట్‌ క్రిష్‌ అయ్యర్‌ తెలిపారు. ఇప్పటివరకు వాల్‌మార్ట్‌ ఇండియాకు దేశంలో 26 స్టోర్లున్నాయి. నిజామాబాద్‌లో 50 వేల చ.అ.ల్లో విస్తరించి ఉన్న ఈ స్టోర్‌ ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 2 వేల మందికి ఉపాధి లభిస్తుందని ఆయన పేర్కొన్నారు. రిటైలర్లు, రైతులకు, సప్లయర్స్‌ వంటి బీ2బీ విభాగంలో ఈ స్టోర్‌ సేవలందిస్తుందని చెప్పారు.

బోర్డ్ మీటింగ్స్

ఏసీసీ, ఎల్ అండ్ టీ ఇన్ఫోటెక్, ర్యాలీస్ ఇండియా, కోల్గేట్ పామోలివ్, ట్రెడెంట్

బులియన్ రూ.లలో

ముంబై		
బంగారం (24 క్యారెట్లు)	35,600	▲ 110
బంగారం (22 క్యారెట్లు)	33,900	▲ 100
వెండి (కిలో)	42,300	▲ 500
చెన్నై		
బంగారం (24 క్యారెట్లు)	34,590	▼ 190
బంగారం (22 క్యారెట్లు)	32,940	▼ 180
వెండి (కిలో)	42,300	▲ 500
హైదరాబాద్		
బంగారం (24 క్యారెట్లు)	34,590	▼ 190
బంగారం (22 క్యారెట్లు)	32,940	▼ 180
వెండి (కిలో)	42,300	▲ 500
ప్రొద్దుటూరు		
బంగారం (24 క్యారెట్లు)	34,450	0
బంగారం (22 క్యారెట్లు)	31,890	▼ 30
వెండి (కిలో)	40,000	–
విశాఖపట్నం		
బంగారం (24 క్యారెట్లు)	35,490	▼ 130
బంగారం (22 క్యారెట్లు)	33,010	▼ 90
వెండి (కిలో)	40,500	▲ 600
ఏపీ బులియన్ అసోసియేషన్		
బంగారం (24 క్యారెట్లు)	35,620	▼ 190
బంగారం (22 క్యారెట్లు)	32,940	▼ 180
వెండి (కిలో)	42,300	▲ 500

గమనిక: గిట్టుబాటు, నిల్వ, పోటీ వంటి పలు అంశాల ప్రాతిపదికన షాపుల మధ్య పసిడి ధరల్లో కొంత వ్యత్యాసం ఉండవచ్చు.

ముడిచమురు... (బ్యారల్)

నైమెక్స్ లైట్ స్వీట్	56.74 రాత్రి 11.30కు	$57.62 మంగళవారం ముగింపు
బ్రెంట్	63.61 రాత్రి 11.30కు	$64.35 మంగళవారం ముగింపు

కోడిగుడ్లు (హోల్‌సేల్‌-నెక్‌/100కు రూ.లలో) 18-07-2019

విశాఖ	385-00
చిత్తూరు	408-00
వరంగల్	378-00
చెన్నై	415-00
ముంబై	430-00
విజయవాడ	367-00
నమక్కల్	405-00
గోదావరి	367-00
17-07-2019 ఫామ్ ధర...	
హైదరాబాద్	375-00
రిటైల్ (ఒక గుడ్డుకు)	4.35
బెంగళూరు	395-00
కోల్‌కత్త	407-00
ఢిల్లీ	360-00

ఎన్‌ఎస్‌ఈ నగదు విభాగంలో ట్రేడైన షేర్లు

కంపెనీ పేరు	ముగింపు ధర	క్రితం ముగింపు
ADANI PORT	417.05	417.75
ASIAN PAINT	1395.9	1372.3
AXIS BANK L	752.6	761.05
BAJAJ AUTO	2696.9	2732.45
BAJAJ FINSE	7854.55	7881.7
BAJAJ FINAN	3463.3	3448.7
BHARTI AIRT	346.25	350.75
BPCL	352.8	354.45
BRITANNIA	2797.8	2747.15
CIPLA LTD	557.55	553.55
COAL INDIA	230	232.8
EICHER MOTO	18433.7	19041.25
GAIL (INDIA)	143.4	147.35
GRASIM INDU	926.7	930.5
HCL TECHNOL	1040.75	1019.65
HDFC LTD	2286.7	2277.55
HDFC BANK L	2397.45	2391.2
HERO MOTOCO	2522.95	2544.35
HINDALCO	203.45	199.1
HUL	1760.7	1741.3
INDIABULLS	668.2	646.35
ICICI BANK	424.7	424.6
INDUSIND BANK	1501.25	1473.2
BHARTI INFR	264	263.7
INFOSYS LIM	794.15	784.85
INDIAN OIL	146.85	147.05
ITC LTD	272.9	271.95
JSW STEEL L	271.9	273.9
KOTAK MAHIN	1534.6	1501.45
LARSEN & T	1455.45	1461.2
MAHINDRA &M	617.95	622.9
MARUTI SUZU	6075.7	6158.05
NTPC LTD	129.1	130.95
ONGC	149.9	152.25
POWER GRID	208	208.9
RIL	1281.85	1293
SBI	372.4	364.35
SUN PHARMA	430.05	433.3
TATA MOTORS	167.9	170
TATA STEEL	475.7	476.7
TCS	2117.25	2106
TECH MAHIND	690.8	675.95
TITAN COMPA	1109.9	1114.75
ULTRATECH C	4608.95	4600.9
UPL LIMITED	659.75	641.9
VEDANTA LIM	168.65	166.9
WIPRO LTD	259.6	260
YES BANK LI	98.4	103.85
ZEE ENTERTA	353.25	346.25

నిఫ్టీ నెక్స్ట్ ఫిఫ్టీ

ABB INDIA L	1489.1	1520.45
ACC LIMITED	1594.35	1612.85
AMBUJA CEME	219.25	219.9
ASHOK LEYLA	85.45	86.35
BAJAJ HOLDI	3556.85	3557.05
BANDHAN BAN	539.35	551.3
BANK OF BAR	127.3	124.2
BHEL	64.1	64.5
BIOCON LIMI	262.9	258.15
BOSCH LIMIT	15999.55	15996.7
CADILA HEAL	240.85	245.1
COLGATE PAL	1167.15	1134.3
CONTAINER C	551.7	552.7
DABUR INDIA	431.15	425
DLF LIMITED	190.7	191.35
AVENUE SUPE	1463.8	1463.6
GENERAL INS	226.1	225.35
GODREJ CONS	644.35	633.25
HAVELLS IND	729.85	736.2
HDFC AMC LI	2075.4	1990.3
HDFC LIFE I	497.15	491.05
HINDUSTAN Pet.	297	295.7
HINDUSTAN Zinc	230.5	229.05
ICICI LOMBA	1051.85	1065.65
ICICI PRU L	389.55	380.9
VODAFONE ID	11.95	11.8
INTERGLOBE	1465.25	1445.25
L&T FINANCE	122.4	120.75
LUPIN LIMIT	771.95	779.55
MARICO LIMI	372.4	368.15
UNITED SPIR	596.85	596.95
MOTHERSON S	118.45	117.2
MRF LTD	56004.7	56510.9
NHPC LTD	23.8	24.1
THE NEW IND	134.5	137.95
NMDC LTD.	114	114.95
ORACLE FIN	3324.85	3348.55
PAGE INDUST	20279.75	20577.4
PIRAMAL ENT	2056.9	2037.15
PETRONET LN	251.1	249.2
P&G HYGIENE	10903.15	10997.35
PIDILITE IN	1229.25	1218
STEEL AUTHO	47.15	47.25
SBI LIFE IN	765.25	775.85
SHREE CEMEN	21509.2	21562
SIEMENS LTD	1220.7	1230.35
SHRIRAM TRA	1084.15	1084.15
UNITED BREW	1392.9	1370.25

రోడ్డు రవాణా మరియు రహదారుల మంత్రిత్వ శాఖ
భారత ప్రభుత్వం

ప్రకటన

న్యూఢిల్లీ, 20 జూన్, 2019

S.O. 2025 (E) :- జాతీయ రహదారుల చట్టం, 1956 (48 ఆఫ్ 1956)లోని సెక్షన్ 3A లోని సబ్-సెక్షన్ (1) (ఇక మీదట సదరు చట్టంగా నిర్దేశించబడును) ద్వారా సంక్రమించిన అధికారములను వినియోగించుకుంటూ, **తెలంగాణ** రాష్ట్రంలోని **నిజామాబాద్** జిల్లాలో కి.మీ. 16.47 నుండి కి.మీ. 24.6 వరకు (రెవెన్యూ డివిజినల్ అధికారి కార్యాలయం, ఆర్మూర్) భూమి స్ట్రెచ్‌లో NH-63 నిర్మాణం (పేవ్డ్ షోల్డర్స్‌తో పాటు నాలుగు లేన్లకు వెడల్పు చేయుట), ఇంజినీరింగ్ సేకరణ మరియు నిర్మాణ మోడ్ కోసం దిగువ షెడ్యూలులో ఇవ్వబడిన సంక్షిప్త వివరణగల భూమి ప్రజోపయోగార్థం కావలసివున్నదని, కేంద్ర ప్రభుత్వం, సంతృప్తి చెందిన తర్వాత సదరు అవసరానికి సదరు భూసేకరణకు తన ఉద్దేశాన్ని ఇందుమూలంగా ప్రకటిస్తోంది.

సదరు భూమిలో ప్రయోజనం గల ఏ వ్యక్తి అయినా, అధికారిక గెజెట్‌లో ఈ ప్రకటన ప్రచురణ తేదీనుండి ఇరవైఒక్క రోజులలోగా సదరు చట్టంలోని సెక్షన్ 3C లోని సబ్ సెక్షన్ (1) క్రింద, పైన తెలిపిన అవసరార్థం సదరు భూమి ఉపయోగానికి ఆక్షేపణ తెలియజేయవచ్చును.

అట్టి ప్రతి ఆక్షేపణ సమర్థ ప్రాధికారికి అంటే రెవెన్యూ డివిజినల్ అధికారి, నిజామాబాద్‌వారికి వ్రాతపూర్వకముగా తగిన కారణాలతో తెలియజేయవలెను మరియు ఆక్షేపణదారుకు స్వయంగా లేదా లీగల్ ప్రాక్టీషనర్ ద్వారా విచారణ జరిపేందుకు సమర్థప్రాధికారి అవకాశం కల్పిస్తారు మరియు అట్టి ఆక్షేపణలన్నీ విచారించిన తర్వాత మరియు సమర్థ ప్రాధికారి అవసరమని భావిస్తే తదుపరి విచారణ జరిపిన తర్వాత, ఆక్షేపణలను అనుమతిస్తూ లేదా అనుమతించకుండా ఉత్తర్వు జారీ చేస్తారు.

సదరు చట్టంలోని సెక్షన్ 3C లోని సబ్ సెక్షన్ (2) క్రింద సమర్థప్రాధికారి చేసే ఏ ఉత్తర్వు అయినా తుదిగా ఉంటుంది.

ఈ ప్రకటన క్రింద కవరయ్యే భూమి ప్లాన్లు మరియు భూమి ఇతర వివరాలు పైన తెలిపిన సమర్థప్రాధికారి కార్యాలయంలో లభిస్తాయి మరియు ప్రయోజనంగల వ్యక్తులు తనిఖీ చేసుకోవచ్చును.

షెడ్యూలు

తెలంగాణ రాష్ట్రంలోని **నిజామాబాద్** జిల్లాలో కి.మీ. 16.47 నుండి కి.మీ. 24.6 వరకు (రెవెన్యూ డివిజినల్ అధికారి కార్యాలయం, ఆర్మూర్) NH-63 భూమి స్ట్రెచ్‌లో ఉన్న కట్టడాలతో లేదా కట్టడాలు లేకుండా సేకరించబడనున్న భూమి సంక్షిప్త వివరణ

రాష్ట్రం: తెలంగాణ — జిల్లా: నిజామాబాద్

క్ర. సం.	సర్వే/ ప్లాట్ నంబర్	భూమి రకం	భూమి స్వభావం	విస్తీర్ణం (స్థానిక యూనిట్లో) (చ.మీ)	విస్తీర్ణం (హెక్టార్లలో)
1	2	3	4	5	6
తాలూకా: ఆర్మూర్ గ్రామం: అంకాపూర్					
1.	474	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	1,011.7150000	0.1011715
2.	480	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	1,112.8870000	0.1112887
3.	482	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	505.8580000	0.0505858
4.	483	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	404.6860000	0.0404686
5.	484	ప్రభుత్వ (కె.కె.)	వ్యవసాయ భూమి (మెట్ట)	809.3720000	0.0809372
6.	485	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	607.0290000	0.0607029
7.	487	ప్రభుత్వ (లావుని)	వ్యవసాయ భూమి (మెట్ట)	607.0290000	0.0607029
8.	488	ప్రభుత్వ (కె.కె.)	వ్యవసాయ భూమి (మెట్ట)	252.9290000	0.0252929
9.	489	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	708.2010000	0.0708201
10.	500	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	758.7860000	0.0758786
11.	501	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	657.6150000	0.0657615
12.	502	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	252.9290000	0.0252929
13.	503	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	404.6860000	0.0404686
14.	507	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	252.9290000	0.0252929
15.	508	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	50.5860000	0.0050586
16.	509	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	101.1720000	0.0101172
17.	510	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	202.3430000	0.0202343
18.	511	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	101.1720000	0.0101172
19.	512	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	202.3430000	0.0202343
20.	513	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	151.7570000	0.0151757
21.	550	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	101.1720000	0.0101172
22.	551	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	101.1720000	0.0101172
23.	552	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	252.9290000	0.0252929
24.	553	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	101.1720000	0.0101172
25.	555	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	151.7570000	0.0151757
26.	556	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	101.1720000	0.0101172
27.	557	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	101.1720000	0.0101172
28.	558	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	101.1720000	0.0101172
29.	559	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	354.1000000	0.0354100
30.	560	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	607.0290000	0.0607029
31.	561	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	505.8580000	0.0505858
32.	562	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	505.8580000	0.0505858
గ్రామం: ఆర్మూర్					
1.	689/1	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	607.0290000	0.0607029
2.	689/2	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	303.5150000	0.0303515
3.	689/3	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	404.6860000	0.0404686
4.	690	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	354.1000000	0.0354100
5.	693	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	1,214.0580000	0.1214058
6.	694/1	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	303.5150000	0.0303515
7.	697	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	505.8580000	0.0505858
8.	698	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	354.1000000	0.0354100
9.	699/2	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	151.7570000	0.0151757
10.	699/3	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	252.9290000	0.0252929
11.	699/4	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	252.9290000	0.0252929
12.	699/5	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	809.3720000	0.0809372
13.	700/1	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	809.3720000	0.0809372
14.	700/2	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	404.6860000	0.0404686
15.	701/1	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	910.5440000	0.0910544
16.	702/1	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	303.5150000	0.0303515
17.	702/2	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	404.6860000	0.0404686
18.	704/1	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	202.3430000	0.0202343
19.	704/2	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	151.7570000	0.0151757
20.	708/1	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	354.1000000	0.0354100
21.	918/1	ప్రభుత్వ (శ్మశాన వాటిక)	వ్యవసాయ భూమి (మెట్ట)	252.9290000	0.0252929
22.	919	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	303.5150000	0.0303515
23.	920	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	404.6860000	0.0404686
24.	921/1	ప్రభుత్వ (ఇనాం)	వ్యవసాయ భూమి (మెట్ట)	252.9290000	0.0252929
25.	921/2	ప్రభుత్వ (ఇనాం)	వ్యవసాయ భూమి (మెట్ట)	607.0290000	0.0607029
26.	924/2	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	404.6860000	0.0404686
27.	924/3	ప్రభుత్వ (అసైన్‌మెంట్ భూమి)	వ్యవసాయ భూమి (మెట్ట)	505.8580000	0.0505858
28.	924/4	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	252.9290000	0.0252929
29.	926/3	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	607.0290000	0.0607029
30.	926/4	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	607.0290000	0.0607029
31.	926/6	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	455.2720000	0.0455272
తాలూకా: జక్రాన్ పల్లె గ్రామం: మునిపల్లి					
1.	103	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	303.5150000	0.0303515
2.	104	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	202.3430000	0.0202343
3.	105	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	151.7570000	0.0151757
4.	106	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	101.1720000	0.0101172
5.	107	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	252.9290000	0.0252929
6.	109	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	202.3430000	0.0202343
7.	110	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మెట్ట)	708.2010000	0.0708201
8.	112	ప్రభుత్వ (అసైన్‌మెంట్ భూమి)	వ్యవసాయ భూమి (మెట్ట)	202.3430000	0.0202343
9.	115/1	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	809.3720000	0.0809372
10.	116/1	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	809.3720000	0.0809372
11.	122	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	252.9290000	0.0252929
12.	125	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	101.1720000	0.0101172
13.	126/2	ప్రైవేట్ (పట్టా)	వ్యవసాయ భూమి (మాగాణి)	252.9290000	0.0252929
14.	179/3	ప్రభుత్వ (అసైన్‌మెంట్ భూమి)	వ్యవసాయ భూమి (మెట్ట)	556.4430000	0.0556443
15.	180/2	ప్రైవేట్ (పట్టా)	వాణిజ్య భూమి (303.516 చ.మీ) వ్యవసాయ భూమి (మెట్ట 1315.228 చ.మీ)	1,618.7440000	0.1618

డి-ఫార్మసీ అభ్యర్థులూ అర్హులే

- ఇతర ఫార్మసీల మాదిరే ఉద్యోగ అవకాశాలు
- గెజిట్ జారీచేసిన కేంద్ర ప్రభుత్వం

సాక్షి, హైదరాబాద్: డి-ఫార్మసీ అభ్యర్థులకు కేంద్రం శుభవార్త విన్పించింది. ఎం ఫార్మసీ, బీ ఫార్మసీ పూర్తి చేసినవారికి ఉద్యోగాలు లభించినట్లుగానే డి-ఫార్మసీ అభ్యర్థులకు కూడా ఉద్యోగ అవకాశాలు కల్పిస్తూ కేంద్రం నిర్ణయించింది. ఈమేరకు బుధవారం గెజిట్ నోటిఫికేషన్ జారీ చేసినట్లు తెలంగాణ ఫార్మసీ కౌన్సిల్ సభ్యుడు ఆకుల సంజయ్‌రెడ్డి తెలిపారు. కేంద్రం తీసుకున్న తాజా నిర్ణయం ప్రకారం ఎం- ఫార్మసీ, బీ- ఫార్మసీ వారికి లభించే ఉద్యోగాలకు డి-ఫార్మసీ వారు కూడా దరఖాస్తు చేసుకోవచ్చు. డి-ఫార్మసీ ప్రారంభమైన పదేళ్ల నుంచి ఈ కోర్సు పూర్తిచేసిన వారికి ఉద్యోగ అవకాశాలు లేక చాలామంది నిరుద్యోగులుగా మిగిలిపోయారు. డి-ఫార్మసీ కోర్సును ఇప్పటివరకు ప్రభుత్వం పట్టించుకోలేదని, ఆ కోర్సు పూర్తి చేసినవారికి ఇప్పుడు అవకాశాలు కల్పించడం పట్ల సంజయ్‌రెడ్డి హర్షం వ్యక్తంచేశారు.

ఈసెట్ స్పాట్ అడ్మిషన్లకు దరఖాస్తులు

సాక్షి, హైదరాబాద్: డిప్లొమా పూర్తి చేసిన విద్యార్థులు ఇంజనీరింగ్ ద్వితీయ సంవత్సరంలో చేరేందుకు చేపట్టిన ఈసెట్ ప్రవేశాల కౌన్సెలింగ్‌లో భాగంగా మిగిలిపోయిన సీట్లను భర్తీ చేసేందుకు సాంకేతిక విద్యాశాఖ చర్యలు చేపట్టింది. కాలేజీల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీకి స్పాట్ అడ్మిషన్ల నోటిఫికేషన్‌ను బుధవారం జారీ చేసింది. వీటికి సంబంధించి 18, 19 తేదీలలో దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు పేర్కొంది. ఈ నెల 20న ఆయా విద్యా సంస్థల్లోనే స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తామని తెలిపింది. పూర్తి వివరాలకు విద్యార్థులు https://tsecetd.nic.in వెబ్‌సైట్‌ను సందర్శించాలని సూచించింది.

గురుకుల డీఎల్ తుది జాబితా విడుదల

సాక్షి, హైదరాబాద్: గురుకుల డిగ్రీ కళాశాలల్లో డిగ్రీ లెక్చరర్ల ఉద్యోగాలకు ఎంపికైన అభ్యర్థుల తుది జాబితాను గురుకుల నియామకాల బోర్డు వెబ్‌సైట్‌లో అందుబాటులో పెట్టినట్లు బోర్డు చైర్మన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలుగు, స్టాటిస్టిక్స్, ఎలక్ట్రానిక్స్, బిజినెస్ అడ్మినిస్ట్రేషన్ సబ్జెక్టులకు సంబంధించిన జాబితా వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉందని, అభ్యర్థులు ఈ వెబ్‌సైట్‌ను పరిశీలించి ఎంపిక జాబితా, ఇతర వివరాలను చూసుకోవాలని సూచించారు.

నాలుగు మున్సిపల్ ఎన్నికలపై స్టే

గతంలోనే మూడు మున్సిపాలిటీలకు బ్రేక్

సాక్షి, హైదరాబాద్: మహబూబ్‌నగర్, మిర్యాలగూడ, బండ్లగూడ జాగీర్, మీర్‌పేట మున్సిపాలిటీల ఎన్నికలను నిలిపేస్తూ బుధవారం హైకోర్టు మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. తమ మున్సిపాలిటీల్లో వార్డు విభజన ప్రక్రియ లోపభూయిష్టంగా జరిగిందని, చట్టాన్ని అమలు చేయలేదని దాఖలైన వేర్వేరు రిట్లను హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ పి.నవీన్‌రావు విచారించారు. నాలుగు మున్సిపాలిటీలకు వార్డుల విభజన ప్రక్రియ సజావుగా జరిగే వరకూ ఎన్నికలు నిర్వహించరాదని స్టే ఉత్తర్వులు జారీచేశారు. చట్ట ప్రకారం వార్డుల విభజన పూర్తిచేశాకే ఎన్నికలు నిర్వహించొచ్చని స్పష్టం చేశారు. కాగా, ఇప్పటికే నారాయణపేట, శంషాబాద్, భైంసా మున్సిపల్ ఎన్నికలపై హైకోర్టు స్టే విధించింది. తాజా ఉత్తర్వులతో మొత్తం 7 మున్సిపాలిటీల ఎన్నికలపై స్టే ఆదేశాలు జారీ అయ్యాయి.

భూపతిరెడ్డిపై వేటు సబబే

- మండలి చైర్మన్ ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధం కాదు
- హైకోర్టు ధర్మాసనం తీర్పు

సాక్షి, హైదరాబాద్: అధికార తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ తరఫున ఎన్నికై, ఆ తరువాత కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించిన ఎమ్మెల్సీ భూపతిరెడ్డిపై అనర్హత వేటు వేస్తూ శాసనమండలి చైర్మన్ జారీ చేసిన ఉత్తర్వులను హైకోర్టు సమర్థించింది. మండలి చైర్మన్ జారీ చేసిన ఉత్తర్వుల్లో ఎటువంటి తప్పు లేదని తేల్చి చెప్పింది. ఈ ఉత్తర్వులు రాజ్యాంగ విరుద్ధం కాదని స్పష్టం చేసింది. అలాగే అనర్హత వేటుకు ఆస్కారం కల్పిస్తున్న రాజ్యాంగంలోని 10వ షెడ్యూల్‌లో ఉన్న 8వ పేరాను కూడా సమర్థించింది. మండలి చైర్మన్ ఉత్తర్వులను సవాలు చేస్తూ భూపతిరెడ్డి దాఖలు చేసిన పిటిషన్‌ను కొట్టివేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్ర సింగ్ చౌహాన్, న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌ల ధర్మాసనం బుధవారం తీర్పు వెలువరించింది. మండలి చైర్మన్ ఉత్తర్వులను సవాలు చేస్తూ భూపతిరెడ్డి హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసిన విషయం తెలిసిందే. ఈ వ్యాజ్యంపై బుధవారం సీజే నేతృత్వంలోని ధర్మాసనం తీర్పు వెలువరించింది. 10వ షెడ్యూల్‌లోని 8వ పేరా రాజ్యాంగ మౌలిక స్వరూపానికి విరుద్ధమన్న భూపతిరెడ్డి వాదనను ధర్మాసనం తోసిపుచ్చింది. అనర్హత వేటు వేసే అధికారం స్పీకర్‌కు కల్పిస్తున్న ఈ పేరా రాజ్యాంగానికి లోబడే ఉందని తెలిపింది. మండలి చైర్మన్ రాజ్యాంగానికి లోబడే భూపతిరెడ్డిపై అనర్హత వేటు వేశారని, ఇందులో ఎటువంటి ఉల్లంఘన జరగలేదని వివరించారు.

భాగ్యనగరానికి జపాన్ జంగల్

- మియవాకి సాంకేతికతతో పెంపకం
- జీహెచ్‌ఎంసీలో శ్రీకారం
- రెండేళ్లలోనే దట్టమైన అడవులు

హైదరాబాద్: అడవులను నరకడం ఈజీ.. కానీ అడవిని పెంచడమే కష్టం.. ఇప్పటివరకు అందరి దృష్టిలో ఉంది ఇదే. అయితే ఇదంతా అబద్ధమని నిరూపించేందుకు మన రాజధానిలోకి 'జపాన్ అడవులు'రాబోతున్నాయి. రెండేళ్లలోనే చిట్టడవి వేళ్లూనుకోబోతోంది. ఖాళీ ప్రదేశాలన్నింటినీ దట్టమైన అరణ్యంలా మార్చేందుకు జీహెచ్‌ఎంసీ శ్రీకారం చుట్టింది. జపాన్‌లో బాగా ప్రాచుర్యం పొందిన అకిర మియవాకి అనే సాంకేతికతతో రెండేళ్లలోనే చిట్టడవి రూపొందుతుంది. ఇదే సాంకేతికతను జీహెచ్‌ఎంసీ వెస్ట్ జోన్‌లో అడవులను పెంచనున్నారు. సామాజిక బాధ్యత (సీఎస్ఆర్)లో భాగంగా అడవుల ఏర్పాటు, నిర్వహణకు ఎన్టీపీసీ, జెన్‌క్యూ, ఎక్స్‌గాన్, సీజీఐ కంపెనీలు ముందుకొచ్చాయి. బెంగళూరు, చెన్నై, మహారాష్ట్రలో మియవాకి టెక్నాలజీతో అడవులను అభివృద్ధి చేశారు. ఇదే తరహాలో ఇక్కడ కూడా అడవులను పెంచనున్నారు.

మియవాకి అడవి ఇలా..

- మొదట భూసారాన్ని పెంచాలి..
- అందుకు పశువులు, మేకల ఎరువు, వర్మి కంపోస్ట్ వేస్తారు.
- తేమ నిల్వ ఉండేలా సారవంతమైన నేలగా మారుస్తారు.
- స్థానిక జాతుల మొక్కలను ఎంచుకుంటారు. అందులోనూ మేలి రకమైన వాటిని ఎంపిక చేస్తారు.
- ఎకరం విస్తీర్ణంలోనే దాదాపు లక్ష మొక్కలు నాటుతారు.
- ఒకే గుంతలో 8 నుంచి 12 అడుగుల ఎత్తు ఉన్న 8 మొక్కలు నాటుతారు.
- మొక్కకు మొక్కకు చాలా తక్కువ దూరం ఉండేలా చూస్తారు.
- అలా అయితే సూర్యరశ్మి కోసం పోటీ పడి బాగా ఏపుగా పెరుగుతాయని భావన.
- తక్కువ మోతాదులో రెండేళ్ల పాటు నీరందిస్తే ఆ తర్వాత నీటితో పని లేకుండా వాటంతట అవే పెరుగుతాయి.
- ఆ సమయంలో కలుపు ఎప్పటికప్పుడు తీసేస్తేనే బాగా పెరుగుతాయి.
- పదేళ్లలో దట్టమైన అడవి ప్రత్యక్షమవుతుంది.
- ఎకరం విస్తీర్ణంలో అడవి పెంచేందుకు దాదాపు రూ.15 లక్షలు ఖర్చు కానుంది.

ఎవరీ మియవాకి..

జపాన్‌లోని హిరోషిమా యూనివర్సిటీలో వృక్ష శాస్త్రవేత్తగా పనిచేసిన అకిర మియవాకి రియో డీజెనీరోలో 1992లో జరిగిన ధరిత్రి సదస్సులో మాట్లాడుతూ.. అంతరిస్తున్న అడవులపై ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక జాతుల మొక్కలతో సహజ అడవులను పునరుద్ధరించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఆ తర్వాత సహజ వృక్ష సంపదపై అధ్యయనం ప్రారంభించారు. పర్యావరణ క్షీణత కలిగిన నేలలపై స్థానిక చెట్ల విత్తనాలను నాటి అడవులుగా పునరుద్ధరించారు. దీన్ని మియవాకి పద్ధతి అని పిలుస్తారు. భూసారాన్ని పెంచి తేమ ఎక్కువగా ఉండేటట్లు చేసిన తర్వాత గుంపులు గుంపులుగా మొక్కలు నాటి చిట్టడవులుగా మార్చుతారు.

రెండేళ్లలో అభివృద్ధి చేస్తాం..

మియవాకి సాంకేతికతతో మియవాకి అడవులను రెండేళ్లలో అభివృద్ధి చేస్తాం. హరితహారంలో భాగంగానే లక్షల మొక్కలను మియవాకితో వేర్వేరు చోట్ల పెంచి అడవులుగా తీర్చిదిద్దుతాం. బీహెచ్ఈఎల్‌లో 13 ఎకరాలు, గచ్చిబౌలి స్టేడియంలో 2 ఎకరాలు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 3 ఎకరాలను మియవాకి అడవుల ఏర్పాటుకు కేటాయించాం. దాదాపు 10 ఎకరాల విస్తీర్ణంలో 10 లక్షల మొక్కలు నాటేందుకు చర్యలు చేపట్టాం. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో మట్టి పనులు సాగుతున్నాయి.

– జీహెచ్‌ఎంసీ వెస్ట్ జోనల్ కమిషనర్ హరిచందన

ఆల్గోబ్యాట్ అదిరెన్..!

సరికొత్త క్రికెట్ బ్యాట్ తయారు చేసిన బ్రిటిష్ కొలంబియా వర్సిటీ పరిశోధకులు

న్యూఢిల్లీ: ప్రపంచంలోనే అత్యుత్తమ క్రికెట్ బ్యాట్ తయారు చేసేందుకు కెనడాలోని బ్రిటిష్ కొలంబియా యూనివర్సిటీ పరిశోధకులు సరికొత్త మార్గాన్ని ఎంచుకున్నారు. నాణ్యమైన కశ్మీరీ, ఇంగ్లిష్ విల్లోను ఎంపిక చేయడమే కాకుండా.. కంప్యూటర్ మోడలింగ్, సమర్థత పెంచేందుకు పనికొచ్చే అల్గారిథమ్‌లను ఇందులో వాడటం విశేషం. 'అల్గోబ్యాట్'అని పిలుస్తున్న ఈ కొత్త రకం బ్యాట్ ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న అత్యుత్తమ బ్యాట్‌కు ఏమాత్రం తీసిపోదని.. అందరికీ అందుబాటులోనే ధర ఉంటుందని ఫిల్ ఎవన్స్ అనే శాస్త్రవేత్త అంటున్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రొఫెషనల్ క్రికెట్ ఆడేవారు దాదాపు 10 లక్షల మంది ఉన్నారు. విరాట్ కోహ్లి, స్టీవ్ స్మిత్, ఇయాన్‌మోర్గాన్ వంటి ఆటగాళ్ల స్ఫూర్తిగా క్రికెట్‌లోకి అడుగుపెట్టే పిల్లలకు మంచి బ్యాట్ కొనడం ఖరీదైన వ్యవహారంగా మారిపోయింది. అంతర్జాతీయ మార్కెట్‌లో మంచి బ్యాట్ ఖరీదు లక్షల్లో ఉండగా.. తమ ఆల్గోబ్యాట్ ఖరీదు రెండు మూడు వేల కంటే ఎక్కువ ఉండదని ఎవన్స్ తెలిపారు. బ్యాట్ జ్యామితిని మార్చడం ద్వారా బంతి తగిలినప్పుడు తక్కువగా కంపించడం, తక్కువ శక్తితో ఎక్కువ దూరం వెళ్లడం ఆల్గోబ్యాట్ ప్రత్యేకతలని వివరించారు. ఆల్గోబ్యాట్ డిజైన్‌తో సాధారణ కలపతోనూ ఉత్తమ బ్యాట్‌లు తయారు చేయొచ్చని, ఆయా కలప రకానికి తగ్గట్లు డిజైన్ మార్చుకునే అవకాశం ఉందని చెప్పారు. ప్రస్తుతం ఆల్గోబ్యాట్ నమూనాలను పరీక్షిస్తున్నామని.. అన్నీ సవ్యంగా జరిగితే త్వరలో మార్కెట్‌లోకి ప్రవేశపెడతామని వెల్లడించారు.

అజంతా, ఎల్లోరా గుహలూ కూల్చేస్తారా?

- ప్రభుత్వ భవనాలంటూ కూల్చేస్తామంటే ఎలా?
- ప్రభుత్వం చట్టానికి అతీతం కాదు
- ఎర్రమంజిల్ భవనం కూల్చివేతపై హైకోర్టు
- తదుపరి విచారణ 22కు వాయిదా

సాక్షి, హైదరాబాద్: ప్రభుత్వ భవనాలైనంత మాత్రాన, చారిత్రక కట్టడాల కింద రక్షణ ఉన్న భవనాలను కూల్చివేయడానికి వీల్లేదని హైకోర్టు స్పష్టం చేసింది. అజంతా, ఎల్లోరా గుహలు కూడా ప్రభుత్వానికి చెందినవేనని, అంత మాత్రాన వాటిని కూల్చేస్తామంటే కుదరదని వ్యాఖ్యానించింది. ప్రభుత్వమేమీ చట్టానికి అతీతం కాదని, ఎవరైనా సరే చట్టానికి లోబడే పని చేయాల్సి ఉంటుందని స్పష్టం చేసింది. మనం ప్రజాస్వామ్యంలో ఉన్నామని, ఏకవ్యక్తి పాలనలో లేమని ఘాటుగా వ్యాఖ్యానించింది. హైదరాబాద్ పట్టణాభివృద్ధి చట్టంలో నిబంధన 13 ప్రకారం 137 గుర్తించిన చారిత్రక కట్టడాలకు రక్షణ ఉందని తెలిపింది. ఈ రక్షణను తొలగించే అధికారం ప్రభుత్వానికి లేదంది. చారిత్రక కట్టడాల రక్షణ విషయంలో కేంద్ర సాధారణ నిబంధనల చట్టంలోని సెక్షన్ 6 గురించి వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది. తదుపరి విచారణను ఈ నెల 22కు వాయిదా వేసింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్, న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌లతో కూడిన ధర్మాసనం బుధవారం ఉత్తర్వులు జారీ చేసింది. అసెంబ్లీ నిర్మాణానికి ఎర్రమంజిల్ భవనం కూల్చివేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ హైకోర్టులో వ్యాజ్యాలు దాఖలైన విషయం తెలిసిందే. వీటిపై బుధవారం సీజే నేతృత్వంలోని ధర్మాసనం మరోసారి విచారించింది. ఈ సందర్భంగా ప్రభుత్వం తరఫున అదనపు అడ్వకేట్ జనరల్ జె.రామచంద్రరావు వాదనలు వినిపిస్తూ, హుడా చట్టంలో నిబంధన 13 చేర్చేంత వరకు చారిత్రక కట్టడాలకు ఎలాంటి రక్షణ ఉండదన్నారు. ఓసారి చట్టం నుంచి నిబంధనను తొలగించిన తర్వాత మాస్టర్ ప్లాన్‌లో ఉన్న భవనాలకు ఎలాంటి విలువ లేదన్నారు. అలా అయితే మాస్టర్ ప్లాన్‌ను ఎవరైనా ఉల్లంఘించవచ్చని ధర్మాసనం వ్యాఖ్యానించింది. ఎర్రమంజిల్ భవనం ప్రభుత్వ భవనమని, దీని విషయంలో నిర్ణయం తీసుకునే విచక్షణాధికారం ఉందని రామచంద్రరావు చెప్పారు. అలా అయితే అజంతా, ఎల్లోరా గుహలు కూడా ప్రభుత్వానివేనని, వాటిని కూల్చేస్తామని కేంద్రం చెబితే అందుకు ఎవరూ అంగీకరించరని ధర్మాసనం తెలిపింది. చట్టాలకు లోబడి ప్రభుత్వ నిర్ణయాలు ఉన్నప్పుడే న్యాయస్థానాల ఆమోదం ఉంటుందని గుర్తు చేసింది. చారిత్రక కట్టడాల విషయంలో సాధారణ నిబంధనల చట్టంలోని సెక్షన్ 6 గురించి వివరించాలని ప్రభుత్వానికి స్పష్టం చేస్తూ విచారణను 22కి వాయిదా వేసింది.

కోర్టు ధిక్కార కేసులో శిక్షల అమలు నిలిపివేత

'కాళేశ్వరం భూసేకరణ'పై సింగిల్ జడ్జి తీర్పుపై ధర్మాసనం స్టే

సాక్షి, హైదరాబాద్: కాళేశ్వరం ప్రాజెక్టు భూసేకరణకు సంబంధించి హైకోర్టు జారీచేసిన ఆదేశాలు అమలు చేయలేదన్న కేసుల్లో సింగిల్ జడ్జి నలుగురికి విధించిన జైలు శిక్ష అమలును నిలిపేస్తూ హైకోర్టు ధర్మాసనం మధ్యంతర ఆదేశాలు జారీచేసింది. పునరావాసం, పునర్నిర్మాణం అమలు చేయాలని గతంలో సింగిల్ జడ్జి ఆదేశాల్ని అమలు చేయలేదని నలుగురికి జైలు శిక్ష విధించారు. దీనిపై దాఖలైన వ్యాజ్యాలను బుధవారం హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ రాఘవేంద్రసింగ్ చౌహాన్, న్యాయమూర్తి జస్టిస్ షమీమ్ అక్తర్‌లతో కూడిన ధర్మాసనం విచారించింది. తదుపరి విచారణను నాలుగు వారాలకు వాయిదా వేసింది. ఓ కేసులో తొగుట ఎస్సై ఎస్.శ్రీనివాస్‌రెడ్డి, కాళేశ్వరం ప్రాజెక్టు రెండో డివిజన్ సూపరింటెండెంట్ ఇంజనీర్ టి.వేణులకు 2 నెలలు జైలు, 2 వేలు జరిమానా, మరో కేసులో కాళేశ్వరం ప్రాజెక్టు కన్‌స్ట్రక్షన్ డివిజన్ -7 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ జి.బదరీనారాయణ, రాఘవ కన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్ ప్రాజెక్టు మేనేజర్ బి.శ్రీనివాస్‌రెడ్డికి శిక్ష విధించింది.

Published and Printed by K. Ramachandra Murthy, Editorial Director on behalf of Jagati Publications Limited, Published at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., and Printed at Jagati Publications Limited, Survey No 1612, Arjalabai Village & Mandal, Nalgonda Dist – 508 001, T.G., Editor: V. Murali, Phone No. 08682 248277, 248311, Fax No. 08682 247911. RNI Regn No. TELTEL/2008/23792